TANJORE SARASWATHI MAHAL SERIES NO. 22.

KUSALAVOPAKHYANAMU

A DWIPADA KAVYA.

by

RAMANARYA.

TEL
233

2 3 3

తంజావూరు సరస్వతీమహల్ ప్రచురణము. 22.

కుశలవోపాఖ్యానము

కవివర రామనార్య విరచిత
ద్విపదకావ్యము.

పరిష్కర్త
శ్రీ విఠలదేవుని సుందరశర్మ,
పండితుఁడు, సరస్వతీమహల్ గ్రంథాలయము,
తంజావూరు.

తంజావూరు సరస్వతీమహల్
గ్రంథాలయనిర్వాహకసంఘార్థమై
గౌరవకార్యదర్శియగు
శ్రీ S. గోపాలన్, B. A., B. L. గారిచే
ప్రచురింపబడినది.

1951

మూల్యము] [రూ. 3-0-0.

PREFACE

This publication gives in Telugu the story of Sri Rama's Asvamedhayaga (Horse-sacrifice) during Sita's exile in the hermitage of Sage Valmiki. The story as found here, namely, the Victorious fight of LAVA and KUSA the sons of Rama, with Satrughna and his troops who were guarding the sacred horse dedicated for the sacrifice, and their later victory over Lakshmana, Bharata and Rama himself, all without recognising one another, do not form part of the story in the Uttarakanda of Valmiki's Ramayana. This is found in the Jaimini Bharata, an Upapurana in Sanskrit.

There is a Telugu version of Jaimini Bharata in the form of a Prabandha kavya by Pina Viranna. But the author of the present work follows the original work in Sanskrit except in one or two minor particulars.

The present work is a Dvipada Kavya and the style is ornate with plenty of colourful descriptions, and a free use of Sanskrit compunds. The name of the author is found in the introductory part of the work with a short note about his ancestory. RAMARAYA the author is the son of Oubhalamantri of Lavanuru, and the resident of the village Nandanagara Agrahara. He calls himself an adept in Sangita & Sahitya, and refers to his brothers Siddhana Mantri and Singanaraya, and to his preceptor Vinjamoori Tirumalacharya. But the period to which the author belonged is not traceable from the details given, as there is no reference in them to any King, or well-known patron

or well-known poet. From the style, we can assign the author to a date not later than the 16th century.

There appears to be no other Dvipada Kavya dealing with the same subject. This edition is based on three manuscripts of the work preserved in the Saraswathi Mahal Library, viz. M. 240, 241, and 242 (D. 296, 297, 298). The first manuscript contains the full text but not the introductory verses. The 2nd manuscript opens with the introduction but is incomplete at the end. The first few leaves are however in a very damaged condition. The third manuscript wants a portion at the begining, including a portion of the text. All the 3 manuscripts have therefore been drawn upon for eiditing this work. There are 3 manuscripts of this work in the Oriental Manuscripts Library, Madras; but they are found to be mere copies of the 3 manuscripts of this Library. The lacunae that are found in the introduction could not therefore be filled in.

The Editor Mr. V. Sundara Sarma, Telugu Pandit of our Library, has edited the work with an indroduction and has spared no pains in getting at the correct text. Our thanks are due to him for his services.

Our grateful thanks are due to the Government of Madras for their liberal grants that have enabled us to publish this and other valuable manuscripts, of the Library.

Saraswathi Mahal Library,
Tanjore, 9-2-1951.

S. GOPALAN,
Honorary Secretary.

సూచన

ఈతంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమునందలి M. 240 సంఖ్యఁగల కుశలవోపాఖ్యానముయొక్క తాళపత్రప్రతి ప్రస్తుత పరిష్కరణమునకు మాతృక. తక్కిన రెండు తాళపత్రప్రతులీక్రిందఁ గనిన రీతిగ సంజ్ఞితములైనవి. M. 241. కుశలవోపాఖ్యానము. "క". M. 242. కుశలవోపాఖ్యానము. "ఖ".

తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
19	3	జననిప్రవాస	జననీప్రవాస
152	15	లక్ష్మసేనలఁ	లక్ష్మణసేనలఁ
212	1	వేండియు	వెండియు
150	10	కలుఁగుట	కలఁగుట

233

ఉపోద్ఘాతము.

తంజాపురాంధ్ర సామ్రాజ్యమంతరించి సుమారు మూఁడు శతాబ్దములైనప్పటికిని తత్సామ్రాజ్యసంస్థాపనాధురీణులగు నాంధ్రనాయకమహారాజు లాంధ్రభాషాభివృద్ధికై నొనర్చిన కృషి కేకైకనిదర్శన మీతంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమనుటలో నతిశయోక్తి గానఁబడదు. తంజావూరులో నాంధ్రనాయకరాజుల యనంతరము మహారాష్ట్రుల పరిపాలన మేర్పడినతర్వాత మహారాష్ట్రరాజులలో నొకఁడైన శరభోజి మహారాజు (1800 - 1832) కాలములో నీ గ్రంథాలయ మత్యంతాభివృద్ధినిఁ గాంచినందున నీగ్రంథాలయమునకు "తంజావూరు మహారాజా శరభోజీ సరస్వతీమహల్ గ్రంథాలయ"మను పేరేర్పడినది. నాయకరాజు లాంధ్రభాషాభివృద్ధికై జేసిన నిరుపమమగు సేవ మరువరానిది. ముఖ్యముగ స్వర్ణయుగ మన నొప్పు శ్రీ రఘునాథనాయక శ్రీ విజయరాఘవనాయకుల కాలములో నాంధ్ర భాషామతల్లి సర్వసౌభాగ్యములతో విలసిల్లినది. పూర్వ కవులచే రచింపఁబడిన యనేకగ్రథములను సేకరించియు, సమకాలికులైన కవులయొక్క గ్రంథములను భద్రపఱచియు, తామే స్వయముగఁ గొన్నిగ్రంథముల రచించియు, కవులఁ గవయిత్రుల గ్రంథనిర్మాణార్థమై ప్రోత్సహించియు నామహామహులు తమ జీవితమును సార్థకముఁ జేసిరి.

రఘునాథనాయకుని కుమారుఁడగు విజయరాఘవనాయకుని లేఖిని సుమారు యేబదికిఁబైఁబడిన గ్రంథములను సృష్టించి

నది. ఇతని యాస్థానమున స్త్రీలుకూడ కవయిత్రులై యుండిరి. వారలలో నొకతెయే రంగాజమ్మ ఈమె "ఉషాపరిణయ" మను ప్రబంధమును రచించినది. (ఈ ప్రబంధము త్వరలోఁ బ్రచురితము కాఁగలదు.)

ఇట్లాంధ్రనాయకరాజులచేఁ బాలింపఁబడి బహుముఖా దరమునుఁ బొంది వర్ధిల్లిన యీసరస్వతీమహల్ గ్రంథాలయము మహారాష్ట్రరాజుల కాలములో సర్వతోముఖాభివృద్ధిఁ జెంది శోభించినది. బహుగ్రంథకర్తయగు శ్రీ శాహమహారాజే యిందు లకుఁ బరమనిదర్శనము.

అతిమేధాసంపన్నులగు కవీశ్వరులచే రచింపఁబడిన యపూర్వగ్రంథములన్నియుఁ దాళపత్రమయము లగుటచే సర్వ దుర్లభములగుటయే కాక యతిప్రాచీనములగు నాగ్రంథములు జర్జరావస్థనుఁ బొందియుండు సమయంబునఁ దద్గ్రంథప్రచుర ణార్థము ప్రభుత్వమునుండి యార్థికసాహాయ్యము లభించుట యాంధ్రమహాజనులకు ముదావహమైన విషయమగుటయే కాక యాంధ్రనాయకరాజులయొక్క ఆశయసిద్ధికై మన ప్రభుత్వము తోడ్పడుట గర్వించఁదగిన విషయమనుటలో సందేహము లేదు. ప్రభుత్వార్థికసాహాయ్యమునఁ బ్రకటింపఁబడు ప్రముఖగ్రంథ ములలో నీకుశలవోపాఖ్యాన మొకటియగుట మనభాగ్యవశ మనియే చెప్పనొప్పును.

—: గ్రంథకర్త :—

ఈకుశలవోపాఖ్యానమును రచించిన కవి రామనార్యుఁడు. శోభళామాత్యుని కుమారుఁడు. సిద్ధన సింగనల యనుజుఁడు.

నియోగిశాఖలో నందవరీక కుటుంబమునకుఁ జెందినవాఁడు. వింజమూరి తిరుమలాచార్యుల శిష్యుఁడని కవి స్వయముగాఁ జెప్పుకొనుచున్నాఁడు. శ్రీ రామునకుఁ దనకథను వినుటకంటెఁ దనయుల చరితమును వినుటయం దాసక్తి మెండని యంతర్యామి యగు నీశ్వరుఁడు ప్రబోధింపఁగా నీకవి శ్రీ రామాంకితముగాఁ గుశలవోపాఖ్యానమునుఁ జేసెననియుఁ జెప్పికొనియున్నాఁడు.

ఈకవిని గుఱించిన చారిత్రకాధారములకైఁ జేసిన ప్రయత్నములన్నియు విఫలములైనవి. ఇతఁ డేకాలమున నెచ్చట నుండెనని తెలిసికొనుటకుఁ దగిన యాధారములు దొరకలేదు. ఇతని తండ్రియొక్క నామధేయమును గమనించుచో "ఔభళామాత్యుఁడ "నియు, "ఔభళమంత్రి" యనియును నహోబళుఁడను నామమునకు "మంత్రి" యనికాని "అమాత్యుఁడ"ని కాని సచివపర్యాయమగు పదమునుఁ జేర్పఁగా "నహోబళమంత్రి" యను నామము జనులయొక్క వ్యావహారికభాణిలో "నౌభళమంత్రి" యని యేర్పడియుండవచ్చును. కాని యీ యౌభళామాత్యుఁ డేరాజునాశ్రయించియుండెనో విశదముగాకున్నది. కవి తననామధేయము నెఱుకపఱచుచు

"కవి రామనార్యవిఖ్యాతుండ ఘనుఁడఁ
గవిరాజమిత్రుండ గౌరవోన్నతుఁడ"

అని చెప్పుకొనెను. మఱియుఁ దనకావ్యము నేరాజునకును నంకితమొనర్పక శ్రీరామునకు నంకితముఁజేసెను.

ఇట్టి విఖ్యాతప్రజ్ఞుఁడగు కవివర్యునియొక్క కాలస్థానములనుగుఱించి వివరములు తెలియకపోవుట చారిత్రికుల బల

హీనతనుఁ జూపుచున్నది. ఈసరస్వతీమహాల్ గ్రంథాలయము లోని M. 241 నెంబరు గలిగి ప్రకృతపరిష్కరణముద్రిష్ట్యా " క " సంజ్ఞఁగల తాళపత్రమయమైన కుశలవోపాఖ్యానగ్రంథ మందు లభ్యమగు నుపోద్ఘాతమందుఁ గవి తనవంశమునుగుఱించి కొంతఁ దెలియపఱచియున్నాఁడు. కాని యాభాగముకూడ గ్రంథముయొక్క జర్జరావస్థనుబట్టి యసంపూర్ణముగ దొఱకు టయు మన దౌర్భాగ్యమే. ఆభాగ మీక్రిందఁ బొందుపఱుపఁ బడియున్నది.

''......... డనారాయణ గౌశికగోత్రుఁ
బ్రాచీన వేదమార్గ ....
పౌత్రుని (సు) గుణ తప్పరు నయ్యలార్యుఁ
బుత్రుఁ బవిత్రు అంబ ....
నిరుపమసత్కృపానిధి వింజమూరి
తిరుమలాచార్యుఁ గీర్తింతు ......
...... బ్రహ్మాయ చతురాస్యుఁడనఁగ
వరకీర్తినొప్పు నేవరపితామహా ...
.... మంత్రి యఖిలనియోగి
జనసేవ్యుఁ డెవ్వని జనకుఁడై వెలయు
ధాత్రిలోనెవ్వఁ డుత్తము ....
గోత్రుఁడై యు ....
.... ండు
భూతలంబున నందపురవంశఘనుఁడు
అతిలోకనుతునకు నాయతపుణ్యయైన
...... కుఁ దనూభవుఁడైన యతని

అనఘబ్రహ్మయసిద్ధనామాత్యవరుని
యనుజుని దుర్గాంకు నగ్రసంభవుని
మండితగుణశాలి మాచయప్రోలి
గుండయ రామనాంకునకుఁ బుణ్యునకు
నరనుత చిలుకలనారయపుత్రి
చిరకీర్తి నికురుంబ సిరియమాంబకును
నెమ్మి రెట్టింప జనించినయట్టి
అమ్మకు హృదయేశ్వరుండైన యట్టి
వీతకళంకుఁడై విలసిల్లుచున్న
మాతండ్రి యాభళామాత్యు భావింతు
అని యిష్టదేవతాప్రార్థనఁ జేసి
యినుమడించిన మతి నెసఁగినవాఁడ
మార్తుర గెలిచి రామాయణచక్ర
వర్తినిఁ కీర్తిమై వర్తించువాఁడ
సిద్దన మంత్రికి సింగనార్యునకుఁ
దద్దయు కూరిమితమ్ముఁడౌ ఘనుఁడఁ
గవి రామానార్య విఖ్యాతుండ ఘనుఁడఁ
గవిరాజమిత్రుండ గౌరవోన్నతుఁడఁ
నరయంగ సత్కవి యగుటకు ఫలము
హరికీర్తనమెకదా! యని విచారించి
కవికులమణి! రామకావ్యంబుఁ జెప్పి
రవికులమణియైన రామున కిమ్ము
రామచంద్రునకు శ్రీరామాయణంబు
ప్రేమంబు మఱియుఁ జెప్పెద రహస్యంబుఁ

దనపేర్మి వినుకంటెఁ దనయులపేర్మి
వినుట తండ్రికిఁ గడువేడుక గాన
దశరథసుతునకుఁ దనకథకంటెఁ
గుశలవకథమీఁదఁ గుతలంబువేడ్క
యనుచు నంతర్యామియగు నీశ్వరుండు
నను బ్రబోధించిన నంచితభక్తి
శ్రీ యురంబునగల్గి చెన్నొందు నభయ
దాయకునకు జగత్త్రయనాయకునకు ''

రామనార్యుఁడు కుశలవోపాఖ్యానముఁగాక మరేగ్రంథ మును రచించినట్లు తెలియుటలేదు. అట్లుండిన నీగ్రంథమందు నద్దానిని బేర్కొనకుండునా? ఒకవేళ కుశలవోపాఖ్యానమును విరచించినపిదప మరేగ్రంథమునైనను రచించెనేమోగాని దానికిఁ దగిన యాధారములు గానరావు.

—: కుశలవోపాఖ్యానము :—

ప్రకృత మాంధ్రభాషామయమైన యీకుశలవోపాఖ్యానము జైమినిభారతములోని యశ్వమేధ పర్వాంతర్గత ప్రాస్తావికోపాఖ్యాన రూపమగు గుశలవచరితమునకు స్వతంత్రానువాదము. ఈ విషయమును విస్పష్టముగఁ గవియే చెప్పియున్నాఁడు. ఆ భాగము లీక్రింద నివ్వఁబడియున్నవి.

'' మేఘనీలద్యుతి మెయి నుల్లసిల్లు
రాఘవునకును మార్గణలాఘవునకుఁ
దెలియ విన్నపముగా ద్విపదరూపమునఁ
బలికెదఁ గుశలవోపాఖ్యాన మెలమి

233

నని చెప్పఁబూనితి నారఘూత్తముని
మనమున నిల్పి యిమ్మాట్కినిట్లంటి. ”

కుశలవోపాఖ్యానము. పద్య. 1-3.
(పూర్వభాగము)

“సకలంబు సూతుండు శౌనకాదులకుఁ
బ్రకటించెనని యంధ్రభాష యొప్పలర
శ్రీముకుందార్చనశీలుండు సుకవి
రామనార్యుఁడు కవిరాజమిత్రుండు
నీకుఁ బ్రియంబుగా నిఖిలైకధామ !
కాకుత్స్థకులరామ ! కల్యాణరామ !
సమధురరీతిమై జైమినిభార
తమున విస్తరము విస్తారంబుగతుల
నలవడఁ గుశలవోపాఖ్యానకమునఁ
బలికితి నీపూర్వభాగంబు వినుము”

కుశలవోపాఖ్యానము. పద్య. 704—708
(పూర్వభాగము)

“నీకుఁ బ్రియంబుగా నృపసార్వభౌమ!
కాకుత్స్థకులరామ! కల్యాణరామ!
సమధురరీతిమై జైమినిభార
తమున విస్తరము విస్తారంబుగాఁగ
నలవడఁ గుశలవోపాఖ్యానకమునఁ
బలికితి నుత్తరభాగంబు సరవి

నాచంద్రతారార్క మాచక్రవాళ
మాచంద్రతారార్కమై యొప్పఁగాత."

కుశలవోపాఖ్యానము. పద్య. 1291-1294
(ఉత్తరభాగము)

—: అనువాదము :—

జైమినిభారతములోని కుశలవచరితము ననువాదము చేయుపట్ల కవి కొన్నిమార్పులనుఁ బ్రవేశపెట్టియున్నాఁడు.

శ్రీరాముఁడు రావణాదుల సంహరించి యయోధ్యకు వచ్చి కౌసల్యకు మ్రొక్కఁగాఁ గౌసల్య రాక్షసబాణములచే క్షతగాత్రుఁడైన కుమారునిఁ జూచి మిక్కిలి చింతించుచుఁ దనకరములచే శ్రీరాముని దేహమును స్పృశింప శ్రీరాముఁడు గతక్షతుఁడైనట్లు మూలమునఁ గానఁబడుచున్నది. కాని యనువాదమునందు వేరు విధముగఁ గన్పట్టుచున్నది.

జైమినిభారతము. (అశ్వమేధపర్వము.)

"కౌసల్యాం జననీం పశ్చాన్నమస్కర్తుమగాచ్ఛ సః।
మలినాం పంకదిగ్ధాంగీం రామదంశ్యనలాలసామ్ ॥
భర్తృదుఃఖపరిక్లిన్నాం హర్షితాం రామదర్శనాత్ ।
దృష్ట్వా పద్మపలాశాక్షం రామం హర్షసమన్వితా ॥
పరిరభ్య చిరం తస్థౌ ధనం ప్రాప్యాధనో యథా ।
స్నాపయంతీ దృగంభోభిః స్నేహేన బహునా సుతమ్ ॥
విశేషేణ జటావంతం చిరం స్నానమవర్తయత్ ।
తతో రామం కరాగ్రేణ పస్పర్శ జననీ తథా ॥

233

రాక్షసాస్త్రక్షతం దృష్ట్వా ప్రోవాచ వచనం శుభమ్ ।
వసిష్ఠప్రముఖా రామం వదంతి కిమిదం వచః ॥
అచ్ఛేద్యోయమభేద్యోయమక్లేద్యోయం సుత స్తవ ।
తదిదానీం వృథా మన్యే బాణైర్భిన్నోసి రాఘవ ॥
అథవా శివభక్తం త్వామాహుః కేచిన్మునీశ్వరాః ।
తస్మాద్దత్తం త్వయా స్థానం బాణానామితి మే మతిః ॥
స్పృష్ట్వా తదంగం కౌసల్యా స్వపాణిభ్యాం దయావతీ ।
ఆనందం పరమం ప్రాప్తా జ్ఞానం లబ్ధ్వేవ బ్రాహ్మణః ॥
తత్కరస్పర్శతో రామో ముక్తో దుఃఖైస్సుదారుణైః ।

జైమినిభారతము. అశ్వమేధపర్వము. అధ్యా 25. శ్లో. 11-19.

"అరుదైన పతివియోగాగ్నిచేఁ గుంది
పరిలిప్తభూరేణుపటలాంగి యగుచు
నెప్పుడు చూతునో యేఁ బుత్రు ననుచుఁ
దప్పక యందంద తను వచ్చుత్రోవఁ
గనుఁగొను యతిపుణ్యకాంతామతల్లిఁ
దనుతరతనువల్లిఁ దమతల్లిఁ గాంచి
కడలేనిభక్తితోఁ గడుసంతసమున
ముడివడ నందంద మ్రొక్కె; మ్రొక్కుటయుఁ
గన్నారఁ గనుఁగొని కడుఁబేదరాలు
పెన్నిధిఁ గన్నట్లు ప్రియమందె జనని
చేకొని పట్టాభిషేకంబు నీకు
నోకుమారక ! యింక నుచిత మన్నట్లు
నందనుమీఁద నానందబాష్పంబు

చిందంగఁ గౌఁగిటఁ జేర్చి మేనెల్ల
బ్రమదంబుతో నిజపాణిపద్మమునఁ
జమరి రాక్షసశరక్షతములఁ గాంచి
అనఘ! రాఘవ! వసిష్ఠాదిసంయములు
ననుఁ జూచి నీప్రియనందనుండెందు
నవిభేద్యుఁ డక్లేశుఁ డఖిలేశుఁ డనుచు
వివరించి పలికిరి విమలవాక్యముల
వివిధబాణక్షతావృతు నిన్నుఁ జూచి
యవి నేఁ డమోఘంబులై తోఁచె నాకు
నదిగాక మరి నిన్ను నఖిలవేదార్థ
విదులు నీమహిమల వివరింపలేరు.
అటులయ్యు నీక్రియ నన్న! నీమేనుఁ
జటులరాక్షసబాణచయమెట్లు నాటె
నని శోకమునఁ బొంది యట వివేకించి
యనియె రాఘవుతోడ నపుడు కౌసల్య
శోకార్త్తమై మీఁదుఁ జూడక యంటి
గాక యమ్మునుల వాక్యములేల తప్పు
రావణాదుల సంగరంబున నోర్చి
నీవు వచ్చితిగాన నిజమయ్యె నేఁడు"

కుశలవోపాఖ్యానము. పద్య. 43-58.
(పూర్వభాగము)

పైమూలానువాదములను సూక్ష్మముగఁ బరిశీలించిచో మూలములోని భాగము లనువాదములో నెంతమార్పుఁ జెందిన దో విశదము కాఁగలదు. శ్రీరాముని దేహమందలి రాక్షసబాణ

క్షతములు కౌసల్యాకరస్పర్శముచేఁ దొలఁగుటను గవి యనువాదముఁ జేర్కొనియుండలేదు. పైఁబడి "శోకార్తమైమీఁదుఁజూడక యంటి" ఇత్యాది కౌసల్యావాక్యములకు మూలమున నాధారము లేదు.

"నమస్కృత్య తతో బంధూన్ పప్రచ్ఛ కుశలం చ తాన్ :
హర్షితో భ్రాతృభిస్సర్వై రయోధ్యాయామువాస సః ॥
పాలయన్ పృథివీం సర్వాం సశైలవనకాననామ్ ।
ప్రజాః స్వస్థాహ్యవర్తంత విప్రా వేదపరాయణాః ॥
ఆతృప్తేశ్చ పయః పీత్వా వత్సా యత్రోపరేమిరే ।
గోపాలా దుదుహుస్తత్ర ఘటోధ్నీర్గాశ్శుభాస్తదా ॥
ఔషధ్యః ఫలవత్యస్తా దుష్కాలాదేర్వినాశకాః ॥
సరయూతీరమాసాద్య యజ్ఞాన్కుర్వంతి యాజకాః ।
యూపస్తంభాస్సమంతాచ్ఛ పశుభిరుపశోభితాః ॥
దృశ్యంతే స్థాణుతాం ప్రాప్తా అధ్వరాంతే సముచ్ఛ్రితాః ।
జైమినిరువాచ ॥

ఏవం స రామః సుఖితః పృథివ్యాం
త్రిభిశ్చ తైర్భ్రాతృభిరగ్నికల్పైః ।
రరాజ రాజీవపలాశనేత్రో
గుణైస్త్రిభిస్సత్త్వరజస్తమోభిః ॥

జైమినిభారతము. అ. ప. అధ్యా. 25. శ్లో. 20-26.

మూలములోని పైభాగమున కనువాదమును జేయునపుడు చాలభాగములు వదలివేయఁబడి యనేకాంశములు చేర్పఁబడి పూర్తిగ మూలముయొక్క రీతియే మార్చఁబడియున్నది.

కుశలవోపాఖ్యానములోని పైభాగమున కనువాద మీ రీతినున్నది. :—

''అని మోదమును బొందె నప్పు డారామ
జనపతి యందంద జననికి మ్రొక్కి
వినయవాక్యంబులు విలసిల్ల బంధు
జనుల సేమంబును సకలంబు లడిగి
యనుజులతోఁగూడ నప్పురిఁజొచ్చి
చనుచోట రఘురామచంద్రుపై నడుమ
ఘనరత్నతోరణాంకములు గర్జనలు
ప్రాసాదములు మేఘపంక్తులు మణులు
రాసికెక్కిన సురరాజగవనులు
పసిఁడికుండల మించు ప్రతిసూర్యబింబ
విసరంబు మెఱుఁగులు వివిధశస్త్రములు
గా నయోధ్యాపురి ఘనపుష్పవృష్టి
వానకాలమునాటివడువునఁ గురిసె.
జలజాప్తకులుఁ డంత సకలసమ్మదము
విలసిల్ల నగరుఁ బ్రవేశించె నెలమి.
పట్టాభిషిక్తుఁడై బహుళకీర్తులకుఁ
బట్టైన రఘుపతి పరమధర్మమున
నవరత్నసింహాసనంబున నుండి
యవనిపైఁ దనయాజ్ఞ యనిశంబుఁ జెల్లఁ
దనుఁజేరి పావకత్రయమునుఁ బోలి
యనుజులు ముప్వురు నతభక్తిఁ గొలువ
నలఁతయుఁ బగయును నపమృత్యుభయము

కలఁకయుఁ గలహంబు కపటవర్తనము
శోకంబు రుజయునుఁ జోరవిగ్రహము
లేకుండఁ బ్రజలఁ బాలింపుచు నుండె."
కుశలవోపాఖ్యానము (పూర్వభాగము) పద్య. 59-71

కుశలవోపాఖ్యానము పూర్వభాగమున వర్ణింపఁబడిన సుమారు 85 పద్యములవరకు వ్యాపించిన (72-151, 163-170) వసంతాగమనము, సీతారాముల యారామకేళి, జానకీవర్ణన, వనవర్ణన, వర్షాగమనవర్ణన మిత్యాదులు మూలమున మృగ్యములు. ప్రాయికముగ నిందలి వర్ణనములన్నియుఁ గవిచేఁ గల్పితములనియే చెప్పనొప్పును.

"దశవర్షసహస్రాణి రాజ్యం చక్రే స రాఘవః ।
ప్రజాం న లేభే సీతాయాం పాలయన్పూర్వజస్థితిమ్ ॥

అని శ్రీరామునకు సంతతిలేకుండుటనుఁ దెల్పు పైశ్లోకము ననువదించు కవియొక్క లేఖిని యెంతస్వైరముగ సంచరించినదో యీ క్రిందిపద్యములవలనఁ దెలియఁగలదు :—

"అంత భూపాలుఁడా యవనినందనకు
సంతతిలేకున్నఁ జాల చింతించి
తనయులులేని యాతని యన్వయంబు
జననంబు వృథగాదె! చర్చించి చూడ
నెందును సంతానహీనులు కీర్తిఁ
బొంద రిందును నందుఁ బుణ్యాత్ములైన
నెలకొన్న వగపులు నిట్టూర్పుగములు
బెలయించి వారల పితరులందఱును

ననురక్తిఁ దమకుదకాంజలికర్మ
మొనరించువాఁడింక నుర్విలేఁడనుచు
క్షితిఁ దమవంశవిచ్ఛేదంబుఁ దలఁచి
మతిలోనఁ దమయూస మాని తూలుదురు
ధారుణిసుతయందుఁ దనయులఁ బడయ
నేర నక్కట ! వంశనిస్తారకులనుఁ
గడు దుష్టదెస నొంది కాకుత్స్థకులము
పాషవడంచినజాడఁ బోవలె ననుచు."

ఇట్లే కవి మూలమున సంగ్రహముగఁ బ్రతిపాదింపఁబడిన భాగముల నతివిస్తరముగఁ జేయుచు విస్తరముగఁ బ్రతిపాదింపఁ బడిన విషయముల సంగ్రహింపుచు నచ్చటచ్చట మూలములో లేని విషయములఁ జేర్చుచుఁ గొన్నిచోట్ల మూలములోని విషయ ముల వదలివేయుచు ననువాదమును సాగించియున్నాఁడు.

కుశలవోపాఖ్యానమునఁ గవికల్పితములగు మార్పులలో నవతారికలోని మార్పు ప్రధానమైనది. జైమినిభారతమున జైమినిముని బభ్రువాహనునకును నర్జునునకును నతితీవ్రమగు సమరమును వర్ణింపుచుఁ గుశరాముల యుద్ధమువలె నుండెనని పలుకఁగా జనమేజయుఁడు కుశరాములను గుఱించిన వృత్తాంత మంతయుఁ జెప్పఁగోరుటయుఁ దదనంతరము రాముఁడు వనవాస మును ముగించుకొని యయోధ్యకు మఱలుటాదిగాఁ గుశలవు లతో యుద్ధమునందు మూర్ఛిల్ల వాల్మీకి యనుగ్రహమునఁ దెప్ప రిల్లి పుత్రాదులతోఁ గూడి యయోధ్యకు వచ్చి యశ్వమేధమును జేయుచుండ వాల్మీకి సీతాదేవిని శ్రీరామున కొప్పగింప నధ్వర

మును ముగించి సుఖముగ రాజ్యమేలుటవరకు గల చరిత్రమును జైమిని వర్ణించి చెప్పునట్లున్నది ప్రతిపాద్యము.

కాని రామనార్యుఁడు తన యనువాదమునఁ బార్థుఁడునుఁ గర్ణుఁడును దీవ్రమగుయుద్ధముఁ జేయుచుండఁ గుశరాములయుద్ధము వలె నుండెనని వర్ణింప జనమేజయుఁడు కుశరాముల వృత్తాంతము నడుగుటయుఁ దదనంతరము జైమిని కుశలవచరితమును వర్ణించునట్లు బ్రతిపాద్యము సమర్పియున్నాఁడు. జైమినిభారత కుశలవోపాఖ్యానములలోని యవతారికోపసంహారము లీక్రిందఁ బొందు పరుపఁబడియున్నవి.

జైమినిభారతములోని యవతారిక :—

జైమినిరువాచ:—

"సంగ్రామ స్త్వభవద్రాజ న్బభ్రువాహనపార్థయోః ।
యథా కుశస్య రామస్య వాజిమేధహయే ధృతే ॥

జనమేజయ ఉవాచ :—

కథం రామః కుశం పుత్రం శమయచ్ఛరవృష్టిభిః ।
కథంచ తేన పుత్రేణ జితో రామో రణాజిరే ॥
రామో న వేత్తి స్వం సూనుమేతన్మే విస్తరాద్వద ।
యస్మాద్రామకథా విప్ర సర్వపాతకనాశినీ ॥

జైమినిరువాచ :—

శృణు రాజన్మహాబాహో రామస్య చరితం మహత్ ।
విస్తరేణ యథాపూర్వం వదతో మే నిశామయ ॥

జై. భా. అ. ప. అధ్యా. 25. శ్లో॥ - 1-4.

కుశలవోపాఖ్యానములోని యవతారిక :—

''జైమినిచే మున్ను జనమేజయుండు
జైమినిభారతసంహిత వినుచు
ధర్మజు నశ్వమేధప్రసంగమున
ధర్మాత్ముఁడైన యాధరణీశ్వరుండు
" పార్థుండు గర్ణుండుఁ బన్ని పోరుటయు
వ్యర్థమే ప్రజలెల్ల వసుధఁ గూలుటయుఁ
దలఁప నచ్చెరువుగాదా " యన నతఁడు
బలికె నాఖండలపౌత్రపౌత్రునకు
" నిదియేమి రాముండు యెఱిఁగి యాకుశుఁడుఁ
గదనంబు సేయరే కమలారివంశ !
వినవయ్య యద్భుతవృత్తాంత "మనిన
జనమేజయుఁడు పల్కె జైమినిఁ జూచి
" రాసి యొండొరులతో రాముండుఁ గుశుఁడు
చేసిన కయ్యంబుఁ జెప్ప నచ్చెరువు
అది యానతిమ్ము నాకంతయుఁ దెలియ
మదిఁ గోర్కె కలద ''న్న మాని యిట్లనియె.
పూర్వోక్తమగు రామభూపాలుచరిత
ముర్వీశ ! చెప్పెద నురుభక్తి వినుము.''

కుశలవోపాఖ్యానము (పూ. భా.) పద్య 15-23.

జైమినిభారతములోని యుపసంహారము :—

'' ఉత్థాయ రామో నగరీం ప్రవివేశ ససైనికః ।
విస్మయన్నేవచ హయం ముక్తం వాల్మీకినాచ తమ్ ॥

పాలయామాస వీరైస్తైః పశ్చాద్యజ్ఞో మహాన్కృతః ।
యజ్ఞోత్సవే వర్తమానే వాల్మీకిర్మునిపుంగవః ॥
సీతాం నీత్వా పుత్రయుతాం సంస్థాప్య రఘుసన్నిధౌ ।
రామః పుత్రయుతోఽజాతస్సీతయాసహితః స్థితః ॥
మునీన్విసర్జయామాస యజ్ఞాంతే చ పురస్కృతాన్ ।
రామస్సీతాగతం స్నేహం నిదధే తదపత్యయోః ॥
యుద్ధంతు పుత్రయోర్యద్వజ్జాతం రామేణ వై పురా ।
తథా పార్థస్య పుత్రస్య యుద్ధం ప్రావర్తతాద్భుతమ్॥

సూతఉవాచ :—

పారీక్షితాయ సకలం కథయామాస జైమినిః ।
తత్తు యుష్మభ్యమాఖ్యాతం మయైవ మునిపుంగవాః ॥
నాఖ్యాతవానిదం యుద్ధం వాల్మీకిః పితృపుత్రయోః ।
యద్వ్యాఖ్యాస్యదముజ్జిష్య ల్లోకోఽయం కరుణార్ణవే ॥
ఇదమాఖ్యానకం రమ్యం యేశృణ్వంతి నరోత్తమాః ।
తే పుత్రపౌత్రసహితా భుక్త్వా భోగాన్మనోరమాన్ ॥
సర్వపాపవినిర్ముక్తా లభంతే విష్ణుమవ్యయమ్ ।
శృణోతీదం పుణ్యశీలం శ్రావయేచ్ఛేదముత్తమమ్ ॥
నరః ఫలమవాప్నోతి రాజసూయాశ్వమేధయోః ।
కాంచనేన విమానేన స్వర్గం యాతి నరోత్తమః ॥
పునర్లక్ష్మీరూపయుతోఽజాయతే విమలే కులే ।
శ్రుత్వాత్విదముపాఖ్యానం శ్రావ్యమన్యన్నరోచతే ॥
పుంస్కోకిలరుతం శ్రుత్వా రూక్షా ధ్వాంక్షస్య వాగివ ॥"

జైమినిభారతము (అశ్వమేధపర్వము) అధ్యా. 36. శ్లో॥ 79-90.

కుశలవోపాఖ్యానములోని యుపసంహారము :—

" జనకజతో ననుజన్మలతోడ
ననురాగమునఁ బొంది యారామవిభుఁడు
క్రతు వశేషంబుగాఁ గావించి మౌని
తతులకు దక్షిణల్ తనియంగ నిచ్చి
తనకీర్తి చంద్రికల్ ధరయెల్ల నిండ
జనలోకచంద్రుండు జగమేలుచుండె.
సముదగ్రమగు ప్రజాక్షయము యుగాంత్య
సమయంబునందవశ్యంబగుఁ గాన
నదిగారణంబుగా నావహంబయ్యెఁ
ద్రిదశేంద్రసుతునకు దినపసూనునకు
శశికులతిలక ! యాసమరంబుఁ జూడఁ
గుశరాములకుబోలె ఘోరమైతోఁచె.
తనయులకునుఁ గన్నతండ్రికే కలిగ
నని యని యెఱిఁగింపఁడయ్యె వాల్మీకి
అది మీకుఁజెప్పితి నని సూతుఁడపుడు
ముదమొప్ప శౌనకముఖ్యుల కనియె
నెప్పుడు యీకథ నేనరోత్తములు
చెప్పిన వినిన వ్రాసినఁ బేరుకొనిన
శ్రీనొంది పుణ్యులై చిరజీవులగుచు
మానక సుతులతో మనుమలతోడ
సఖులతోడనుఁ బ్రాణసఖియలతోడ
నఖిల సుఖావాప్తి నలరుచుండుదురు

దురితవిముక్తులై తోయజనయన
కరుణఁ గాంతురు నిత్యకైవల్యపదము.
అనుచు సూతుఁడు చెప్ప నాశౌనకాది
మునులందఱును డెందముల మెచ్చిరనుచు"
కుశలవోపాఖ్యానము (ఉత్తరభాగము) పద్య. 1276-1287.

సందర్భానుసారముగఁ గవి జైమినిభారతములోని కొన్ని భాగములను వదలివేసియుండెనని మున్నే తెలియపఱచియున్నాను. ఆవిధముగ ననువదించని భాగములలో నొకటి సౌరస్తోత్రము. సంగరమున విల్లు విఱుఁగఁగా లవుఁడు సూర్యభగవంతుని స్తుతియించి యమ్మహాత్మునివలన దివ్యకార్ముకమును బడయు నవసరమున మూలమునఁ గల సౌరస్తోత్ర మీయనువాదమునఁ గానరాదు.

ఈవిధముగ ననేకవిధములైన మార్పులతో నీకుశలవోపాఖ్యానమును జిత్రించిన కవియొక్క కుశలత వర్ణనాతీతము. కుశలవచనపటువగు నీకవీశ్వరుఁడు తన కుశలవచరితమున నిట్టి మార్పులను బ్రవేశపెట్టుటకుఁ గారణములు లేకపోలేదు.

తా ననువదించుటకు స్వీకరించిన కథాభాగము జైమిని భారతములోనిదైనను నందుఁ (జైమినిభారతమున) గుశలవచరితము ప్రాస్తావికోపాఖ్యానము. మధురమధురమగు భారత కథను వినుచున్న జనమేజయునకుఁ బార్థబభ్రువాహనుల యుద్ధావసరమునఁ దండ్రికిని దనయునకును సంగరమేర్పడుటను వినఁగా నాశ్చర్యజిజ్ఞాస లుప్పతిల్లుట సహజమేకదా! తత్సమయమున జైమినిచేఁ బార్థబభ్రువాహనుల యుద్ధమాశ్చర్యవిషయము గాద

నుటకు మాత్రమే కుశలవచరిత మచ్చట వర్ణింపఁబడియున్నది అట భారతకథయే ప్రధానమైనది. కుశలవచరితము ప్రాస్తావికము మాత్రమే. కాని రామనార్యుఁడు జైమినిభారతమున సంగ్రహముగఁ బ్రతిపాదింపఁబడిన కథావస్తువుఁ గీసికొని సర్వాంగసుందరమగు నొకకావ్యముగ నద్దానిని దీర్చి దిద్దఁ బ్రయత్నించి సఫలుఁడయ్యెను. అచ్చటచ్చట మూలములో లేకున్నను కొన్నివర్ణనములఁ జేర్చుకొనియెను. సందర్భశుద్ధికైఁ గొన్నింటిని వదలివేసి యాయా సందర్భములందుఁ బోషింపఁదగిన రసములఁ బోషించి యొకకావ్యమును సృష్టించెను. సంగ్రహరూపమగు నొక యుపాఖ్యానమును నొక ప్రత్యేకమైన కావ్యముగ నొనరింపవలయుచోఁ గొన్నిమార్పు లత్యావశ్యకములుగదా! అంతటితోఁ గవి మూలము ననుసరించక వేరుత్రోవలఁ ద్రొక్కెనని విమర్శించుట పరమసాహసమేయగును.

గొప్పగ్రంథమునుండి యొకభాగమును మాత్ర మనువదించుటలోఁగాని యద్దానినిమాత్ర మొకదృశ్యకావ్యముగనో శ్రవ్యకావ్యముగనో రచియించుటలోఁగాని కవిసార్వభౌములచే నీసరణియే యనుసరింపఁబడిన దనుటలో సందేహములేదు. కాని వస్తుస్థితిని కప్పిపుచ్చలేముగదా! అదియే పైవిమర్శనకు మూలహేతువు.

—: అనువాదరీతి : —

మూలమున ఖండఖండముగ నధ్యాయములచే (12అధ్యాయములు 25–36) విభాగింపఁబడిన కుశలవచరిత్రమునుఁ గవి రెండుభాగములుగ విభజించెను. పూర్వభాగమున 708 ద్విపదలు

గలవు. ఉత్తరభాగమున 1294 ద్విపదలు గలవు. రెండుపంక్తులను గలిగిన దొక్కద్విపదగ నిర్ణయింపఁబడినది. శ్రీరాముఁడు వనవాసమును ముగించుకొని మఱలుటాదిగాఁ గుశలవ జననాంతమైన కథాభాగమునుఁ గలయది పూర్వభాగము. శ్రీ రాముఁడశ్వమేధాధ్వరము నారంభించుటాదిగాఁ గుశలవులతో యుద్ధానంతరము పుత్రదారాదులతోఁగూడి సుఖముగ రాజ్యమేలుట వరకుఁ గల యితివృత్త ముత్తరభాగములోని కథావస్తువు. ఈ గ్రంథమున నుత్తరభాగమునకు సర్వవిధములఁ బూర్వపీఠికవలె నొప్పు పూర్వభాగము సార్థకమై యొప్పుచున్నది.

యథావదనువాదము (మక్కికి మక్కి యనువాదము) భావానువాదమన ననువాద మిరుదెఱఁగులఁజెప్ప నొప్పును. మూలములోని కథాభాగము నేమాత్రము వదలక ప్రాయికముగా మూలమునవచ్చు పదములనే ప్రయోగించుచు ననువదించుట యథావదనువాద మనఁబడును. మూలములోని కథావస్తువునుఁ బరిగ్రహించి స్వతంత్రముగ మూలములోని భావమున కవిరుద్ధముగ ననువదించుట భావానువాదమనఁబడును. ఈకుశలవోపాఖ్యానము రెండవదియగు భావానువాద మనఁదగును. అచ్చటచ్చటఁ గొన్ని తత్తత్పదానువాదములు గనుపించినను నీగ్రంథము భావానువాదమనుటలో సందేహము లేదు. ఉదాహరణకీక్రింద నివ్వబడిన మూలానువాదములఁ బరిశీలించిన స్పష్టము కాఁగలదు.

" దశవర్షసహస్రాణి రాజ్యం చక్రే స రాఘవః ।
ప్రజాం న లేభే సీతాయాం పాలయన్ పూర్వజస్థితిమ్ ॥ "

జైమినిభారతము. అ. ప. అధ్యా. 26. శ్లో 1.

" అంత భూపాలుఁ డాయవనినందనకు
సంతతి లేకున్నఁ జాల చింతించి
" తనయులులేని యాతని యన్వయంబు
జననంబు వృథగాదె చర్చించి చూడ
నెందును సంతానహీనులు కీర్తిఁ
బొంద రిందును నందుఁ బుణ్యాత్ములైన
నెలకొన్న వగపులు నిట్టూర్పుగములు
బెలయించి వారల పితరు లందఱును
ననురక్తిఁ దమ కుదకాంజలికర్మ
మొనరించువాఁడింక నుర్వి లేఁడనుచు
క్షితిఁ దమవంశవిచ్ఛేదంబుఁ దలఁచి
మతిలోనఁ దమయాస మాని తూలుదురు
ధారుణిసుతయందుఁ దనయులఁ బడయ
నేర నక్కట! వంశనిస్తారకులనుఁ
గడుదుష్టదెస నొంది కాకుస్థకులము
పొడవడంచిన జాడఁ బోవలె ననుచుఁ
జింతించి దేవతాసేవఁ గావింప"

శ్రీరామునకు సంతతి లేకుండెనని మాత్రము మూలమునఁ బ్రతిపాదింపఁబడియుండఁగవి రామనార్యుఁడు, ధార్మికుఁడైన నృపతికి బహువత్సరములు రాజ్యపాలనముఁ జేసినపిదప సంతానము లేకుండుటవలనఁ గలుగు సంతాపమునుఁగూడ విశదీకరించి తత్సందర్భపోష్యమగు నిర్వేదమును మనోవికలత్వమును మూలావిరుద్ధముగఁ బోషించి తనకవితాప్రౌఢిమఁ జాటియున్నాఁడు. సంతాన

హీనుఁడగునతని హృద్గతభావాదు లేరీతి దొర్లుచుండునో ప్రస్ఫుట
ముగ విశదీకరించిన కవియొక్క నడక చతురగంభీరమై యనన్య
సామాన్యమై యొప్పుచున్నది.

—: పరిష్కరణము :—

ఈ తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయమున
M. 240, M. 241, M. 242 సంఖ్యలుఁగల మూఁడు కుశలవో
పాఖ్యానగ్రంథముయొక్క తాళపత్రప్రతులున్నవి. అందు M. 240
సంఖ్యఁగల కుశలవోపాఖ్యానగ్రంథము ప్రస్ఫుటమగు లిపినిఁ గల్గి
శుద్ధమై యొప్పుటచే ముద్రణమునకుఁ దగినదిగా నిర్ణయింపఁ
బడినది. కాని యతిప్రాచీనములగు 241, 242 సంఖ్యలుఁగల
ప్రతులయొక్క సాహాయ్యముకూడ నత్యంతావశ్యకమై యుండి
నందున నా రెంటినిగూడ బరిశోధించి యావశ్యకములగు పాఠ
ములు సంగ్రహింపఁబడినవి. చాలచోట్లఁ బ్రకృతపరిష్కరణము
నకు నా రెండు గ్రంథములలోని పాఠాంతరములుగూడ నివ్వబడి
యున్నవి. 240 సంఖ్యఁగల ప్రకృతపరిష్కరణమున సర్వవిధ
ములఁ బొసఁగని భాగములు తదితర (241, 242.) మాతృకల
సాహాయ్యమున సరిదిద్దఁబడి యథామాతృక పాఠములు ప్రాయిక
ముగా నన్నియుఁ గ్రింద నివ్వఁబడియున్నవి. లేఖకప్రమాదవశమునఁ
బ్రకృతపరిష్కరణమునకు మాతృకయగు 240 సంఖ్యఁ గల ప్రతి
యందు విలుప్తములైన భాగములు 241, 242 సంఖ్యలుఁగల గ్రంథ
ములనుండి సంగ్రహింపఁబడినవి. పై మూఁడు గ్రంథములను బరి
శీలించి చూడ నతిప్రాచీనమైన ప్రతియగు 241 సంఖ్యఁగల
ప్రతియే మొట్టమొదటి మాతృకయని యు నద్దాని పుత్రికలే తది

తర ప్రతులనియు స్పష్టమగుచున్నది. పాఠాంతరాటులను సులభముగ గ్రహించుట కనుకూలమగురీతిని M. 241. సంఖ్యఁగల గ్రంథమునకు "క" యనియు M. 242 సంఖ్యఁగల గ్రంథమునకు "ఖ" యనియు సంజ్ఞలేర్పరుపఁబడియున్నవి. క. గ్రంథమున నసంపూర్ణమును గవివంశవర్ణనాప్రధానమును నగు నుపోద్ఘాతమును వదలి తక్కినభాగము ప్రకృతపరిష్కరణమున లభ్యమగుచున్నది. ఖ. గ్రంథమునఁ బూర్వభాగము చాలవరకు లభ్యముకాలేదు. మ ద రా సు రాజకీయప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమందుఁ గూడ నీగ్రంథముయొక్క మూఁడు ప్రతులు లభ్యములగుచున్నవి.

See the page No. 1376 of the Descriptive catalogue of the Telugu Manuscripts in the Government Oriental Manuscripts Library, Madras ; Vol· IV, Prabandhas (continued,) Dvipadakavyas.

కాని యీప్రతులన్నియు నీసరస్వతీమహాల్ గ్రంథాలయమునందలి ప్రతులకుఁ బుత్రికలనియే భావింపఁబడుచున్నందున నవి యీ పరిష్కరణముదృష్ట్యా పరిశోధింపఁబడలేదు. ఆ ప్రతులనుఁగూడ పరిశోధించియుండిన బాగుండు ననియే తోఁచుచున్నది. కాని యవకాశాభావమే యందు దూష్యమైనది.

సర్వసులభముగాని భాషయందున్నట్టి జైమినిభారతమునఁ బ్రస్తావవశముఁ జెప్పఁబడి యతులితకవితావిశారదుఁడగు కవి రామనార్యునిచే మాధుర్యమును వెదజల్లు సర్వసుందరమగు

నొక్క మధురకావ్యముగ ననువాదరూపమున సర్వవేద్యంబగు నట్లు జేయఁబడిన యీ కుశలవోపాఖ్యానము సోదరాంధ్రమహాజనుల యాదరాభిమానములకుఁ బ్రముఖపాత్రమగు ననుటలో సందియము లేదు.

ఇట్టి యపూర్వగ్రంథములనుఁ బ్రచురించుటకు సకాలమున నార్థికసాహాయ్య మొనరించి యాంధ్రభాషాభివృద్ధికిని దన్మూలముగ నాయకరాజుల యాశయసిద్ధికిని నిరుపమమగు సేవఁ జేసిన మన ప్రభుత్వము వేనోళ్ళఁ బొగడఁదగియున్నది.

ఈకుశలవోపాఖ్యానమునుఁ బ్రచురించుటకు నిశ్చయించి తత్పరిష్కరణభారమును నాపైనుంచి యేతన్మూలముగా నాంధ్రభాషామతల్లికి నీ యల్పీయమైన సేవనైనను జేయుటకు మహదవకాశము నొసంగిన సరస్వతీమహల్ గ్రంథాలయ గౌరవ కార్యదర్శి శ్రీ యస్. గోపాలన్, బి. ఎ; బి. ఎల్; గారికి నా హృదయపూర్వకాభివందనముల నర్పించుచున్నాను.

నన్నీకార్యమున మిక్కిలి ప్రోత్సహించి తగుసహాయ మొనరించిన యీసరస్వతీమహల్ గ్రంథాలయమునందు విమర్శకోద్యోగులగు శ్రీయుత కె. వాసుదేవశాస్త్రిగారికి నా నమఃపూర్వకాభివందనముల నర్పించుచున్నాను.

నాకన్నివిధము జేదోడువాదోడుగా నుండి సహాయ మొనర్చిన మన్మిత్రులును సహోద్యోగియునగు శ్రీ అ. మహాదేవశాస్త్రిగారికి నా కృతజ్ఞతను, అపూర్వమగు సలహాల నొసంగి యాశీర్వదించిన యస్మజ్జ్యేష్ఠసహోదరులును, పలమనేరునందలి

చిత్తూరుజిల్లా బోర్డు హైస్కూలులోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులును నగు శ్రీయుత విఠలదేవుని సీతారామయ్యగారికి నా యభివాదములను దెల్పుచున్నాను.

" జాతౌజాతౌయదుత్కృష్టం తద్రత్నమభిధీయతే "

అను నార్యోక్తి ననుసరించి ముద్రణాలయముల కన్నిటికిని రత్నమై వెలుఁగు " రత్నంప్రెస్ " లో నీ గ్రంథము ముద్రింపఁబడుట ముదావహమైయున్నది. పరిశోధనమున కధికముగ శ్రమనివ్వక శుద్ధముగను ప్రామాదికము లధికముగ లేకుండునట్లును పాటుపడి త్వరలో గ్రంథముయొక్క ముద్రణ పూర్తియగునట్లు ముద్రణమును దృష్టికరముగ సాగించిన " రత్నంప్రెస్ " వారికి నామనఃపూర్వకాభినందనల దెల్పుచు నింతటితో విరమించుచున్నాను.

యావచ్చంద్రదివాకరౌ శుభకరౌ యావచ్చ గంగా శుభా
యావద్భూధరపంక్తయస్సుఫలదాం రక్షంతి పృథ్వీమిమామ్।
యావత్సత్యమిహాస్తి ధర్మనిరతాస్సర్వేపి విజ్ఞా జనా
స్తావత్కౌశలవం చరిత్రమతులం జీయాద్ధరాయాం శుభమ్ ॥

సరస్వతీమహాల్
గ్రంథాలయము, తంజావూరు.
29-12-1950.

విఠలదేవుని సుందరశర్మ,

233

విషయానుక్రమణిక.

పూర్వభాగము.

విషయము :—	పుట.
సూతుఁడు శౌనకాదులకోర్కెను మన్నించి జైమినిప్రోక్తంబగు కుశలవోపాఖ్యానమునుఁ జెప్పఁబూనుట.	1
కథాప్రారంభము ; శ్రీరాముండు రావణాదుల సంహరించి సీతనుఁగైకొని యయోధ్యకు మఱలుట.	3
వసంతాగమనము ; సీతారాములారామకేళికిఁ జనుట.	8
శ్రీరాముండు సంతతి లేక కుందుట.	17
జానకి గర్భమును ధరించుట ; వర్షాగమనము.	19
శ్రీరాముండు దుస్స్వప్నముఁ గాంచుట.	20
శ్రీరాముండు వసిష్ఠుని యనుమతిని సీతకుఁ బుంసవనముఁ జేయించుట.	21
జనకమహారాజు తన రాజ్యమంతయును రామునకొప్పగించి వనములకేఁగుట.	24
సీత మరల గంగాతీరమునకుఁ జనఁగోరుట; అందులకు శ్రీరాముండు సమ్మతించుట.	25
శ్రీరాముఁడు చారులమూలముగాఁ బ్రజలవర్తనమునుఁ దెలిసికొనుట.	29
అపవాదభీతుఁడగు శ్రీరాముఁడు సీతను వనముల వదల నిశ్చయించుట.	34
లక్ష్మణభరతశత్రుఘ్నులు కలఁతఁజెందుట; శ్రీరాముండు స్థిరసంకల్పుఁడగుట.	39
శ్రీరాముండు సీతనుఁగొనిపోయి యడవులవదలిరమ్మని లక్ష్మణుని నాజ్ఞాపించుట	48
లక్ష్మణుండు జానకిఁదోడ్కొనిపోయి గంగాతీరమున వదలివచ్చుట.	49
ఘోరారణ్యమున నొంటరియై సీత వాపోవుట.	76
వాల్మీకి సీతనుఁ గనుఁగొని తమయాశ్రమస్థలికిఁ దోడ్కొనిపోవుట.	80
కుశలవజననము.	84
కుశలవులు వాల్మీకియొద్ద సకలవిద్యల నభ్యసించి సర్వవిధములైన శస్త్రాస్త్రములం బడయుట.	85

ఉత్తరభాగము.

విషయము :—	పుట.
శ్రీరాముండు వసిష్ఠుఁడు చెప్పినప్రకారము యశ్వమేధయాగమునుఁ జేసి శత్రుఘ్నుని తోడుగాఁ జేసి యధ్వరాశ్వమును వదలుట.	91
తపోవనమునుఁ బ్రవేశించిన యధ్వరాశ్వమును లవుఁడు బంధించుట.	97
మునికుమారులు వారింపఁగా లవుఁడు సమ్మతింపకుండుట.	100
శత్రుఘ్నునిసైనికులు లవుని నశ్వమునిమ్మని యడుగఁగా లవుఁడు యుద్ధమునకు సిద్ధపడుట.	102
లవుఁడు శత్రుఘ్నుని సైన్యమునుఁ జెండాడుట.	104
లవశత్రుఘ్నులయుద్ధము.	111
శత్రుఘ్నుఁడు నారాయణాస్త్రముచేత లవుని మూర్ఛిల్లఁజేయుట.	115
శత్రుఘ్నుఁడు లవునితో నయోధ్యకు మఱలుట.	119
జైమిని జనమేజయుని కోరికపైఁ గుశవృత్తాంతమునుఁ జెప్పుట.	120
మునికుమారులవలన లవునివృత్తాంతమంతయు నెఱింగి సీత పలుతెఱఁగుల వాపోవుట.	121
కుశుఁడు సీతవలన సర్వంబు నెఱిఁగి యామెయనుజ్ఞ వడసి కదనమునకుఁ గదలుట	126
కుశుని సమరగర్జనము; శత్రుఘ్నునిసైనికు లపశకునములఁ గాంచుట.	132
కుశశత్రుఘ్నులయుద్ధము; శత్రుఘ్నపరాభవము.	133
శత్రుఘ్నుఁడు రణరంగమున మూర్ఛిల్లుటఁ దెలిసి శ్రీరాముఁడు లక్ష్మణునిఁ గదనమునకుఁ బంపుట.	142
అతిసంరంభమున లక్ష్మణసేనలు సమరరంగమునుఁ జొచ్చుట	146
సేనఁజూచి కుశుఁడు కలఁగుట; లవునిధైర్యోక్తులు.	150
లవుఁడు సూర్యునివలన దివ్యకార్ముకముఁ బడయుట; కుశలవులు లక్ష్మణసేనలఁ గవియుట.	152
లవుండు లక్ష్మణబలములఁ జెండాడి నేలఁగూల్చుట.	155
రణరంగమునఁ గుశునిఁ గానక లవుండు చింతిల్లుట.	161
లవుండు రుధిరాక్షునితో భయంకరమగు యుద్ధముఁ జేసి యతని నేలఁగూల్చుట.	162
లవుండు లక్ష్మణసేనలతో యుద్ధముఁ జేయుట.	170

విషయము :—	పుట.
కుశుఁడతిభయంకరమైన సమరమున లక్ష్మణసేనలఁ బరిమార్చుట; లక్ష్మణపరాభవము.	176
శ్రీరాముఁడు లక్ష్మణునివృత్తాంతము నరసిరమ్మని దూతలనంపఁ బ్రయత్నించుట	188
సౌమిత్రిపరాభవము నెఱిఁగి శ్రీరాముఁడు భరతుని సమరమునకుఁబంపుట; అతిసంరంభమున భరతుఁడు సమరమునకుఁ గదలుట	193
భరతుని యాజ్ఞప్రకారము హనుమంతుఁడు లక్ష్మణశత్రుఘ్నులఁ దెచ్చుట	200
కుశుఁడు భరతసైన్యముల మూర్ఛిల్ల జేయుట; భరతపరాభవము.	203
తల్లి వారించినను వినక శ్రీరాముఁడు కదనరంగమునకుఁ గదలుట.	215
శ్రీరాముఁడు కుశలవులఁగాంచి వారివృత్తాంతము నడుగుట.	220
నీలుఁడాదిగా నిఖిలసైనికులు మూర్ఛిల్లుట.	225
శ్రీరామపరాభవము.	228
కుశలవులు శ్రీరామచంద్రాదుల భూషణాదులనుఁగైకొని హనుమజ్జాంబవంతులఁ దోడ్కొని యాశ్రమభూమికింజని సీతకుఁదమజయమును దెల్పుట	230
జానకి కుశలవులమాటలను విని మిగులఁగుందుట; జాంబవద్ధనుమంతుల వదలఁజేయుట.	235
నారదునివలన దాశరథుల పరాభవము నెఱింగిన వాల్మీకి తనయాశ్రమముఁజేరి కుశునివలన సర్వము నెఱిఁగి దాశరథులమూర్ఛఁ బోఁగొట్టుట.	238
శ్రీరాముఁడు వాల్మీకివాక్యములచే శాంతిఁబొంది కుశలవులఁగని సంతసిల్లుట.	243
వాల్మీకి శ్రీరామునకుఁ గుశలవుల జన్మప్రకారముఁ దెలియఁజెప్పుట.	248
శ్రీరాముఁడు జానకిఁజూడఁగోరుట; వాల్మీకి సీతను శ్రీరామునకొప్పగించుట.	254
శ్రీరాముఁడు పుత్రదారాదులనుఁ దోడ్కొనివచ్చి యశ్వమేధాధ్వరమును ముగించి సుఖముగా రాజ్యమేలుట.	257
కథోపసంహారము.	258

సమాప్తము.

233

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీరామచంద్రాయనమః

కుశలవోపాఖ్యానము.

—: పూర్వభాగము. :—

శ్రీయురంబునఁగల్గి చెన్నొందు నభయ
దాయకునకు జగత్త్రయనాయకునకు
నంజనాసుతునేలు నానతవ్రజ
పంజరునకు మహీపతికుంజరునకు
వి[1]తతచారముగాఁగ విలసిల్లువాని
జితదూషణునకు నాశ్రితపోషణునకు
మేఘనీలద్యుతి మెయినుల్లసిల్లు
రాఘవునకును మార్గణలాఘవునకుఁ
దెలియ విన్నపముగా ద్విపదరూపమునఁ
బలికెదఁ గుశలవోపాఖ్యానమెలమి
ననిచెప్పఁబూనితి నారఘూత్తముని
మనమున నిల్పి యిమ్మాట్కి నిట్లంటి.

—: సూతుఁడు శౌనకాదుల కోర్కెను మన్నించి జైమిని ప్రోక్తంబగు కుశలవోపాఖ్యానమును జెప్పఁబూనుట :—

అవధరింపుము రామ ! అతిలోకధామ !
రవికులాంబుధిసోమ ! రాజసుత్రామ !
నైమిశారణ్యపుణ్యప్రదేశమున

---

1. ఖ. అతిలోకచారిత్రుఁడై విలసిల్లు.

గోమతీతటమునఁ గూడిసంయములు
శౌనకప్రముఖులు జన్నము సేయ
నానిత్యమతులున్న యడకుసూతుండు
వచ్చిన నెదురుగా వచ్చియర్చనము
లిచ్చియచ్చలమెచ్చి యెలమినిచ్చలును
వనజాక్ష! యతనిచే వరపుణ్యకథలు
వినుచుండి మునులొక్కవేళ యిట్లనిరి
"అనఘాత్మ! కుశలవోపాఖ్యానమిపుడు
వినయిష్టమైనది వివరింపుమాకు"
ననినసూతుఁడు శౌనకాదులఁజూచి
యనురాగమునఁ బొంది యతిపుణ్యులార!
చెప్పెద మీరు సేసిన ప్రశ్నమింత
నొప్పనే సకలలోకోపకారమున
జైమినిచే మున్ను జనమేజయుండు
జైమినిభారతసంహిత వినుచు
ధర్మజునశ్వమేధప్రసంగమున
ధర్మాత్ముఁడైన యాధరణీశ్వరుండు
"పార్థుండుఁగర్ణుండుఁ బన్నిపోరుటయు
వ్యర్థమే ప్రజలెల్ల వసుధఁ గూలుటయుఁ
దలఁపనచ్చెరువుగాదా" యన నతఁడుఁ
బలికె నాఖండలపౌత్రపౌత్రునకు
"నిదియేమి రాముండు యెఱిఁగి యాకుశుఁడుఁ
గదనంబు సేయరే కమలారివంశ!
వినవయ్య యద్భుతవృత్తాంత" మనిన
జనమేజయుఁడు పల్కె జైమినిఁ జూచి

" రాసియొండొరులతో రాముండుఁ గుశుఁడు
చేసినకయ్యంబుఁ జెప్పనచ్చెరువు
అదియానతిమ్ము నాకంతయుఁ దెలియ
మదిఁగోర్కె కలదన్న" మౌనియిట్లనియె
పూర్వోక్తమగు రామభూపాలుచరిత
ముర్వీశ! చెప్పెద నురుభక్తివినుము.

కథాప్రారంభము.

—: శ్రీరాముండు రావణాదుల సంహరించి సీతనుఁ
గైకొని యయోధ్యకు మఱలుట :—

శ్రీరామచంద్రుఁడాశ్రితవార్ధిచంద్రుఁ
డారఘునాయకుండభయదాయకుఁడు
అమరవిద్రావణుండైన రావణుని
నమితబలోదీర్ణుఁడగు కుంభకర్ణు
నతిశాత్రవోపాయుఁడగు నతికాయు
నతులమదోన్మత్తుఁడగు నింద్రజిత్తుఁ
జతురంగబలవీరసంచితబంధు
సుతులతో యముఁడున్న చోటికినంపి
పవనాప్తముఖమునఁ బావనంబైన
యవనిజఁగైకొని యఖిలంబుమెచ్చఁ
దనకూర్చుతమ్ముఁడు తరుచరోత్తముఁడు
దనుజనాయకుఁడునుఁ దన్మంత్రివరులుఁ
దనుఁగొల్వఁగా నయోధ్యాపురంబునకుఁ
జనుదేర నాలోన సంభ్రమింపుచును

ననుజులు నావసిష్ఠాదిసంయములు
జనములు నెదురుగాఁ జనుదేరఁజూచి
యరదంబుడిగి రాముఁడామునీంద్రులకు
ధరణిజయునుఁదానుఁ దమ్ముఁడుమ్రొక్కి
తోడనే భరతశత్రుఘ్నులు తనకు
వేడుకమ్రొక్కిన విభుఁడాదరించి
ము[1]నుపుఁగైకను భక్తిమ్రొక్కి యందంద
కొ[2]నియాడి వినయంబుఁ గొనుచునిట్లనియె.
"జ[3]నని! లోకంబున జనియించి దుష్ట
జనశిక్షణము శిష్టజనరక్షణమును
నొప్పఁజేయుటగదా యుర్విపై నరుఁడు
భూపాలతిలకమై పుట్టినఫలము
కావున నీరెండు కడమగాకుండఁ
గావింప మీయాజ్ఞఁ గలిగెనాకిపుడు
తల్లి! నీవనుపంగఁ దాపసోత్తముల
నెల్లశరణ్యుల నేఁగొల్వఁగంటి
నంబ! నీకరుణమై యఖిలంబుమెచ్చ
నంబుధి బంధించి యతికీర్తిఁగంటి
జనయిత్రి! నీకృప సకలరాక్షసుల
ననిఁద్రుంచి లోకులకభయమీఁగంటి
నగణితచరితుండ నైతినే" ననుచుఁ
దగవుమాటలుఁబల్కి. తదనంతరంబు

1. క. మునుపుఁగైకను మ్రొక్కి మోదంబుతోడఁ
2. క. గొనియాడి వినయంబు కొనలెత్తఁబలికె.
3. క. జనని! లోకంబునఁ జర్చింపదుష్ట

నాసుమిత్రకు మ్రొక్కి యతిభక్తితోడ
నాసంయములతోడ నపుడుదావచ్చి
యరుదైన పతివియోగాగ్నిచేఁ గుంది
పరి[1]లిప్తభూరేణు పటలాంగియగుచు
నెప్పుడుచూతునో యేఁ బుత్రుననుచుఁ
దప్ప[2]కయందంద తనువచ్చుత్రోవఁ
గనుఁగొను యతిపుణ్యకాంతామతల్లిఁ
దనుతరతనువల్లిఁ దమతల్లిఁగాంచి
కడ[3]లేనిభక్తితోఁ గడుసంతసమున
ముడివడనందంద మ్రొక్కె, మ్రొక్కుటయుఁ
గన్నారఁగనుఁగొని కడుఁబేదరాలు
పెన్నిధిఁగన్నట్లు బ్రియమందె జనని
చేకొని పట్టాభిషేకంబు నీకు
నోకుమారక! యింక నుచితమన్నట్లు
నందనుమీఁద నానందబాష్పంబు
చిందంగఁ గౌఁగిటఁ జేర్చి మేనెల్లఁ
బ్రమదంబుతో నిజపాణిపద్మమునఁ
జమరి రాక్షసశరక్షతములఁగాంచి
"అనఘ! రాఘవ! వసిష్ఠాదిసంయములు
ననుఁజూచి 'నీప్రియ నందనుండెందు
న[4]విభేద్యుఁడక్లేశుఁ డఖిలేశుఁడ" నుచు

1. క. పరిలిప్తభూరేణుపటలాగ్నియగుచు
2. క. తప్పకయందంద తన త్రోవవచ్చు
3. యడలేని భక్తితో
4. క. వనిభేద్యుఁడక్లేశు

వి[1]వరించిపలికిరి విమలవాక్యముల
వివిధబాణక్షతావృతు నిన్నుఁజూచి
య[2]వినేఁ డమోఘుంబులై తోఁచె నాకు
నదిగాక మరినిన్ను నఖిలవేదార్థ
వి[3]దులు నీమహిమల వివరింపలేరు
అటు[4]లయ్యు నీక్రియనన్న! నీమేనుఁ
జటులరాక్షస బాణచయ మెట్లునాఁటె"
ననిశోకమునఁబొంది యటవివేకించి
యనియె రా[5]ఘువుతోడ నపుడుకౌసల్య
శో[6]కార్తియై మీఁదుఁ జూడకయంటి
గాకయమ్మునుల వాక్యము లేలతప్పు
రావణాదుల సం[7]గరంబున నోర్చి
నీవు వచ్చితిగాన నిజమయ్యె నేఁడు"
యని మోదమునుఁ బొందెనప్పుడారామ
జనపతి యందంద జననికి మ్రొక్కి
వినీ[8]య వాక్యంబులు విలసిల్ల బంధు
జనుల సేమంబును సకలంబులడిగి 60

1. క. వినుతించి.
2. క. అదినేఁడు నమ్మికలై తోఁచెనాకు.
3. క. విదులును నిజముగావివరింపలేరు.
4. అటులయ్యె.
5. క. రామునితోడ.
6. క. శోకార్తయై.
7. క. సంగరములలోఁగెలిచి.
8. వినయవాక్యంబుల విలసిల్లబంధు.
   క. విమలవాక్యంబుల విలసిల్లుబంధు.

యనుజులతోఁగూడ న[1]ప్పురిఁ జొచ్చి
చనుచోట ర[2]ఘురామచంద్రుపై నడుమ
ఘనరత్నతోరణాంకములు దేవేంద్రు
ధనువులు దుందుభిధ్వనులు గర్జనలు
ప్రాసాదములు మేఘపంక్తులు మణులు
రా[3]సి కెక్కిన సురరాజగవనులు
పసిఁడికుండలమించు ప్రతిసూర్యబింబ
వి[4]సరంబు మెఱుగులు వివిధశస్త్రములు
గా నయోధ్యాపురి ఘనపుష్పవృష్టి
వానకాలమునాటి వడువునఁ గురిసె.
జలజాప్తకులుఁడంత సకలస[5]మ్మదము
విలసిల్ల నగరుఁ బ్రవేశించె నెలమి
పట్టాభిషిక్తుఁడై బహుళకీర్తులకుఁ
బట్టైన రఘుపతి పరమధర్మమున
నవరత్నసింహాసనంబుననుండి
యవనిపైఁ దనయాజ్ఞ యనిశంబుఁ జెల్లఁ
దనుఁ జేరి పావకత్రయమునుఁ బోలి
యనుజులు మువ్వురు నతిభక్తిఁ గొలువ

---

1. క. నాపురి
2. రఘురామచంద్రుపైనపుడు
3. రాసికెక్కిన సురరాజగోపములు.
   క. రాసులుఁదగుసురరాజగోపములు
4. విసరంబుమెఱుఁగులు వివిధశస్త్రాస్త్రములు.
   క. విసరంబువెలుఁగొందు వివిధాస్త్రరుచుల
5. క. సమ్మతము.

నలఁతయుఁ బగయును నపమృత్యుభయముఁ
గలఁకయుఁ గల[1]హంబు కపటవర్తనము 70
శో[2]కంబు రుజయునుఁ జోరవిగ్రహము
లేకుండఁ బ్ర[3]జలఁ బాలింపుచు నుండె.

—: వసంతాగమనము ; సీతారాములారామకేళికిఁ జనుట :—

అంతనంతయు నిండి యఖి[4]లలోకులకు
సంతోష మెసఁగ వసంతంబు వచ్చె
మునుపుఁ గోవిలపిండు మౌనంబు విడిచె
వనములకెల్ల జీవనము సొంపారెఁ
బొగరెంతయును నిండెఁ బూ[5]వుమాఁకులకు
మగలకు సతులకు మందటలుడిగె
విరహుల తాపంబు వెగ్గలంబయ్యెఁ
దిరిగెఁ బ్రా[6]యము పువ్వుఁదీఁగెలకెల్ల
నుడుగని ప్రాలేయ మూఁడనిఁబాడెఁ
దడయ[7]క యేతెంచె దక్షిణానిలము.
ఆరా[8]మవిభుఁడంత నవనిజతోడ
నా[9]రామకేళికి ననురక్తిఁ గదలె

---

1. క. జాడ్యంబు.
2. క. శోకంబు చెఱయునుఁ జోరనిగ్రహము,
3. క. జనుల.
4. క. యఖిలలోకులను.
5. పువ్వుమాంపులకు.
6. ప్రాయపుపువ్వుఁదీఁగెలకెల్ల.
7. క. తరలక.
8. క. ఆరామతోఁగూడ నారామచంద్రుఁ
9. క. డారామకేళికిననురక్తిఁగదలె.

నప్పుడప్పుర కాంత లంతరంగమున
ముప్పిరిగొను మోదములఁ జాలనొప్పి
ప[1]దిదెసలకు నెగఁబారెడు తేఁటి
క్రో[2]దములఁ దూలించు కుంతలంబులును
నొకరిచేపట్టులేకున్న మార్కొన్న
ముకురజాలము నవ్వుముద్దుమోములును
వలలఁ జి[3]క్కెడి మీల వంచించి యొరుల
వలలఁ బెట్టఁగఁజాలు వాలుకన్నులునుఁ
జలపట్టి వాసన చాలనికనక
క[4]ళికల వివ[5]రింపఁగల నాసికలును
నొగిఁగూడి తలయూఁచు నోజకంపించు
చిగురుటాకుల లేఁతసేయు మోవులును
జల[6]జాతు విడువని సారసనాళ
కులమువైభవముఁ జేకొనిన హస్తములు
దెసలకెల్లను నోరుఁ దెఱచుచు నున్న
పసిఁడికుండలరాయు పసని పాలిండ్లు
తలఁకెడి లతలచందము విడంబించు
చెలువున నసియాడు శిథిలమధ్యములు
సారెసారెకు జాఱు సైకతావళులు

---

1. పదిదెశలకునిల బారెడితెంటి.
2. కొదములు.
3. క. జిక్కినమీలవంచిచు యొరుల.
4. కళికలవివరింపుగలనాకలును.
5. క. వసియింప.
6. క. జలజారి.

నీరులోపల నాఁగు నిజనితంబములు
కరికరంబుల గెల్చు కదళికాతరులఁ
బూఁదిఁ బొచ్చెములు సేయఁబూను పెందొడలు
శ్రీ నొం[1]ది యెడఁబాయు చెందమ్మివిరుల
పై నొ[2]త్తి చనఁగోరు పదతలంబులును
వలఁతి నవ్వులు గటివంక బొమ్మలును
నలసభావంబులు[3] నంచెలనడలు
మెఱుఁగుచెక్కులు సుధామిళితవాక్యములు
మెఱయ సోయగములు మీఱంగవచ్చి
జనకజఁ గదిసి యాజగదేకమాతఁ
గొనియాడి తమనేర్పు కొలఁది నిట్లనిరి.
"వెకలితుమ్మెదలు నీవేణితో నె[4]ఱసి
యొకదినం బొకచోట నుండరాదనుచుఁ
దలపోసి పగలు పద్మంబుల రేలు
కలువల వసియించి కాలంబుఁ గడపు,
ననిశంబు తమ్ములఁ గను మందెమేల
ము[6]నఁ దామరలు కొంత మోమెత్తగాక,
యు[7]ఱక నీకన్నుల నుద్దించి బయలు

1. శ్రీనొందివెడబాయు.
2. పైనెత్తి.
3. నంచెలినడలు.
4. క. నొఱసి.
5. క. అనిశంబుతుమ్మలకనుమందెమేళ.
6. క. మునదామెరలు గొంత మొగమెత్తెగాక,
7. క. వురుకనీకన్నులనోడించిబయలు.

మెఱయవచ్చునె మగమీలకు నెల్ల,
నిటు దెలియఁగలేక యిది బింబఫలము
[1]వటఫలంబను టెల్ల వర్ణనగాని,
మానిని! వినుము నీమధురాధరంబు
భానువంశుని తపఃఫలమరయంగ,
శతపత్త్రనేత్రి! నీ స్వరముతోడఁ
బ్ర[2]తివత్తునని కూయుపాపంబువలన
నాయాకుకోఱుఁకుల నాఱుమాసములు
వాయెత్తకుండ దైవము ముద్రవెట్టె,
తలిరులతోడి లతావితానంబు
చెలువ! నీకరములఁ జెనయంగఁ దలఁచి
యవిరళశుభరేఖ నభినవకాంతి
దవులను వనసీమఁ దపముఁ గావించు,
కుం[3]భి కుంభములకు గురువులై హేమ
కుం[4]భంబులను మించి కొండలై నిక్క-
వాల[5]క యుండు నీవలుఁదచన్నులకు
వ్రాలు[6]చుండెడి జక్కవలు సాటియగునె,
పరమాణుఖండంబుఁ బా[7]ఱంగనెత్తి
నిరుపమగతినొప్పు నీకౌనుతోడ

---

1. క. వటఫలంబులటెల్ల
2. క ప్రతివత్తుననికూయఁబాపంబువలన
3. క. కుంభికుంభములకుఁ గుదురుచేయుటకు
4. క. కుంభంబునందెల్ల కొండలై నిక్క
5. క. వ్రాలకమించునీవలుఁదచన్నులకు
6. క. వ్రాలుచుండెడుజక్కవలుసాటియగునే
7. క. బాఱంగనూది

వా[1]ఁడిమిదొరయంగ వచ్చియాకసము
నే[2]ఁడును రూపురానేరక నిలిచె,
మరు[3]తేరిచక్రంబు మగువ! నీపిరుఁదుఁ
బుర[4]ణించి యిప్పుడీపుట్టువునందుఁ
బఱచుజాడలఁ గట్టుపడిపాయలేక
మొ[5]ఱవెట్టుఁదనకీడు మొదలించుకరణి,
కను[6]కని శరధి నొక్కటగెల్చియున్న
ఘ[7]నుని యిల్లాలవు గాన నీతొడలు
శ్ర[8]మముఁబొందక యుండి శరధులగెల్చె
స[9]మకూరె సహధర్మచారిణివగుట,
కమ[10]ఠంబు నీదుమీఁగాళులతోడ
సమముగానేరక చలియించిజా[11]ఱి
తనకులంబునకెల్లఁ దలవంపుగాఁగఁ
జనియె నోరమణి! రసాతలంబునకు ”
ననియని పలుమాఱు నభినుతిసేయ
జనకజయునుఁదాను జననాయకుండు

---

1. క. వాఁడిమిచెనకంగవచ్చియాకసము.
2. క. నేఁడును రూపుగానేరకనిలిచె.
3. క. మరుతేరిచక్రముల్.
4. క. పురుణించియిప్పుడు పుట్టువునందు
5. క. మొఱబెట్టుతన కెందుమురళించుపగిది.
6. క. కనుఁగొను శరధివొక్కటమునిఁగియున్న
7. క. ఘనునియిల్లాలవుగాన నీతొడ.
8. క. శ్రమముఁబొందకరెండు శరధులనోర్చె.
9. క. సమకూడెసహధర్మచారిణియగుట.
10. క. కమఠంబుమీఁదుమీంగాళ్లతోనొరయు.
11. జాలి,

ఫలి[1]తపుష్పి తనిజపాదపలతలఁ
గల[2]నిజోద్యానంబుఁ గడువేడ్కఁ జొచ్చె
నిరుమూఁడు ఋతువులునేకమై యచటఁ
జరియించెనంత నాజనపతిమహిమ
నప్పు[3]డుభూపతి ఘుఁ తోఁటసొబగుఁ
జెప్పనుద్యోగించి సీతకిట్లనియె.
"తుమ్మెద తనకూర్చు తొయ్యలిఁదా[4]ల్చి
తమ్మి[5]యింటికిఁదెచ్చి తమకించి యపుడు
పలుమాఱు గండూష ఫ[6]లరసంబిచ్చె,
చిలుకబోటికి నింపు చిలుకంగనుచుఁ
జి[7]వురులంచములిచ్చె జీవితేశ్వరుఁడు
జ[8]వరాంగకోయిల జవరాలికనుచు
నొనరిక వలఁపులొండొరులకుఁ జెప్పఁ
కొను లీల జక్కవ కొ[9]మ్మలుగదిసి
సరసపల్లవరాగసామగ్రి మిగులఁ
జరియించుచందంబుఁ జైత్రాగమమునఁ

1. క. ఫలితపుష్పితదివ్యపాటలీతరులఁ
2. క. గలుగునుద్యానంబుఁగడు వేడ్కఁజొచ్చి.
3. క. అప్పుడురఘుపతి.
4. దార్చి.
5. తమ్మియింటికిఁదెచ్చెఁ దమకించియనుచుఁ.
6. ఫలరసంబిచ్చి.
7. జిగురులంచములిచ్చె క. జిగురులంచంబిచ్చె.
8. జగరాంగకోయిల.
9. క. కొదమలుగదిసి.

దన[1]యున్న చందంబుఁ దర్కించుకొనుచు
నె[2]నయవచ్చిన మెచ్చి యీమోవికొమ్మ
తలయూఁచువిధమునఁ దనుగాలిచేత
[3]జలియింపఁజొచ్చెను జర్చింపుమబల !
తిల[4]కించునారామతిలకంబులనఁగఁ
దిలకంబులనుఁగాంచె తిలకాయతాస్య !
చలియనః వలరాజు సౌరభ్యలీల
బలసి బాణాసనప్రౌ[5]ఢిమ నెరపఁ
గడునల్గిమధుమాసగరళకంధరుఁడు
వెడ[6]లించు నిటలాగ్ని విధమునఁ జూడఁ
జిగురులు వెలుఁగొందు శిఖ[7]లు తుమ్మెదలు
పొగలు క్రొవ్విరులు ని[8]ప్పుకలీలమీఁద
బడిన కారాకుల ప[9]టపటధ్వనులు
స[10]డలని మంటలచప్పళ్లుగాఁగ
విరహులు తపియింప వినువీధి ముట్టె
తరుణి ! యశోకపాదపము జూపట్టె,

---

1. క దనయున్న చందంబు తర్కించిచూడ.
2. క. నదెవచ్చెనని మెచ్చి యీమోవికొమ్మ.
3. క. చలియింపుచున్నది చర్చింపుమబల.
4. క. తిలకించెనారామ తిలకంబులనఁగ.
5. క. ప్రౌఢిమ మెఱయ.
6. క. వెడలించెనిటలాగ్ని.
7. క. శిఖలతుమ్మెదలు.
8. క. నిప్పులులీలమీఁద.
9. క. పటపటధ్వనుల.
10. క. సడలిన.

సం[1]పంగిఁ గదిసి వాసంతికవిరులు
సంపద నలరియు షట్పదంబులకు
న[2]నుపమాకారిణి యనయంగ దుష్ట
జనునాశ్రయించిన సదయుండె పోలె
పయ్యెదఁ దొలగించి పద్మాకుచముల
నెయ్యంబు సలి[3]పెడు నిఖిలేశుఁడనఁగఁ
బద్మపత్రంబులఁ బా[4]యంగఁద్రోచి
పద్మినీకలి[5]కలపైఁ దేఁటిఁ మెఱసె,
విరహుల మది[6]నుండి వెలువడి పేర్చు
గరు[7]వంపు మదనాంధకారంబులనఁగ
నలినీలనీలంబులగు తమాలములు
కలకంఠి! పగలు చీఁకట్లుఁ గ[8]ల్పించె,
దళ[9]ములు వెలయంగఁ దరులలో నెల్ల
ము[10]లుసూపఁ గడువాఁడి మొనలతో నున్న
మొ[11]గ్గలఁ జూచితే ముందఱ మరుని

---

1. క. సంపంగి వెసగాంతి సంపంగివిరులు
2. ననుపనకౌంణి యనయంగ దుష్ట
   క. అనుపమాకారిణి యగునియ్యదుష్ట
3. క. సలిపెడి
4. క. పాయఁక్రోచి
5. క. కళికలపైఁదెంటి మెఱయ
6. క. మదినిండ వెలువడిపేర్చి
7. క. గర్వంబు
8. క. కంప్పించె
9. క, దళములు బలియంగ
10. క, ములుచూపికడువాఁడి మొనలతోనున్న
11. మొగిల్లచూచితే క. మోగుల్లుచూచితే

మొ[1]గ్గలోయనఁ దెలియ మొగ్గలు నమరె,
మఱియును నొకచోట మ[2]ధురమంజరుల
గిఱి[3]కొను సంపంగిక్రియ గాలి సోఁకి
త్రెళ్లిమై మఱచిన తేఁటులఁ జూచి
యల్లునేరెడుపండులని దో[4]యిలించి
కరములఁ గఱచినఁ గడు[5]వేడి యనుచు
ధరణిపైఁ బోఁజల్లి తమకంబు నొంది
జల[6]జపత్రంబులఁ జయ్యనముంచి
కొ[7]లఁకుల పొగడలక్రిందిపూఁదేనెఁ
గొని తెచ్చి యొసఁగిన గొబ్బున నెగసి
చని సురపొన్నమంజరుల నంటుటయు
వె[8]డమాయపండులు వేరొక్కమానఁ
బొ[9]డిమి యీతరువునఁబొందెఁ బొమ్మనుచు
నొకముద్దరాలొక్క యువతికిఁ జెప్పె,
శుకవాణి! జానకి! చూచితేవింత
సీతరి నేలకో! యిఱ్ఱింకులింక

---

1. మొగ్గ్లోయనఁదెలియమొగ్గలనమరె
   క. మోగుల్లుయనఁదేలియ మొఁగములనమరె
2. క. మధుకరంబులును . .
3. క్రియగొన్నసంపంగిక్రియ గాలి సోఁకి.
   క. గొఱిగొనసంపంగి క్రియగాలిసోఁకి
4. డోఁయిలించి క. డోయలించి
5. వెండియగుచు
6. ఈరెండుపంక్తులు మాతృకయందు తాగుమాఱుగానున్నవి
7. క. కెలఁకులకొలకుల కందిప్రాతెనె
8. క. వెడమాయపండు వేరొక్కవృక్షమున
9. భూడమెనాత్రరవునఁ బొందెఁబొమ్మనుచు

జాతియంతయుఁ బా[1]పజాతియో కాక
కలిఁ[2]గొట్టు క్రీడలఁ గలిఁగొట్టు మరుఁడు
చెలి[3]య ! పాంథులకందుఁ జేరంగరాదు
పూవిలుకాని కెంపులగొడుగనఁగ
నా[4]వటం బెంతయు నావటంబయ్యె"
ననియని చెప్పుచు నద్రిసానువుల
వనజాకరంబుల వననికుంజములఁ
బులినతటంబులఁ బు[5]ష్పవాటికలఁ
దలిరుజొంపములఁ జిత్రంపుదేశముల
విహరించి క్రమ్మర వీ[6]టికి వచ్చి
యహిమాంశుకులుఁడంత నతివయుఁ దాను
శా[7]శ్వతమహిమతో జననాథ ! యిట్లు
విశ్వంబుఁ దొమ్మిదివేలేం[8]డ్లు యేలె.

—: శ్రీరాముండు సంతతిలేక కుందుట :—

అంత భూపాలుఁ డాయవనినందనకు
సంతతిలేకున్నఁ జాలచింతించి

1, క. పాపజాతియే కాక
2, కలిగొట్టు క్రీవదెక్కలి గొలిగొట్టు మరుడు. క, కలిగొట్టుక్రీడడి కలిగొట్టుమరుఁడు
3. క, వెలియపాంథుల కందు వెడలంగరాదు
4. నావటంబంతయు
5. క. పుష్పతలంబులు
6. వీటకి
7, క. శాశ్వతకీర్తిమై జననాయకుండు
8. తొమ్మిదివేలేండునేలె

"తనయులులేని యా[1]తని యన్వయంబు
జననంబు వృథగాదె చర్చించి చూడ
నెందును సం[2]తానహీనులు కీర్తిఁ
బొందరిందును సందుఁ బు[3]ణ్యాత్ములైన
నెలకొన్న వగ[4]పులు నిట్టూర్పుగములు
బెల[5]యించివారల పితరులందఱును
నను[6]రక్తిఁ దమకుదకాంజలికర్మ
మొనరించువాఁడింక నుర్వి లేడనుచు
క్షితిఁ దమవంశవిచ్ఛేదంబుఁ దలఁచి
మతిలోనఁ ద[7]మయాస మాని తూలుదురు
ధారుణిసుతయందుఁ దనయులఁ బడయ
నే[8]ర నక్కట ! వంశనిస్తారకులనుఁ
గ[9]డుదుష్టదెస నొంది కాకుత్స్థకులము
పొ[10]డ వడంచినజాడఁ బోవలె" ననుచు
జింతించి దేవతాసేవఁ గా[11]వింపఁ

1. క. యాతన్వి యౌవనము. ఖ. యాతని యౌవనము.
2. సంతానహీనులకీర్తి. క. సంతానహీనులై కీర్తి
3, క. పుణ్యాత్ములయ్యు.
4. [illegible]. వగపుల
5. క. వెలయంగ వారల పితరులందఱును.
6. క. అనురక్తిఁదమకిడయేకాంజలికర్మ.
7. ఖ. తమ యాశమాని కూలుదురు.
8. క. నెరయ నక్కట కులము నిస్తారకులను
9. క. కడుఁగష్టదెసఁ బొంది
10. క. పొడవడంచినయట్టి పుణ్యహీనుఁడను
11. గావించి.

—: జానకి గర్భమును ధరించుట ; వర్షాగమనము :—

గొంతకాలమునకుఁ గోర్కులుమీరఁ
జరముహూర్తంబున జ[1]నని ప్రవాస
కరమైన శ్రవణనక్షత్రాంతవేళ
హరివంశవర్ధనంబైన గర్భంబు
ధరియించె జానకి తదనంతరంబు,
మలయు రాయంచలు మా[2]నసంబునకు
వలుసలువోఁదమ్మివన్నియ చెదరఁ
బ[3]గులఁగ ఘనముగాఁ బాంధవర్గంబు
పొ[4]గులు చాతకములు పొచ్చెముల్ వీడ
జలజబాంధవకాంతి చా[5]కపడంగ
మలయమా[6]రుతములు మందంబుగాఁగ
గొ[7]సరెడు నెమ్మిళ్లకుత్తుకలోని
కసటువా[8]యఁగ వానకాలంబువచ్చె.
ఆవేళ రఘుపతి యవనిజఁ జూచి
భావగర్భితముగాఁ బలికె నెయ్యమున

---

1. జలజనివాస. క. జనవిప్రవాస
2. క. మానంబునకు.
3. పగళ్లు ఘనముగాపాంథవర్గంబు క. పగళ్లు మనముగా బంధువర్గంబు.
4. పొగలఁ జాతకములపుచ్చములు వీడ.
   క. పొగలు చాతకములు పుంజముల్ వీడ.
5. క. చవుకపడంగ.
6. క. మలయమారుతమును
7. కొసరెడు నెమళ్లకుత్తుకలోని క. కొసరెడు నెమ్ముళ్లకుత్తికెలోని,
8. క, బాయంగ,

“ ఘ[1]న నీలిమాంబుదాగ్రములయ్యె గిరులు
వినువీథి రుచులచే వెలితిగాదయ్యెఁ
గొలఁకులదరి నీరుఁ గొనియె సైకతము
వెలసె నావ[2]ర్తంబు వీచులు నెఱసెఁ
గైతకంబులు సితకాంతిఁ జూపట్టె
శీతాంశుమండలశ్రీ వింతయయ్యె ” 170
నని వినోదింపుచు నతిలోకలీల
జనకజయును దాను జననాయకుండు
సంతతక్రీడలు సలుపుచునుండె[3]
నంతఁ బంచమమాస మాసన్నమయ్యె.

—: శ్రీరాముండు దుస్స్వప్నముఁగాంచుట: —

అ[4]నుపమసుఖసుప్తుఁడై యొక్కనాఁడు
జనవల్లభుఁడు తనస్వప్నంబునందు
జడిఁగొన్న వగలచే సౌమిత్రిచేత
విడువంగఁబడి జాహ్నవీతీరభూమి
దిక్కులేనిదివోలె తిరుగంగ సీత
న[5]క్కలిఁ గాంచి దిగ్గన మేలుకాంచి
వెఱఁ[6]గంది రోమాంచవివృతాంగుఁ డగుచు

1. క. ఘననీలమంజులాగ్రములయ్యె గిరులు
2. క. వెలసె నావార్తంబు
3. క. సలుపుచునుండ.
4. క. అనుపమశుభసుప్తుఁడై
5. నక్కలఁగాంచి.
6. క. వెరఁగంది రోమాంచవికృతాంగుఁడగుచు

మఱిఁ బ్రభాతమున నేమములెల్లఁ దీర్చి
చేరువనున్న వసిష్ఠమునీంద్రు
తో రాత్రిఁ గాంచిన దుస్స్వప్నమెల్ల
వి[1]నుపించె హస్తారవిందముల్ మొగిచి
"యనఘాత్మ! మముఁగావ నర్హుఁడవీవు
నరసి దుస్స్వప్నజంబైన దోషంబుఁ
బరిహరింపఁగ నీకు భారంబుగాదె
యే [2]కీడు మూఁడునో యీగర్భమునకుఁ

—: శ్రీరాముండు వసిష్ఠుని యనుమతిని సీతకుఁ
బుంసవనముఁ జేయించుట :—

గా[3]కుండఁ బుణ్యలగ్నము విచారించి 180
వలయు సీతకుఁ బుంసవనము సే[4]యింపఁ
దలఁ[5]పుడా!" యనుటయుఁ దపసి యిట్లనియె.
"ప్రథమపక్షము కృష్ణపక్షంబుకంటెఁ
బ్ర[6]థితంబు సకలశోభనకర్మములకు
నం[7]దునుఁ బరికింప నర్కవాసరము

1. క. వినుపించి హస్తారవిందముల్ మొగిచి
ఖ. వినుపించె హస్తారవిందముల్ మోడ్చి.
2. యేకీడునో తండ్రి! యీగర్భమునకు క. యేకీడు వచ్చునో యీగర్భమునకు.
3. ఖ. గాకున్న.
4. సేయించ.
5. క. తలఁపు దాయనుట నత్తపసి యిట్లనియె.
ఖ. తలఁపుడా యన్ననుఁ దపసి యిట్లనియె.
6. క. ప్రథితంబు నిజము శోభనకర్మములకు. ఖ. ప్రథితంబు శోభనకర్మములకును
7. క. నందుభరింపను నర్కవాసరము.

వం[1]దుఁ బుణ్యక్షేత్రమందుఁ బుష్యమిని
సప్తమిఁ జేయంగఁ జనుఁ[2]బుంసవనము
సప్తాశ్వకులనాథ! జన[3]కనందనకు;
జగతిసురోత్తమ సంతర్పణంబుఁ
దగు[4] నొనరింప నీవందాఁక" ననిన
నామాట విని రా[5]ముఁడనుజునిఁ జూచి
"సౌమిత్రి! మిథిలకుఁ జని యీతెఱంగు
జనకునితోడ విశ్వామిత్రుతోడ
వినుపించి వారల వెసఁ దెమ్ము లెమ్ము"
మనిన వేడుక మ్రొక్కి యతఁడు తేరెక్కి
చనియె, నిక్కడ రామచంద్రుండు వనుప
వరతోడఁ గూడిన యామడ నెర[6]పు
క[7]రయున్నతంబునుఁ గడు విచిత్రమునుఁ
గనకనానారత్నఖ[8]చితంబు నగుచు
ననుపమంబైన కల్యాణమంటపము
శిల్పవిజ్ఞానవిశేషకోవిదులు
కల్పించి రందఱుఁ గడు మెచ్చి పొగడ.

---

1. వందుఁ బుణ్యక్షేత్రమైన పుష్యమిని.
2. ఖ. దగు
3. జగతీవందనకు.
4. క. తగ నొనరింపు మందాఁకనీవనిన.
5. క. రాముఁడనుజన్ముఁ జూచి.
6. వేళపు. క. యామడనిడుపు. ఖ. యామెడనెరుపు.
7. క. కడు మన్నతంబైన కడు విచిత్రంబు. ఖ. గర మున్నతంబునుఁ గడు విచిత్రమును
8. క. ఖచితంబులైన.

జనకుండు కౌశికసంయమీశ్వరుండుఁ
జనుదెంచిరంత నా సౌమిత్రి కొ[1]లువ
హి[2]తబుద్ధిఁ బ[3]రికించి యిదివేళయనుచు
శ్రుతిపారగులు బహుశ్రుతిపరాయణులు
పా[4]వనాచారులు బహుకర్మవిదులు
నావామదేవాదులగువారు బలయ
వచ్చి[5] వసిష్ఠుఁడు వైదేహినపుడు
యచ్చటి మణిపీఠమందొప్ప నునిచి
చరుహోమ మొనరించి శాస్త్రమార్గమున
నిరు[6]వుర నభిషేక మెలమితోఁ జేయ
గొనకొన్న[7]లేఁదేఁటిగుంపులుఁదాల్చి
తనరారు నవ్య కేత[8]నముచందమున
ధాత్రిజ నీలకుం[9]తలములలోన
సూ[10]త్ర వేష్టన మొప్పఁ జూడంగనపుడు,
లీల బ్రహ్మాండమాలికఁ దాల్చి మెఱయు

---

1. క, గొలిచి
2. క. హితబుద్ధి యెఱింగించ నిది వేళయనుచు.
3. ఖ. బలికించి.
4. క. పావనాచార్యులు బహుకర్మవేదు.
5. క. వచ్చి వసిష్ఠుండు వైదేహినధిపు.
6. నిరువుర నభిమత మెలమితోఁ జేయ.
   క. నిరువుర నభిషేక మెలమితోఁ జేసి.
7. క. లేఁదేఁటిగుంపులో యనఁగ.
8. ఖ. కేతకము.
9. క. కుంతలములతోడ.
10. ఖ. సూత్ర మేపున నొప్పె.

శ్రీలక్ష్మియునుఁబోలె సీత వెండియును
గళమున గో[1]భూమఖచితయజ్ఞాంగ
ఫలదా[2]మకముఁ బూని ప్రణుతికి నెక్కె,
ధరణీతనూజముందఱ నిల్చి వీణె
మొరయించి భరతుండు ము[3]దమొప్పఁ బాడె,
భూవరోత్తముఁడంతఁ బుంసవనంబుఁ
గావించి సాంగంబుగా మహీసుతకు
నా[4]యతకృతకృత్యుఁడై శర్కరాజ్య
పాయసాన్నములిడి ప[5]రఁగ విప్రులకుఁ
బాటించి భూషణాంబర హేమరత్న
ఘోటకర[6]థదంతికోటుల నిచ్చె.

—: జనకమహారాజు తనరాజ్యమంతయును శ్రీరామున కొప్పగించి వనముల కేఁగుట :—

జనకుండు జానకీజనకుండు రామ
జ[7]ననాథుఁ గనుగొని సంతోషమొదవ
"దిన[8]కరాన్వయ ! భవదీయశోభనముఁ
గనుట నాకన్నులఁ గలిగిన ఫలము

1. ఖ. గోభూష.
2. క. ఫలదామకంబున.
3. క. ముదమునఁ బాడె.
4. క. ఖ. నయ్యెడ
5. క. భక్తి విప్రులకు.
6. ఖ. వరదంతి.
7. క. ఖ. జనపతి కనియెనా సమయంబునందు
8. క. దినకరాన్వయభవదివ్యశోభనము.

నీకు[1] మాన్యుఁడెగాన నిత్యుండనైతి
నా[2]కొక్క చనువిమ్ము నన్ను మన్నించి
విమలతపోవృత్తి వి[3]హరింప నాకు
సమయంబు వచ్చె మాసమయంబు వినుము
సమయజ్ఞ! తా[4]మససమయంబు విడిచి
సమవర్తిభయమున సమయమెన్నఁడునుఁ
గావున ననుఁబంపు కరుణతో" ననుచు
నా[5]వసుధేశుచే ననుమతి వడసి
యప్పుడు తనరాజ్యమంతయు భక్తి
నొప్పించి సంతోషమొప్ప దీవించి
జనులెల్లఁ బొగడ విశ్వామిత్రుతోడ
వ[6]నమునకేఁగె నవ్వసుధేశ్వరుండు.

—: సీత మరల గంగాతీరమునకుఁ జనఁ గోరుట ; అందులకు శ్రీరాముండు సమ్మతించుట :—

సా[7]కేతనగరిలో జనకజతోడఁ
గాకుత్థ్సవంశుఁ డాకాంక్ష రెట్టింప
సకలజనానందసామ్రాజ్యలీల

1. క. నీకు మాన్యుఁడగాని నిత్యుండనైతి
2. ఖ. నాకొక చనువిచ్చి నన్ను మన్నించి
3. ఖ. విహరింపు నాకు
4. క. తాపససమయంబు విడిచి.
5. క. నావసుధీశుచే ననుమతిఁ బడసి
6. క. వనముల కరిగె.
7. క. ఖ. సాకేతపురిలోన

న[1]కలంకగతి నుండె; నట నొక్కనాఁడు
మిగుల లోకమునకు మిత్రుండనయ్యు
పగలుచేసిన క్రూరభావుండ నేను
నిదె రాజు నామీఁద నేతెంచి నిలుచు
న[2]దనగునే నాకు నని విచారించి
తమ్ములుఁ దలవంపఁ దనయాస విడిచి
క్రమ్మనఁ దొలగినగతిఁ గ్రుంకె నినుఁడు.
ఆకళానిధిరా[3]క నరసి సమ్మదముఁ
గైకొని యా[4]మినీకాంత సంభ్రమము
కలిమిమై చెంగావిఁ గట్టి కస్తూరి
నలఁది ముత్యంబుల హారంబు వెట్టె
నన[5]నొప్పు నరసంజ యడరెఁ జీకట్లు
ఘ[6]నముగా మొనసెఁ జుక్కలు నంతనంత. 220
మిన్నేటి రాయంచ మేదినీజనుల
కన్నులమెచ్చు[7] రేగన్నియమగఁడు
కలువలవిందు జ[8]క్కవలతల్లడము
వెలఁది వెన్నెలవిత్తు విరహులతె[9]గులు

1. క. నకలంకుఁడై యుండె; నటు నొక్కనాఁడు
2. క. నదనుగా దన నాకునని విచారించి.
3. క. లోక మరసిసమ్మదము
4. క. యామినీకామినిఁ బ్రీతి
5. క. నన నొప్పు నరసంజ యడరు చీకట్లు
6. క. మొనసెఁ జుక్కలు నభంబున నంతకంత
7. క. లేగన్నియమగఁడు.
8. క. జక్కవలతల్లడము.
9. క. దిగులు.

చెందమ్మివిరుల నెచ్చెలికానితో[1]టి
పొందుగాఁ దూర్పునఁ బొ[2]డమెఁ జందురుఁడు.
ఆదినినుండి రామాధిపుకీర్తి
కా[3]దు చంద్రునిఁ జూడఁ గలశాబ్ధి యెగసెఁ
గానినాఁడల్ల యా[4]కసమున మకర
మీ[5]నకర్కటములు మెలఁగుటఁ గలుగు
నా[6] దిశాంగనల గంధానులేపనము
కాదు మందాకిని క్రమ్మరఁ బుట్టెఁ
గా[7]ని నాఁడేల యా గగనరంగంబు
తానొప్పె విష్ణుపదంబనుపేర,
ఆదటఁ బ్రాలేయ మఖిలంబు నిండెఁ
గాదెల్లవిరహులఁ గ[8]మలారి కప్పెఁ
గాని నాఁడేల యీగతివన్నె తఱిఁగి
యానతవదనయై య[9]బ్ధినిఁ దూలు
ననఁ బొగడ్తకు నెక్కు నచ్చవెన్నెలలు
కనుఁగొని సకలలోకంబులు నిండె. 230

---

1. క. తోడి.
2. క. బొడిచె.
3. క. కాదు చందురుఁ జూడఁ గలశాబ్ధి యెగసె.
4. యాకసమున నమర
5. క. మీనకర్కటములు మెలఁగినాల్గకల
6. క. ఆదిశాంగనకు గంధాలేపనమున
7. క. కాని నాఁడేల యీ గగసగంధంబు
8. క. కమలారి నవ్వె.
9. యజ్జని.

అప్పుడేకతమున నవనిజ విభునిఁ
దప్పక చూచి హ[1]స్తంబులు మొగిచి
"నిజబలసంపన్న ! నిత్యప్రసన్న !
ర[2]జనీచరాద్రీంద్ర ! రఘురామచంద్ర !
పరికించి నన్ను నా[3]బాల్యంబుఁ దొడఁగి
కరు[4]ణ రక్షించితి కాకుత్థ్సనాథ !
మదిలోన నాకు నీమ[5]న్ననవలనఁ
గొ[6]దలేక కోర్కులు కొ[7]నసాగుచుండు
వేడుకయ్యెడు జా[8]హ్నవీసమీపమునఁ
గూడి య[9]మ్మునిసతిగోష్ఠి వర్తింప"
న[10]నిన జానకివాక్య మారావణారి
విని నవ్వియెంతయు వెరఁగంది పలికె.
"ఇదియేమి పలికితి విందీవరాక్షి !
మది[11]లోన నీకోర్కి మానదే యింక
దురితశేషమున మిత్రులపొందు విడిచి

---

1. ఖ. హస్తంబుల.
2. క. రజనీచరారేంద్ర. ఖ. రజనీచరాజేంద్ర
3. క. నీబాల్యంబుదొడరి.
4. క. కరుణరక్షిస్తివి కాకుత్థ్సనాథ!
5. ఖ. మన్ననీవలయు.
6. ఖ. కొదవలె కోర్కెలు.
7. క. కొనసాగుచుండ
8. క. జాహ్నవీతీరభూమి.
9. క. గూడి యమ్మునిపత్నిగోష్ఠి వర్తింప.
10. క. అనిన జానకిమాట నారావణారి.
11. క. మదిలోనకోర్కెను మఱచియుండగను. ఖ. మదిలోన మఱచియీమా

పరమాపదలఁ బొంది పదునాలుగేండ్లు
మును దండకారణ్యమున నుండి పుణ్య
మున రా[1]జ్యసుఖలీల మోదింపఁగలిగె,
వనజాక్షి! యిప్పుడా వనవాసవాంఛ
మన[2]ములోపల నీకు మానదే యకట!
నీమాట వృథ కాదు ని[3]జమగుఁగాక
యీమనోరథమున కేమి కారణమొ!
యని చాలచింతించి యవనితనూజఁ
గనుఁగొని రేపు గంగాతీరమునకు
ని[4]న్నుఁ బంచెదనని నిజముగాఁ బలికి
యన్నరనాయకుండటు గన్ను మో[5]గిచె.

—: శ్రీరాముఁడు చారులమూలముగాఁ బ్రజల వర్తనమునుఁ దెలిసికొనుట :—

చనుదెంచి మూఁడవజామున విభునిఁ
గని యాప్తచారులేకతమున మ్రొక్కి
యవధరింపుము రామ! అతిలోకధామ!
రవికులాంబుధిసోమ! రాజసుత్రామ!
దేవ[6]ర నిత్యకీర్తిప్రతాపములు

1. క. రాజ్యసుఖమును.
2. క. మనసులోపల నీకు మానుట దగదే
3. ఖ. నిజమగుఁగాని.
4. క. నిన్నుఁ బంపెదనని నిజముగా బలికె.
5. క. మోడ్చె.
6, క. దేవరకీర్తినిత్యప్రతాపములు. ఖ. దేవరసత్యకీర్తిప్రతాపములు.

భూవలయంబునఁ బొగడంగ[1]నొప్పు
నినుఁ గొనియాడంగ నేరవు శ్రుతులు
నని[2]న మాబోంట్లకు నలవియే" యనఁగ
జన[3]నాథుఁడయ్యాప్తచరులవాక్యములు
విని యంతఁ బోవక వేర్వేరఁ బలికె.
"ప్రజలవర్తనము లేపరిపాటి యి[4]పుడు?
నిజమెఱింగింపుడు నేఁడు[5] మాతోడ"
నావుండు వా[6]రలన్నరనాథుఁ జూచి
"భూవర! శక్యమే పొగడంగమాకు
నిది నిక్కమీపురి నెల్లచందములఁ
ద్రి[7]దశకోటికి దిశాధిపు లెల్లవారు
ననిమిషహితకరులగు పుణ్యజనులు
నన[8]వరతక్షమాయతనబాడబులు
పక్షపాతంబునఁ బారని ద్విజులు
వీక్షింప నీ[9]పురి విప్రులందఱును
నతిభూతి నొప్పి యా[10]వ్యాసక్తి మెఱసి

---

1. ఖ. నోపు
2. క. అనఘ! మాబోంట్లకు నలవియే తలఁప.
3. క. ఖ. జననాథుఁడాయాప్తచరుల వాక్యములు.
4. యపుడు.
5. ఖ. నాతోడ,
6. క. ఖ. వారలానరనాథుఁ జూచి.
7. క. త్రిదశకోటికిమహాధిపులైనవారు.
8. ననవరతపక్షమాహితులైన బలులు.
9. క. నీయూరి.
10. క. యాయితశక్తి మెఱసి, ఖ. యార్యశక్తి మెఱసి

జితమారులై సదాశివరే[1]ఖ నమరి
రాజులిప్పురమున రా[2]జశేఖరుని
యోజమై వర్తింతు రుజ్వలాకృతుల
నొ[3]కపద్మ మెచ్చిన నొకమహాపద్మ
మొకశంఖమాతని యురవులెక్కకును
ధనములనంతంబు తమ[4]కించుధనముఁ
గొనరు నీనగరంబుకోమటులెల్ల
ఘనవంశజాతులై కాంచనమహిమ
మొ[5]నసి యశోకత్వమునఁ దేజరిల్లు
వెలమలయ్యునుఁ గల్పవృక్షంబులనఁగ
హా[6]లికులై చరియింతు రనఘ ! నీవీట
సర[7]సులై జీవనసంపద మెఱయ
ధరణిపై ని[8]ష్పంకతామార్గమమరఁ
గనుఁ[9]గొనఁ గువలయకమలానుభూతి
కొనలు సాగఁగ హంసకులము మోదింప
గలఁకయుఁ జో[10]ద్యంబు కలలోననైనఁ

---

1. క. రేఖల మరి.
2. క. రాజశేఖరులు
3. క. నొకపద్మమిచ్చిన.
4. క. తమకించు ధనము.
5. క. మొనసి యాశోకత్వమునఁ దేజరిల్లు
6. క. హాలికుల, ఖ. హాలికులు
7. క. సరసులు.
8. క. నిష్పంకతరమార్గ మమర
9. క. కనుఁగొనఁ గువలయాకనకావిభూతి
10. క. జాడ్యంబు

గలుగదీపురి శరత్కాలంబుపోలె
క[1]డుఁగ్రిందుపడియె దిగ్గజములన్నియును
నడవులపాలయ్యె నద్రి[2]వర్గంబు
నరనాథ! నీపట్టణంబునఁ గలుగు
కరులకుసాటి లోకంబులఁ గలదె
బలభేదితురగంబు పైపైనె తిరుగు
వెల[3]వెలనై గతి వెల్పులే యనుచు
భూవరచంద్ర! నీపుటభేదనంబు
మావులలో న[4]శ్వమాత్రంబు లెనయ
నిచ్చలుఁగంటికి నిద్దుర లేక
పచ్చికఁ గొఱుక దేపట్టున నైన
ధ[6]రణీశ! తానెంత దల్లక్రిందైన
సు[7]రధేనువెనయె యిచ్చోట గోవులకు
వినురామ! నీవేలు విశ్వంబునందుఁ
గనుఁగొన దోషంబు గ[8]లుగ దింతైన
నే[9]మేమి? చెప్పుదు మిటమీఁద నీకు
భూమీశ!" యనిన నప్పుడు రాముఁడనియె. 270

1. కడు గీడుపడియెడి గజములన్నియును
2. క. నద్రివర్గములు.
3. క. వెలవెల్లనైగతి వేల్పులమనుచు.
4. క. నశ్వమాత్రమే యనఁగ.
5. గొఱుకు నేపట్టుననైన.
6. క ధరణిలోనెంతయుఁ దల్లక్రిందైన
7. క. సురధేనువే యన నిచట గోవులకు.
8. క. కలుగ దెంతైన.
9. క. నేమని వినిపింతు నిటమీఁద మీఁకు. ఖ. నేమని చెప్పుదు మిటమీఁద నీకు

"ఏనడిగెద మిమ్ము నిపుడు నాపదము
లాన పొంకినమీకు ననఘాత్ములార!
అనుజులయందు నాయందు నాకూర్పు
జనకనందనయందు జనులయందుఁ
గలదేని చె[1]ప్పుడు కల్మషంబిపుడు
వలవదు దం[2]డంబువలన భీతిల్ల"
న[3]నవుండు నొకచారుఁ డారఘువీరుఁ
గనుఁ[4]గొని యలవోకగా నప్పుడనియె.
"శ్రీరామ! నినుఁ దలంచినఁ బేరుకొనిన
ఘోరునఁ బాపంబు పొ[5]లయకయున్న
నృ[6]పవీర! దోషంబు నినుఁ బొందెననుట
విపరీత మేమని వివరింపవచ్చుఁ
దిరు[7]గుదు మతిపాప దేశంబులందు
దురితదూరుల మగుదుము నిన్నుఁజూచి
యె[8]ఱిఁగి యున్నతలోక మీలోక మెన్ని
కొ[9]ఱఁతలు మీమీఁదఁ గొన్నిఁ గల్పించి

---

1. క. చెప్పఁడీ కల్మషంబిపుడు,
2. క. దండంబువలను భీతిల్ల.
3. క. అనవుండు నాచారుఁడా రఘువీరు.
   ఖ. అనవుండు నాచారులారఘువీరు.
4. క. గనుఁగొని వలడగాఁగ నిట్లనియె.
5. పొలియక నున్న. క. పోలికమున్నె
6. క. విపరీతదోషంబు నిన్నొందె ననుట.
7. క. తిరుగుదు మతిపాపదేశంబునందు,
8. క. యెఱిఁగియు నటలోకమీలోకులిపుడు
9. క. కొఱఁతలు కల్పించి కొనియాడుదురు.

ధా[1]త్రీశ ! యర్ధరాత్రంబున నొక్క
చిత్రంబుఁ గనుఁగొంటిఁ జెప్పనచ్చెరువు.

—: అపవాదభీతుఁడగు శ్రీరాముఁడు సీతను
వనముల వదల నిశ్చయించుట :—

ఈ[2]పురిలోఁ దగవేది యంతయునుఁ
గో[3]పించి యొకరజకుని కులకాంత
వెలు[4]వడి యిలువీడి వీధిఁబోఁ దండ్రి
నిలయంబునకు వచ్చె నెలఁత యొక్కతెయు
దేవ ! యచ్చట నాల్గుదినములు నిలువ
నా వెలందుకతండ్రి యాత్మఁజింతించి
"మెలనాఁగ పుట్టినయింటనే యునికి
దలఁప శాస్త్రమునకుఁ దావిరుద్ధంబు
న[5]ది కులదూషణకైయె నిందఁదెచ్చు
గది[6]యింతు (నిపు[7]డు నే) గతితోడ దీని
మలినతఁ బాపెదు మాకులంబునకు
మలి[8]నతఁ దెచ్చె నీమానిని యకట !

---

1. క. ధాత్రీశ ! యీయర్ధరాత్రంబు నొక్క,
2. క. యీపురికడవీథియందొక్క నరుఁడు.
3. క. కోపించి రజకుఁడు తనకులకాంత.
4. క. వెలివెడలి యిలువెడలి వీడిపో తండ్రి.
   ఖ. వెలువడి యిలువీడి వింటివో తండ్రి.
5. క. అధికుల.
6. క. అ[illegible] యింతులకు దొడ్డయవగతి యనఁగ.
7. ... ...
8. క. మలినతఁ దెచ్చెనే మానిని యకట !

కావున మనయింటఁ గాంతయిట్లున్నఁ
బోవదీ యపకీర్తి భూమండలమున"
ననిపల్కి తనతమ్ములందఱుఁ గొలువఁ
జనుదెంచి రజకుఁడాజలజాక్షిఁ గొ[1]నుచు
నా[2]మెయిఁ గడుభీతయగు తనూజాత
జా[3]మాతకడ నిల్ప జగదేకనాథ!
అప్పుడు కోపించి యల్లుండు మామఁ
దప్పకచూచి హ[4]స్తంబెత్తి పలికె.
"తెఱకువమాలి దైతేయునియింటఁ
జెఱనున్న సతిఁదెచ్చి చేఁబట్టినట్టి
యా[5]రామ విభుఁడనే యకట! నే"నన్న
నా[6]రసి నోరెత్తడయ్యె నొక్కఁడును
విన[7]రాని యామాట విని చౌలుమూసి
కొని రామ! నీ[8]యాఃకుందితి మాత్మ
బలసితాఁ బెక్కుయా[9]పంబు లెవ్వాఁడు
నిలిపె భా[10]గీరథీనిమ్నగాంతముల

1. క. గూడి.
2. క. అమ్మెయిత······యగుమహీజాత
3. క. జామాత కడి చెప్పె జగదేకనాథ!
4. క. హస్తము లెత్తి పలికె.
5. క. ఆరామవిభుఁడన యకట! దురాత్మ.
6. క. అరసి నోరెత్తనై యొక్కరుండు.
7. వినగాని యామాట విని చౌలుమూసి. క. వినరానిమాటలు వినిచౌలుమూసి.
8. ఖ. నీయాజ్ఞ.
9. క. పాపంబు లెవ్వాఁడు.
10. క. భాగీరథీనిమ్నగాంత్యముల.

వసుమతిలోన నెవ్వాఁడు చేయుధర్మ
మసమానకీర్తుల నలరుచునుండుఁ
దలకొని యె[1]వ్వాఁడు తండ్రివా[2]క్యంబు
నిలిపె లోకంబుల నిత్యమై వెలయ
బవరాన నెవ్వండు బలనైరి వైరి
నవలీలఁ దెగటార్చె నాదశాననుని
నవ్విభునకు సాటి యఖిలలోకముల
నెవ్వండు గలఁడు ? వీఁడెట్లకో పలికె.
"మదిలోన నెఱుఁగునే! మలినవస్త్రంబు
లుదికి యాజలముపయోగించువాఁడు"
యని తలపోసి నీ యడుగులుఁ గానఁ
జ[3]నుదెంచినాఁడ నోజననాథ!" యనిన
నా[4]దూత ననిపి చింతాంబుధిలోన
నా[5]దిత్యకులుఁడంత నందంద మునిఁగి
"యఖిలంబు మెచ్చంగ నజ్ఞాతి నగ్ని
ముఖమున శోధించి మున్నుగై కొంటి
ని[6]క్కడ నదియెవ్వఁ డెఱుఁగు ? నయోధ్య
యె[7]క్కడ ? నాలంక యెక్కడఁ ? దలఁప

---

1. యవ్వాఁడు.
2. క. వాక్యములు.
3. క. జనుదెంచినారము జననాథచంద్ర!
   ఖ. జనుదెంచినార మోజననాథ! యనిన
4. ఖ. నాదూత లనిపి చింతాంబుధిలోన.
5. క. ఖ. నాదిత్యకులనాథుఁ డందంద మునిఁగి
6. క. యెక్కడ నెవ్వండు యెఱుఁగు నయోధ్య
7. యక్కడ నాలంక యక్కడఁ దలఁప.

నె[1]ఱుఁగరొవో రాముఁడెఱుఁగఁడే సీత
నెఱిఁగి యెఱింగి యుపేక్షించె ననరె,
అనివార్యమైన లో[2]కాపవాదంబు
జననాథునకుఁ గీర్తిసంక్షోభకరము
యి[3]ది యెఱింగియుఁ బాయఁడేనియు రాముఁ
డి[4]దియేల మోహితుండిట్లయ్యె? ననరె,
ఇ[5]ప్పుడు యపకీర్తి యిలమీఁద నాకుఁ
దప్పదు విధిచేతఁ దప్పరాద" నుచు
మానక డో[6]లాయమానత నపుడు
మా[7]నసంబు చలింప మానవేశ్వరుఁడు
"మార్తాండకులులైన మా[8]పూర్వజనుల
వర్తన మఖిలైకవర్ణనీయంబు
వారివంశంబున వసుధపైఁ బుట్టి
య[9]రసి నే రాజునై యవనియు నేలఁ
గటకటా! యిట్టి రాఘవకులంబునకు
ఘటియించె నపకీర్తి కాల్పనే దీని

---

1. క. యెఱుఁగఁడు వో రాముఁ డెఱుఁగఁడుసీత.
2. క. ఖ. లోకోపవాదంబు.
3. క. హృదయంబులో నెంత నెఱిఁగియు రాముం.
4. డివియేల మోహితుండయ్యెననరె.
   క. డిదియేల మిగుల మోహితుఁడయ్యె ననరె,
5. క. ఖ. యెప్పుడు.
6. డోలాయమానమై వెలయ
7. క. మానంబు చలియింప
8. మాపూర్వవిధుల. క. మాపూర్వనిధులు
9. యారసి నేరాజనై యుర్వినేల

నాజన్మశుద్ధాంతమైన యాజనక
రాజతనూజాత రాజబింబాస్య
దేవయత్నమున భూదేవికిఁ బుట్టి
పావనమతియైన పద్మాక్షి సీత
యగునైన నపకీర్తియగుచోట విడువఁ
దగుఁగాని విడువమిందగఁ జెల్ల నాఁడు
భూతలంబున రాజ్యపూజితుండైన
మాతండ్రి దశరథమనుజవల్లభుఁడు
తనసత్యమునకునై తానన్నువిడిచి
తనువుఁ బాయఁడె మున్ను ధరయెల్లఁ బొగడ
నటుగాన గర్భిణియైనను సీత
న[1]టవిలో విడిచెద ననుమానమేల ?
శ్రు[2]తిపారగులును విశుద్ధమానసులు
నతిలోకచరితులు నగు మహీసురలు
నొక[3]ప్రమాదంబున నుజ్వలాచార
వికలత్వమొందరే విధికృతంబుననుఁ
గాదేని కొందఱు కలియుగవేళ
భూదేవు లాచారపుణ్యమార్గంబు
విడిచి ప[4]దంబులు విడువరే యేను
విడిచెద ధర్మంబు వి[5]డిచి వైదేహి" 320

1. నడవిలో.
2. క. శ్రుతిపరాగులు మహిశ్రుతిపరాయణులు.
3. క. నొకప్రమోదంబున నుజ్వలాచారు.
4. క. వేదంబులు.
5. క. విడుతు వైదేహి.

—: లక్ష్మణ భరత శత్రుఘ్నులు కలఁతఁజెందుట; శ్రీరాముఁడు స్థిరసంకల్పుఁడగుట :—

నని విచారింపంగ నాసమయమున
ననుజులు ముప్వురు నాస్థానమునకుఁ
జనుదెంచి యట్లున్న జ[1]ననాథుఁ జూచి
"దనుజారి యే[2]లకో! దైన్యంబు నొందె
వె[3]నుఁబడి యేలకో! విప్రదూషకులఁ
గసిమెదు విధమునఁ గనియెదు మనల
నీచులఁ గ్రూరుల నిర్దయాత్మకులఁ
జూచినకై వడిఁ జూచుచున్నాఁడు,"
అని యిట్లు బలుకుచు నల్లనఁ గదిసి
య[4]నలసన్నిభులైన యాసహోదరులు
నమ[5]లాత్ములై మ్రొక్కి హస్తముల్ మొగిచి
"మముఁజూడ వేటికి ? మ[6]నుజేశ! నేఁడు
నినుఁ జిత్తమున నిల్పి నీపదాబ్జములఁ
గనుఁగొంచు నా[7]చారగౌరవంబెసఁగ
నీకృపాదృష్టిచే నెగడెడు మమ్ముఁ
గైకొని వేడుకఁ గొ[8]నుఁగొనవేల?"

---

1. క. జగతీశుఁ జూచి
2. క. ఖ. రేమకో దైన్యంబు నొందె.
2. క. వెనుఁబడి నేఁడేల.
4. క. యనిలసన్నిభులైన.
5. క. విమలాత్ములై
6. క. మనుజలోకేశ!
7. క. నాచారగారవంబెసఁగ
8. క. గైకొనవేల.

యను వారివాక్యంబు లారామవిభుఁడు
విని[1] యప్పుడెంతయు వేదనఁబొంది
యూరసి తనతోడ నటము[2]న్న వేగు
వారు చెప్పిన జనవాదంబు తెఱఁగు
నం[3]తయు నెఱిఁగించి యనుజన్మలార!
"విం[4]త లీవార్తలు వింటిరే మీరు
ఖ[5]లులచేఁ దగ శ్రుతి కలియుగవేళఁ
బలుమాఱు దూషింపఁబడినచందమున
నొకట నొచ్చెములేక యు[6]న్నట్టిసీత
యకట! లోకులచేత నా[7]డికపడియె,
భవభీతుఁడగు యోగిభావంబులోన
వివరించి మ[8]మతఁ బోవిడుచుచందమున
నప[9]వాదభీతుఁడనైన నాచేత
విపులాతనూజాత విడువంగబడియె."
అని రామచంద్రుఁ డిట్లాడు వాక్యముల
విని తమ్ములెంతయు వే[10]దనఁబొంది

---

1. వినియప్పుడింతయు.
2. నటమున్న వేగు. క. నటమున్న వేగు. ఖ. నటయున్ననరులు.
3. క. నంతయువింటిరె యనుజన్మలార!
4. క. వింతవార్తలు నేఁడు వింటిరే మీరు.
5. క. ఖలుచేతమస్తుతి కలియుగవేళ.
6. క. యుండిన సీత, ఖ. యుండియు సీత.
7. క. ఖ. నారడిఁ బడియె.
8. క. మమతతో.
9. క. నపవాదభీతుండనైతి నే ననుచు.
10. ఖ. వేదననొంది.

"విభున కీదుర్వార్త వీనులఁబడుట
యభిమానవతిపాప మక్కటా!" యనుచు
నుండిరి; వారిలో నుర్వీశు భరతుఁ
డొండొక యెలుగున యోచించి పలికె,
"పా[1]వనచరితంబుఁ బరికించి కపిల
గో[2]వు సంపాదించి కొలుచుచు నుండి
నృపవర! యాగోవు నీచయోగమున
విపినంబులోపల విడుచునే ఘనుఁడు 340
మున్ను జానకి య[3]గ్ని ముఖమున సురల
ని[4]న్నను మెప్పించి నిర్దోష యయ్యె
న[5]ది నీవు మఱచి నీవాదుష్టచరుల
వదరులువిని సీత వ[6]దలఁజూచెదవు
చాలమందుచు నాకసముఁ గ[7]బళించు
లీల నుప్పొంగి నాలుకలుఁ గ్రోయుచునుఁ
గనలెడు యగ్నిలోఁ గ[8]దలకయున్న
జనకనందనఁ జూచి సదయుఁడై మింట
ఘనవిమానస్థుఁడై కదలక నిలిచి

---

1. పావనచరిత్రంబు. క. పావనమతిఁ బూని
2. ఖ. గోవులు పాటించి.
3. క. యగ్ని ముఖమున నిలిచి.
4. నిన్ను మెప్పించి నిర్దోషియయ్యె.
5. క. అదినేఁడు మఱచితిరా దుష్టచరుల
6. క. వదలఁజూచెదరు.
7. క. కబళించి.
8. క. కదలక నిలిచె.

మనతండ్రి దశరథమానవేశ్వరుఁడు
'ప[1]రమపతివ్రతాభరణ మీసీతఁ
బరికింపు మ[2]ఱియొండుభావంబు వలదు
యీ[3]కాంతనడ[4]వడి నినకులాధీశ !
మా[5]కులంబెల్ల నిర్మలకీర్తిఁ బొందె
నీసతి కోడలై యొ[6]సఁగుచు నునికిఁ
జేసి యుత్తమగతి సి[7]ద్ధించె నాకుఁ
బుత్రశోకంబునఁ బోయిన నా[8]కు
సుత్రామలోకంబుఁ జొరఁబూట గలదె'
యని పూని నీ[9]తోడ నాడినమాట
మనుజేశ ! నే[10]ఁడిటు మఱువంగఁ దగునె
పలుమాఱు నిజముగా బ్రహ్మాదిసురలు
పలికినచందంబుఁ బ[11]రికింపు రామ !
మోదించి జగమెల్ల మ్రొ[12]క్కఁగ నలరు

---

1. క. పరమపతివ్రతాభరణమగు సీత.
2. క. మఱియొండు భావంబు లేదు.
3. యీకాంతనడవడి యినకులాధీశ!
4. క. నడువడి.
5. క. మాకులంబునకెల్ల మహి కీర్తినొందె
6. క. యొసఁగుటవలన.
7. క. సిద్ధించెఁగాక.
8. క. మాకు.
9. క. మీతోడ.
10. క. మీరిట్లు.
11. క. పాలింపు రామ !
12. క. మ్రొక్కంగ వరులు.

వైదేహి నీభంగి వలదుపేక్షింప
నిటులగు కెట్టేఁగియు నేలకో! నేఁడు
కటకటా! మనమునఁ గఠినుండ వైతి"
వని కైకతనయుఁడిట్లాడు వాక్యముల
విని పల్కె రామభూవిభుఁడు త[1]మ్మునికి,
"జనకనందనఁ బు[2]ణ్యచారిత్రఁ జూచి
యనుజన్మ! ప[3]లికితి వ్యర్థవాక్యముల
వదలని లో[4]కాపవాదంబు నన్ను
హృదయశూలముబోలె నెరియింపఁ దొ[5]డఁగె
నిప్పుడు ననుఁబొందె నీయపకీర్తి
చె[6]ప్పవే నేనేమి? సేయుదుఁ దండ్రి!
యెందును స[7]త్కీర్తి హీనమానవులు
బొం[8]దితో నుండినఁ బోయిన నేమి?
సహజపుణ్యుఁడు హ[9]రిశ్చంద్రుండు మఱియు
నహుషపురూరవుల్ నరనాథవరులు
పొ[10]గడొంది సత్కీర్తిఁ బొందిరి తొల్లి
జగతిపైఁ దగు సదాచారవర్తనులు

1. క. తమ్మునకు.
2. క. పుణ్యచారిత్రఁగూర్చి
3. పలికిన యర్థవాక్యము లు. క. పలికితి వరుహవాక్యముల.
4. లోకోపవాదంబు నన్ను.
5. క. దొణఁగె.
6. క. చెప్పెద.
7. క. నపకీర్తి హీనమానవులు.
8. క. బొందితోడనె యుండిపోయిరి గాన.
9. క. హరిశ్చంద్రుడు ధైర్య
10. పొగడొంద సత్కీర్తిఁ బొందుదు రెపుడు.

సుతులైన హితులైనఁ జుట్టంబులైన
సతులైన నపకీర్తి సంధిల్లెనేని
సుతులేల? హితులేల? చుట్టంబులేల?
సతులేల? తమప్రాణసమబంధులేల?
యొఱుకమై యొకకొందఱట్టి యాడికకు
వెఱచి సామ్రాజ్యంబు విడువరే మున్న,
అనఘాత్మ! మఱికొందఱర్థంబు విడిచి
చనరైరె మేను విసర్జించరైరె
భ్రాం[1]తిసేయక యింతిఁ బాయుదు నిపుడు
ప్రాం[2]త కుప్పసమూడ్చు పాముచందమున
భర[3]తుఁడ! విను నన్ను బ్రతుకఁజూతేని
మఱి[4]యాదగాదిట్లు మాతోడఁ బలుక"
నని రాఘవుఁడు వ[5]ల్క నపుడు లక్ష్మణుఁడు
కనలుచుఁ గర[6]ములు కంపింపఁ బలికె.
"అక్కటా! రఘునాథ! యపవాదభీతిఁ
దక్కక విడువంగఁదగునె వైదేహిఁ
బ[7]డఁతిఁ బోవిడిచిన పాతకి వెడల

---

1. క. నాతిని విడిచెద నరనాథతనయ.
2. క. పాఁతకూరం బూడ్చు పాముచందమున.
3. క. భరతుఁడ! నీవు నన్ను బ్రతుకఁజూతేని
   ఖ. భరతుఁడ! యిఁకనన్ను బ్రతుకఁజూతేని.
4. క. మఱుమాటలాడకు మాతోడనీవు.
5. క. ఖ. బల్కు.
6. క. గలమర్లు కప్పించి పలికె. ఖ. గన్నులు కంపింపఁ బలికె.
7. క. పణఁతిఁ బోవిడిచిన పాపిష్ఠి వెడల

న[1]డువంగ నోడునో యట దల్లినైన
జ[2]నకభూవరజాత జగదేకమాత
ననఘుల[3]క్షణపూతయైన యాసీత
విడిచెదనంచు భా[4]వించెదవేమి?
విడువనున్నాఁడవో వి[5]పరీతబుద్ధి
జననాథ! రా[6]ణివాసముల రక్షింపఁ
జనుఁగాక విడుచుట శాస్త్రమే? యెం[7]దుఁ
బర[8]మపావనిసీతఁ బ[9]లికినయట్టి
ధరణి జనులఁబట్టి దండింతు నేను
బౌద్ధనాస్తికధూర్తపాషండయవన
సిద్ధాంతములచే నిషిద్ధింపబడిన
నిర్మలశ్రుతి మహీనిర్జరోత్తములు
ధర్మా[10]త్ములై పాయఁదలఁతురే రామ!
యి[11]ది విచారింపు మీ[12]కిప్పుడేనరయ

---

1. క. నడకంగఁ దోలునె అనితల్లినైన.
2. క. జనకభూవరుజాత.
3. క. లక్ష్మణుప్రాత.
4. భావించెదవేని
5. విపరీతబుద్ధా.
6. క. రాణివాసములు రక్షింప.
7. యందు.
8. ఖ. పరమపావన సీత.
9. క. బల్కినయట్టి.
10. క. దుర్మతులై పాయఁదోలరె రామ!
11. ఖ. యిదివిచారింపుమా యేర్పడ నీకు
12. మీకిప్పుడేనరయ.

నె[1]దురుచెప్పఁగవలదేల యీతలఁపు?"
అని పల్కుచుండంగ నాగ్రహంబెత్తి
యనియె శ[2]త్రుఘ్నుఁడాయవనీశుఁ జూచి
"వినురామ! యిట్లు గావించెదవేని
యనుమానమేటికి నసువుల విడుతు
జననాథ! నీచేతఁ జచ్చినవాని
కనిమిషత్వము కల్గు నది నిజంబరయ
ధరణీశ! నీసహోదరులైన మమ్ముఁ
బొరిగొని చావులబుద్ధులు వినుము, 380
యర్కకులేశ! వాలమ్ములకంటెఁ
గర్క[3]శమైన నీకఠినవాక్యముల
నెల్లజనంబులహృ[4]దయముల్ మిగులఁ
జొ[5]ల్లులు వోయెనో! చిత్తంబు కాదు
యీ[6]కింవదంతికి నింమకుఁ బొందు
కా[7]కుండు తెలుఁగవే కాకుత్స్థనాథ!
ప్రసవకాలము సమీపంబైనవేళ

1. మెదురుచెప్పఁగఁ గలడేల యీతలఁపు.
 క. యెదురుచెప్పఁగఁగలదె యేలయీతలఁపు
 ఖ. యెదురు చెప్పఁగనేల యేలయీతలఁపు.
2. క. శత్రుఘ్నుఁ డయ్యవనీశుతోడ.
 ఖ. శత్రుఘ్నుఁడు యవనీశుతోడ.
3. క. కర్కశమైన దీకఠినవాక్యములు
4. క. హృదయంబులెల్ల.
5. జల్లులు.
6. క. నీమహిదంతికి యింతికిబొందు.
7. క. గాకుండు తెలుఁగుదు కాకుత్థనాథ!

వెసఁ దెంపుమై సీత విడువఁజూచెదవు
భా[1]వింప వృద్ధుల బాలుర సతుల
నేవెం[2]ట దూషింపఁ జెట్టి దుర్మతియు
నటుగాక నినుఁబాసి యవనితనూజ
యె[3]టుల బ్రాణముఁ[4]బట్టు? నినకులాధీశ!
యే[5]ణశాబకనేత్రి యీసీతఁ బాసి
ప్రా[6]ణముల్ మేనిలోఁ బదిలంబులగునె"
అనిన శత్రుఘ్నువా[7]క్యములకు రాముఁ
డను[8]జవర్గముతోడ నల్లనఁ బలికె,
"పా[9]యుదు నేమైనఁ బ్రాణంబులైన
వే[10]యేల? మిమ్మైన విడుతునే ననిన
సడి[11]కి నోడిన యేను జగతీతనూజ
విడుచుట యిదియెంత వి[12]స్మయంబరయ" 390

1. క. భావించి వృద్ధులు బాలలు సతుల
2. క. నేవెంటదూషింపు నెట్టిదుర్మతులు.
3. ఖ. యెట్లుబ్రాణముఁబట్టు
4. క. బట్టు.
5. యేంణాకజనుతయీ సీతఁబాసి ఖ. యేణశాబనేత్రి.
6. క. ప్రాణంబు మేనిలో ధరియింపఁగలదె.
7. క. వాక్యము విని రాముఁ
8. క. డనుజవర్గములతో నల్లనం బలికె
9. క. పాయుదు మిమ్మైనఁ బ్రాణంబులైన.
ఖ. పాయుదు మేనైనఁ బ్రాణంబులైన.
10. వేయేల మిమ్మైన విడుతునే నైన.
11. క. సడికి నోడితినేని జగతితనూజ.
ఖ. సడికివనేను యాజగతితనూజ,
12. ఖ. విస్మయంబయ్యె.

నని[1] రాఘవుండింక నవనిజ విడుతు
నని నిశ్చయముసేసి య[2]నివార్యుఁడైన
శత్రుఘ్నుతోడ నాస్థానంబు వెడలె
ధాత్రీశ! భరతుండు దైన్యంబుతోడ.
అ[3]డగొనియున్నశోకాటవిఁ జి[4]క్కు-
పడిన రామునిఁ జూచి పాయంగలేక
సౌమిత్రి యుండె; నాసౌమిత్రిఁ జూచి
రాముండు పలికె దు[5]ర్వారవాక్యముల.

—: శ్రీరాముండు సీతనుఁ గొనిపోయి యడవుల వదలి రమ్మని లక్ష్మణుని నాజ్ఞాపించుట :—

"తడయక తమ్ముఁడ! త[6]లఁ ద్రెవ్వ వ్రేయు
మడిదంబుఁ గొనినను న[7]నుమానమేల?
కాకున్న సీత గంగాతీరమునకుఁ
దో[8]డ్కొనిపొమ్ము దుర్యుక్తులుమాని
యీ[9]కాంత విడిచిన యిట్టిదోషంబు
మా[10]కె కానిమ్ము లక్ష్మణ! నీకు లేదు

1. క. ఖ .అని రాఘవేశ్వరుండవనిజ విడుతు.
2. క. యూవార్యుఁడైన
3. క. అడగొనియున్నదుఃఖాటవిఁ జిక్కు-
4. జిక్కు-.
5. దుర్వారవాక్యములు.
6. క. తలఁద్రెగ వ్రేయు.
7. ఖ. ననుమాన ముడిగి.
8. దోడ్కొనిపొమ్ము యుక్తులు మాని లెమ్ము.
9. క. ఖ. ఆకాంతవిడిచిన యట్టిదోషంబు.
10. క. మాకుఁగానిమ్ము.

నే[1] నీకు మ్రొక్కెద నీదయమాని
జా[2]నకి విడువుము జాహ్నవీపొంత."

—:లక్ష్మణుండు జానకిఁ దోడ్కొనిపోయి గంగాతీరమున వదలివచ్చుట :—

అని కర్ణశూలంబులగు మాటలాడ
విని మారువలు[3]కంగ వెఱచి లక్ష్మణుఁడు
విన్ననై తలవాంచి వె[4]ఱఁగంది యున్న
క[5]న్నుల నీరాఁగి కడుఁదెంపుతోడ
ధీర[6]త సూతునిఁ దేఱఁగొప్పఁ జూచి
"తేరా[7]యితముసేసి తెమ్ము నీవిప్పు
డనవుండు వాఁడును నౌ[8]చిత్యమెఱిఁగి
యనువైన యరదంబు నచటికిఁ దెచ్చె.
అ[9]ప్పుడు సౌమిత్రి యాస్యంబుతోడి
యొ[10]ప్పుఁగైకొని చంద్రుఁడొక్కరీతయ్యె.

1. క. యే నీకు మ్రొక్కెద నిదియె నామనవి
2. క. జానకి విడువుమీ జాహ్నవిపొంత
   ఖ. జానకి విడువుమా జాహ్నవిపొంత
3. క. బలుకంగ.
4. వెండి యార్పడర. ఖ. వెండి నిట్టూర్పడర.
5. క. కన్నులారాగ్నికణములు దొరుగ. ఖ. కన్నులనీరాంగి కంఁదెంపుతోడ.
6. క. ధీరతసుమంతునిఁ దేరంగఁ జూచి. ఖ. ధీరత సూతునిఁ దేరంగఁ జూచి.
7. క. తేరతివేగంబె తేఁనిన. ఖ. తేరతివేగంబె తెమ్మునీవనియె.
8. క. నౌచితంబెఱిఁగి.
9. క. అప్పుడు సౌమిత్రి యశ్యంబుతోడి
10. యప్పుఁగైఁకొని. క. వొప్పుఁగైఁకొని చంద్రుఁ డొకరీతియయ్యె.

తలఁపులోఁ "దమసహోదరియైన సీత
కలజడి పుట్టినే" యని తలపోసి
విలపించుగతిఁ దోఁచె వెస మహీజములు,
కలయఁబర్విన వి[1]హగ మరుతంబుననుఁ
"బరమపతివ్రతాభరణమై యకట !
దు[2]రపవాదమునుఁ బొందునె సీత" యనుచు
ది[3]క్కు తానై తొల్లి దిక్కను లేమ
దిక్కుల జనుల సందేహ మెంతయునుఁ
బాయఁగ దోయిటఁబట్టి వెలుంగు
నా[4]యసదిబ్బయో యనఁ దోఁచె నినుఁడు.
అరదంబునెక్కి రామానుజుఁడపుడు
ధరణిజయింటికిఁ ద[5]గ వచ్చునపుడు
తెరువున సమనేలఁ దేరియశ్వములు
ధ[6]రణిపై బడియెఁ జిత్రంబదియనఁగ
నయ్యె[7]డ సారథి యందంద తరమ
నొ[8]య్యన రథమును నొకరీతిఁ జనియె.

---

1. విహంగవరుతంబులును. క. విహంగమహితలము.
2. నిరపవాదముబొందునే సీతయనుచు.
క. దురవస్థమునఁ బొందునే సీత యకట.
ఖ. దురపవాదంబునఁ బొందునే సీత యనుచు.
3. క. ఖ. దిక్కు తానై తొలిదిక్కులలేమ.
4. నాయసదిబ్బమో యనఁ దోఁచె నినుఁడు.
క. నాయసలకారమనఁ దోఁచె నినుఁడు.
5. ఖ. దావేఁగుచోట.
6. క. ధరణిపైఁ బడియె విచిత్రఁబుగా నపుడు.
7. నయ్యెడ సౌమిత్రి యందందతరమ,
8. నొయ్యన రథమేది నొకరీతిఁ జనియె,

పొ[1]గులురెట్టింప నప్పుడు మహీతనయ
నగరుఁ జేరఁగవచ్చి నరనాథచంద్ర!
యంతట నారావణాంతకుతమ్ముఁ
డం[2]తమెయిని దుఃఖ మంతరంగమున
నంతకంతకు మీర నరదంబు డిగ్గి
యంతఃపురముఁ జొచ్చి యం[3]తంతఁ గాంచి
చక్కఁజాగిలి మహీజకు భక్తితోడ
మ్రొ[4]క్కి యచ్చట నధోముఖుఁడయ్యె; నంత
నానందమునఁ బొంది యార్ద్రవా[5]క్యముల
జానకి యూ[6]ర్మిళాజానితో ననియె.
"జ[7]నతానిరంతరసౌఖ్యదాయకుఁడు
మనుజనాయకుఁడసమానసాయకుఁడు
తగునని నామీఁద దయఁ[8]జేసి రాత్రి
తగ[9]వుమీరఁగ నాకుఁ దగు వరంబిచ్చె
నెం[10]దుఁ బుణ్యాత్ముల నెఱిఁగి నిష్ఫలత

1. క. పొగలు.
2. క. అంత యొదిరిన దుఃఖ మంతరంగమున.
3. క. యత్తరిఁ గాంచి, ఖ. అంతఁ గాంచి
4. మ్రొక్కి యంతట. క. మ్రొక్కి యచ్చట నవన్ముఖుఁడై యుండె
5. వాక్యములు.
6. యూర్మిళాజాని కిట్లనియె.
7. క. జనక నిరంతర.
8. క. దయఁజేసిరాత్రి
9. క. ఖ. నగుచు నేనడిగిన యావరంబిచ్చె.
10. క. యెందునం బుణ్యాత్ము లెఱిఁగి నిష్ఫలత

పొం[1]దునే పాశంబు పొందునుగాక
యచటికి నని చెదనన్న మీయన్న
వచనంబుఁ జెల్లింపవ[2]చ్చితే యన్న !
ఘనసారచందనకస్తూరికాది
విను[3]తవస్తువులును వివిధవస్త్రములు
మునులకు న[4]చ్చోట మునికాంతలకునుఁ
గొనివత్తు మనకు నెక్కుడుమే[5]లు కలుగు"
న[6]నవుండు విని యపుడశ్రుతోయములు.
కనుగవఁ దొరుఁగ నాఁగాదనరాక
రామునిపనుపు దుర్వారంబు[7]గాన
నే[8]మియు ననలేక యిట్లూరకుండె.
ప్రచురనానారత్నపటలగాంగేయ
ర[9]చన నొప్పెడు రఘురాముపాదుకలు
కనకంబులును వస్త్రగంధమా[10]ల్యాదు
లును మృగచర్మంబులును రత్నములునుఁ

---

1. క. బొందునె యాపరం బొందునెకాని
2. క. వచ్చితే నేఁడు
3. క. వినుతవస్త్రములును వివిధవస్త్రములు
4. క. నచ్చోటి.
5. క. మేలుగాదె.
6. క. ననవిని లక్ష్మణుండశ్రుపూరములు.
   ఖ. అనవుండు విని యపుడశ్రుపూరములు.
7. క. గాని.
8. క. సౌమిత్రి మిగుల విషణ్ణుఁడైయుండె.
9. రచనమొప్పెడు. క. రచననొప్పగు.
10. క. మాల్యములు.

డేరిపైఁబెట్టి వైదేహి కౌసల్యఁ
జేరి దండమువెట్టి చేమోడ్చి పలికె.
"కాననంబున మునికన్యకాజనముఁ
గా[1]నఁ బోయెదు వేడ్క కలదు నాకనుచు
వి[2]న్నవించిన రామవిభుఁడు నామాట
మ[3]న్నించె నాకు లక్ష్మణునిదోడ[4]నిచెఁ
గాన మీయానతిఁ గదలి యీ[5]క్షణమె
కానఁగఁబోయెదఁ గా[6]ననం" బనిన
జనకజఁ జూచి కౌసల్య యిట్లనియె :
"వని[7]త! యెట్లేఁగెదు వనభూములకును
శార్దూలహర్యక్షశ[8]రభ భేరుండ
దుర్దమదైతేయదుర్గమంబచట
మోమును న[9]ధరంబు ముద్దియనీకు
నేమకో! వా[10]డె నేఁడిది కొఱగాదు"
యనినఁ గౌసల్యతో నవనిజ పలికె.
"వినుడు మీ తనయుండు వివిధబాణముల

1. ఖ. గానఁబోయెద వేడ్కగలదు నాకనుచు.
2. ఖ. విన్నవించిన రామవిభుఁడన్నమాట
3. క. మన్నించి నాకు లక్ష్మణుతోడుఁ బనిచె.
4. ఖ. వనిపె.
5. యాక్షణమె.
6. క. కాననంబరయ.
7. క. వనిత ! యేట్లేఁగెదె.
8. క. సమయభేరుండ, ఖ. సమరభేరుండ
9. క. యరతంబు
10. క. వాఁడినదిది కొఱగాదు.

బలవంతులగు దైత్యపతులఁ గ[1]య్యములఁ
గొలఁదిపె[2]ట్టఁగరాని కోటులఁ జంపె
నదిగాన పావనమైన యాపనము
హృదయేశుకరుణమైనీక్షింతుని[3]పుడు
మా[4]నక రామనామము జపియింపఁ
గానేల కొఱఁగామి కలుగు నాకిపుడు?
చి[5]త్తంబు మీమీఁదఁ జెయువులు నాకు
న[6]త్త! నీయడుగులయందె వర్తించు
నటు[7]గాన మీకృప నచట సేమంబు
ఘటియించునని మ్రొక్కి కదలెద" ననుచు
సీత యప్పుడు ప్రదక్షిణముగావచ్చి
జాతమోదమునఁ గౌసల్యకు మ్రొక్కి
కమలాక్షి పిదపఁ గై[8]కకు సుమిత్రకును
గమనంబుఁ జెప్పి వేగమె మ్రొక్కి కదలె.
అప్పుడాజానకి నరదమెక్కించి
కప్పినవగల గద్గదకంఠుఁడగుచు
సూతుతో దశ[9]రథసూనుఁ డిట్లనియె.

---

1. క. కయ్యమున.
2. క. పెట్టఁగ.
3. వనము.
4. క. మానక రామనామమును జపింప.
5. చిత్తంబునోడపులు చెయువులునాకు. క.చిత్తంబు మీమీఁదఁ జేయుట నాకు.
6. క. నత్త ! మీయడుగులయందు వర్తింతు.
7. క. అటుగాన మీకృపాయలమిసేమంబు.
8. గైకను.
9. దశరథసూతి.

"ఈ[1]తేరి హయముల నిపుడు వేపఁజపు"
మనవుండు సారథి యారాజత[2]నయుఁ
గనుఁగొని నివ్వెరఁ గడుఁదూలి పలికె.
"ఇత్తరి లక్ష్మణ! యీ తురంగముల
చిత్త మేనెఱుఁగుదుఁ జెప్పెద వినుము
కళ్లెం[3]బు రాగివాగలు కశాహతియుఁ
బె[4]ల్లైన ఝుంకెయు బెరయించునపుడు
సరసుఁ డెక్కెడుచోట జవనాశ్వములకు
నిరుమూఁడు చో[5]టుల నేపారుబుద్ధి
యనిలోన నడు[6]రేయి నసిమోక్షణమునఁ
జనిచని తాఁకుచో స[7]రసాన్నరచన
హా[8]రులకుఁ గల్గు నీయైదుచోటులను
ని[9]రుపమజ్ఞానంబు నృపవంశచంద్ర!
జ్వా[10]రయోగమున మూర్ఛసంతాడనమునఁ
దుర[11]గంబులకు భీతితోఁచునీరెంట 450

---

1. క. నీతేరుహయముల నిపుణతఁ బనుపు
2. తనయ. ఖ. సుతుని.
3. ఖ. గళమున రాగివాగెలగళాహతులు
4. క. వెల్లని ఝుంకెలు. ఖ. బెల్లైన.
5. క. చోట్లను.
6. క. నడురాత్రియను మోక్షణమున. ఖ. నడురాత్రియసు మోక్షణమున.
7. క. శిరసున్నరచన.
8. క. హరులకుఁ గణఁగునీయారుచోటులను.
ఖ. హరులకుఁగల్గు నీయ్యేదుచోటులను.
9. ఖ. నిరతవిజ్ఞానంబు నృపవరచంద్ర!
10. క. జరయోగమున.
11. తురగంబునకు భీతితోఁచెను రెంట.

నభి[1]షేక మొనరింప నర్చింపఁ దనకు
వి[2]భుఁడు పట్టముఁగట్టి విను నివాళింప
నవతృణాగమభూషణప్రాప్తులందు
న[3]వృఁ దేజులకు ముదమారుచోటులను
దురమున రిపునికైదువులచే రా[4]తు
కరచరణాదివైకల్యంబు లేక
తనకంటె ము[5]నుపడఁ దావానిఁ జూచి
యినవంశ ! నగువాజి యీయొక్కచోట
ననలంబు మృత్యుశస్త్రాస్త్రసంకటము
తనకు నొందినచోటఁ దను వేఁడునపుడు
నర[6]నాయకారోహణంబులగతుల
బెరయుచోఁ బట్టెడ బిగియించువేళ
నాహవక్షోణిలో నడరు ధైర్యంబు
వా[7]హానంబులకు నవ్యప్రదేశముల
శర[8]ముతాఁకున వీరచయవీక్షణమున
బి[9]రుదాంకకాహాళభీషణధ్వనులఁ

---

1. క. నభిషేక మొనరించి యర్చింపఁదనకు.
2. క. విభుని పట్టముఁగట్ట విను నివారింప.
3. క. నవృఁదేజులకు ముదంబారుచోటులను.
4. రవుతు
5. క. మునుపాడఁదానునుఁజూచి.
6. క. నారయకారోహణంబులగతుల
7. క. వాహనంబులకు జనప్రదేశంబు.
8. క. చనిచోటతాఁకు నత్క్షణమాత్క్షణమున.
9. క. బిరుదారకాహాళభీషణధ్వనుల.

జతురఁ డె[1]క్కెడిచోట జనియించుఁ బులుక
తతి[2] నాల్గుచోటులఁ దగు వాహములకు
నను[3]చితవిధమున నస్థానఘాత
మునఁ బాదచారుండు మొ[4]త్తినచోట
జర[5]యొత్తివచ్చుచోఁ జరణాక్షిహాని
సరసాత్మకుఁడుగాని ప[6]రుఁడెక్క లేఁడు
పోరికిఁ జనకున్నఁ బూజలేకున్న
వా[7]రువ మెనిమిదివంకల వగచు
వి[8]భుఁగన్నచో నాజి విహరించుచోట
శుభము నాయకునకు సూచించునపుడు
కల[9]గన్నచోఁ దనకాలక్రమంబుఁ
దెలియుచో గోడిగ దృ[10]ష్టించునెడనుఁ
బరిణమించినఁ గట్టుపట్టు డగ్గరిన
ధర[11]ణీశచంద్ర! సైంధవరత్నములకు

1. క. జైతురఁ డెక్కెడుచోట.
2. క. తతి నాల్గుచోటులఁ దగు హయములకు
3. అనుచితవిధమున నా స్థానఘాత.
   క. అనుచితక్రమమున నతనికిఁ దెలియ
4. క. మొక్కినచోట.
5. జరయొత్తి.
6. జనుఁడెక్కతరుని
7. వారువయెనిమిది.
8. క. విభుఁగన్నచో వాజి విహరించుచోట.
9. క. కలఁగన్నచోట నాకాలాక్షంబు.
10. క. దృష్టించునపుడు
11. క. ధరణీశచంద్రుని ధైర్యరత్నములు.

నెనిమిది చోటుల[1] నేపారు నుబ్బు
జనియించుఁ జెప్పెద సకలంబు వినుము.
తనపతిఁ దె[2]గడుచోఁ దర్కింపఁ దన్నుఁ
గొనియాడుచో రాతు కూలకము[3]న్న
తా[4]నేలఁ బడుచోటఁ దనమేన నొక్క
యూ[5]నంబు కలుగుచో నుర్వీశతిలక !
తనకు గో[6]డిగ సముద్భవమైనచోట
నన[7]ఘాత్మ! వీనికి నైదింటలజ్జ
యీ[8]యశ్వరత్నంబు లెఱిఁగి వర్తించు
నా[9]యవనీశ్వరుండనిఁ గాంచు జయము,
అనుచితక్రమమున కరుగంగ వలసె
నను[10]జాలి నీ తేరి హరులాత్మఁదూఱి
యెఱిఁగినవాఁడవై యేలరా యురక
తఱిమెదు సూతుండ! ధర్మమే నీకు
న[11]క్కటా! జానకియలజడిఁ జూచి

1. క. హేషారవంబు
2. క. గెడయుచోఁ దర్కించురిపుని.
3. క. మున్నె.
4. క. తా నేలఁబడుఁగాక తనమేన నొక్క.
5. క. యూనంబుగలిగిన నుర్వీశచంద్ర!
6. గొళిగ.
7. క. యనఘాత్మ! తేజలై దింట లజ్జ.
8. క యీయశ్వహృదయంబు నెఱిఁగివర్తించు.
9. క. నాయవనిపాలుఁడనిఁ గాంచు జయము.
10. క. ననఁజాలవీరీతి హరులాత్మఁ దెలిసి.
11. క. అక్కడ జానకి యలమటఁ జూచి.

పొ[1]క్కుచునున్న యీభూదేవి నేఁడు
సైరింపరాని మాచరణఘాతముల
నూ[2]రి నొప్పింపఁగ నుచితమే మాకు
నా[3]యోధనమున మాయానంబు వర్ణ
నీ[4]యంబుగాని యీనెలవులఁ గాదు
జ[5]నకజ డించి రాజాలము మేము
విను[6]మని మనమున వేదన హరులు
కా[7]నంగఁబడునట్లుగా నెఱిఁగించెఁ
బూ[8]నఁజాలము జాలప్రౌఢభావమున
నైనను జూడు నా[9]హస్తకౌశలము
భానువంశోత్తమ! పఱపెద హరుల"
నని లక్ష్మణునితోడ నం[10]తయుఁ దెలియ
వినుపించి హయముల వేగంబె పఱపె.
చను[11]సీతఁ బొడగని సాకేతపురికి
జని[12]తశోకానేకజనలోక మగుచు

1. క. పొక్కుచునున్నదీభూదేవి యిపుడు
2. క. నోలి నొప్పింపఁగ
3. క. కయ్యంబులోన మాగమనవర్ణంబు.
4. క. నెయ్యంబుగా దిటు నెలవునఁ జూడ.
5. క. జనకజ దించిటఁ జనజాల మేము.
6. క. వినుమని తనమది వేదనతెలియ.
7. క. కానంగఁ బడునట్లుగా నాకుఁ జెప్పి.
8. బూనె చలాచలప్రొద్దు భావమున.
9. క. మాహస్తకౌశలము.
10. క. నన్నియుఁ దెలియ
11. క. చను సీతఁ గనుఁగొని సాకేతపురము.
    ఖ. చనుసీతఁ బొడగని సాకేతపురము.
12. క. జనితలోకానికి సమవేతమగుచు. ఖ. జనితశోకానీకజనలోకమగుచు.

వలదు పో[1]వకుమని వారించుకరణిఁ
జలియించు నా[2]నాధ్వజంబులు నమరె.
చనుచోట ముం[3]దఱ జనకనందనకు
వినవచ్చె జంబూకవి[4]కృతనాదములు,
కిలఁ[5]గుచు లేళ్లు మార్గము దాఁటిపోవఁ
దో[6]లఁగక పొడచూపె దుష్టోరగములు,
ఆతేరు పలుమాఱు నట్టిట్టువ[7]డియె,
సీతకు నదరె దక్షిణలోచనంబు
నాదుర్నిమిత్తంబులన్నియుఁ గాంచి
వైదే[8]హి పలికె దేవరునితో నపుడు.
"ఈ[9]యపశకునంబులిన్నియుఁ గంటి
నేయె[10]డ నిటమీఁద నేమికాఁగలదొ!

---

1 క. పోవకుమంచు.
2. క. నానాధ్వజంబుల నమరె.
3. ముందట.
4. ఖ. విదృతనాదములు.
5. కలఁగుచు లేళ్లు మార్గముదాఁటి పరచె.
క. కలఁగుచులేళ్లు మార్గముదాఁటిపరిచి.
ఖ. కలఁగుచు లేశమాత్రము దాఁటిపోవ
6. క. తొలఁగక పొడచూపె దుష్టోరగంబు,
ఖ. నొలఁగక పొడచూపె దుష్టోరగములు
7. క. పడియె. ఖ. నట్టుబడియె.
8. ఖ. వైదేహి పలికెనావరుసతో నపుడు.
9. క. యీ యపశకునంబులిన్నియు.
ఖ. యీయపశకునంబులెన్నియు.
10. క. నియ్యెడ నిటమీఁద నేమికాఁగలదొ.
ఖ. నీయెడ నిటమీఁద నేమికారణము.

శరణార్థివరుఁడు కౌసల్యాప్రమోద
కరుఁడు భూవరుఁడు సౌఖ్యమునొందుగా[1]త!
సమరంబులోన రా[2]క్షసపతంగములు
సమసె నెవ్వని ఘోరశరవహ్నిశిఖల
నాయినకులునకు నతులమోదంబు
నా[3]యురారోగ్యంబులధికమౌగాక!
తెగువ నెవ్వఁడు ఖరుఁద్రిశిరదూషణుల
ముగురఁ దాఁ బంచత్వమునఁబొందఁజేసె
నామహాభుజుని బాహార్గళంబునకు
సేమంబు జ[4]యమును సిద్ధించుగాత!
దైతేయరిపు[5] నురస్థలమేలు లోక
మా[6]త యిందిర నీరుమానిసి యనఁగ
సభ్ర[7]గంగామౌళియాఁదల నుండ
శుభ్రాం[8]శుఁడిందలి శుక్తి యనంగ
నా[9]రయ సకలలోకాధారమైన

---

1. క. ఖ. గాక.
2. రాక్షసతరంగములు. క. రాక్షసపతంగముల.
3. నాయువు నిత్యసౌఖ్యము నొందుగాత.
4. క. జయమని సిద్ధించు గాక.
5. క. నురస్థలములో నొలుక.
6. మాత యిందలి నీరుమానిసి యనఁగ.
   క. మాత యిందిర నీరుమానిసె యనఁగ.
7. క. శుభ్రాంశుఁడిక్కడి శుక్తియనంగ.
8. క. సంభ్రమంబులందు వెయ్యపుబంధులనఁగ
9. క. నరయంగ.

ధా[1]రుణిచక్రమిందలి నావయనఁగ
నమరకోటులకెల్ల నా[2]హారమైన
యమృతమిందలి ను[3]రువంశమో యనఁగఁ
ద[4]నలోతు బ్రహ్మాదిదైవతావళికిఁ
గనుఁగొన శ[5]క్యంబుగాని యాశరధి
నలిగి యేవిభుఁడు శరాగ్రంబునందు
ని[6]లిపె నవ్విలుకాఁడు నిత్యుఁడౌగాక!
యేవిభుఁడేలంగ నె[7]పుడు నయోధ్య
కే[8]వలసార్థకీకృతనామ యయ్యె
నట్టిగుణాధారుఁడగు పంక్తిరథుని
పట్టి శోభనములఁ బ్రాపించుగాత!
ఫణిసురాసురయక్షపరితోషదాన
చణులైన యావి[9]భీషణరావణులకు
న[10]భయభయప్రదాయకములై మహిమఁ
బ్రభవించు నేరఘుప్రభు నంబకములు

---

1. క. ధారుణివక్త్రమిందలి నావగాఁగ
2. క. నాధారమైన.
3. మరువంశమో యనఁగ.
4. తనలోన బ్రహ్మాదిదేవతావలికె.
5. క. సౌఖ్యంబుగాని యాజలధి.
6. నిలిపినవ్విలుకాఁడు నిత్యుఁడౌగాక.
   క. నిలిపిన విలుకాఁడు నిత్యమౌగాక.
7. క. నెపుడు నయోధ్య.
8. కేవలసార్థమై కృతనామ్మియయ్యె. క. కేవలమౌసాధ్యకృత సామతూర్య.
9. క. విభీషణ రాఘవులకు.
10. క. అభయప్రదాయక మహిమలై ప్రీతి

యాభరతాగ్రజుఁడఖిలభూప్రజలఁ
బ్రాభవంబున మించి పాలించుగాత!
కలయ మండోదరికన్నీట లంకఁ
బలుమాఱుఁ ద[1]డిపె నేపార్థివోత్తముఁడు
చర్చిం[2]ప దివిజుల సంతాపవహ్ని
నార్చు[3]నావిభుఁడు కృతార్థుఁడౌఁగాక!
నాకునై సకలవానరకులోత్తముల
జోకకుఁ దెచ్చె నేసూర్యవంశజుఁడు
యతఁడు నాప్రాణేశుఁడభిరామమూర్తి
వితతసత్కీర్తుల విలసిల్లుగాత!"
అనియిట్లు బలుకుచు నాందోళపడుచుఁ
జనిచని ముందఱ జగతీతనూజ
నా[4]రంగపూగపున్నాగహింతాళ
పారిజాతాశోకపనసఖర్జూర
సాలవాటికల ద్రాక్షామంటపములఁ
గేళిదీర్ఘికలనుఁ గృతకశైలములఁ
జక్రకారండవసారసహంస
చ[5]క్రమంబుల మహాసైకతస్థలుల
సరసుల వలపించు సరసుల దివ్య

1. క. దడిపిన పార్థివోత్తముఁడు.
2. క. చర్చించి.
3. క. నార్చినవిభుఁడు.
4. క. నారదపూగ. ఖ. నారంగపుంగ.
5. క. చక్రమంబుల ధరసైకతస్థలుల.
ఖ. చక్రమంజళవరసైకతస్థలుల.

పరిమళబంధురప్రసవమంజరులఁ
గ[1]లిగి సమాలోలకల్లోలతతులఁ
దొలఁగుచు మిన్నులతో రాయడింప
ననిమిషానందలీ[2]లావతారములఁ
గను[3]గొన శ్రీవిష్ణుకథయునుఁ బో[4]లి
సంతతమకరకచ్ఛపమహాపద్మ
వంతమై ధ[5]నదునావాసంబె పోలె
య[6]తిగణసేవ్యనానార్థకాండముల
సతతపావనరామచరితంబె పోలె
రా[7]యు నానాపత్రరథనాగతతులఁ
బాయక సంగ్రామభాగంబె పోలె
యమ[8]లతరంగయై యమరు నాగంగఁ
గమలాక్షి జానకి కని సం[9]తసిల్లి
"మున్ను సేసిన పుణ్యమునఁగదా గంగఁ
గ[10]న్నులపండువుగాఁ గంటి" ననియె.

---

1. ఖ. కలిగిన సమలోక కల్లోలతతుల.
   క. గ్రంథములో నీయర్థము లేదు.
2. క. లీలావతారముగ.
3. క. కనుఁగొని.
4. క. ఖ. బోలె.
5. క. ధనదునివాసంబెపోలె.
6. యతిగణసైన్యనానార్థకాండముల, క. ప్రతిగణసేవ్యనానాప్రకారముల
7. క. రాయునా నాకర్ణరథపత్రగతుల.
8. ఖ. నమరతరంగమై నమ్మరునాడు.
9. సంతసిల్లె. క. సంతసమున.
10. క. గన్నులపండువుగాఁ జూడఁగంటి.

అప్పుడు లక్ష్మణుఁడరదంబు డిగ్గి
యప్పుణ్యవతితోడ న[1]య్యోడ నెక్కి
య[2]వ్వలిదరి కేఁగి యవనిజ డించి
నివ్వటిల్లెడువగ నిట్టూర్పు లెసఁగ
నరనాథ! వారలన్నదిఁ దీర్థమాడి
పరిధానములుఁ బూని ప[3]యనమైకదలి
స[4]మదేభహర్యక్షశార్దూలశరభ
సముదగ్రరవముల సందడిఁ గలిగి
పరమభీకరములై బ[5]దరికాతతుల
బెరసి ముప్పదియాఱు బి[6]లముల గిరులఁ
గలిగి ని[7]ష్ఠురశిలాకంటకస్థలము
ఫలవిహీనోదగ్రబ[8]హుళపాదపము
భీషణోన్నతశా[9]ఖిపిచుమందవనము
ఘోషణాద్భుతపక్షికులసంకులంబు
కుం[10]జరాశనఘోరకోటరభుజగ

---

1. క. నావోడ యెక్కి. ఖ. నయ్యోడ యెక్కి.
2. క. యావలి దరికేఁగి యవనిజఁ దెచ్చి.
3. క. పైనమై కదలి.
4. క. సమదభిహరియక్షు.
5. క. బదరికాతరుల. ఖ. బదరికాతరులు.
6. క. బిలములు గిరులు. ఖ. బిలములు కలిగి.
7. క. నిష్ఠురశిత
8. క. బహు పదాపముల.
9. ఖ. శాఖి.
10. క. కుంజరాననకరోత్కటభుజంగ.

పుం[1]జభూత్కృతికర్ణపుటభయంకరము
నగు యరణ్యముఁ జొ[2]చ్చిరంత; వైదేహి
బె[3]గడు నచ్చెరువునుఁ బెనఁగొనఁ బలికె.
"సౌమిత్రి! మునులయాశ్రమములిచ్చోట
నేమకో! పా[4]డగాన మెఱిఁగింపు నాకుఁ
గా[5]న నిందలి మునికాంతల మునుల
సూ[6]నులఁ బటువేషశోభనాకృతులఁ
దమ్ముఁ[7]డ! యగ్నిహోత్రంబులవలనఁ
గ్రమ్మెడు పొ[8]గలేల కానంగరావు?
దావాగ్నిశిఖలచే దరికొన్నతరులుఁ
దీవలుఁబొదలును దృష్టింపఁబడియె.
వినఁబడుచున్నవి విహగనాదములు
వినఁబడ వేలకో! వేదఘోషములు
యారఘుకులవీరు నాగుణాధారు
నా[9]రామచంద్రుని నారామభద్రు

---

1. పుంజభూత్కృత.
2. క. ఖ. జొచ్చియంత వైదేహి.
3. క. బెగడ నచ్చెరువునఁ బెనఁగొనఁ బలికె.
ఖ. బెగడ నచ్చెరువుగాఁ బెనఁగొని పలికె.
4. క. పొడగాన వెఱిఁగింపు నాకు. ఖ. పొడగాన వెఱిఁగింపు మాకు.
5. క. కౌన నెయ్యెడ.
6. సూనులు పటువేషశోభనాకృతులు.
7. క. తమ్ముల యగ్నిహోత్రంబులవలన.
8. క. పొగలేవి.
9. క. నారాచచంద్రుని నారామచంద్రు.
ఖ. నారాజచంద్రుని నారామచంద్రు.

ధర్మాత్ముఁ బాసి యీ[1]తరినున్న పాప
కర్మురాలికి నేల ? కానంగవచ్చు
మునివరకాంతల మునికుమారకుల
మునులయాశ్రమముల మునికులోత్తముల
పుణ్యాత్ములకుగాక పుణ్యాశ్రమములు
పుణ్యహీనులకేల ? పొడగానవచ్చుఁ
బ[2]తిఁ బాసివచ్చిన పాపిష్ఠ నాకుఁ
గ్రతుపరంపర లేల ? కానంగవచ్చు
ఘనపుణ్యవతులకుగాక నాకేల ?
వినవచ్చుఁ జెప్పుమా వేద[3]నాదములు"
అ[4]నిన జానకిమాటలవనీంద్రసుతుఁడు
విని కంపమునఁ బొంది వే[5]దనఁ బొంది
గ[6]రుసుమీరిన వెల్లికరణిఁ గన్నీరు
కురియంగఁ బలికె డగ్గు[7]త్తికవెట్టి.
" అల్ల[8]దే ముందఱ నాశ్రమస్థలము
మెల్లనే చనుమింక మేదినీతనయ !

---

1. క. యీదరి.
2. క. పతిఁ బాసి యిటువచ్చి పాపిష్ఠినైతి
3. క. వేదఘోషములు.
4. క. అనిన జానకిమాట యాలక్ష్మణుండు.
5. వేదనబొంది.
6. ఖ. గురుతు.
7. క. డగ్గుత్తికెపెట్టి.
8. క. అల్లదే ముందట నాశ్రమభూమి,

సడి[1]కిమాలిన రామచంద్రుచే నీవు
వి[2]డువంగఁబడి తెల్లవిధముల నిజము
కావుననిన్ను 'నిక్కడ డించిరమ్ము
వేవేగ' ననిపంచె విభుఁడు నన్నిపుడు
మేదినీశ్వరునాజ్ఞ మి[3]గులనావశము
కాదేమిసేయుదుఁ గల్యాణమూర్తి!
ఆయో[4]ధనంబున నసువులు విడిచి
పోయిన నెమ్మది పోవంగనీక
యనుకూలశత్రుఁడై యనిలనందనుఁడు
ననుబ్రతికించె నోనళినాయతాక్షి!
నీకు[5]భక్తుండనై నేను నిన్నిపుడు
యీ[6]కానలనుఁ ద్రోచి యేఁగుచున్నాఁడ
నా[7]యట్టి నీచుఁడున్నాఁడె యీయుర్వి
నేయు[8]గంబుల" నంచు నేడ్చుచుఁబలుక

---

1. క. సడికినోడిన రామచంద్రుచే నీవు
   ఖ. సడికినోడిన రామచంద్రునిచేత.
2. విడువంగఁబడు తెల్లవిధములనిజము.
   క. విడువంగఁబడి తెల్లవిధముల నీవు.
3. క. మీరంగరాదు. ఖ. మీర నావశము.
4. క. ఖ. ఆయోధనంబుల.
5. క. నీకుభక్తుండనై నేను యిపుడు.
   ఖ. నీకు భక్తుఁడనైన నేను నిన్నిపుడు.
6. యీకానలనుఁ ద్రోచి యెరుఁగుచున్నాఁడ.
   క. యీకానలోఁద్రోచి యరుఁగుచున్నాఁడ.
7. క, నావంటినీచుఁడు వున్నాఁడె యుర్వి.
8. క. యేయుగంబుల నని యేడ్చుచుఁబలికె.

నడలుచు సతి మొదలంటఁగఁ ద్రెవ్వి
పడిన తీఁగెయుఁబోలె పడియె నాలోన
దివిఁబాసి రోహిణీదేవి శో[1]కమున
భువిమీఁదఁ బడి మూర్ఛఁబొం[2]దియున్నట్లు
బెనుఁ[3]బాముకాటునఁ బెంపెల్లఁ దూలి
మనికితప్పిన సుకుమారిచందమున
ధర[4]ణిజ మూర్ఛిల్లి ధరణిపై శోక
శరభిన్నచిత్తయై చలి[5]యించుచుండె.
ఆవేళ సౌమిత్రి యట్లున్నసీత
భావించి యంతయు భయమునఁ బొంది
వసుమతీతనయకు వస్త్రాం[6]చలమున
విసరుచుఁ గన్నీరు విడువక తొరుఁగఁ
గాఁడిన వగలతోఁ గరపల్లవమున
నీడఁగావింపుచు ని[7]లిచి యిట్లనియె.
"శ్రీరామచంద్రుని శ్రీపాదసేవఁ
జేరి యె[8]ప్పుడు నేను సేసితినేని
యీనేలఁ బడియున్న యీమహాదేవి

---

1. క. శోభనము.
2. క. బొందియిట్లున్న. ఖ. బొందినయట్ల.
3. పెనుఁబాముచే కాలుపెంపెదితూలి.
క. పెనుఁబాముకాటున పెంపెదితూలి
4. క. ధరణిపై మూర్ఛిల్లి ధరణిజ శోక
5. క. ఖ. చలియింపకుండె.
6. క. వస్త్రాంచలముల.
7. క. నిలిపి యిట్లనియె.
8 క. యిప్పుడు. ఖ. యప్పుడు.

జానకి యిపుడు మూర్ఛనుఁ బాయుగాత!"
అని లక్ష్మణుఁడు వల్క నప్పుడాసీత
ఘనమూర్ఛఁ దెప్పిరి కనువిచ్చి చూచి
"మునుదండకారణ్యమున నన్ను విడిచి
చనినచందంబున సౌ[1]మిత్రి! యిపుడు
యి[2]ట్లు ఘోరాటవి యిటఁ నన్ను విడిచి
యె[3]ట్లు వోయెదవు కాళ్లెట్లాడు నీకు ?
మఱఁది! నా[4]కూరిమి మఱఁదులందెల్ల
మఱువక రక్షించు మఱఁదివి నీవు
యావిరాధునిచేత నగపడ్డ దండ
కావనంబున నన్నుఁ గాఁ[5]చితివీవ
పరమపావనుఁడవై ఫల[6]మూలజలము
నరసిపెట్టి[7]తి నాకు ననఘాత్మ! నీవ
సై[8]కంబులగు పర్ణశాలలు నీవ
కై[9]కొని చేసితి కడువిచిత్రమున

1. సౌమిత్రి ! యపుడు. క. సౌమిత్రి ! నీవు.
2. యెల్ల ఘోరాటవి. ఖ. యిట్టిఘోరాటవిలో నన్నువీడి
3. యెట్లు వోయెదవు కాళ్లెట్లాడె నీకు.
క. యెట్లు బోయెదు కాళ్లుయెట్లాడు నీకు.
ఖ. యెట్లువోయెదవు కాళ్లాడెనే నీకు
4. క. నాకూర్మి.
5. క. గాఁచితివి నీవు
6. ఫలమూలజనులు.
7. క. పెట్టితివీవ.
8. క. సైకతంబుగఁ బర్ణశాలలు నీవు.
9. క. కైకొనిసేయుదు కడువిచిత్రముగ

ననుపమజయధాముఁడగు రాము నెదుర
గో[1]నయ మెక్కిన విల్లుఁగొని నీవు వెనుకఁ
గాఁ[2]గ నాపదఁగడ తేరి కొంత
దైవం[3]బు గలిగెఁగదా! యని యుండ
ననఁగావలసె నేఁడాదిగా నాకు
ని[4]నకులోద్భవ! యెవ్వరిట మీఁద దిక్కు?
రాముండు న[5]న్నపరాధంబు లేక
యీ[6] మహాటవిఁ ద్రోఁచె నెఱుఁగఁగల్గియునుఁ
దన[7]యందె పలుకునుఁ దలఁపుఁ గర్మంబు
ననిచి యెల్లప్పుడు నాకువర్తించు
సతతంబు తనపాదజలజంబుఁ దక్క
నితరంబు లక్ష్మణ! యె[8]న్నఁడు నెఱుఁగ
వెలిదమ్మి రేకులవి[9]ధమున నొప్పు
తెలిగన్నులును మించుఁ దేఱుదంతములు
చారుకుండలములు సహజప్రసాద

---

1. క. గొనయ మెక్కుడి విల్లుగైకొని నీవు వెనక.
2. క. గావంగ నాపదల్ కడతేరెఁ గొంత.
3. క. దైవంబు నాకుఁ గలిగెఁగదా యనియుంటి
4. క. నినకులోత్తమ! యెవ్వరిటదిక్కు నాకు
5. ఖ. నన్నుపకారంబులేక.
6. క. యీమహాటడవిలో నెలమిఁ ద్రోయించె.
   ఖ. యీమహాటవిఁ ద్రోఁచె నెఱుకగల్గియును.
7. క. తనయందుఁ బలుకులు తలఁపు ధర్మంబు
8. క. యే. నెన్నడెఱుఁగ.
9. క. విధముల.

కారుణ్య[1]ములు నలంకారంబుగాఁగ
సాం[2]ద్రహాసంబులఁ జంద్రికాపూర్ణ
చంద్రబింబముఁబోలు జగతీశుమో[3]ము
నెన్నడకో! చూతు నేభంగినైన
నన్న! లక్ష్మణ! యిట్టి యడవిపాలైతి,
కా[4]కపక్షముతోడఁ గౌశికు వెనుక
నాకునై మిథిలకు నాఁడు సీతోడఁ
జనుదెంచి ఫాలలోచనువిల్లు విఱిచి
నను[5] విడిపింప వానరసేనఁ గూడి
వనధి బంధించి రావణుఁజంపి నన్నుఁ
గొని[6]వచ్చె రాముఁడాకూర్మి యెట్టిదియొ!
యే[7]మ్రాఁగు వోడగన్న నేనంచు జీరి
తా[8]మ్రానుపడి మఱిఁ దప్పక చూచు
నట్టి రాముఁడు నన్ను నడవిఁ ద్రోయించె
నిట్టుం[9]డె నాభాగ్యమేమనవచ్చు
నింతమాత్రముఁ బొందదీదోషమతనిఁ
జింతింప నాతొంటిచేతయేకాని 580

1. క. కారుణ్యమును నలంకారంబు గాఁగ.
2. క. చంద్రహాసంబుల.
3. క. **మొంగ**ము
4. క. కాకపక్షములతోఁ గడుఁబిన్ననాఁడు
5. క. ననువిడిపించె.
6. క. గొనివచ్చె రామునికోర్కె యెట్టిదియొ.
7. యేమ్రాను వోడగన్న యేనంచు జీరి,
   క. యేమాను బోడగన్న యేమంచి జీరి.
8. క. తామానుపడియున్నఁ దప్పక చూచి.
9. నిట్లుండె.

సౌమిత్రి! యత్తలచరణాబ్జములకు
నా[1]మారుగా మ్రొక్కి నాపాటుఁ జె[2]ప్పు
మ[3]డవినుండియును మీయడుగులే తలఁతుఁ
గ[4]డుభక్తి మతి నెల్లకాలంబులందుఁ
గాననంబునఁ బూర్ణగర్భిణి య[5]నక
మా[6]నవనాథుఁ డీమాట్కి నన్నునిచె
నని[7] విన్నపముసేయు మడిగినయపుడు
పనివడ నావిన్నపంబుగా నీవు"
అని యిట్లుబల్కుచు నవనిజ మఱియుఁ
ద[8]నరెడు ఘనమూర్ఛ ధరణిపై నొరగి
తెలిసి లక్ష్మణుఁ జూచి దీనాస్యయగుచు
నె[9]లుఁగొకభంగిఁగా నిట్లని పలికె.
" ఆరావణునితమ్ముఁడగు విభీషణుఁడు
చేరి పం[10]చినపని సేయుచునుండు

---

1. ఖ. నామారుగాఁ జెప్పి మ్రొక్కి నాపాటుఁ జెప్పు.
2. క. జెపుమ.
3. క. యాడ వుండినను మీయడుగులే తలఁతు.
4. క. గడుభక్తితో నెల్లకాలంబునం:న ఖ. గడుభక్తిపై నెల్లకాలంబునందు
5 ఖ. బూర్ణగర్భిణిరైన.
6. క. మానవనాథుఁడు మాడ్కి నను విడిచె.
   ఖ. మానవనాథుఁ డిమ్మాడ్కి నన్ననిచె.
7. క. :ని విన్నపము సేయుమనియెరామునకు.
   ఖ. నని విన్నపముసేయు మరిగినయపుడు.
8. క. ఖ. తలఁకెడు పెనుమూర్ఛ.
9. క. నెలుఁ గొకభంగిగా నేడ్చుచుఁ బలికె.
   ఖ. నెలుఁగొన్న భంగిఁగా నిట్లనిపలికె.
10. క. పంచినపని సేయుచుండఁగను.
   ఖ. పంచినసేవ సేయుచునుండ.

న[1]న్నఁ జంపిన క్రూరుఁడైన సుగ్రీవుఁ
డె[2]న్నఁడుఁ దనయాజ్ఞ నెడపకుండఁగను
నీకర్మమున కేల ? యినకులాధీశుఁ
డీకృపామూర్తి నిన్నె[3]ట్లు ? వుత్తెంచె
వా[4]రిట్టి సేఁతకు వలఁతురుగాని
నేరుతువే నీవు నిర్ద[5]యాత్ముఁడవె
పొమ్ము లక్ష్మణ ! నిన్నుఁ[6]బొందు శోభనము
నెమ్మి రాఘవుఁడేలు నిజపురంబునకు
నీ[7]కు సేమముత్రోవ నీవు వేగంబె
పోకున్నఁ గాకుత్స్థపుంగవుండలుగు ''
ననుమాట విని చాల యడ[8]లి లక్ష్మణుఁడు
వనితా[9]మతల్లికి వలగొనివచ్చి
తల[10]వాంచుకొని పల్కెఁ ''దరుణి ! నిన్నిచట

1. క. అన్ననుఁ జంపించి యుత్క్రూరుఁడైన సుగ్రీవు.
2. క. డెన్నడు తనవద్ద యెడపకుండఁగను.
ఖ. డెన్నడుఁ దనయాజ్ఞ నెడపఁగనుండు.
3. క. నిన్నేల బుత్తెంచె.
4. వా రిట్టి సేఁతకు వలఁతురుగాక.
క. వారిట్టిపనులకు వలఁతురుగాఁక.
ఖ. వారిట్టిసేఁతకు వలఁతులుగాక
5. క. నిర్దయాత్ముఁడవు.
6. క. నిన్నుఁ బొంద వాపదలు.
7. క. నీవు సేమముతోడ నీవు పోకున్న.
8. నడలులక్ష్మణుఁడు. క. నపరి లక్ష్మణుఁడు
9. క. వనితమాతల్లికి. ఖ. వనిత యాతల్లికి
10. క. తలవంచుకొని పల్కె.
ఖ. తలవాంచుకొని పల్కె తల్లి ! నిన్నిచట.

గల వనదేవతాగణము రక్షించు
జ[1]నని భూదేవియు జాహ్నవీనదియు
ని[2]న్నుఁగాతు రెప్పుడు నిఖిలైకమాత !
తిరి[3]ముగా నీధర్మదేవత నిన్నుఁ
గరుణతో రక్షించుగాక ! నాతల్లి ! ''
అని దయామూర్తియై యడలుచుఁ బలికెఁ
గనుఁగవఁ బలుమాఱుఁ గన్నీరుతొరుఁగఁ
బులిగ్రేపువట్టినపోలిక మొదవు
పలుమాఱుఁ దో[4]ట్రిల్లుభంగి లక్ష్మణుఁడు
జ[5]డిగొన్నవగఁ బొంది జానకిఁ జూచి
యడుగిడ నేరక యటునిటు నిలి[6]చి
యెట్టకేలకుఁ బాసి యేఁ[7]గెఁ జిత్తమునఁ
"గట్టిఁడిదైవమా ! కటకటా'' యనుచు
ఎందా[8]క సౌమిత్రి నెటుగానవచ్చు
నందాఁక జానకి యటుజూచుచుండెఁ

---

1. క. జనకభూదేవియు.
2. గాచు నెప్పుడు.
3. క. స్థిరముగా.
4. క. తొట్రిల్ల ఖ. తొట్రిలు.
5. క. జడిగొన్నవగలతోఁ జానకిఁ బాసి.
 ఖ. జడిగొన్నవగఁబొంది జానకిఁ బాసి.
6. ఖ. నిల్చి.
7. క. యేఁగి చిత్తమున.
8. క. యెందాఁక సౌమిత్రి యల గానవచ్చు
 ఖ. యందాక సౌమిత్రి యల గానవచ్చు

గను[1]చూపుకొలఁదిఁ గేకడవంగ నతఁడు
చని[2]న నాజానకి జగతిపైఁ ద్రెళ్లి
యొ[3]క ముహూర్తము బుద్ధినొందకయుండె.
అ[4]కట! భూపాలక! యంత లక్ష్మణుఁడు
నరిగి జాహ్నవిదాఁటి యతిదీనుఁడగుచుఁ
బు[5]రిఁ జొచ్చె నప్పుడు భూపుత్త్రి యచట

—: ఘోరారణ్యమున నొంటియై సీత వాపోవుట :—

న[6]డవిలోపల బాలహరిణంబె పోలె
య[7]డలుచు జనకజ యనియె నొక్కతెయు,
"తొ[8]లుబామునం దెట్టి దురిత మెవ్వారికిఁ
దలఁ[9]చితినో! కదా దైవంబ యేను
జ[10]నకుని పుత్త్రినై జనలోకవిభుని
వనితనై నా[11]గారవంబెల్లఁ బొలియ

---

1. క. కనుచూపుకొలఁదిని నడువంగ నతఁడు.
ఖ. కనుచూపుకొలఁదికి కడువంగ నతఁడు.
2. క. ఖ. చనుటయుఁజూచి యాజానకిఁద్రెళ్లి.
3. క. వొదలన పెనుమూర్ఛ వొక్కింతఁ దెలిసి.
ఖ. దళముహూర్తము బుద్ధి నొదయకయుండె.
4. క. అకట! భూపాలకుండంత లక్ష్మణుఁడు.
5. క. పురిఁ జొచ్చినప్పుడాభూపుత్త్రి యిచట.
6. క. అడవిలోపలి బాలహరిణాక్షి బోలె.
7. క. నడలుచుఁ దనలోన నొక్కతెయపుడు
ఖ. నడలుచుఁ దనలోన ననియెనొక్కతెయు.
8. తొల్లిజన్మంబుల దురితమెవ్వరికి. ఖ. తొల్లిబామల దిట్టి దరితమెవ్వరికి.
9. క. తలఁచితినో కాక దైవమా! యనుచు
10. క. జనకునిపుత్త్రినై రామజనకలోవిభుని.
11. క. నాగౌరవంబెల్లఁ బొలియ ఖ. నాగారవంబెల్లఁ బొలయ

నధిక వేదనకు లోనై పాపజాతి
విధిచేత నిచ్చోట విడువంగఁబడితి
బలుమృగంబుల కగపడితి" గాకనుచు
నలు[1]దిక్కులనుఁ జూచి నళినాక్షి మఱి[2]యు
"నీల్మృక్షుణుఁడు నన్ను నిచ్చోట విడిచి
భూలోకపతిఁ గానఁబోయెనే యకట!"
యనుచుఁ గప్పినమూర్ఛ నవనిపై నొ[3]రగెఁ
దని[4]కిన భయమునఁ దరళాయతాక్షి.
రమణి వేదనఁ జూచి రాయంచగములు
కమలనాళములపైఁ గొంకులుమాని
వావిరి యెలుఁగెత్తి వాపోవఁదొణఁగె,
భూవరోత్తమచంద్ర! పొడము వేదనల
(మృగములు కదు[5]పులు మేతలు మఱచి
పొగలుచు బు[6]రబుర పొక్కఁగఁదొణఁగె,
తఱచుగాఁ జెద[7]రిన తమకలాపముల
నెఱయంగఁ గన్నుల నీళ్లును వెడలఁ) *
దమయాటలటుమాని ధరణిజఁ జూచి

1. నలు దిక్కులులు జూచి.
2. క. యపుడు.
3. క. ఖ నొరిగె.
4. క. తలఁకెడు భయమున. ఖ. దానికి భయమున.
 * ఈ రెండు పద్యములు మాతృకలోనివికావు.
 క. ఖ. గ్రంథములలోనివి.
5. ఖ. కదుపులై.
6. ఖ. పురపురపొక్కుచునుండె.
7. ఖ. బెదరిన తరుకలాపములు.

న[1]మ్మళ్లు వాపోవ నలుదిక్కులందుఁ
గొఱుకుల విడిచి పక్షులు మహీసుతకు
నె[2]ఱయంగ రెక్కలనీడఁగావించె,
జలపక్షుఁడప్పుడా జానకిమీఁద
జలములఁ జల్లఁగాఁ జొ[3]ల్లగాఁదొణఁగె,
(చమరీమృగంబులు చపలాక్షిఁ జేరి)*
తమ[4]వాలతాళవృంతంబుల విసరె,
పొ[5]లయుచు నాగంగపుణ్యోదకములు
జ[6]లకంబుఁగావించె సమయంబుఁ దెలిసి,
కడి[7]వోని తేనెలఁ గమ్మనిపూవు
లొ[8]డికంబుగాఁ దెచ్చి యుర్వీతనూజఁ
బూజగావించె నప్పుడు మందపవనుఁ
డా[9]జానకియు నంత నాయేటిపొంత

---

1. నెమళ్లు వాపోవ నలుదిక్కులందు. క. నెమళ్లు నాపోయె
2. నెఱయంగ రెక్కలు నీడఁగావించె.
3. ఖ. చల్లఁ గదొణఁగె

   * ఈపంక్తి మాతృకలోనిదికాదు. క. గ్రంథములోనిది.
4. తమ వాలవృత్తాలవృత్తంబు విసరె.
5. పొలయుచు నాగంగపుణ్యోదకముల.

   క. పొలయు నానాగంగపుణ్యోదకముల.

   ఖ. పొలయుచు నానాగంగపుణ్యోదకములు.
6. జలకంబుగావించె జమయంబుఁ దెలిసి

   క. జలకంబుఁగావించి జమయంబుదెర్చి.
7. క. కడువోని తేనియల్ కమ్మనివిరులు. ఖ. కడులోని
8. క. నొడికంబుగా.
9. క. డాజానకిని యంత.

నెట్టిన విడిసిన నెఱివేణితోడఁ
బట్టిన భూరేణుపటలంబుతోడఁ
గలగొనఁ దొఱఁగెడు కన్నీరుతోడఁ
గొ[1]లఁదికిరాని డగ్గుత్తికతోడఁ
దల్లడంబునఁబొంది తనదిక్కులేమి
కుల్లంబులో నప్పుడూహించి పలికె,
"పరలోకహానికిఁ బట్టైనయట్టి
మరణంబునొందిన మ[2]హి నెల్లనాఁడు
నృ[3]పకులాధీశుచే నెఱి నాకుఁ గలుగు
నపకీర్తియు బ్రూ[4]ణహత్యయు నడియు
నెఱగలిచిచ్చున నె[5]సఁగిన వెండి
ధరియింపనేరక త[6]మకించు"ననుచుఁ
గడువాఁడియగు కంట[7]కంబులనాటి
య[8]డుగుల నెత్తురులందందఁ గ్రమ్మ
మతిఁ జాలయలయుచు మగనిఁ బేర్కొనుచు
న[9]తివ యీవిధమున నలయుచునుండె. 630

---

1. కొలఁదికగ్గలము డగ్గుత్తికతోడ.
2. మది నెల్లనాఁడు. క. మహి నెల్లవారు.
3. క. నృపకులాధీశ్వరునకు నెట్టు గలుగు
4. క. బ్రూణహత్యయుననుచు.
5. క. యెసఁగిన వెండిండ
6. క. తమకించుకొనుచు.
7. క. కంటకంబులును.
8. క. అడుగుల నెత్తురుల్ అవనిపైఁ గ్రమ్మ.
   ఖ. అడుగుల నెత్తురుల్ అధికమై గ్రమ్మ.
9. క. అతివ యీవిధమున నలయుచు నుండె.
   ఖ. అతివ యీవిధమున నడలుచు నుండె.

—: వాల్మీకి సీతనుఁ గనుఁగొని తమయాశ్రమస్థలికిఁ దోడ్కొని పోవుట :—

అ[1]ప్పుడావాల్మీకి యౌవనంబునకుఁ
జెప్ప నగ్గలమైన శిష్యులుఁ గొలువ
ననఘాత్మ! యజ్ఞయూపాన్వేషబుద్ధిఁ
జనుదెంచి య[2]ట్లున్న సతిఁ జూచి పలికె.
"నీవెవ్వరో పుత్రి? నీ నా[3]మమేమి?
యే[4]విభునిల్లాల? వెఱుగింపు నాకు
నీచందమున నేల? యేడ్చెదు ము[5]న్నుఁ
జూ[6]చినట్లున్నది సుదతి! నీమూర్తి
వలదు శోకింపకు వ[7]నజాక్షి!" యనినఁ
బలికె న[8]మ్మునితోడఁ బరమకల్యాణి
"మునినాథ! నేనీకు మ్రొక్కెద రామ
వ[9]నిత నేనిప్పుడు వనవాసినైతి

---

1. క. ఖ. అప్పుడు వాల్మీకి
2. క. యట్లున్న సతిఁ గాంచి పలికె.
 ఖ. యిట్లున్న సతిఁ గాంచి పలికె.
3. క. నీనామమేది.
4. యేవిభునిల్లాల వెతేఁగింపు మిచట.
5. క. నీవు
6. చూచినట్లయ్యె క.
 క. చూచినట్లయ్యెడు.
7. క. వనజాయతాక్షి.
8. క. నమ్మునిఁ జూచి.
9, వనిత నీవనములోపల విడువబడితి,

నృపకులోత్తముఁడు నానిజమెఱింగియును
నపవాదభయమున నడవిఁ ద్రోయించె
నేదె[1]సఁ జూచిన నెట్టిదోషంబు
లేదు నాయెడ నొక్కలేశమాత్రంబు
శోకసాగరమున సు[2]డివడ్డ నన్ను
నీకృ[3]ప తెప్పగా నేఁడుద్ధరింపు"
మ[4]నుచు నావాల్మీకియడుగులమీఁద
వనజాక్షి జానకి వ్రాలిన నపుడు
యధి[5]కధర్మాత్మకుండగుచు నమ్మౌని
మధురవాక్యముల నమ్మానిని కనియె.
"ఇనసమతేజుల నిద్దఱ సుతులఁ
గనుము శోకింపకు కల్యాణి! నీవు
నాపేరు వాల్మీకి నళినాక్షి! జనక
భూపతి భక్తిమైఁ బూజించు నన్ను
మానిని! మాయాశ్రమమునకు రమ్ము
సూనఫలాదులిచ్చోఁ బెక్కు గలవు
యొనరింతు నీకుగా నొకపర్ణశాలఁ
గనియెద వచ్చోటఁ గ[6]నియెద సుతుల"

---

1. క. యీాదెసఁ జూచిన నిట్టిదోషంబు.
2. క. సుడిపడ్డ.
3. క. నీకృప దెగడుగా నేఁడుద్ధరింపు.
   ఖ. నీకృప దోపగా నేఁడుఁద్ధరింపు
4. క. అనుచును వాల్మీకియడుగులమీఁద.
5. క. యధికదయామూర్తియగు మునీశ్వరుఁడు.
6. ఖ. ఘనులైనసుతుల.

నని కృపామూర్తియై యమ్మునీశ్వరుఁడుఁ
దనతోడఁ బలికిన ధరణీతనూజ
మి[1]గుల వేసవియెండ మెలఁగెడు నెమలి
మొగులు చప్పుడువిని ముదమందినట్లు
దనశోకముడిగి సంతసమునఁ బొందె.
మునివరుండంత నాము[2]దితఁ దోడ్కొనుచుఁ
బెను[3]జాడఁ దప్పిన పెయ్యల వెదకి
కొనిపోయి మొదవులఁ గూర్చుబెబ్బులులఁ
బక్షా[4]నిలముఁ గోల్చు బాలనాగముల
పక్షమై లాలించు బర్హిణంబులను
లలితరసాలపల్లవములఁ దెచ్చి
కలభంబులకునిచ్చు కంఠీరవములఁ
బలుచనిరొంపిలోఁ బడియున్నమీలఁ
గొలఁకుల జాతిగాఁ గూర్చుకొక్కెరలఁ
గలిగి యద్భు[5]తశాంతిగౌరవశ్రీలుఁ
బొ[6]లయు నిజాశ్రమంబునకు నేతెంచె.
అ[7]వియెల్లఁ గనుఁగొని యద్భుతంబంది

---

1. క. మిగుల వేసఁగియెండ.
2. ఖ. నాముద్దఁ దోడ్కొనుచు.
3. ఖ. పెనుదోవ దప్పిన.
4. పక్షానిలముఁ గ్రోల్చి.
5. యద్భుతగౌరవస్థితుల.
6. క. బొలయు నిజాశ్రమంబున కేఁగుదెంచి.
   ఖ. బొలయు నిజాశ్రమంబున కేఁగుదెంచి.
7. అవియొల్లఁ గనుని. క. ఖ. అవియెల్లఁ గనుఁగొని యద్భుతమంది,

యవనితనూభవ యప్పుడు కట్టెదుర
వినుతపాతివ్రత్యవిఖ్యాతులగుచుఁ
దనుఁబోలు నుత్తమతాపసాంగనల
సదయులై బ్రహ్మవర్చసమున దెసలు
పదియునుఁ గీర్తించు బ్రహ్మచారులనుఁ
దలఁపుఁ బ్రే[1]మంబు దైవాఱఁ గాంచి
పలుమాఱు జానకి భక్తితోఁ మ్రొక్కె.
ఆమునికాంతలు నాకుమారకులు
వేమాఱు సీత దీవించిరందఱును.
ఆ[2]లోన మునిపుత్రులట నొక్కపర్ణ
శాలఁ[3] గావించి రాసంయమి వనుపఁ
దాపసాంగనలు మోదము వెల్లిగొనఁగ
నాపర్ణశాలలో నవనిజ నునిచి
ఫ[4]లమూలజములఁ బ్రార్థించి యిచ్చి
బ[5]లిసి సేవించిరీభంగి నిద్దఱునుఁ
దనుఁ గొల్చువారితోఁ దనపాటుఁ జెప్పి
కొనుచుఁ బ్ర[6]తివ్రతాగోష్ఠి మెచ్చుచును
మునికి నిత్యంబును మ్రొక్కుచుఁ గథలు
వినుచు నాతనిచేత విమలాత్మయగుచు

1. క. ఖ. ప్రమదంబు.
2. క. ఆలోన మునిపుత్రులందొక్కపర్ణ.
3. క. శాలఁ గావించిరి సంయమి వనుప.
4. క. ఖ. ఫలములుఁ జలములు బ్రార్థించియిచ్చి.
5. బలిసి సేవించిరి భంగి నిచ్చలును. ఖ. బలిసి సేవించిరి భంగి నిద్దఱును.
6. క. పతివ్రాత్య. ఖ. పాతివ్రత్య.

సతులు మెచ్చఁగఁ ద[1]దాశ్రమవనాంతములఁ
గతిపయదినములఁ గడుపుచునుండె.

—: కుశలవజననము :—

తలఁపు మోదమునొందఁ దనగర్భమునకు
నె[2]లలోలిఁ దొమ్మిది నిండె; నిండుటయు
శుభలగ్నమున రాత్రి సు[3]దతి యచ్చోట
నభిమానవతి సీత యమడలఁ గనియె.
తనుఁజేరి వృద్ధకాంతలు ప్రమోదమున
నొనరించిరందఱు ను[4]పచారవిధులు
ముదమంది యటనున్న మునికాంతలెల్లఁ
గద[5]లి యేతెంచిరాకల్యాణిఁ జూడ
బాలురతేజంబు ప్రబలమై పర్ణ
శా[6]లాంతరము సముజ్జ్వలముఁ గావించెఁ
దెలి[7]వొందె నాలుగుదిశలు నాకసముఁ
గల[8]య వీతెంచె సుగంధవాయువులు

1. క. తదాశ్రమముప్రాంత్యమున.
2. క. ఖ. నెలలు తొమ్మిదియును నిండె నిండుటయు.
3. క. సుదతిభాగ్యమున,
4. క. నుపవాసవిధులు.
5. క. గదలి యేతెంచిరి కల్యాణికడకు.
ఖ. గదలి యేతెంచి రాకల్యాణికడకు
6. శాలాంతరము నుజ్జ్వలంబు గావించె,
క. శాలాంతరమును సముజ్జ్వలము గావించె,
7. తెలివొందె నాలుగుదిశలు నాకసము.
8. క. గలయ నేతెంచె సుగంధవాయువులు,

నన[1]లుఁడుఁ గడు దక్షిణావర్తశిఖలఁ
ద[2]నరారె మనమునఁ దన తేజమమర
నప్పుడు మునితోడ నా తెఱంగెల్లఁ
జెప్పంగఁ బఱతెంచి శిష్యులిట్లనిరి.
"తనయుల నిద్దఱఁ దర[3]ణి సన్నిభులఁ
గని[4]యె నజ్జానకి కడుఁజిత్ర మనఘ!"
అనిన సంతోషించి యమ్మౌని వేడ్కఁ
జని బాలకులఁ గాంచి సమయజ్ఞుఁడగుచు
దశరథుమనుముల తనుమార్జనంబుఁ
గు[5]శముల లవములఁగొని యాచరించె
నానిమిత్తంబున నా[6]బాలురతని
యానతిఁ గుశలవులన నొప్పిరంత.

—: కుశలవులు వాల్మీకియొద్ద సకలవిద్యల నభ్యసించి సర్వ విధములైన శస్త్రాస్త్రములఁ బడయుట :—

ధరణీతనూజ యాతనయులఁ జూచి

---

1. క. అనిలమిత్రుఁడు దక్షిణావర్తనముల.
   ఖ. అనిలమిత్రుఁడు దక్షిణవాహశిఖల.
2. దనరారి మనమునఁ దన తేజమమర.
   క. తనరారు వనమెల్లఁ దన తేజమమర.
   ఖ. దనరార వనమందరు తేజమమర.
3. క. ఖ. తరుణిసన్నిభుల
4. క. గనియెను జానకి కడువిచిత్రముగ.
   ఖ. గనియె నాజానకి కడుఁజిత్రముగను.
5. క. కుశమున లవమునఁ గొనియాచరించి.
6. ఖ. నబ్బాలురతని.

పర[1]మానురాగసంభరితాత్మ యయ్యె.
చంద్రసూర్యులభంగి సతతంబు రామ
చం[2]ద్రనందనులంత సందీప్తులైరి.
అమ్మునీశ్వరుఁడంత[3] నయ్యిరువురకు
సమ్మదంబునఁ జేసె జా[4]తకర్మంబు
నృప[5]కుమారకులఁ బండ్రెండవయేఁట
నుప[6]నీతులుగఁ జేసె నుక్తమార్గమున
నా[7]వసిష్ఠాదుల నమ్మునీశ్వరుఁడు
రా[8]వించి వలయు నర్చనలుఁ గావించి
యమృతాన్నచయములు నా[9]పూపికములు
నమృతఫలంబులు నా[10]దిగా భోజ్య
పానీయములు లేహ్యభక్ష్యచో[11]ష్యములు
నానావిధంబుల నవపదార్థములుఁ

---

1. క. పరమానురాగసంభరితాత్మ యగుచు.
2. చంద్రనందనులు సందీపితులైరి.
3. క. నాయిరువురకు.
4. క. ఖ. జాతకర్మములు.
5. క. నృపకుమారుల పండ్రెండవయేట.
6. క. నుపవీతులుగఁ జేసె యుక్తమార్గమున.
   ఖ. నుపవీతులుగఁ జేసె నుక్తమార్గమున.
7. నావసిష్ఠాదులు నమ్మునీశ్వరుఁడు.
8. రావించ వలయు నర్చనలు గావించి,
9. క. నాపూపకములు.
10. క. ఖ. నఖిలభోజ్యములు.
11. భోజ్యములు.

గా[1]వించిననుఁ బ్రీతికాదన యాజ్ఞ
కామధేనువు వచ్చి కల్పించుటయును
నం[2]దఱకునుఁ గడుపార వాల్మీకి
విందుగావించె నుర్వీనాథ! వినుము,
బ్రా[3]హ్మణాశీర్వాదపాత్రంబులగుచు
బ్రహ్మచర్యంబునఁ బరఁగిరిద్దఱును.
అనురక్తి సాంగంబులైన వేద[4]ముల
జననాథతనయులఁ జదివించె మౌని
మఱవక యుండంగ మధురస్వరముల
మఱిఁ జదివించె రా[5]మాయణకథల
గగనంబు నిండ రాగము[6] మేళవించి
త[7]గులీల వినువారి తలఁపురాఁదిగిచి
ల[8]వుఁ డుగ్గళింపఁ దాళము జోకఁగూడి
కువలయాధిపువీణెఁగొ[9]ని పాడెఁ గుశుఁడు,

---

1. గావించినను బ్రీతికొదనయాజ్ఞ.
క. ఖ. గావించినట్లుగాఁ గాదనయజ్ఞ.
2. క. నందఱికినిఁ గడుపార వాల్మీకి.
3. క. ఖ. బ్రాహ్మణాశీర్వాదపాత్రులై యపుడు.
4. వేదంబు. క. ఖ. వేదములు.
5. రామాయణకథయు.
క. రామాయణం బెలమి. ఖ. రామాయణకథల.
6. క. మేళవింప.
7. తగిలించి.
8. లవుఁ డుగ్గళించి తాళము జోకఁగూడి
ఖ. లవుఁ డుగ్గళించుఁ దాళముజోకతోడ
9. క. గొనియాడు కుశుఁడు.

ఆల[1]కించిరి యప్పుడఖిలదేవతలు
మేలుమేలని చాల మెచ్చిరందఱును
విదితంబుగా ధనుర్వేదమంతయునుఁ
జదివించి కృపనిచ్చెఁ జాపద్వయంబు.
అ[2]నిమిషు లలిఁగిననైనఁ గయ్యములఁ
దునియని తఱుఁగని దొనలును నిచ్చె
దినకరాన్వయులకు ది[3]నకరాస్త్రంబు
నని[4]లసాయకము మోహనశిలీముఖముఁ
బా[5]వకాశుగమును భ్ర[6]మణాంబకమును
దేవగంధర్వాదిదివ్యబాణములఁ
గర[7]వాలచక్రముద్గరతోమరాది
వరశస్త్రముల నిచ్చె వాల్మీకిమౌని.
త[8]మతపోబలిమిమై దారుణాస్త్రముల
య[9]ములకు నిచ్చిరాయఖిలసంయములు,

---

1. క. ఆళత్తి విని యప్పు డఖిలసంయములు.
   ఖ. ఆళతి విని యప్పు డఖిలదేవతలు
2. క. అనిమిషు లలిఁగిన ననిఁ జావకుండ
3. క. దినకరాస్త్రములు.
4. ననలసాయకము మోహనశిలీముఖము.
   క. ననిలసాయకములు నశిఖేటకములు.
5. క. పావనాశుభమును భ్రమణాంబకంబు
6. ఖ. భ్రమణంబకంబు.
7. క. కరవాలచక్రముద్గరభిండివాల
8. క. తమ తపోబలముల దారుణాస్త్రములు.
   ఖ. తమ తపోబలమైన దారుణాస్త్రములు.
9. క. ఖ. యములకుఁ దగ నిచ్చి రఖిలసంయములు

అవనీశ ! మ[1]ఱికొంద ఱసిఖేటకములఁ
గవ[2]చకిరీటముల్ కరుణించి రంత.
ధృతకాకపక్షులు దివ్యకోదండ
చతురులు దృఢవర్మచర్మశోభితులు
నమితతేజస్కులునై రాజసుతులు
తమతల్లి జానకిఁ దగ[3]వొప్పఁ గొలిచి
పాయక బహుచిత్రఫల[4]మూలములును
దీ[5]యు క్తిఁ జలినీరుఁ దెచ్చి యిచ్చుచును
ధరణీశ ! యౌవనాంతరమున న[6]ట్లు
జరియిం[7]పుచుండిరి సంతోషమెసఁగ.
అని కుశలవజన్మమంతయుఁ జెప్పె
జనమేజయునితోడ జైమిని యనుచు
సకలంబు సూతుఁడు శౌనకాదులకుఁ
బ్రకటించెనని యం[8]ధ్రభాష యొప్పలర,
శ్రీముకుందార్చనశీలుండు సుకవి
రామనార్యుఁడు కవిరాజమిత్రుండు
నీకుఁ బ్రియంబుగా నిఖిలైకధామ !

---

1. ఖ. మరికొంద ఱబ ఖేటకములు.
2. ఖ. కవచకుండలములు.
3. తగనొప్ప.
4. క. ఫలమూలరుచుల.
5. క. ఖ. తీయనిజలములఁ దెచ్చియిచ్చుచును.
6. ఖ. నిట్లు
7. ధరియించుచుండిరి.
8. క. యంధ్రభాష యొప్పార.

కా[1]కుస్థ్సకులరామ ! కల్యాణరామ !
సమధురరీతిమై జైమినిభార
తమున విస్తరము విస్తారంబు గతుల
నలవడఁ గు[2]శలవోపాఖ్యానకముగఁ
బలి[3]కితి నీపూర్వభాగంబు వినుము. 708

శ్రీరామచంద్రార్పణమస్తు.
శ్రీరాజగోపాలాయ నమః.
ఇది పూర్వభాగము.

---

1. క. కాకుస్థ్సకులనామ
2. క. గుశలవోపాఖ్యాన మెలమి.
   ఖ. గుశలవోపాఖ్యానము. . . . . .
3. క. బలికితి నీపూర్వభాగంబు నెలమి.
   ఖ. బలికితి విను పూర్వభాగంబు వినుము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీరామచంద్రాయ నమః.

కుశలవోపాఖ్యానము.

—: ఉత్తరభాగము :—

శ్రీ రఘుకులనాథ! జితదైత్యనాథ!
సారసదళనేత్ర! జగదేకమిత్ర!
ఆ[1]కథికుఁడు శౌనకాదుల కనియె
మీకుఁ జెప్పెద నిటమీఁదిచందంబు
జనలోకనుతుఁడైన జైమిని యపుడు
జనమేజయునితోడఁ జతురుఁడై పలికె.

—: శ్రీరాముఁడు వసిష్ఠుఁడు చెప్పినప్రకారము యశ్వమేధ యాగమునుఁ జేసి శత్రుఘ్నునితోడుగాఁ జేసి యధ్వరాశ్వమును వదలుట :—

అంత రాఘవుఁడయోధ్యానగరంబు
నెంతయుఁ బదిలుఁడై యేలుచునుండె.
"ఫలదాయకంబును బ్రహ్మహత్యాది
మలహారియును సర్వమఖనాయకంబు
వి[2]శ్వవేదాగమవేద్యంబునైన
యశ్వమేధము వేల్తు" నని యాత్మఁ దలఁచి

---

1. అర్కాథికుఁడు. క. అర్కాధికుఁడు.
2. విశ్వదేవాగమవేద్యంబునైన. క. విశ్వవేదాగమవేద్యంబులైన.

ది[1]నకరసిభు వామదేవు నాగాధి
తనయుఁ గాలవు భరద్వాజు వసిష్ఠుఁ
బిలుపించి య[2]నుజవిభీషణార్కజులు
కుల[3]జులుఁ బెద్దలుఁ గొలువ నిట్లనియె.
"అశ్వ[4]మేధము వేల్వ ననురక్తిపుట్టె
నశ్వ[5]మెట్టిది ? తగునాయాగమునకు
నే[6]నేమి ? గావింప నిప్పుడు వలయు
దాన[7]మెట్టిది ? యెట్లు? తత్ప్రకారంబు
వ్రతమేది ? తెలుఁగు సర్వంబును నాకు
హి[8]తబుద్ధి నెఱిఁగింపుడిదివేళ మీరు"
య[9]నిన వసిష్ఠుఁడిట్లనియె రామునకు
"వినుమెఱిఁగించెద వి[10]శదంబుగాఁగఁ

1. క. దినకరవిభు వామదేవు నాగాధి.
2. బిలుపించి యనుజవిభీషణార్క.
   క. ఖ. బిలుపించి యనుజవిభీషణార్కజుల.
3. క. అనుజులు పెద్దలు గొలువ నిట్లనిరి.
4. క. అశ్వమేధముసేయు ననురక్తి పుట్టె.
5. ఖ. నశ్వమెయ్యది తగు నాయాగమునకు.
6. క. యేమేమి గావింపు నిప్పుడువలయు.
7. దానమెట్టిది యట్టుండత్ప్రకారంబు.
   క. దానమెట్టిది యందుఁ దత్ప్రకారంబు
   ఖ. దానమెట్టిది యట్లు దత్ప్రకారంబు.
8. హితబుద్ధి నెఱిఁగింపు మిదివేళ యనిన.
   క. ఖ. హితబుద్ధి నెఱిఁగింప నిదివేళయనిన.
9. క. అనియె వసిష్ఠుండిట్లనియె రామునకు.
10. క. విశదంబుగాను.

గడుఁ బ్రయాసంబునఁగాని యీమఖము
కడ[1]తేఱ దెంతయుఁ గలదు భూనాథ!
న[2]లుపొక్క చెవియందు నలినారిఁ దెగడు
తెలుపుమైఁ గాంచనదీ[3]ప్తి వాలమునఁ
గలుగు నుత్తమతురంగంబవశ్యంబు
వలయు జన్నమునకు వసుమతీనాథ!
వీరంబు కులమును వెరవునుఁ గ[4]లుగు
శూరులశ్వము వట్టఁజూతు రెప్పుడునుఁ
బగఱచే శ[5]బరాదిబలములచేత
నగపడకుండఁ బ్రయత్నంబుతోడ
నాయశ్వరత్నంబు నరయంగవలయుఁ
బాయక యొకయేఁడు పదిలంబుగాను;
మొదల వేవుర విప్రముఖ్యుల వేద
విదుల ఋ[6]త్విజుల రావించి యందఱకు
విను మొక్కరథమును[7] వేయిబారువలు
కన[8]కంబు లొకనూఱు ఘనతురంగములు

1. క. కడతేఱ దెంతైనఁ గలదు భూనాథ!
2. నలుపొక్కచవియును. ఖ. నలుపొక్కచివియందు నలినారిఁ దెగడు.
3. క. దీప్తవాలంబు.
4. క. ఖ. గలుగ.
5. శబరాధిబలములచేత.
6. క. ఖ. ఋత్విజుల గావించి యందఱకు
7. బ్రవేయిభారువుల.
8. క. కనకంబులును నూఱు ఘనతురంగములు
ఖ. కనకంబు లొకనూఱు ఘనతురంగముల్లు.

యటమీఁద దీక్షితుఁడై రామవిభుఁడు
పటుభక్తియుక్తిమై బహుచామరముల
మహితచందనదివ్యమాల్యకింకిణుల
విహితగంధాక్షతవివిధమంత్రముల
హ[1]య వేదులగు వసిష్ఠాదుల యాజ్ఞ
హ[2]యముఁ బూజించి యాహయముఫాలమునఁ
''కౌసల్య వీరశేఖరుఁ గన్నతల్లి
యాసాధ్వినందనుండాదిత్యకులుఁడు
వీరుఁడారఘుపతి విడిచిన హయము
ధీరాత్ముఁడగువాఁడు దీనిఁ[3] బట్టెడిని''
య[4]ను యర్థములతోడ నక్షరపంక్తిఁ
దనరు సువర్ణపత్రము లీలఁ గట్టి
ప్రియమున శత్రుఘ్నుఁ బిలిచి ''యోవత్స!
హయము పిఱుందు నీవరుగంగవలయు
నా[5]చంద్రధరసురేంద్రాది దేవతలు
వేచి[6]పట్టిననైన విడిపించు హయముఁ

---

1. క. నయవేదులగు వసిష్ఠాదులయాజ్ఞ.
2. హయముఁ బూజించి యాహయమువాలమున.
   క. హయముఁబూజించిరి హయముఫాలమున.
3. క. దీనిఁ బట్టెడిది. ఖ. దీనిఁ బట్టేది.
4. యనుయర్థములతోడి యక్షరపంక్తి.
   ఖ. యనుయర్థములనొప్పు యక్షరపంక్తి.
5. నాచంద్రరథసురేంద్రాదిదేవతలు. క. నాచంద్రధరసురేంద్రాదులైన.
6. క. యేచి పట్టిననైన యెడవిడిపించు.
   ఖ. యేచి పట్టిన విడిపింపుము దీని

దన[1]ర నక్షౌహిణీత్రయము నీవెనుక
ననిచెద" నని చెప్పి యశ్వంబు విడిచె.

—: తపోవనమునుఁ బ్రవేశించిన యధ్వరాశ్వమును లవుఁడు బంధించుట :—

జననాథతనయుఁ డాసైన్యంబుతోడ
ననుగమింపఁగఁ దనకనువైనరీతిఁ
గదలి యాతురగంబు క్రమమునఁ బెక్కు
నదుల దేశంబుల న[2]గరశైలములఁ
బావనాశ్రమపరంపరలనుఁ గడచి
పోవుచోఁ గనుఁగొని భూపాలవరులు
నారాజతురగంబు నర్చించి మ్రొక్కి
యూ[3]రక తలవాంచి యుండిరందఱును.
కొందఱు రాజులుక్కునఁ గ్రొవ్వుమీఱి
యందంద బలముతో నార్చుచు వచ్చి
మదియించి వం[4]శాభిమానముల్ తలఁచి
కదియ నశ్వముఁ బట్టు[5]కొని రంతలోనఁ
గడి[6]మిమై నపుడు లక్ష్మణసహోదరుఁడు

---

1. దనర నక్షోహిణీత్రయము.
క. ఖ. తనరు నక్షోహిణీత్రయము.
2. నగశైలములను.
3. క. యూరకె.
4. క. ఖ. వంశాభిమానంబుఁ దలఁచి.
5. బట్టికొని రంతలోన.
6. ఖ. కడిమి మైనప్పుడు ఘనుఁడుశత్రుఘ్నుఁ.

యటమీఁద దీక్షితుఁడై రామవిభుఁడు
పటుభక్తియుక్తిమై బహుచామరములు
మహితచందనదివ్యమాల్యకింకిణుల
విహితగంధాక్షతవివిధమంత్రముల
హా[1]యవేదులగు వసిష్ఠాదుల యాజ్ఞ
హా[2]యముఁ బూజించి యాహయముఫాలమునఁ
"కౌసల్య వీరశేఖరుఁ గన్నతల్లి
యాసాధ్వినందనుండాదిత్యకులుఁడు
వీరుఁడా రఘుపతి విడిచిన హయము
ధీరాత్ముఁడగువాఁడు దీనిఁ[3] బట్టెడిని"
య[4]ను యర్థములతోడ నక్షరపంక్తిఁ
దనరు సువర్ణపత్రము లీలఁ గట్టి
ప్రియమున శత్రుఘ్నుఁ బిలిచి "యోవత్స!
హయము పిఱుందు నీవరుగంగవలయు
నా[5]చంద్రధరసురేంద్రాది దేవతలు
వేచి[6]పట్టిననైన విడిపించు హయముఁ

1. క. ఐయవేదులగు వసిష్ఠాదులయాజ్ఞ.
2. హాయముఁ బూజించి యాహయమువాలమున.
క. హయముఁబూజించిరి హయముఫాలమున.
3. క. దీనిఁ బట్టెడిది. ఖ. దీనిఁ బట్టేది.
4. యనుయర్థములతోడి యక్షరపంక్తి.
ఖ. యనుయర్థములనొప్పు యక్షరపంక్తి.
5. నాచంద్రరథసురేంద్రాదిదేవతలు. క. నాచంద్రధరసురేంద్రాదులైన.
6. క. యేచి పట్టిననైన యెడవిడిపించు.
ఖ. యేచి పట్టిన విడిపింపుము దీని

దన[1]ర నక్షౌహిణీత్రయము నీవెనుక
ననిచెద" నని చెప్పి యశ్వంబు విడిచె.

—: తపోవనమునఁ బ్రవేశించిన యధ్వరాశ్వమును లవుఁడు బంధించుట :—

జననాథతనయుఁ డాసైన్యంబుతోడ
ననుగమింపఁగఁ దనకనువైనరీతిఁ
గదలి యాతురగంబు క్రమమునఁ బెక్కు
నదుల దేశంబుల న[2]గర శైలములఁ
బావనాశ్రమపరంపరలనుఁ గడచి
పోవుచోఁ గనుఁగొని భూపాలవరులు
నారాజతురగంబు నర్చించి మ్రొక్కి
యూ[3]రక తలవాంచి యుండిరందఱును.
కొందఱు రాజులుక్కునఁ గ్రొవ్వుమీఱి
యుందంద బలముతో నార్చుచు వచ్చి
మదియించి వం[4]శాభిమానముల్ తలఁచి
కాదియు నశ్వముఁ బట్టు[5]కొని రంతలోనఁ
గ[6]డిమిమై నపుడు లక్ష్మణసహోదరుఁడు

1. దనర నక్షోహిణీత్రయము.
క. ఖ. తనరు నక్షోహిణీత్రయము.
2. నగశైలములను.
3. క. యూరకె.
4. క. ఖ. వంశాభిమానంబుఁ దలఁచి.
5. బట్టికొని రంతలోన.
6. ఖ. కడిమి మైనప్పుడు ఘనుఁడు శత్రుఘ్నుఁ.

విడిపించి వారల విముఖులఁ జేసె.
వరుణుండు ప్రార్థింప వాల్మీకిమౌని
కరుణతో నాతని క్ర[1]తువుఁ గావింపఁ
గైకొని యురగలోకమునకుఁ బోయె.
ఆకా[2]లమున వచ్చె నధ్వరాశ్వంబు
జననాథ ! యతనియాశ్రమభూమిఁ జేరఁ
జ[3]నుదెంచి లీలనచ్చట మెలంగుచును
మన్మథహిమకరమండలదళిత
సన్మార్గమగుచు వసంతంబెపోలె
గాలవశాండిల్యకౌశికమునులఁ
జాలయొప్పెడు బ్రహ్మసభయునుఁ బోలె
పనసరంభాశోకపా[4]టలిక్రముక
వినుతమై సు[5]గ్రీవువీడునుంబోలె
ఘ[6]నకదంబార్జునకరకావిభూతిఁ
గనుపట్టు తో[7]లువానకాలంబెపోలె
చ[8]లదళకాననచందనతిలక
కలితమై యతివశృంగారంబెపోలె

1. ఖ. క్రతువురక్షింప.
2. ఖ. నాలోన నటువచ్చె.
3. జనుదెంచె లీల నచ్చట మెలంగుచును.
   క. జనుదెంచె లీల నచ్చట మెలఁగుచుండె.
   ఖ. జనుదెంచె నచ్చట మెలఁగుచున్న.
4. క. ఖ. పాటలిప్రముఖ.
5. ఖ. సుగ్రీవపీడునుంబోలె.
6 క. కనకదంబార్జునకరకావిభూతి.
7. క. ఖ. తొలువానకాలంబు పోలె.
8. ఛలదళకాననచందనతిలక. ఖ. చదలకాననతిలకచందనంబులను.

యారూఢకుటజబాణాసనంబగుచు
భారతరణమహీభా[1]గంబెపోలె
వల[2]నొప్పు నత్తపోవనముఁ జొత్తెంచి
మెలఁగుచుఁ బచ్చిక మే[3]యుచునున్న
తురగరత్నంబు నా[4]తురగంబు వెనుక
సరభసగతి వచ్చు సామంతకులము
నావనరక్ష[5]కుఁడై యుండు లవుఁడు
భావించి దవ్వులఁ బ[6]రికించి కాంచి
తనతోడి ము[7]నివరతనయులఁ బిలుచు
కొని వారుఁ దానునుఁగూడ నేతెంచి
మొ[8]నసి యశ్వముఫాలమునఁ దేజరిల్లు
కనకపట్టముఁ గాంచి కణఁకతో విడిచి
'కౌసల్య వీరశేఖరుఁ గన్నతల్లి
యా[9]సాధ్వినందనుండాదిత్యకులుఁడు
వీ[10]రుఁడారఘుపతి విడిచిన హయము

---

1. ఖ. భాగంబుఁబోలె.
2. క. వలనొప్పు నత్తపోవనభూమిఁజొచ్చి.
3. క. ఖ. మేయుచునుండె.
4 క. ఖ. నాతురగంబు వెంట.
5. క. రక్షకుఁడై యున్న లవుఁడు.
6. క. బరికించి చూచి.
7. మునివరతనయుఁ బిలిచి.
8. క. మొనసి యశ్వముఫాలమున.
9. యాసాధ్వినందనుఁ డర్కవంశజుఁడు.
10. యాత్రఁడు విడిచిన యశ్వరాశ్వంబు.

ధీరా[1]త్ముఁడగువాఁడు దీనిఁ బట్టె[2]డిని”
అ[3]ను యర్థములనొప్పి యందులోనున్న
జన[4]నాథుపత్రికఁ జదివి కోపించి
“తానె కౌసల్య యుత్తమవీరజనని
కా[5]ని మాజానకి కాదకో! యకట!
పు[6]ట్టు గొడ్రాలికి భూమిపై వింతఁ
బుట్టెఁ బో” మ్మని వాజిఁ బోనీక నగుచు
నొదవు వేడుకఁ దనయుత్తరీయమునఁ
గదళికాతరువునఁ గట్టెఁ; గట్టుటయు

—: మునికుమారులు వారింపఁగా లవుఁడు సమ్మతింపకుండుట :—

మునికుమారులు వీరముఖ్యునితో[7]డ
ననిరి దవ్వులవచ్చు యాసేనఁ జూచి
“యీ[8]రాజతురగంబు నేఁటికిఁ బట్టి
తూరక మదిమదినుండి నీవిపుడు
ననిలోన నిను వైరులలుకమైఁ బ[9]ట్టు

1. నీతరిఁ బట్టెడు యేగర్వియైన.
2. ఖ. దీనిఁ బట్టెడిది.
3. యను యర్థములనొప్పు నందులోనున్న.
4. క. జననాథుపద్యంబుఁ జదివి కోపించి
5. క. కాన మాజానకి కాదకో యకట!
6. పుట్టుగొడ్రాలకో భూమిపై వింత.
7. క. జూచి.
8. క. యేరాజతురగమో యేఁటికిఁ బట్టి.
9. బట్టి.

కో[1]నిచన విడిపించుకొన దిక్కు కలదె
వి[2]డుమెందు మునులకు వీరకర్మములు
కడతేరునే నిత్యకర్మంబులట్లు
జ[3]పమెన్నుచోఁ గాక శరమెన్నుచోట
నిపుణంబులే మూర్ఖ! నీదు[4] వెఱ్ఱరయ
జనకజతనయ! మాసత్యవాక్యముల
విను" మంచుఁ బలికిన వెడ నవ్వి పలికె,
"తామసులగు మునితనయులు మీరు
భూమితనూభవపుత్రుం[5]డ నేను
జానకికడుపున జన్మించినతఁడు
మానునే వీరకర్మ[6]మునకుఁ జొరక
వెఱచి యాగుఱ్ఱంబు విడుచుటకంటె
వెఱవక ప్రా[7]ణముల్ విడుచుట మేలు
వనము కావలిపెట్టి వాల్మీకి నమ్మి
చనుటేమి! నే[8]నిట జాఱుటయేమి!
అట్లైన మాతల్లి యందరిలోన
'ని[9]ట్టి శూరులఁగాంచెనే' యంచు నరులు

1. కొనిచన్న.
2. విడువుమే మునులకు.
3. క. జపమెన్నుచోచోట శరమేర్చుచోట.
4. క. నీకు వెఱ్ఱరయ.
5. పుత్రుండ యేను.
6. క. కర్మమునకను జొరక.
7. క. ప్రాణంబు,
8. క. నేనెట్లు. ఖ. యేనిట.
9. క. నిట్టిశూరులఁ గాంచెనని యెంచుకొనక.

కొ[1]నియాడుమాటలు కొనసాగవిపుడు
మనమునఁ బిఱికినై మగుడితినేని."
అనవుండు "నీఫలంబంతయు నీవ
యను[2]భవించెదుగాక!" యనిదూఱఁ బలికి
యచ్చోట ని[3]లువక యార్తులై విడిచి
వచ్చి రాలవుఁడుండె వాజిచేరువను.

—: శత్రుఘ్నుని సైనికులు లవుని నశ్వము నిమ్మని యడుగఁగా లవుఁడు యుద్ధమునకు సిద్ధపడుట :—

శత్రుఘ్నరథికు లాసమయంబునందు
ధా[4]త్రీశతిలక! ముందఱఁ బాఱుతెంచి
యెందున్న? దశ్వంబు యెందున్న? దనుచు
నందంద వలుకుచు ననతిదూరమునఁ
గదళికాతరువునఁ గట్టినహయము
నెదురునఁ బొ[5]డగాంచి యిది చిత్రమనుచు
న[6]టనున్న వడుగుల నందఱఁ జూచి
"యి[7]టుగట్టినాఁడెవ్వఁడీవాజి నిపుడు?"

1. కొనియాడుచు మాటలు కొనసాగనిపుడు.
   క. కొనియాడుచుమాటెల్లఁ గొనసాగునిపుడు.
2. క. యనుభవింపుదువని యని దూఱఁబలికి.
3. క. నుండక.
4. క. ధాత్రీశతిలకుముందఱఁ బాఱుతెంచి.
5. బొడగాంచి యది చిత్రమనుచు; క. బొడగాంచిరిది చిత్రమనుచు.
6. యటనున్న వడుగుల నందఱఁజూచి.
   క. యటనున్న వడుగుల నందఱఁజూచి.
7. యిటు గట్టినాఁడెవ్వఁ డీవాజినని.

అనవుండు త[1]మమీఁది యపరాధముడుగ
న[2]నిరొక్కమాటగా నతిదైన్యమునను
"వి[3]నుడు చెప్పెదమిదే వృక్షంబుక్రిందఁ
దనభయంబెఱుఁగక తానున్నవాఁడు
లవుఁడనుపే[4]ర బాలకుఁడల్లవాఁడె
యవలీల నాతఁడీయశ్వంబుఁ[5] గట్టె"
నన[6]వుండు నవ్వుచు నమ్మహారథులు
"తన[7]మది నెఱుఁగఁడీతడు బాలుఁడ"నుచు
"విడు[8]విడు నీవింక వేగంబె హయము
నడువం[9]గవలయు జన్నంబున కిపుడు"
అని పల్క విలుఁగొని యప్పుడాలవుఁడు
చనుదెంచి సంవర్తసమవర్తిబోలె
"అన్ని పంతములేల ? హ[10]యము నావద్ద

---

1. క. తమమీఁద నపరాధముడుగ.
2. క. ననిరి యొక్కమాట యతిదైన్యమెసఁగ.
3. క. వినుడదె చెప్పెదము వృక్షంబుక్రింద.
   ఖ. వినుడు చెప్పెదమదే వృక్షంబుక్రింద.
4. పేరి, క. పేరి.
5. క. బట్టె.
6. క. నన విని నవ్వుచు నామహారథులు.
7. తనమదివెరఁగంది తగబాలుఁడితఁడు.
   క. తనమది నెఱుగఁ డీతఁడు బాలుఁడగుట.
8. విడువుండు విడువుండు వేగంబె. హయము.
   ఖ. విడువుము విడువుము.......
9. క. నడువంగవలయు జన్నమునకు యిప్పుడును.
10. హయమునా వెనుక. ఖ. హయమునాయందు.

నున్నది వి[1]నుడింక నుదుటు లేమిటికి
న[2]నుగెల్చి శూరులై నన్ను నోడించి
కొనిపొందు మీరు మీగుఱ్ఱంబు" ననినఁ
గడి[3]మి నావాక్యంబుఁ గైకోక హయము
విడు[4]పింపఁబూనిన వీరుల నెల్ల
శాతవజ్రప్రభాచటుల బాణములఁ
జేతులఁ దె[5]గ నేసెఁ జెలఁగి యాలవుఁడు.
కరములు తెగిన దిగ్గజములో యనఁగఁ
గర[6]ములఁ ద్రెళ్లి నాఘనులు కూలుటయు

—: లవుఁడు శత్రుఘ్నుని సైన్యమును జెండాడుట :—

జా[7]నకీతనయుని సత్వంబుఁ జూచి
యే[8]నాఁటఁ గడుఁజిత్ర మీచందమనుచుఁ
గనుఁగొని చలము వెగ్గలముగా బలము
చనుదెంచి వెసనార్చి శరవృష్టిఁ గురిసె.

---

1. వినుఁడింక నొకచోట లేదు.
2. ననుగెల్చి శూరులై నానవాటించి.
   క. నన్ను గెల్చి శూరులై నన్ను బాటించి.
3. క. ఖ. కడిమినవాక్యంబుఁ గైకొనక హయము.
4. క. విడుపింపవచ్చిన. ఖ. విడిపింపఁబూనిన.
5. క. దెగ వేసె.
6. క. కరములఁ ద్రెవ్విన ఘనులు గూలుటయు,
   ఖ. కరములు ద్రెల్లి యాఘనులు గూలుటయు.
7. క. ఖ. జానకీతనయుని శౌర్యంబుఁ జూచి.
8. క. యేనాఁటఁ గడుచిత్ర మీతెఱంగనుచు.
   ఖ. యేనాటఁ గడుచిత్ర మిత్తెఱంగనుచు.

కొందఱు శక్తులఁ గొందఱు గదలఁ
గొం[1]దఱు శరములఁ గుంతఖడ్గముల
బలువుగాఁ గొందఱు పట్టిసశూల
కులిశముద్గరహేతిఘోరాయుధముల
లక్షించి నొ[2]ప్పింప లవకుమారకుని
నక్షౌహిణులు మూఁడు న[3]టు జుట్టుముట్టఁ
దనలోన నవ్వుచుఁ దడయక లవుఁడు
సునిశితాస్త్రంబుల సోనలుఁ గు[4]రిసె.
నరుఁడు గోదావరినదిలోన మునిఁగి
దురితవర్గములఁ బోఁదోలుచందమునఁ
బలు[5]కనేయఁగఁ బూనఁ బైకొననీక
తల[6]చెడిపార నాదళములఁ బరపె.
దిన[7]కరాన్వయుఁడంతఁ ద్రెవ్వనియంప
దొ[8]నల నమ్ములఁగొని దుర్దాంతుఁడగుచు

---

1. క. కొందఱు ముసలాలఁ గుంతఖడ్గముల.
ఖ. కొందఱు చక్రముల్ కుంతఖడ్గముల.
2. క. ఖ. నొప్పించి.
3. నట చుట్టుముట్టి, క. నటు చుట్టుముట్టి, ఖ. నటు చుట్టుకొనియె.
4. క. గురియు.
5. క. పలుకనేయఁగఁబూనఁ బైకొనలేక.
ఖ. బలినేయఁగఁబూనెఁ బైకొననీక.
6. క. తలచెడిపారను దళములఁబరపె.
ఖ. తలచెడిపార నద్దళములఁబరపె.
7. క. డినకరాన్వయుఁ డెడతెంపనియంప.
ఖ. దినకరాన్వయుఁడెడ యవ్వనియంప.
8. దొనలయమ్ములఁ దొడిగి దుర్దాంతుఁడగుచుం.

నందఱ నేసింట నైదింట నేసె
క్రుం[1]దిన వగల రొమ్ముగల నమ్ముగల
ఘన[2]శైలములఁబోలు గజశరీరములఁ
దును[3]కలుగా నేసెఁ దుండతుండముల
తో[4]డిన రెండును మూఁడుఁ దునుకలై నేలఁ
బ[5]డ నేసి చెక్కుల వాపిదంతముల
నురవార బలముల ఘోజమావఁతుల
శిర[6]ముల ధరఁగూల్చి సిడముల నఱికి
కరి[7]మించి కరురత్నఘంటి కావళుల
బి[8]రుదు టెక్కెయములఁ బెల్లుగా రాల్చి
వీరుఁడై యామేటివి[9]లుకాఁడు మఱియుఁ

---

1. క్రుంచినపగల రొమ్ముగల నమ్ముగల. క. క్రుందిన వగలలో మగలరొమ్ముగల.
ఖ. నందినవగల నమ్ముగలరొమ్ముగల.
2. ఘనశిలములఁబోలె. క. ఘనశైలములబోలె.
3. తునుకలుగా నేసెఁ గుండదండముల.
ఖ. తునుకలుగాఁజేసి తుండతుండముల.
4. క. తోడిగి రెండును మూఁడు తునుకలై నేల.
ఖ. తోడరి రెండునుమూఁడుతునియలై నేల.
5. క. పడ నేసి చెక్కులు పాటిదంతములు.
ఖ. పడనేసి చెక్కులు వాపిదంతములు.
6. క. శిరములు ధరఁ గూల్చె సింహవిక్రముఁడు
ఖ. శిరముల ధరఁ గూల్చి చేతులు నఱికి.
7. కరమంచి రత్నఘంటి కావళుల
క. కరిమంజికలురత్న ఘంటి కావళులు
ఖ. కరిమించికరురత్న ఘంటి కావళులు.
8. క. బిరుదు టెక్కెములెల్లఁ బెల్లుగా రాల్చె.
ఖ. బిరుదు టెక్కెములు పెల్లుగారాల్చి.
9. ఖ. విలుకాఁడుబోలె.

దేరులకుఱికి సందీప్తబాణములఁ
జక్ర[1]రక్షకులను సమయించి మించి
చ[2]క్రముల్ త్రుంచి పాశంబులఁ ద్రుంచి
చటు[3]లాశ్వములఁ బోరి చమరిచామరల
విట[4]తాటకములఁ జేసి విండ్లనుఁ దునిమి
సూ[5]తుల నెత్తుట జొత్తిల్లఁ జేసి
యాతపత్రావళి నఱవుల్లుసేసి
తో[6]డ నశ్వంబులతోడఁ బక్కెరల
తో[7]డ భూషణములతోడఁ జేనున్న
యసికుంతపరిఘగదాదులతోడఁ
బ[8]సికమై రౌతులఁ బ[9]రలోక మనిపి
కరముల నురములఁ గం[10]కణంబులను

---

1 క. చక్రత్రివేణులఁ జక్కాడి మఱియు.
ఖ. చక్రత్రివేణులఁ జక్కాడితోన.

2. క. చక్రరక్షకులనెల్ల సమయించి మించి.
ఖ. చక్రరక్షకులను సరిఁద్రుంచి మించి.

3. చటులాశ్వములబారి సమరిచామరలు.
క. చటులాశ్వములబోలియు సమయుచామరలు.
ఖ. చటులాశ్వములబారి సరిచామరములు.

4. క. విటతాటముగనేసె విండ్లనుఁ దునియ.

5. ఖ. సూతునెత్తుటదొప్ప జొత్తిల్లఁజేసి.

6. తోనయాశ్వంబులుతోన పక్కెరలు.
క. తోనయాశ్వంబులతోడ పెక్కరులు.

7. లోనభూషణములుతోన చేనున్న.
క. తోనభూషణంబులతోన చేనున్న.

8. క. భసితమై.

9. క. బరలోక మనిపె.

10. క. కంటుకంబులన. ఖ. కంకటంబులను.

శిరముల నర[1]ములఁ జెవులఁ జెక్కులను
మెడలనుఁ దొడలను మెఱుఁగుకైదువులఁ
బొడవుల నడుముల బొమల ముక్కులను
నెఱుఁగరాకుండ ననేక బాణముల
నఱికి కాల్బముల నలినలి సేసి
యింద్రజాలముఁ జూపెనితఁడన రామ
చంద్రనందనుఁడంత సమరరంగమున
వేడుక నెదిరిన వీరులచేతు
లా[2]డకయుండఁ జెండాడ నాలవుఁడు
నా[3]డె లోకము కొనియాడెఁ బెల్లట్ట
లా[4]డె నెత్తుట నోలలాడె భూతములు
నీ తెఱఁగున లవుండేపు రెట్టింపఁ
జేతుల కసి[5]పోవఁ జిత్రంబు సేసె.
అరుదార వెల్లియై యప్పుడాలవుఁడు
శర[6]ధుల వాహినీశతముల మ్రింగె. 130
హరులతోఁ గరులతో నర[7]దాలతోడ

1. నురముల. క. నురములు. ఖ. నరములు.
2. క. లాడకుండఁగఁ జెండాడినరీతి.
   ఖ. లాడంగఁ జెండాడె నారదుఁడు?
3. నాడె లోకము గొనియాడెఁ బల్లటి.
   క. నాడలోకములు గొనియాడెఁ బెల్లెట్ట.
   ఖ. నాడె లోకము గొనియాడెఁ బెల్లట్ల.
4. లాడె నెత్తురు సోనలాడె భూతములు.
5. క. కసిపోవ.
6. క. శరముల వాహినీశరధుల మ్రింగె.
7. నరునాలతోడ.

నరు[1]లతో నప్పుడు నాసైన్యవిభులు
లవసాయకంబుల ల[2]వమూర్తులైరి.
అవలీల సా[3]యుజ్యమరులకు నొసఁగు
శ్రీరామచంద్రునిశిశువైన యతఁడు
సారూప్యమొసఁగుటాశ్చర్యమే యనఁగ
జగతీశ! హతశేషచ[4]తురంగబలము
మొగి నొక్కచోటికి మూఁకగాఁ బఱచి
నిలిచి యాదిమరుద్రనిభమూర్తివో[5]లె
వెలుఁగుమంటలతోడి విశిఖజాలములఁ
జక్కాడునప్పుడు జనలోకనాథ!
అక్కజంబయ్యె నేమనిచెప్పవచ్చు
నొఱలుచుఁ గెడయు మావుఁతులు రౌతులునుఁ
దఱచుగా రాలు దంతములుఁ గుంతములు
లవములై తోరఁగు ఘాలములు వాలములు
రవమునఁ బడు మహారథులు సారథులు
దక్క[6]క నలియు డెందములుఁ గందములుఁ
జక్కైన తనువిలాసములుఁ బ్రాసములు
న[7]య్యుండె లవుఁడంత నంతటఁ బోక

1. క. నరుతో నాదెస నాదేశవిభులు.
2. క. లవలవలైరి.
3. క. ఖ. సాయుజ్య మమరుల కొసఁగు.
4. ఖ. చతురంగములను
5. క. ఖ. బోలె.
6. క. ఖ. దక్కక నలియు కందములు డెందములు.
7. ఖ. నయ్యెడ అవుఁడంత నంతకుఁబోక.

కయ్యంబు వేడుకఁ గ[1]డలొత్తి యురక 140
రథములు గిరులు చక్రములు సానువులు
రథి[2]కులు శిలలు సారథులద్రిచరులు
కరు[3]లు కుంజంబులు ఘంటికావళుల
నర[4]య నామ్రోఁతలే యళుల నాదములు
కరములు దందశూకంబులు మెఱయఁ
దొరఁగెడు మదములందుల మరందములు
హయములు పుండరీకాదులు సుభట
చయము లత్యున్నతసాలసంఘములు
గిఱికొన నెత్తిన కేలుశాఖలును
తఱ[5]చు రత్నాంశు లాదావాగ్నిశిఖలు
ఘన[6]శస్త్రములు కంటకంబులు గాఁగఁ
దనరారు శత్రు[7]ఘ్నుదళమను నడవిఁ
బలుదెఱంగుల లవప్రళయమారుతము
కలయ నొకటఁ జాపకట్టుగాఁ గూల్చె.

---

1. కడలెత్త నురక. ఖ. కడలెత్తి నురక.
2. రథములు శిలలు సారధర లద్రిచరులు.
3. క. కరులు కుంజంబులు ఘంటలైయూర్పు.
ఖ. కరులు కుంజంబులు ఘంటలై యొప్ప
కరులుగుజ్జంబులు ఘంటికావళుల.
4. క. రరయ మ్రోంతలైయై నాదములు.
ఖ. ఆలరు నామ్రోఁతలే అలులనాదములు.
5. తరుణరత్నాంశులు దావాగ్నిశిఖలు.
6. క. ఘనశస్త్రచయములు కంటకంబులును.
7. క. శత్రుఘ్ను దళమును నడివి.
ఖ. శత్రుఘ్ను దళము నేటడవి,

—: లవశత్రుఘ్నులయుద్ధము. :—

అప్పుడు శత్రుఘ్నుఁ డశ్వపాతముల
చప్పుళ్ల గజములు సమయు నాదములఁ
గూలెడుభటుల నెక్కుడు విలాపముల
వ్రాలెడురథముల వారిఘోషములఁ
జదలఁ బర్వెడు లవజ్యానినాదములఁ
బదిదిక్కులఁ జెవుడుపఱపంగ వినుచుఁ
బడుచున్నచందంబు బలమెల్ల నేలఁ
బడుచున్నచందంబుఁ బలుమాఱుఁ జూచి
కడుఁ[1]జిత్రమని మెచ్చి కడిఁదికోపమునఁ
దడయక రథమెక్కి ధనువు మ్రోయించి
నలు[2]వొప్పఁగా సింహనాదంబుఁజేసి
"నిలు[3]నిలు" మని పల్కి నెఱి నెదుర్కొనియె.
అటవచ్చు పినతండ్రి నక్క[4]మారుండుఁ
బటుతరాస్త్రంబులఁ బ[5]దియింట నేసె.
తెగువమై మ[6]ఱియును దృఢముష్టి నురము
ప[7]గుల మహేశ్వరాంబకమున నేసె

---

1. క. కడుచిత్రమని మెచ్చి కఱఁగికోపమున.
   ఖ. కడుచిత్రమున మెచ్చి కడఁగికోపమున.
2. క. నలుదిక్కులను సింహనాదంబుఁజేసి.
   ఖ. నలుదిక్కులఁ సింహనాదంబుఁజేసి.
3. క. ఖ. నిలునిలుమని పల్కి నిగుడి మార్కొనియె.
4. క. నక్కుమారకుఁడు.
5. క. పదిట నొప్పించె. ఖ. పదిట నొప్పించి.
6. క. మఱియు నాదృఢముష్టి నురము.
7. వగల. క. పగుల మహేశ్వబాణంబునేసె.

శరముల నాల్గింటఁ జక్రరక్షకుల
హరియించి హరులపై నన్నియుఁ జో[1]నిపి
పడ[2]గల్లాడఁ జాపమునారిఁ ద్రిప్పి
తో[3]డరి యొక్కట రెండుతూపుల నేసె,
అలిగి వెం[4]డియు నారి నాలవనారి
బలువింటనెక్కించి పంతమొక్కించి
నరనా[5]థసుతు నేసె నారాచతతులఁ
బరికించి మఱిఁ బెక్కు బా[6]ణంబు లేసె,
మఱియు ఫాలంబుల మార్గణత్రయము
నెఱవైన కడి[7]మిమై నిగుడించుటయును
నగుచు బాలుఁడు పల్కె "నాలలాటమునఁ
దగు[8]లంగ నేసితి ధరణీశ! కొన్ని
యవి క్రమ్మదమ్ములో యమ్ములో నాకు
వివరంబుగాఁ జెప్పవే వెఱ్ఱితండ్రి!
యీచేతఁ జేసిన యింతట నీకు

---

1. క. జోనిపె.
2. క, పడిగె లల్లాడెఁ జాపమునారిఁ ద్రెవ్వ
   ఖ. పడగ యల్లాడఁ జాపమునారిఁ ద్రెవ్వ.
3. క. తొడిగి యొక్కట రెండుతూపులఁ బరపె.
   ఖ. తొడిగియు నొక రెండుతూపులఁ బరపె.
4. రెండవనారి.
5. క. నరనాథనాలికానారాచతతుల.
   ఖ. నరనాథు నారాచతతులఁ గైకొనక.
6. క. బాణంబులేయు.
7. ఖ. కడఁకమై.
8. క. తగులవేసితిగదా ధరణీశ! కొన్ని.
   ఖ. తగులంగ నేసి ధరణీశ! కొన్ని

రాచపంతములేల ? రణములో నేఁడు,''
అనిపల్కి తోడనే యార్చుచు నాల్గు
ఘనశరంబులఁ దు[1]రగముల నాల్గింట
నసు[2]వులఁ బెఱికి యొక్కమ్మున సూతుఁ
బస[3]రంగఁ గొని వెంటఁ బడగయుఁ గూల్చె.
కాండ[4] మొక్కట మఱిఁ గాకుత్స్థునవిల్లు
రెం[5]డుగాఁ ద్రుంచె ధరిత్రిజాసుతుఁడు.
ఆ[6]రీతి విల్లును హయములు రథము
సారథియును ల[7]వాస్త్రముల నుగ్గైనఁ
దలకొని నేలకుం దాఁటి వేరొక్క
విలుఁగొని యారాజు వెండి చూపడర
సడలక గృధ్రపక్షంబులతోడఁ
గడువాఁడియగు నొక్క కాండంబుఁ దొడిగి
"పడుచ ! యెక్కడికైనఁ బా[8]ఱిపోరోరి !
తడసినఁ బ్రా[9]ణంబు ధరియింపఁగలవె

1. ఖ. తురంగముల నాల్గింట
2. క. నసువులు బెఱికి రెండమ్ముల సూతు.
ఖ. నసువులు వెర్కి యొక్కమ్మున సూతు.
3. క. పసుగరఁగొని రెంట పలుకయుంగూల్చె.
ఖ. పసగరఁగొని రెంట పడగయుఁ గూల్చె.
4. క. కాండమొక్కట నేసె.
5. క. రెండుగా విఱిచె ధాత్రీజసుతుండు
6. ఆరీతి విల్లు హయములు రథము. ఖ. ఆరీతి హయములు నవలీల రథము.
7. క. లవాస్త్రముల నుగ్గైరి.
8. ఖ. పారిపొమ్మోరి !
9. క. ప్రాణముల్.

బలితం[1]పుశరమునఁ బడనేయనాకుఁ
గొలుపదు నీమీఁదఁ గొనకొన్నకరుణ
నెన్నిజన్మంబుల నిఁ[2]కనిట్టికొడుకుఁ
గన్నా[3]రనెన్నడు ? కాంచు మీతల్లి
కావున నూరక గర్వించి య[4]విధిఁ
బోవక నాదైన బుద్ధులువినుము.”
అనుమాటవిని ల[5]వుండతికోపుఁడగుచు
ఘనశరంబొక్కటి క[6]డఁకతోఁ దొడిగి
యీమాటలోనుగా నాదివ్యశరము
భూమిజాసుతుఁడు నేర్పునఁ ద్రుంచుటయును
సడలి దుర్గతిఁ గూటసాక్షివంశజులు
పడి[7]నచందంబున బాణంబుగూలె.
వెఱఁగంది యారామవిభుతమ్ముఁడంత
మఱియును నొకదివ్యమార్గణంబేర్చి
(ఘనవజ్రమిది గాక కాండమేయనుచు
వినుతించి యం[8]తయు వెఱచె లోకములు) *

1. ఖ. బలితంపు శరముల.
2. క. నీయటికొడుకు.
3. ఖ. గన్నారు నెన్నడు గాంచు మీతల్లి.
4. యవధి.
5. ఖ. లవుండతికోపమెసఁగ.
6. ఖ. కణకతోఁ దొడిగి.
7. పడినచందమున భూభాగంబు గదిసి
క. పడినచందంబునఁ దద్బాణముల్ కూలె.
* ఈపద్యము మాతృకలోనిదికాదు. క. ఖ. గ్రంథములలోనిది.
8. ఖ. యంతంత.

జన[1]నాథుఁడదివింట సంధింప దోనల
ధనువుఁ దద్బాణంబుఁ దనయుండు త్రుంచె.
ధరణీశ! యమ్మహీధవుఁడును లవుఁడు
దుర[2]ముఁ గావించిరుద్ధతలీల నిట్లు.

—: శత్రుఘ్నుఁడు నారాయణాస్త్రముచేత లవుని మూర్ఛిల్లఁ జేయుట :—

ఆలోన శత్రుఘ్నుఁడాబాలుఁ జూచి
కాలాం[3]తకుఁడువోలె కడు నుగ్రుఁడగుచుఁ
బూనిక లవణుపైఁ[4] బోయెడునాఁడు
భానువంశుఁడు రామభద్రుఁడు కరుణఁ
దనకునిచ్చినయట్టి ధను[5]రుత్తమంబు
గొనయమెక్కించి దిక్కు[6]లు ఘూర్ణిలంగ
నీమా[7]త్రమునకెల్ల నిదియేఁటికనుచు
రామభ[8]ద్రుఁడు మున్ను రావణుమీఁద

---

1. జననాథుఁ డటువింట సంధింపతోన.
ఖ. జననాథుఁ డదివింట సంధింపదోన.
2. దురముఁగావింప నుద్ధతతలనిట్లు.
క. దురముఁ గావించి రుద్రునిభంగి నిలిచె.
3. క. ఖ. కాలాంతకునిబోలె.
4. ఖ. లవునిపై.
5. ధనువోత్తమంబు. క. ధనువుత్తమంబు, ధనురత్తమంబు.
6. క. ఖ. దిక్కులు తల్లడిల్ల.
7. యీముత్రమునకెల్ల యిదియేంటి కనుండు.
క. యీమాత్రమునకేల యిదివేయననుచు.
8. క. రామచంద్రుఁడు మును.
ఖ. రామచంద్రుఁడు మున్ను.

నేది[1]వ్యబాణంబు నేయకమానె
నాదికా[2]లమున నేయస్త్రంబుచేత
మధుకైటభులు ము[3]న్ను మర్దింపఁబడిరి
యధి[4]కుఁడీశ్వరశూలహస్తుఁడై యున్న
లవ[5]ణుఁడీశరమున లయమునుఁబొందె
నవలీల నట్టినారాయణాస్త్రంబు
సంధిం[6]చి "యిదె ఓరి! చావు పొమ్మ"నుచు
బంధురంబుగ నార్చి[7] పై నేయుటయును
సడ[8]లిన పిడుగులు జడివానఁ దొరుఁగ
వడ[9]వడ వడఁకి పర్వతములుఁ దిరుగఁ
గమలాప్తచంద్రులు గ[10]తిఁదప్పినడవ
నమరులకెల్ల మహాభీతి యొ[11]సఁగఁ

---

1. క. యీదివ్యబాణంబు వేయకమానె. ఖ. యేదివ్యబాణంబు లేయకమానె.
2. నాదికాలమున నీయస్త్రంబుచేత.
3. క. ఖ. వెస.
4. అధకుఁ డీశరశూలహస్తుఁడైయున్న.
   ఖ. అధికుఁడీశ్వరశూలహస్తుడైయున్న,
5. క. లవుఁడీశరమున లయమునుఁ బొందుగాక.
   ఖ. లవుఁడీశరమున లయమునమండె.
6. సంధింప యిదివోరిఁ చావుబొమ్మనుచు.
   క. ఖ. సంధించి వెస నోరి చావుబొమ్మనచు.
7. క. పైనేయ నదియు.
8. సడలని పిడుగులు జడివానఁ దొరుఁగ.
   క. సడలిన పిడుగులు జడివానఁ గురియ.
   ఖ. షడలక పిడుగులు జడివానఁదొరఁగ.
9. క. వడవడవణఁక దిక్పర్వతములు దిరుగ.
10. గతిఁదప్ప నడవ. ఖ. గతిఁదప్ప నరుగ.
11. క. గాఁగ. ఖ. దొరుగ.

బటపటయని దిశాపటలంబువ[1]గుల
జటులంబులైన నక్షత్రముల్ రాలఁ
జం[2]డగర్వోద్దండసమవర్తికాల
దం[3]డజాతాఖిలదారుణలీల
మ్రోయుచు మంటలు మొనసి న[4]ల్గడల
రాయుచుఁ గాలభైరవమూర్తితోడ
బరు[5]సమైఁ జను దేర బాలుఁడుఁ 'దివ్య
శరమమోఘంబ' ని చర్చించిచూచి
య[6]నఘగుణాధారు నాహవశూరుఁ
దన[7]యన్నఁ గుశవీరుఁ దలఁపులో నిలిపి
"యీ[8]వేళ మాయన్న యిచ్చోటనున్న
నీ[9]వసుధేశ్వరుండేసిన శరము
న[10]నుఁ జేరవచ్చునే నానాశుగములఁ
దునుమాడుఁగాకంచుఁ" దోడనే యతఁడు
"మా[11]తల్లియై కీర్తి మహినొప్పు జనక

---

1. క. పగుల. ఖ. వీవ.
2. క. జండగదాదండ.
3. క. దండజితాఖండదారుణగతుల.
4. క. మొనసి నాల్గడల. ఖ. మొనసి నలుగడల
5. ఖ. పరుషుఁడై చనుదేర బాలుఁడాదివ్య.
6. యనయగుణోదారు.
7. క. తమయన్నఁ గుశవీరు. ఖ. తమయన్నఁగుశువీరు.
8. యావేళ యన్న యచ్చోట నున్న.
9. క. యీవసుధేశుండు యేసినశరము
10. క. ననుఁగాండనించునే నానాంశుగముల.
11. క. మాతల్లిసత్కీర్తి మహినొప్పుజనక.

జా[1]తపాతివ్రత్యసత్యంబు లెందు
నిత్యం[2]బు లగునేని నేఁడీశరంబు
నత్యం[3]తగతిఁ ద్రుంతు" నని యమ్ముఁదొడిగి
నారాయణాస్త్రంబు నడిమికిఁదునియ
నా[4]రాజవరసూనుఁ డట్లేయుటయునుఁ
బరఁగుచో నఱకుడువడి మేను వడిన
ధరణిపైఁబడు పాముతలయునుఁ బోలె
గ[5]ఱిపట్టుఁ దునుక వేగమె నేలఁ బడియు
మ[6]ఱియును ఖండంబు మండుచు వచ్చి
విలుఁద్రుంచి లవుఁడాఁకె విస్మయంబుగను,
బలియుఁడా బాలుండుఁ బ[7]డియు మూర్ఛిల్లి
విగతసాధనుఁడును వికలితాంగుండు
నగుచు నెత్తుటఁదోఁగి యా[8]వనిపై నుండెఁ

---

1. జాతపతివ్రతా సత్యంబులందు.
   క. జాతపతివ్రతా సత్యంబునందు.
   ఖ. జాతపాతివ్రత్యసత్యంబునందు.
2. నిత్యంబులగునేని నేఁడు యీశరము.
3. లత్యంతగతి.
4. క. నారాజసుతుఁడేసె నట్లేయుటయును
   ఖ. నారాజసుతుఁడేసె నట్లంతటయును.
5. క. గఱిపట్టుదునుక వేగమె నేలఁ బడిన.
   ఖ. గఱిపట్లు తునిసి వేగమి నేలఁబడియె.
6. క. పుఱియున్న ఖండంబు.
   ఖ. పడియున్న ఖండంబు.
7. క. బడియె.
8. క. యవనిపై బడియె.

బ్ర[1]హితరావణుశక్తి పరుషఘాతమున
మహిమీఁదఁబడిన లక్ష్మణదేవుఁబోలె.

—: శత్రుఘ్నుఁడు లవునితో నయోధ్యకు మఱలుట :—

హతశేషసైని[2]కు లార్పులు నిగుడ
నతఁడుఁ గూలుటఁగని యనురాగ మెసఁగఁ
దోడనే శంఖదుందుభుల భేరులనుఁ
గూడిమ్రోయించిరి కుంభినివగులఁ
దోడిఁబడఁ గొందఱు తురగరత్నంబు
విడిచిరా దశరథవిభుసూను నెదుర
నప్పు[3]డాశత్రుఘ్నుఁ డాబాలుమోముఁ
దప్పక చూచి హస్తంబుల నెత్తి
కరుణారసము మీఱఁగా మ్రోలనున్న
ధరణీవరాళితో ధరణీశుఁడనియె.
"వదనకాంతియుఁ బలువరుససోయగము
ను[4]దుటియున్నతముఁ గన్నులవిశాలతయు
శిర[5]ము నొప్పిన మును జేతులచాఁపు
నుర[6]మును జిగియును నొడలిచాయయును
నఖముల రక్తవర్ణంబును మఱియు

1. క. ప్రౌఢరావణశక్తి.
2. సైన్యకులార్పులు.
3. క. అప్పుడాశత్రుఘ్నుఁడర్భకుమోము.
4. క. నొదటి.
5. క. శిరమొప్పదంబును చేతులచాంపు.
6. నురవును.

నఖిలలక్షణముల నారసిచూడ
మా రామచంద్రుని మార్పంగవచ్చు
నీరూ[1]పుఁ జూచిన నేమకో! నాకు
నల్లన నీ[2]బాలునంగంబునందుఁ
జల్లఁగా నుదకంబుఁ జల్లంగవలయు
నావిధంబొనరింపుడనఁగ నా తెఱఁగుఁ
గావించిరంత నాకారుణ్యధనుఁడు
నొడలిలోఁ బ్రా[3]ణంబులుండుట నెఱిఁగి
యొ[4]డయునికే చూపుటుచిత మీశిశువు
నని తేరిపైనిడి యశ్వంబుఁగొను[5]చుఁ
జనియె సేనలతోడ జననాథసుతుఁడు.

—: జైమిని జనమేజయుని కోరికపైఁ గుశవృత్తాంతమునుఁ జెప్పుట :—

అనవుండు తలయూఁచి హర్షంబునొంది
జ[6]నమేజయుఁడుపల్కె జైమినితోడ
"మునివర! యీచిత్రములు మున్ను వినియుఁ
గనియు నెఱుంగ మేకాలంబునందు

---

1. క. యీరూపుఁ జూచితి మేమకో యకట!
2. క. నీబాలుయంగంబులందు.
3. క. బ్రాణంబు లుండుటఁ జేసి.
4. క. యొడియని కొప్పింప నుచితమీశిశువు.
5. వెనుక.
6. జనమేజయునితోడ జైమినిట్లనియె.

ననఘాత్మ! జనకరాజాత్మజ కొంత
విన[1]దకో! యాశిశువృత్తాంతమపుడు
కుశుఁ[2]డెందు వోయెనొకో! సకలంబు
విశదంబుగాఁజెప్పవే మునినాథ!
యలఁబవిత్రంబైనయా[3]చరిత్రంబుఁ
దెలియనా చిత్తంబు తి[4]విరెడు" ననిన
"నవనీశ! నీవన్నయ[5]ట్లు బవిత్ర
మవు[6]నిది కుశయుక్తమగు చరిత్రంబుఁ
వినుమగ[7]వాఁడైన వెలఁదుకయైన
ఘనపుణ్యులగుదు రీకథ నీవు వినుము.
అడవికిఁ గం[8]దమూలార్థమై కుశుఁడు
వెడలె నంతకుమున్న, వినదు సీతయును,

—: మునికుమారులవలన లవుని వృత్తాంతమంతయు నెఱింగి సీత పలుదెఱఁగుల వాపోవుట :—

తురగంబువెనుక·శత్రుఘ్నుండు వీర

---

1. క. వినదకో యాలోని వృత్తాంతమెల్ల.
ఖ. వినదకో యాలేని వృత్తాంతమపుడు.
2. క. కుశుఁడెందువోయెనో కుశకౌశలంబు.
ఖ. కుశుఁడెందువోయెనో కోరి సకలంబు.
3. క. యీ పుణ్యాచరిత.
4. ఖ. తివిరెడి యనిన.
5. యట్టి.
6. క. మగునది కుశయుక్తమగు చరిత్రంబు.
7. క. మొగవాఁడు.
8. క, ఖ. గందమూలార్థంబు కుశుఁడు.

వ[1]రునిఁబట్టుకొని పోవఁగ నార్తులగుచు
జనకనందనతోడ సకలంబుఁజెప్ప
ముని[2]కుమారులు వేగమునఁ బాఱుతెంచి
తనకుమారుఁడు రాక తడసినఁ జింత
మునుఁగుచుఁ గన్నీరు మోమునఁ గ్రమ్మఁ
గడుఁదూలు జానకిఁగాంచి యంగములు
వడఁ[3]క నాదేవితో వారలిట్లనిరి
"ధరణిజ! లవుఁడు మీతనయుండు నేఁ[4]డు
యరుదెంచి మా[5]తోడ నాడుచునుండి
య[6]చ్చోటనెవ్వరి యశ్వంబొ కాని
వచ్చుచుండఁగఁ గాంచి వడి[7]నెదురేఁగి
వలదని మేమెల్ల వారింప వినక
బలి[8]మి నాతురగంబుఁ బట్టిబంధించి
జడిగొన్న మీరాజుసైన్యంబు హయము
విడువంగవచ్చిన వి[9]డువంగనీక

---

1. క. వరుఁ బట్టుకొనిపోవుచున్నాఁడుగాన.
ఖ. వరుఁ బట్టుకొనిపోవఁగ నార్తులగుచు.
2. మునికుమారకు లొక్కమొగిఁ బారుతెంచి
3. వడఁక నాదేవితో వారు యిట్లనిరు.
క. ఖ. వడఁక నద్దేవితో వార లిట్లనిరి.
4. క. ఖ. వేడ్క.
5. క. మాతోడ నాడుచుండఁగను. ఖ. మాతోడ నాడుచునుండె.
6. క. ఖ. అచ్చోటి కెవ్వరి యశ్వమోకాని,
7. వడి నందురేఁగి. ఖ. వడి నేపురేఁగి.
8. క. ఖ. బలి నత్తురంగంబుఁ బట్టి బంధించి.
9. క. వీరుల నెల్ల.

వారితోఁ బోరాడి వా[1]రినందఱను
ఘోరబాణంబులఁ గూలంగ నేసె.
అంతనారాజు నీయాత్మజుతోడ
వింతకయ్యము సేసి విలుఁద్రుంచి వై[2]చె.
(గరుడుని కగపడ్డ కాలాహిప[3]గిదిఁ
బరవీరుచేఁ బట్టుపడిపోయె న[4]తఁడు) *
బలిమిమైఁ గుదియించి పట్టిబంధించి
యలఘుఁడై కొనిపోయె నక్కుమారకుని
వనిత ! నీకెఱిఁగింప వచ్చితి" మనిన
వి[5]ని సీత శోకాబ్ధివీచుల మునిఁగి
పిడుగుచప్పుడువిని బెగడిన శిశువు
వడువునఁ జిత్తంబు వ్రయ్యఁగం[6]పింపఁ
బగఱచే ధనముఁ గోల్పడిన మానవుని
పగి[7]దినై వెలవెలఁబార నెమ్మోము
తనమేను మఱచి చిత్తరువున నున్న

---

1. క. ఖ. వారి నందఱిని.
2. వైచి.
   * ఈపద్యము మాతృకలోనిది కాదు. క. ఖ. గ్రంథములలోనిది.
3. ఖ. కరణి.
4. ఖ. నితఁడు.
5. ఖ. విని తన శోకాబ్ధివీచుల.
6. క. గంపించి
7. పగిదిమై వెలవెలఁ బారి యమ్మోము.
   క. పగిదినై వెలవెలఁ బారెనెమ్మోము.
   ఖ. పగిదియై వెలవెల బారి నెమ్మోము.

య[1]నిమిషకాంతయోయన నుండెనంత.
విరిదమ్మిరేకుల వెడలు పూఁదేనె
కరణి నేత్రంబులఁ గన్నీరు తొరుఁగ
బాలకుఁబేర్కొని పాయనివగలఁ
దూలుచు నిట్లని దుఃఖింపఁదొణఁగె,
"చేకొని ధర్మంబుఁ జేసితి నేని
నాకో[2]ర్కెఁ జెల్లించు నాముద్దుపట్టి
తనయన్న వచ్చునందాఁకఁ బ్రాణములఁ
దనువున నెట్లైన ధరియించుగా[3]త !"
యనిపల్కె మనమున న[4]డలు రెట్టింప
ననియె "సంగరశూర ! యభినవాకార !
యో[5]కుమారక ! నిన్ను నొక్కనిఁ బొదివి
చీకాకువడఁజేసి చెడుగులై రిపులు
కరుణ యింతయు లేక కటకటా ! యి[6]ట్లు
బొ[7]రిగొన నేమని పొక్కితే కూన !

---

1. క. యనిమిషకాంతయై యలరుచునుండె.
ఖ. యనిమిషకాంతయోయన నుండె నపుడు.
2. క. ఖ. నాకోర్కె.
3. క. ఖ. గాక.
4. క. యొడలు.
5. యో కుమారక ! నిన్ను నొకనిఁ బొకునను.
క. యోకుమారక ! నిన్ను నొక్కనిఁబొదవి.
6. నిన్ను.
7. పొరిగొనిరే యేనుం బొక్కతే కూన !
ఖ. పొరిగొనిరో యను బొక్కితి కూన !

యేతెఱుంగునఁ జనవెక్కడికైన
నాతోడఁజెప్పక నా[1]తోడ మున్ను
నాకెఱింగింపక నన్నొం[2]టి విడిచి
యేకా[3]కివై పోవనిట నీకుఁదగునె,
పరిపూర్ణచంద్రుతోఁ బ్రతివచ్చు మోము
పరుసని యమ్ముల పాలయ్యె నేఁడు,
మృదురీతినొప్పు నీమే నాజిలోనఁ
గదిసెనే యిప్పుడు కఠినంపునేల
నడవులఁ గందమూలాహారనియతి
విడువక పుణ్యుఁడై వే[4]దంబుఁజదివి
పరమపావనశీల! భా[5]వమార్గములఁ
బరఁగఁ బండ్రెండేండ్ల బాలుని నిన్నుఁ
గనుఁగొని యీబాలుఁ గాంచినతల్లి
మనమున నేమని? మఱుఁగునో! యనక
ఖ[6]లులైన యాపాపకర్ములకెట్లు?
యలుగులపాలుసేయఁగఁ జేతులాడె,
దైవమా! యేలకో! తడసె వాల్మీకి

---

1. క. నన్నొంటి విడిచి.
2. నను నొంటి విడిచి. క. నాతోడ నీవు.
3. ఖ. యేకాకివై పోవుటిది.
4. వేదంబులందు.
5. క. ఖ. భవ్యమార్గమున.
6. ఖలులైన పాపకర్ముల కెల్ల.
క. ఖలులైన యాపాప కర్మకెట్లు.
ఖ. బలులైన యాపాపకర్ముల కెట్లు.

యీవేళ వచ్చిన నెఱిఁగింతుఁ దెలియ,
కుఱుఁ[1]గట నున్న యీకుశుఁడేల రాఁడో!
తెఱఁగొప్ప నంతయుఁ దెలియఁ జెప్పుదును,
మగనిపైఁగల యాసమాని యిచ్చోట
నగతికురాలనై యాపదనొంది
కొడుకులనిటఁ జూచుకొని యాత్మఁగొంత
యు[2]డుకారి యొకరీతి నొకకొంత ప్రొద్దు
రొంటిఁ బ్రాణమువట్టియుంటి దైవంబు
కంటికిఁ బెద్దాయె గ[3]టకటా!" యనుచు
ననియని పలుమాఱు న[4]వనితనూజ
వెనుఁ[5]బడి యెలుఁగెత్తి విలపించుచుండె.

—: కుశుఁడు సీతవలన సర్వంబు నెఱిఁగి యామెయనుజ్ఞ వడసి కదనమునకుఁ గదలుట :—

కుశసమిత్ఫలములఁ గొ[6]నివచ్చుచున్న

---

1. కుఱుఁగట నున్న మాకుశుఁడేల రాఁడో.
   క. కుఱుఁ గాట నున్న యీకుశుఁడేల రాఁడో.
   ఖ. కుఱుఁగట నున్న యీకుశుఁడేల రాఁడు.
2. క. వుడుకారి యొకరీతి నుండలేనైతి.
   ఖ. వుడుకారి యొకరీతి నోరంతపొద్దు.
3. కటకటా యనియు.
4. క. నవనిజ మఱియు.
5. క. వెనుఁబడి తలయెత్తి విలపింపఁదొణఁగె.
   ఖ. వెలుకొని యెలుగెత్తి విలపించుచుండె.
6. క. గొని వచ్చుచుండ.

కు[1]శునకు నప్పుడు కుడిబాహువదరె
నూ[2]రక కన్నీరు నొలికెఁ జిత్తమున
వా[3]రక యొదలె భావమునారటము.
ఆ[4]మెయింగలఁగుచు నమ్మహాబలుఁడు
భూ[5]మిజయాశ్రమ భూమి సొత్తెంచి
"యేలకో! లవుఁడు నాకెదురుగా రాఁడు
బాల[6]కునకు నడ్డపడిరో యెవ్వారు?
నాతోడ నలిగెనో! నాతోడు లేక
యేతటిఁ జిక్కెనో! యెచ[7]టనున్నాఁడో!
కాంభోజకోసలక[8]ర్ణాటలాట
కుం[9]భినీపతులలోఁ గ్రూరత మెఱసి

---

1. క. కుశునకు నప్పుడొక్కట బాహు లదరె.
   ఖ. కుశనకు నప్పుడు ఘనబాహు వదరె.
2. క. వూరకె కన్నీళ్లు వొలికె నందంద.
   ఖ. వూరకె కన్నీళ్లాలకె నందంద.
3. క వారక మొదవె భావమున నారటంబు.
   ఖ. ఆరాట మొదవె భావమున నందంద.
4. నమ్మెయిఁ గలఁగుచు నమ్మహాబలుఁడు.
   క. నామ్మెయి గలుఁగుచు నమ్మహాబలుఁడు.
   ఖ. అతిమను గలంచుచు నమ్మహాఘనుఁడు.
5. క. భూమీశ! యాశ్రమభూమి సొత్తెంచె.
   ఖ. భూమీశ! యాశ్రమభూమి సొత్తెంచి.
6. క. బాలున కగపడ్డపడిరొ యెవ్వారు.
   ఖ. బాలునకు నడ్డపడిరొ యెవరైన
7. క. యెట్లున్నవాఁడో.
8. కరహాటలాట.
9. కుంభినీపతులతోఁ గ్రూరతఁ మెరసె
   క. ఖ. కుంభినీపతులతోఁ గ్రూరతఁ బేర్చి.

యెనయనిమతితోడ నెవ్వ[1]రు వట్టి
కొనిపోయిరో! తమక్రొవ్వున నతని
నొడలితో నున్నాఁడో! యెం[2]డెఁ బ్రాణములు
విడిచెనో! మఱియేమివిధ[3]మకో!" యనుచు
(ననియని పలుమాఱు నటునిటు జూచి
తనతల్లివదనంబుఁ దప్పక చూచి) *
తడయకవచ్చి సీతకు మ్రొక్కి కుశుఁడు
కడువెరఁగందుచుఁ గరములు మొగిచి
"వివరింపు మో తల్లి! విలపింపనేల
లవుఁడెందు వోయె? నుల్లముఁ గలంగెడిని"
యనవుండు జానకి యనియె "నోతండ్రి!
వినుము నీయనుజుండు వీరుఁడై నేఁడు
యెవ్వరితురగమో యి[4]మ్ములఁదిరుగఁ
గ్రొవ్వుమీరఁగఁ బట్టికొని యంటఁగట్టి
పోరాడి కడపట భుజశక్తిఁదూలి
వా[5]రలచేఁ గట్టువడిపోయె నతఁడు,
అన్న! యింతకు బాలుఁడంతకపురికిఁ

---

1. క. యెవ్వరో.
2. క. వొండిప్రాణములు.
3. క. విధమకో యింక.
   * ఈపద్యము మాతృకలోనిదికాదు.
   క. గ్రంథములో విశకలితముగ నుండినది.
4. ఖ. యిమ్మూలఁ దిరుగ.
5. క. పౌరుషం బరికట్టుపడిపోయె నతఁడు.
   ఖ. పరులచేతవడిఁ బట్టుపడిపోయె నతఁడు.

జన్నాఁడో! యున్నాఁడో! చర్చించి యెఱుఁగ
వేవేగ [1]నాతని విడిపింప నొరులు
నీవె[2]కాకెవ్వరు? నిఖిలైకవీర!"
అనవుం[3]డు బహుళీకృతాఖిలకోప
జనితసంరంభుఁడై జానకీసుతుఁడు
"దా[4]రుణమద్బాణదళితారిరక్త
ధారలు[5] భూనభోంతరములు నిండ
ధర[6]ణియుఁ దరణియుఁ దాఁకిననైనఁ
దరగ[7]క భూతజాలముఁ దృప్తిపఱతు
జనని[8]! మీచే ననుజ్ఞాతుండుఁగాక
చనుట[9]నాలవుఁడపజయ మొందెఁగాక
నీవం[10]పఁగా జన్న నీతనూభవుని
దేవదానవులైన దృష్టింపఁగలరె

1. క. నతనిని.
2. క. నీవుదక్కఁగ లేరు నిజము కుమార!
   ఖ. నీవుదక్కఁగ లేరు నిజమోకుమార!
3. క. అనవుండు బాళితాఖిలకోపమెనఁగ
   ఖ. అనవుండు భాళికృపాఖిలరోష.
4. ఖ. దారుణ మద్బాణదళితాసురక్త-
5. క. ధారలు భూనభోంతరమెల్ల నిండ.
6. ధరణియుఁ ధరణియు ద్రావిననైన.
   క. ధరణియు ధరణియుఁ ద్రావిననైన.
   ఖ. తరణియు ధరణియుఁ దాంకిననైన.
7. క. ఖ. తరమిడి.
8. ఖ. జనని! నీచే ననుజ్ఞాతంబుగాక.
9. చనుట యీలవు కపజయమొందెగాక.
10. క. నీవు బంపఁగఁ జన్న.

అ[1]ని జంభరిపుఁడైన నంతకుండైన
వి[2]ను జలాధిపుఁడైన విత్తేశుఁడైన
నమరగంధర్వాదులైన వారలకు
సమ[3]కొని తోడుగాఁ జనుదెంచి రేని
యదలించి నా బాణహతుల నం[4]దఱను
వి[5]దళించి లవు నేను విడిపించి తెత్తు
నిదె పోవుచున్నాఁడ నిమ్ము నాకిపుడు
పొదులు శరాసనంబును గిరీటంబుఁ
గ[6]వచంబు నురుఖేటకముఁ గృపాణంబు
నవనితనూభవ! యాలస్యమేల ?"
అ[7]నవిని జానకి యఖిలశస్త్రాస్త్ర
ఘనతరకోదండక[8]వచాదులపుడు
తనకునిచ్చినఁ బ్రీతి ధరియించి కుశుఁడు
జననికి మ్రొక్కి భు[9]జంబప్పళించె,
"వనజాక్షముఖ్యులు వచ్చిననైన

1. క. ఖ. అనిమిషాధిపుఁడైన.
2. క. విను బలాధికుఁడైన.
3. ఖ. సమరమునఁ దోడుగాఁ జనుదెంచిరేని.
4. క. ఖ. నందఱిని.
5. క. ఖ. విదళించి లవుని నే విడిపింత్తుఁ దల్లి!
6. క. గవచంబు నురుఖేటక మ్ముగ బాణంబు.
7. క. ఖ. అనవుండు.
8. క. ఖ. కవచాదు లెలమి.
9. భుజం బప్పళించి.

ననిలోన గెలువు నీ" వని సీత పలికె.
ఎలమితో జానకి యిచ్చుదీవెనలఁ
బలుమాఱుఁ గైకొంచు బలువిల్లు మెఱయ
వి[1]లునారినినద మా వేళ చండాంశు
కులు నారినినదంబుఁ గూడ నొ[2]ప్పంగ
[3]దెసలు నాలుగు చూచి దీప్తదివ్యాస్త్ర
విసరసముద్దండవీరసంకులము
రథికమనోజ్ఞసారథిజవానీత
రథనేమినిష్ఠురరావభీషణము
సమదవారణఘనశ్యామాయమాన
సముదగ్రమున నశ్వచయభయంకరము
నగుసేనఁ బొడగని యప్పుడా లవుని
మొగముఁగానని చింత మొననుఁ బెంపెసఁగఁ
గడుఁదమకంబునఁ గదలి యా[4]కుశుఁడు
తడయక రిపుసేనఁ దొ[5]ఱియంగ నేఁగి
కరిఘటానికరంబుఁ గని వి[6]జృంభించు
హరికిశోరముమాడ్కి యదలించి పలికె.

1. విలునాగినినద మా వేళ చండాంశు.
   క. విలునారి నినదంబు వేళ చండాంశు.
2. క. నొప్పంగి. ఖ. నుప్పొంగి.
3. దిశలునాలుగుచూచి దీప్తిదివ్యాస్త్ర.
4. యా ఘనుఁడు.
5. క. ధరియంగఁ బారి.
6. ఖ. విజృంభించి.

—: కుశుని సమరగర్జనము ; శత్రుఘ్నుని సైనికులపశకునములఁ గాంచుట :—

" హా[1]! పోక నిలునిలుఁ డోపికగలిగి
ప్రా[2]పైనబంధుఁ డాబలియుండు నాకు
విడిచెదరో పోరి వేగ ప్రాణములు
విడిచెదరో యొక్కవిధ మేరుకొనుఁడు
వీరపుంగవులార ! వినుఁడిట్టిచోటఁ
బో[3]రాడి గెలువక పోవఁడీకుశుఁడు "
అను[4]మాటవిని యప్పుడాయోధవరులు
ఘనభీతిఁ దమలోనఁ గ[5]లఁగుచు ననిరి
" కంటిరే వీరియాకారంబు న[6]లువు
బంటుపంతంబును బా[7]హుగర్వంబుఁ
గా[8]ండసముత్కటకార్ముకచర్మ
మ[9]ండలాగ్రోదగ్రమహనీయమూర్తిఁ

1. క. హాహా నిలువుఁడీ వోపిక గలిగి.
2. క. ప్రాపైనబాలుండు బంధుండు నాకు.
   ఖ. ప్రాపైన బంధుఁడీ బలియుండునాకు.
3. క. పోరాడి గెలువకపోనీఁడు కుశుఁడు.
   ఖ. పోరాడి గెలువకపోవఁడు కుశుఁడు.
4. క. ఆమాట.
5. క. కలుఁగుచు నిలిచి.
6. నలవు. క. నలుపు.
7. బాహువర్గంబు.
8. క. కాండసముత్కర. ఖ. ఖాండసముత్కట.
9. క. మండలకోదండమహనీయమూర్తి.

గడఁగి యొక్కట లయకా[1]లుండు మనల
నడఁగింప తానువీఁడై వచ్చినాఁడొ ! ”
అ[2]నియని వెరఁగంద నప్పుడద్భుతము
మొనసి గార్దభనాదములు పె[3]క్కులొదవెఁ
బడగ లొండొంటితోఁ బ[4]లుమాఱు రాసె
వ[5]డిగొని తరువులు వసుధపైఁబడియె
నద్దెస ఘూ[6]షించె నాకాశవాణి
గ్ర[7]ద్దలు బెరసి ఘూత్కారములనొడిసె
నొ[8]డి దప్పి కైదువ లొరలలోనున్న
ను[9]డికి తుత్తునియలై యుర్విపై రాలె.

—కుశశత్రుఘ్నుల యుద్ధము;
శత్రుఘ్నపరాభవము :—

అనిపలుక నంతలో నమ్మహాభుజుఁడు
ఘనశరంబొక్కటి గదిసిన బెదరి

---

1. క. ఖ. కాలుఁడై మనల.
2. క. అనియని వెరఁగంది యత్యద్భుతమున
   ఖ. అనియని పలుకంగ నద్భుతంబుగను.
3. పెక్కులొదవ.
4. బలుమాఱు రాసి.
5. వడిగొన్న.
6. ఘూషించు.
7. గ్రద్దలు విరిసి నక్కరములు వొడిచె.
   క. గద్దలు బెరసి ఘూత్కారముల కొడిసె.
   ఖ. గ్రద్దలు వాపోయఘుముల బొడిచె.
8. క. మొ.......దువలొరలలో నున్న.
   ఖ. తనరంగఁ గైదువ లొరలలోనున్న.
9. క. యునికిని తునకలై యూరిపై రాలె.
   ఖ. యునికినితునియలై యుర్విపై రాలె.

పెంధూళి మార్తాండబింబంబుఁ గప్పె
స[1]ంధిలేకుండంగ జగమెల్ల నిండె
బలములు చీకా[2]కుపడి ముహూర్తంబు
నిలిచి యిట్టట్టనేరక భ్రమసెఁ
గమలాప్తబింబంబు కనిన చీకట్లు
క్రమమున నాతనిఁగని విచ్చిపారె.
అప్పుడుగ్రాకారుఁడై వచ్చుకుశునిఁ
దప్పక లక్ష్మణుతమ్ముఁడు చూచి
త[3]నసైన్యపతితోడఁ దమకించి పలికె.
"చ[4]ని నిలుపుము బాలుఁ జండకాండములఁ
జెదరి పాఱిన మనసేనలనెల్లఁ
బదిలంబుగాఁ గూర్చి బ[5]రవసంబలర
నేవచ్చునందాఁక నీబా[6]లుతోడ
నీవు కయ్యముసేయు నే[7]ర్పుసంధిల్ల"
ననిన సేనాపతి యనియె[8]వేగంబె

---

1. సంధులేకుండంగ. క, ఖ. సందులేకుండంగ.
2. క. చీకాకుపడిరి మూర్తమును.
   ఖ. చీకాకుపడ ముహూర్తంబు.
3. తమ సైన్యపతితోడ.
4. క. చని నిలుపు మీబాలు చండకాండముల.
   ఖ. చని నిల్పుమీబాలు చండఖాండముల.
5. క. బరవసంబమర. ఖ. పరవశంబమర.
6. ఖ. నిబ్బాలుతోడ.
7. క. నేర్పున మెఱసి. ఖ. నీనేర్పు మెఱసి
8. వేగంబు.

"చ[1]నియేను నాబాలు సమయించువాఁడఁ
ద[2]డయక నీప్రసాదంబున నతనిఁ
దా[3]డరి చంపుట యెంత దుస్తరంబరయ"
ననిపల్కె బలవంతుఁడగు సైన్యవిభుఁడు
చనుదెంచి కుశుమీఁద స[4]న్నద్ధుఁడగుచు
"నిలునిలు బాలక! నిన్ను నంతకుని
నిలయంబుఁజూడంగ[5] నేఁడుపంపెదను"
ననిపల్కె కుశుమీఁద నైదుబాణములఁ
గనుఁగొని[6] యేసె నాగ్రహమూర్తివోలె.
అవి నడుమనె కుశుండైదుబాణముల
నవలీలఁ ద్రుంచి సైన్యా[7]ధిపు నొంచె
నాలుగుశరముల నాలుగశ్వములఁ
దూలించి మించి సూతునితలఁద్రుంచి
విలుఁద్రుంచి యరదంబు వి[8]ఱిచి చక్రములఁ
బొలియించి కవచంబుఁ బొడిపొడిసేసి

---

1. క. చని యేను బాలుని. ఖ. చని యేను నబ్బాలు.
2. క. తరలక నీవు సన్నద్ధుఁడవు గమ్మనిన.
   ఖ. తరలక నీ ప్రసాదంబున నతని.
3. దాడరి చంపుట యంత దుస్తరం బరయ.
   క. దొరసి చంపుట యంత దుస్తరం బరయ.
4. క. సమయజ్ఞుఁడగుచు.
5. ఖ. నే నంపెదనుచు.
6. క. ఖ. కనుఁగొని యేసె నాగ్రహము రెట్టింప.
7 క. సేనాధిపు నొంచె.
8. క. ఖ. విఱిచి జోదులను.

పాపాత్ముఁడగువాని బాహుల రెండు
తూపుల నఱికి తోడ్తోనె పాదముల
ఖండించి రెండు జంఘలఁ గత్తిరించి
కాండమొక్కటి వాని కంఠంబుఁ[1]ద్రుంచె,
ధాత్రీశ! యీగతిఁ దడయక కుశుఁడు
చి[2]త్రయుద్ధంబున సేనానిఁ జంపె.
ఆహవక్షోణిలో నతఁడిట్లు వడిన
హా[3]హానినాదంబులడరె సైన్యముల
నత్తఱిఁ గోపించి యతనిసోదరుఁడు
మత్తవారణము నున్మత్తుఁడై కొలిపి
గండప్రదేశాళికలితనాదముల
మెండుగాఁ గుశునా[4]క్రమించె నావేళఁ
దగఁ గుశునెత్తురుఁ ద్రావిభూతములు
న[5]గుడంచు నొకశక్తి నతనిపై వైవ
నది మింటఁబెనుమంటలంట[6] లోకంబు
ల[7]దరంటఁ బఱతేఱ నలుకనాదంట
నారభసముఁజూచి యపుడైదుమెఱుఁగు

1. క. ద్రెంచె.
2. క. చిత్రయుద్ధముఁజేసి సేనానిఁ జంపె.
3. ఆహానినాదంబు లడరె.
4. నాక్రమించినవేళ.
5. నిగుడించె నొకశక్తి నరిదెంచి వైచె. ఖ. నగుడంచు నొకశక్తినగుఁడేగి వైచె
6. క. ఖ. లోకములు.
7. క. నదరంట బఱతెంచు నదరసాదంట.

నా[1]రసంబుల దాని నడుమనే త్రుంచె
నద్రిరెక్కలఁ ద్రుంచు య[2]మరేంద్రుపగిది
భద్రగజేంద్రంబుపదముల నాల్గు
చతురంబకంబులఁ జతురుఁడై తునుమ
నతఁడుగ్రగ[3]దఁగొని యతనిపైఁ గవియ
ఘనతరాశీవిషకల్పమై చాల
కనుపట్టు హస్తంబు గదతోడఁ ద్రుంచె
ధరమీఁదఁ జక్రంబుఁ దనవామపాణి
ధరియించి యాతఁడుద్దండత నడువఁ
జండకాండముల నాచక్రంబుతోడ
ఖండించెఁ గుశుఁడు తత్కరముఁ దోడ్తోన.
అంతటఁబోక రెండమ్ములఁ బదము
లి[4]ంతవింతలుగాఁగ నెదిరి కయ్యమునఁ
గాకుస్థుపైఁ గుంభకర్ణుండు నడుచు
నాకృతి నవ్వీరుఁడతిసాహసమునఁ
గర[5]ములుఁ దెగియునుఁ గాళ్లునుఁ దెగియుఁ
బోరిఁబోరి భూరేణుపుంజంబుతోడ

---

1. నారసంబుల దొడిగి నడుమనే ద్రుంచె.
ఖ. నారసముల దాని నడుమనే ద్రుంచె.
2. క. ఖ. సమరేంద్రుఁడనఁగ.
3. క. ఖ. గదఁ గొంచు.
4. లింతలింతలుగాఁగ నెదరి గయ్యమున.
క. వింతవింతలుగాఁగ నెగసెఁ గయ్యమున.
ఖ. వింతవింతలుగాఁగ నేసెఁ గయ్యమున.
5. క. కరములు దునిసియు కాళ్లును దెగియు.

జ[1]ర్ఝరితాఘాతజలధారలచట
నిర్ఝరంబులువోలె నిలువక వెడల
రవిఁబట్టఁ బఱతెంచు రాహుచందమునఁ
గ[2]విసి బాలునిమీఁదఁ గదిసె నాన[3]గుఁడు
కడురుచుఁ ద[4]నభిన్నకరముల నొక్క
గడఁగొని ప[5]డవైచెఁ గడిఁదికోపమున
ధరణీశ ! యా[6]గద తాఁకినవెనుక
యఱుగక ధీరుఁడై యాలవాగ్రజుఁడు
నగముపైఁ గోపించు నగవైరివోలె
నగవీరుమీఁద నెన్నగవొప్పఁ గుశుఁడు
పిడుగుకై వడి నొప్పు బెడిదంపుశరముఁ
దొడిగి యేయఁగనది దుర్దాంతమగుచు
ఘు[7]మఘుమతాచండకోటీరమగుచు
సమ[8]వర్తికరదండసమదండమగుచు

---

1. క. జర్ఝరితంగాస్త్రజలధార లోలుక.
   ఖ. జర్ఝరితాంగాస్త్రజలధార లచట.
2. క. గవిసె బాలునిమీఁదఁ గడఁగె నాగయుఁడు.
   ఖ. గదిసి బాలునిమీఁదఁ గడఁగె నానగుఁడు.
3. నానరుఁడు.
4. క. ఖ. తన పిన్నకరముల.
5. క. ఖ. వడి వైచె.
6. ఖ. యగ్గద.
7. ఘుమఘుమతాజండ కోటరంబగుచు.
   క. ఘుమఘుమవిళితాండ కోటరంబగుచు.
8. క. సమవర్తికరదండచయదండ మగుచు.
   ఖ. కరమర్థిఁ జెండాడఁ గరదండ మగుచు.

శతకోటిశతకోటిసమఘోషమగుచు
నతి[1]కాలకూటకూటాదీప్తమగుచుఁ
బ్ర[2]ళయప్రభంజనప్రాభవంబగుచు
బలుమంటలుమియుచుఁ బఱతెంచి కదిసి
మానితనవరత్నమకుటంబుతోడ
నానగాహ్వయుతల నవలీలఁద్రుంచె.
అతనిశిరంబు మా[3]రారిగైకొన్నఁ
బ్రతిలేని శంకరాభరణమై యొప్పె.
ఆరీతి నగ[4]వీరుఁడడఁగినఁ గుహుఁడు
వారక మఱియు దుర్వారకోపమునఁ
బ్ర[5]ళయావసరదండపాణియుఁ బోలె
బ[6]లునారసము లేయ బలములోనపుడు
హరివజ్రధారచే న[7]వనిపైఁ బడిన
గిరులచందంబునఁ గె[8]డసె నేనుఁగులు
ను[9]రుతరరక్తంబులుడుగక కురియ

1. క. ఖ. అతికాలకూటకూటాదిత్య మగుచు.
2. క. ప్రళయప్రభంజనప్రకరాబ్ధి యగుచు.
ఖ. ప్రళయప్రభంజన ప్రారంభ మగుచు.
3. క. మారారి గైకొనియె.
4. క. నగవీరుఁడణఁగిన. ఖ. నగధీరుఁడణఁగిన.
5. క. ప్రళయవాసర.
6. క. బలునారసంబుల బలముల గెడరె.
7. క. శవనిపై నున్న.
8. గెడయు నేనుఁగులు. క. గెడయుచుఁ గూలె.
9. క. నుడుపీధి రక్తంబు లుడుగక కురిసె.
ఖ. యురుపీరు రక్తంబు లుడుగక కురిసె.

వరసత్త్వములు త్రుం[1]గి వ్రాలెడు భటులుఁ
గరులతోఁ బడిన చక్రములతో సూతు
హరులతో నుగ్గు[2]నుగ్గగు రథంబులునుఁ
గడికండలై యంగకంబులు చెదరఁ
బ[3]డుకౌతులునుఁ గూల బహుపతాకములు
జడిగొన్న దివ్యాస్త్రసం[4]ఘట్టనమునఁ
బొడము నగ్నులఁ గాలు ఘోడపులునగుచుఁ
గన్యకావిక్రయగతికులై బ్రతుకు
యన్యాయశీలుర యాపాపమెల్ల
యమభయంకరదండహతుల నుగ్గైన
క్రమమున రిపులెల్లఁ గ[5]డికండలైరి.
అనుపమభుజుఁడైన యమ్మహాబలుని
ము[6]నుమునసైన్యంబు మొ[7]నపలేదయ్యె.
శత్రు[8]భీకరుఁడైన శత్రుఘ్నుఁడపుడు
శత్రు[9]శరాసనజ్యారవంబడరఁ

---

1. క. దూలి వ్రాలెడు భటులు.
ఖ. గ్రక్కి వ్రాలెడు భటులు.
2. నుగ్గునుగ్గుగ.
3. క. పడుచుకౌతులు దూలిపడు పదాపములు.
ఖ. పడు కౌతులనుఁ దూలు బహుపతాకములు.
4. క. ఖ. సంఘట్టనములు.
5. క. ఖడిఖండలైరి. ఖ. కడిబండలైరి.
6. క. మనమున.
7. క. మొనచూపదయ్యె. ఖ. మొనవరాదయ్యె.
8. క. ఖ. శత్రుభీకరమూర్తి.
9. క. శస్త్రశరాసనజ్యారవంబడర.
ఖ. జైత్రశరాసనజ్యారవంబడర.

గోపారుణాక్షుఁడై కుశుమీఁదనైదు
తూపుల నిగుడింపఁ దో[1]డ్తోనె యతఁడు
శరపరంపరల నశ్వములతోఁగూడ
నరనాథురథము భ[2]గ్నంబుఁగా నేసి
య[3]నుపమాస్త్రంబుల నలుకతో నేసి
మానవేశ్వరుభుజమధ్యంబునందు
మఱియుఁ గోపంబున మం[4]డుచున్నాఱు
నెఱ[5]నారసంబుల నించె మర్మముల 37
మలయు మదోన్మత్తమాతంగవిభుఁడు
కులగిరీంద్రముమీఁదఁ గూలుచందమున
నా[6]వాఁడికోలల నరదంబుమీఁద
లా[7]వరి యొఱిగె మాళవికూర్మి మఱఁది.
అప్పుడాలవుఁడును నలమిన మూర్ఛఁ
దెప్పిఱి తమయున్నదెసఁ జూచి మ్రొ[8]క్కెఁ

---

1. క. ఖ. తోడనే యతఁడు.
2. భగ్నములుగా నేసి
3. ఆనతపర్వాస్త్ర మలుకతో నేసె
   క. అనుపమాస్త్రంబులు అలుకతో నేయ.
   ఖ. అగతపర్వాశ్రము లలుకలో నేసి.
4. క. మండుచు నూఱు. ఖ. మనుజేశుమీఁద.
5. క. నెఱ సాయకంబుల.
6. క. నావాఁడియమ్ముల నరదంబుమీఁద.
   ఖ. నావాఁడికోలల నవశుఁడై యొరగ.
7. లావెది నొరిగె మాళవికూర్మిమఱచి
   క. లావెది యపుడు మాళవికూర్మిమఱఁది.
8. క. ఖ. మ్రొక్కె.

దనసహోదరుని నంతటఁ గౌఁగిలించి
యనురాగమునఁ గొనియాడె నాకుశుఁడు,
విడివడ్డతురగంబు వెసఁ దెచ్చిమగుడఁ
దడయక యటనొక్క త[1]రువునఁ గట్టి
వై[2]రివాహనులింక వచ్చునో యనుచు
శూరులై యెదురుచూచుచుఁ బ్రతాపమునఁ
గవగూడి యుద్ధముఁ గదలక యచటఁ
బవనాగ్నులనుఁబోలి భాసిల్లి రంత.

—: శత్రుఘ్నుఁడు రణరంగమున మూర్ఛిల్లుటఁ దెలిసి శ్రీరాముఁడు లక్ష్మణుని గదనమునకుఁ బంపుట :—

హా[3]తశేషులగువార లారాఘవునకు
నతనిపాటెఱింగింప నరుదెంచి యెదుర
జ[4]గతీశ ! హయమేధసవనార్థదండు
మృ[5]గచర్మరురుశృంగమేఖలాధరుని
భూ[6]మీసురాన్వితుఁ బుణ్యతిలాజ్య
హోమధూమారుణితోజ్జ్వలనయను
ము[7]నిజనాశ్రితు వీరముఖ్యుని హేమ

1. క. ఖ. తరువుతోఁ గట్టి.
2. వత్తురో యనుచు.
3. హతశేషులగువారు నారాఘవునకు.
4. క. జగతీశ ! హయమేధసవనార్థదండ.
5. క. మృగచర్మఖురుశృంగమేఖలాధరుని.
6. భూమీసురాన్విత.
   క. భూమిసురాన్విత పుణ్యతిలాజ్య.
7. మునినాశ్రిత వీరముఖ్యుని హేమ.
   క. మునిజనస్తుత్యుని ముఖ్యుని హేమ.

జనకజాన్వితు ననుజన్మశోభితుని
దీక్షితు నృపకులాధిపు సర్వలోక
ర[1]క్షణక్షము రఘురాముని(గాంచి
"అవనీశతిలక ! మీయధ్వరాశ్వంబు
భువిమీఁదఁ దనయిచ్చఁ[2]బోవుచునుండ
నొక్కఁడై నను(బ[3]ట్టుకుండెనంతంత
మ్రొ[4]క్కిరి భూపాలముఖ్యులందఱును ;
అతిసత్త్వరూపశౌర్యాదుల మీ[5]కుఁ
బ్రతివచ్చువాఁడొక్క బాలుండువచ్చి
యయ్యెడ నీసైన్యమంతయుఁ జూచి
యయ్యెడఁ దెగటార్చుయనువుఁ జింతించి
(యాయశ్వమునకుఁ దానడ్డమై యస్మ
దీయసైన్యంబులఁ దెగటార్చివైచె.)*
అంతట నీతమ్ముఁడతనితోఁదొడరి
యంతకంతకుఁ బో[6]రి యలసి కోపించి
విలుఁద్రుంచి బాలుని వెసనంటఁగట్టి
బలియుఁడై యరదంబుపైఁ బెట్టి[7] తేఁగ

---

1. క. రక్షణగుణధాము రఘురాముఁ గాంచి,
2. క. బోవుచుండఁగను.
3. క. బట్టుకుండె నంతటను.
4. క. మ్రొక్కిరి రాజన్యముఖ్యులందఱును.
5. ఖ. నీకు

* ఈపద్యము మాతృకలోనిది కాదు. క. ఖ. గ్రంథములలోనిది,

6. బోరి యడరి కోపించె.
7. తేర.

బాణబాణాసనపాణియై యతని
ప్రా[1]ణతుల్యుండైన బాలుఁడొక్కరుఁడు
నరుదెంచి శత్రుఘ్ను నరవాయి గొనక
ధరణిపైఁబడ నేసి దళములఁబ[2]ఱపె.
కొందఱు మూర్ఛిల్లి కూలిరి భీతిఁ
గొం[3]దఱు దిక్కులకునుఁ బాఱి" రనుచు
జెప్పిన పలుకులుఁ జె[4]విసోఁకనీక
తప్పించుకొనురీతిఁ దలయూఁచి పలికె.
"ఇట్టికాఱులు వల్కనేటికి మిమ్ముఁ
బట్టెనో! భూతంబు భ్రమనొందినారొ.!
శత్రుఘ్నుఁ గూల్పంగఁ జాలునే యొకఁడు
చిత్రంబు "నావుండు శ్రీరాముఁ జూచి
"మ[5]నుజేశ ! నిన్నొక్కమాటుఁ బేర్కొన్న
జ[6]నులకు నెందు దోషము పొందదనిన
నెట్టన మి[7]ముఁగొల్చు నిత్యుల మమ్ముఁ
బట్టునే భూతంబు భ్ర[8]మ మాకుఁగలదె

1. ప్రాణంబులైనట్టి. ఖ. ప్రాణబంధుండైన.
2. బరపి.
3. క. ఖ. జెంది కొందఱు దిక్కుచెడి పారిరనుచు.
4. క. చెవిచొరనీక. ఖ. చెవిచొరకుండ.
5. మనుజేశ ! నిను నొక్కమాటు పేర్కొన్న.
   క. మనుజేశ ! నిన్నొక్కమాట పేర్కొనిన.
6. క, ఖ. జనులకు నెట్టిదోషము బొందదనిన.
7. ఖ. నిను.
8. క. ఖ. భ్రమ గలదె మాకు.

బవరంబులో నేఁడు బాలునిచేత
జవ[1]మఱి నిజముగా శత్రుఘ్నుఁడీల్గె"
ననవుండు శోకించి యారామచంద్రుఁ
డని[2]యెఁ జిత్తంబున నడలురెట్టింప
"నధికవీరుని లవణాసురుఁబట్టి
వ[3]ధియించె నెక్కడివాఁడిబాణమున
నట్టి నాతమ్ముని నని నొక్కపడుచు
నె[4]ట్టనఁ బడనేసె నీచులఁబోలి
యెట్టిపాపముననో యిపుడు నాతమ్ముఁ
డిట్టి[5]పాటునుఁబొందె నేమననేర్తు?
నామాటఁ జెల్లించు నాసహోదరుఁడు
సౌమి[6]త్రి! యెట్లు? నాచందానఁగూలె
నేనుదీక్షితుఁడనై యిట్లున్నవాఁడఁ
గానఁ గర్తవ్యంబుఁ గాదు క[7]య్యంబు

---

1. క. చావునిజంబుగా.
2. డనియెఁ జిత్రంబున.
3. క. వధియించె నొక్కట వాఁడిబాణమున.
4. నెట్టిన. క. ఖ. నెట్టనఁ జెడనేసె నీచునిఁబోలె.
5. డిట్టిపాపముఁబొందె నేమననేర్తు.
   క. డిట్టిపాటునఁ బొందె నేమననేర్తు.
   ఖ. డిట్టిపాపమునొందె నేమననేర్తు.
6 సౌమిత్రి! యట్లు నాచందానఁ గూలె.
   క. సౌమిత్రి! వింటివే యీచందంబులెల్ల.
   ఖ. సౌమిత్రి! వింటి యేచంధానఁగూలె.
7. క. ఖ. యుద్ధంబు.

కాళింగనేపాళ క[1]ర్ణాటగౌళ
చోళేంద్రముఖులైన శూరులతోడ
ఘనసైన్యములతోడఁ గద[2]లి నీకూర్చు
య[3]నుజుని దెసకేఁగి యన్న! లక్ష్మణుఁడ!
పడుచుల వధి[4]యింప బరవసంబొప్పఁ
గడు[5]జయంబగు నీకుఁ గదలిపొ"మ్మనిన
నలఘుఁడై సౌమిత్రి యన్నకు మ్రొక్కి
బలములతోఁ[6]గూడి పయనమై కద[7]లె.

—: అతిసంరంభమున లక్ష్మణసేనలు
సమరరంగమునుఁ జొచ్చుట :—

చేరు[8]వ వీరలక్ష్మీస్వయంవరముఁ
గోరి యొం[9]డొరులనుఁగూడి పిలుచుచు
మకు[10]టకంకణహారమణులచే నొప్పు
సకలభూషణముల జయ[11]మొప్పఁ దాల్చి

---

1. క. కర్ణాటలాట.
2. క. కదలినింగూర్చు. ఖ. కదలిన గూర్చు.
3. యనుజునిదెసకేఁగి యన్నలక్ష్మణుఁడు.
   క. యనుజునికడకేఁగుమన్న లక్ష్మణుఁడు.
   ఖ. యనుజునికడకేఁగి యన్నలక్ష్మణుఁడు.
4. క. ఖ. దండింప.
5. క. గడు జయంబుగ నీవు కదలిపొమ్మనిన.
6. గూడ.
7. క. ఖ. కదలి.
8. క. ఖ. చేరిన.
9. యొండొరువుల.
10. క. ఖ. మకుటకంకణహారమణినూపురాది.
11. క. చతురశైతాల్చి. ఖ. సకలభూషణమాల్యాచలములు దాల్చి.

యరయ నందఱును రామా[1]వతారముల
కర[2]ణి నాహవరతికాంతులై నడవ
నయ్యె[3]డఁ గొందఱు లవునిప్రాయమునఁ
గయ్యంబువేడుకఁ గడలొత్తి కదలి
యార్చుచుఁ బంతంబుల[4]మర మీసములఁ
దీర్చుచు మ[5]గుడని తెగువతో నడవ
ధవళమాల్యాంబరధ్వజములతోడఁ
గువలయాధిప ! యొక్కకొందఱు నడవ
బహు[6]ధర్మవర్తనుల్ పదులు నూఱులును
బహ[7]సహస్రంబులై బలములు నడవ
దా[8]నవిప్రార్చనధర్మప్రియుండు
సేనా[9]నియై కాలజిత్తుండు నడవ

1. గామావతారముల.
2. కరుణ.
3. నయ్యడఁ గొందఱు నలవుప్రాయంబు.
   క. ఆయెడ మఱిఁగొందఱులవుప్రాయంబు.
   ఖ. నయ్యెడ మఱిఁగొందఱు లవునిప్రాయమున.
4. క. లదర. ఖ. లలర.
5. క. మగుడను తెగువతోఁజనిరి.
6. క. బహుధర్మవంతులు పదులునూఱులును.
   ఖ. బహుధర్మవంతులు పదులఁనూర్వురును.
7. బహుసహస్రంబులై బలములోనడవ.
   క. బహుసహస్రములైన బలములునడవ.
8. క. దానవాకృతులు నుద్దండబల్లూక.
   ఖ. దానవిప్రార్చన ధర్మతత్పరుఁడు.
9. ఖ సేనానియగుకాలజిత్తుండు నడవ.

నప్పుడు లక్ష్మణుండాసేనలోన
నొప్పెఁ జుక్కలలోని యుడురాజువోలె.
అరు[1]దారఁ జూర్ణంబులయ్యె నశ్వముల
ఖురఘట్టనంబులఁ గొండలెల్లెడల,
జడిగొన్న పొదలు వృక్షములుఁ దీఁగెలును
నడ[2]వంగ నుగ్గయ్యె నాసమయమున,
వా[3]హినీవేగంబువలను గంభీర
వా[4]హినీవేగంబు వారింపఁబడియె,
పలు[5]చనై నీరింకెఁ బైపైని బలసి
బలు[6]బిట్ట లెగసె నాపట్టులనెల్ల,
అప్పుడు తేరులు హ[7]రులును నడవ
నుప్పొం[8]గ రేణువు లొక్కటఁ గూడి
యా రేణువులతోడ నభ్రవ[9]ర్గములు

---

1. అరుదారకూర్మంబులైన యశ్వముల.
   ఖ. ఆధరఁజూర్ణంబులయ్యె నశ్వముల.
2. క. అడవులునుగ్గయ్యె నాసమీపమున.
   ఖ. అడవులనుగ్గయెఁ నాసమయమున.
3. వాహినీవేగంబు వారింపఁబడియె.
4. నాహవశూరులై యాబలమునడవ.
5. క. పలుచనై నీరింకి పఁకంబుబలసి.
   ఖ. పలుచనైనీరింకి పంకంబుమరసి.
6. క. బలుబిలైయ్యెనా పట్లెల్లనెసఁగె.
   ఖ. బలువిలు లెగసె నాపటునదులెల్ల.
7. క. హరులును గరులు.
8. క. నుప్పొంగి రేణువులొక్కటఁగూడి.
   ఖ. నుప్పొంగిరేణువులొక్కట నెగసె.
9. క. ఖ. వర్గంబు.

పైరయంబునఁగ[1]ప్పి బలురొంపియయ్యె
నారొంపిఁ బెంపొంది యభ్రంబులెల్ల
వారక తమఘనత్వమునఁ జూపట్టె
నాయ[2]భ్రములు హస్తిహస్తఘాతముల
నాయతధ్వజదండహతులనుఁ జె[3]దరి
పది[4]దిశలకుఁ బారి పంకభారమునఁ
గుది[5]కెలఁబడెను నాఘోషంబులెసఁగ,
ఘనఘటనిర్ఘోషఘుం[6]టికారవము
లెనయంగఁ దేరులనేకంబు ల[7]మరె,
సెల[8]యేర్లతోడ నేచిన యద్రులనఁగ
గళ[9]దుగ్రమదమునఁ గరులు సొంపారె.
చూ[10]డనొప్పైన యాజోదులశ్వముల

---

1. నెత్తి. ఖ. నంటి.
2. యాహవములహస్తిహస్తఘాతముల.
3. జదరి. క. బెదరి.
4. క. పదిదిశలకునేఁగె. ఖ. పదిదిక్కులకునేఁగె.
5. క. కుదికలఁబడుచు మహాఘోషంబులెసఁగ.
   ఖ. కుదికెలఁబడుచున్న ఘోషంబులెగసె.
6. క. ఖ. గంభీరరవము.
7. క. లమర.
8. శలయేర్లతోడనేర్చిన యద్రులనఁగ.
   క. శలయేరులనఁగ యేచినయద్రులనఁగ.
   ఖ. శలయేరులడర యేచినయద్రులనఁగ.
9. కడునుగ్రరవముల కరులుసొంపారె.
10. క. చూడంగనొప్పగు జోకగుఱ్ఱములు.
   ఖ. చూడంగనొప్పగు జోకగుఱ్ఱముల.

నా[1]డించుచును వాహకావళి మెఱయ
ధర[2]ణి కంపింప నుద్ధతచర్మఖడ్గ
ధర[3]వీరభటుల మొత్తములు శోభిల్లె.
రా[4]జిల్లురథముల రవములనుగ్ర
వా[5]జులఘోషముల్ వరవీరభటుల
సింహనాదంబుల సింధురావళుల
బృం[6]హితంబుల మిన్ను బీటలువాఱ
నవ[7]ని యల్లలనాడ నమ్మహాబలము
జవ[8]మునఁబఱతెంచి సమరంబుఁజొచ్చె.

—: సేనఁజూచి కుశుండు కలఁగుట ; లవుని ధైర్యోక్తులు :—

బలవర్గములు మీరఁ బటుగుణధ్వనులఁ
జెలఁ[9]గు లక్ష్మణకాలజిత్తులిద్దఱును

---

1. నాడించుచును మోహనాకార్లు మెఱయ.
క. నాడించుచును వాహకావళుల్ మెఱయు.
ఖ. నాడింపుచును వాహకావళి మెఱసె.
2. ధరణిగంపింప నుద్ధతకార్ముకౌన.
3. క. వరవీరవరులు మొత్తములుశోభిల్ల.
ఖ. ధరవీరవరుల మొత్తములుశోభిల్ల.
4. రాజిల్లురథముల రాజిల్లురవము.
ఖ. రాజిల్లురథముల రథముసొంపెక్క.
5. వాజులఘోషముల్ వలవీరభటుల.
6. బృంహితంబుగ మిన్నుబీటలువాఱె.
7. యవనియల్లలవాడె యమ్మహాబలము.
8. క, జవమునఁ జనుదెంచి.
9. క. జెలఁగంగలక్ష్మణ కాలజిత్తుఁడును.
ఖ. జెలఁగలక్ష్మణ కాలజిత్తులిద్దఱును.

రామక్రియావిఘ్నరతులైన యట్టి
భూమిజాసుతులనప్పుడు గాంచి యెదుర
బలములతోఁగూడఁ బడిన శత్రుఘ్నుఁ
దెలియంగఁగ[1]ని రోషదీప్తుఁడై నడవ
నపు[2]డు పైకొనివచ్చు నాసేనఁజూచి
నృపకుంజరునిఁజూచి ని[3]ర్భయుండగుచు
ననుపమరోషరక్తాక్షుఁడై కుశుఁడు
త[4]నసహోదరుతోడఁ దానప్పుడనియె,
"కరులువాజులు శతాంగములు యోధులును
నరుదు లెక్కింపంగ నలవిగాదెందు
నిప్పుడు కర్తవ్య మెయ్యది? మనకుఁ
జెప్పుమా" యనవుండు చిరునవ్వు నవ్వి
"కుశవీర! రిపు[5]గజాంకుశలీలఁ జాప
కుశ[6]లుండవై నిల్చి ఘోరబాణములఁ
బరిపక్వఫలములపగిది మస్తములఁ
దొరఁగించి నెత్తుటఁ దోఁగింతుగాక
మార్తు[7]నిప్పుడే మార్తుగాకిపుడు

---

1. గనుఁగొనిదీప్తుఁడై నడవ.
2. క. ఖ. నపుడుపై సేతెంచునాసేనఁజూచి.
3. క. నిర్భీతుఁడగుచు.
4. క. ఖ. తనసహోదరునితోఁ దానప్పుడనియె.
5. రిపుగజాంకుశరేఖచాప.
6. క. (కుశలుండవై పే)ర్చి ఘోరబాణముల.
   ఖ. కుశలుండవై నీవు ఘోరబాణముల.
7. మార్తురనిపుడె ప్రమార్తుగాకిపుడు.

కర్తవ్యమె[1]ఱిఁగింపఁ గలదె యీసేన
నలిరేఁగి మృగరాజునకు జంబుకములు
కలశ[2]జునకు నబ్ధికణములు నెదురె,
బలసి పెద్దలకృపాబలమును బాహు
బలమునుఁ గలనీకు బలమగణ్యంబె,
సేనసాధ్యుఁడ వాహినీ శతంబులకు
జాన[3]కీతనయ! నీసామర్థ్యమహిమ
లె[4]మ్మ సంగ్రామకేళికి నాయితమ్మ
క్రో[5]మ్మ చాపమునంబకములఁ గైకొనుము
యి[6]ప్పుడీసేనల నేనె కయ్యమునఁ
గు[7]ప్పలుగా నేలఁ గూల్తు నీక్షణము
వీ[8]రపుంగవ! విల్లువిఱిగెఁ గయ్యంబుఁ
జేరి[9]న నేనేమి సేయుదు ననఘ!"

—: లవుఁడు సూర్యునివలన దివ్యకార్ముకముఁ బడయుట; కుశలవులు లక్ష్మసేనలఁగవియుట :—

అనుచు ని[10]శ్చలవృత్తి నప్పుడాలవుఁడు
తనభక్తిఁ గమలబాంధవుదిక్కుఁ జూచి

1. కర్తవ్యమెదిరింపఁ గలదెయీసేన.
2. క. ఖ. కలశజునకు నదికణములు నెదురె.
3. జానకీతనయుని సామర్థ్యమునకు.
4. క. లెమ్మసంగ్రమకేళికాయత్త (పదుము)
5. గమ్మ.
6. క. ఖ యిప్పుడీసేనలనెల్లఁ గయ్యమున.
7. క. గుప్పలుగుములుగాఁగూ....,న.ఖ. గుప్పలుగొన నేలఁ గూల్తువేగమున.
8. వీరపుంగవ! విలువిఱిఁగి కయ్యమున. క. వీరపుంగవ! విల్లువిరిగెఁ గయ్యమున.
9. జేరనేనిదె నేమా. నేయుదువనిన ఖ. జేరిన వె నేమి సేయుదునఘ!
10. క. నిచ్చలదృష్టి. ఖ. నిశ్చలదృష్టి.

మ్రొక్కి సౌరస్తోత్రమున నమ్మహాత్ముఁ
దక్క[1]క ప్రార్థింపఁ దదనంతరంబ
యాదిత్యుఁడును మెచ్చి యాబాలునకును
నాదరంబునఁ బ్రసన్నాత్ముఁడై య[2]పుడు
పస[3]నిపింజలతోడ బలుదొనతోడఁ
బ[4]సనిమించులనొప్పు బలునారితోడ
(ననుపముంబై దివ్యమైన కార్ముకము)*
మనుమని తనపిన్నమనుమనికిచ్చె.
వన[5]జాప్తుచేనిట్లు వరమైనవరముఁ
గొనిలవుండే తెంచి కుశునకు మ్రొక్కి
"అనఘాత్మ! మనగురుండైన వాల్మీకి
ఘ[6]నతరస్తోత్ర మొక్కటి నాకుఁజెప్పె

---

1. దక్కగ బ్రార్థింప తననంతరంబ.
క. తక్కక కీర్తింపఁ దదనంతరమున.
ఖ. తక్కక కీర్తింపఁ దదనంతరంబు
2. క. నిలిచి.
3. పశిండి పింజలతోడ బలునారితోడ
క. పసనిపింజలు యంపదొనలతోడ.
4. విశిఖంబులగునట్టి వీరకార్ముకము.
క. . . . . .మించులతోడ బలునారితోడ.
ఖ. పసనిమించులయొప్పు బలునారితోడ.
* ఈపంక్తి మాతృకలోనిదికాదు. క. ఖ. గ్రంథములలోనిది.
5. వనజాప్తుచేనిట్లు వరమునదొనియు.
6 ఘనతరస్తోత్రముగా నాకునిచ్చె.
ఖ. ఘనతరస్తోత్ర మొక్కటి నాకునిచ్చె.

నీమ[1]హాజపమున నిదెయొక్కవిల్లుఁ
గా[2]వించి వేగంబెక్కై కొంటి నేను
మఱియునస్త్రంబు లీమంత్రంబువలనఁ
దఱితోడసిద్ధించుఁ ద[3]లఁచినయట్లు"
అని చెప్పి తమ్ముఁడునన్నయు సురలు
విను[4]తింపవిండ్లను వెసనెక్కువెట్టి
యవలీల శత్రుసైన్యాటవిమీఁదఁ
గవి[5]సిరి కార్చిచ్చు గాలియుఁబోలె. 460
రెండుమేఘంబులు రేఁగి కోపమునఁ
గొండపైజడివానఁ గురియుచందమున
శ[6]రముల లక్ష్మణసైన్యంబుమీఁదఁ
గు[7]రిసిరాయిద్దఱు ఘోరవేగమునఁ
దలరి మైనాకమందరనగేంద్రములు
కలపంగఁగలఁగిన కలశాబ్ధిబోలె

---

1. నామహాజపమున నదియొక్కవిల్లు.
   క. నీమహాజపమున నీయొక్కవిల్లు.
   ఖ. నీమహాజపమున నిదియొక్కవిల్లు.
2. గావించి. క. కావించి
3. క. దలఁచినవెల్ల.
4. వినుపింప.
5. గవిసినఁగార్చిచ్చు గాలియుంబోలె.
6. శరములు లక్ష్మణసేనలమీఁద.
   క. శరవృష్టిఁగురిసె లక్ష్మణసేనమీఁద.
   ఖ. శరవృష్టియపుడు లక్ష్మణుసేనమీఁద.
7. క. కురి. . . . . .డివేగమున.

శరకుంతనారాచచ[1]క్రభల్లములు
బెరయంగ న[2]దివడిఁబెల్లుమ్రోయుచునుఁ
గలఁగుచు నమ్మహాఘనులచే నొచ్చి
తలచెడి సంగరస్థలి నిల్వలేక
యచ్చెరువుగ నప్పుడర యోజనంబు
విచ్చిసైన్యంబెల్ల వెను[3]కకుఁబారె.

—: లవుండు లక్ష్మణబలములఁ
జెండాడి నేలఁగూల్చుట :—

క[4]నలి సౌమిత్రియుఁ గాలజిత్తుండు
ఘనతరాంబకములఁ గప్పి రాకుశునిఁ
దలకొని లవుమీఁద ద[5]శశతభ్రముల
బలములఁగవిసె నుద్భటవృత్తి మెఱయ.
అ[6]నుచు జైమిని చెప్పనచ్చెరువంది
జనమేజయుఁడువల్కె స[7]వినయుండగుచు
"భ్ర[8]మిసంఖ్యయదియెంత? పరమమునీంద్ర!
క్రమమొప్ప[9]వినుపింపఁగాఁదగు"ననిన 470

1. ఖ. చక్రఖడ్గములు.
2. క. సుడిబడి భేర్లుమ్రోయుచును. ఖ. సుడివడి పెల్లుమ్రోయుచును.
3. వెను వెనుకఁబారె.
4. కనియు.
5. దశశతభ్రములు. ఖ. దశరథభ్రముల.
6. ఖ. అనిన జైమినిఁ జూచి యచ్చెరువంది.
7. క. జైమినితోడ.
8. క. భ్రమసంఖ్య యిదియెంత. ఖ. భ్రమిసంఖ్య యవియెంత.
9. క. ఖ. సెలిఁగింపఁ దగుననిన

జైమిని వ[1]ల్కె నాజననాథుతోడ
నీమహాసంఖ్య నీకెఱిఁగింతు వినుము
ఘనతుండములు మదోత్కటములునగుచుఁ
దనరారువరభద్రదంతులు నూఱు
తేరులు దంతిదంతికినొక్కవేయి
(తే[2]రితేరికి నూఱుతేరినహారులు
హారి[3]హారి! యట్ల మహావీరభటులు
ధరణీశ! యీగతిఁద[4]ప్పనిలెక్క
భ్రమియననొప్పు నాభ్రములొక్కవేయి)*
భ్రమయించుగర్జితాభ్రముల చందమున
రవిబింబసంకాశు రవికులాధీశు
లవుఁగప్పె నప్పుడాలము ఘోరమయ్యె;
ఒ[5]క్కనిపై నిట్లు నొక్కవేగమునఁ
బె[6]క్కుపంతములతోఁ బెక్కండ్రు కవిసి
వడిఁ[7] దమలోన నెవ్వనిఁ గన్నవారు

---

1. క. ఖ. పల్కె.
   *ఈరెండుపద్యములు మాతృకలోనివికావు. క. ఖ. గ్రంథములలోనివి.
2. క. తేరుతేరుకు నూఱు.
3. ఖ. హారిహారికట్ల.
4. క. దప్పదీలెక్క.
5. నొక్కని నిట్టిట్లువొక్కవేగమున
   ఖ. నొక్కనిపైవీరుఁ డొక్కవేగమున
6. క. పెక్కుపంతంబులఁ బెక్కండ్రుగవిసి.
   ఖ. పెక్కుతూర్యంబులఁ బెక్కండ్రుగవిసి
7. క. ....దాఁకి.
   ఖ. వడిఁదమలోన నెవ్వరిఁగన్న వారి

పొడు[1]వుఁడు చిక్కె నిప్పుడు లవుండనుచుఁ
బట్టిన చలమునఁ బట్టిపోనీక
పట్టిసంబులఁ గ్రుమ్మి పొరఁజిమ్మియునుఁ
గొంత[2]యుఁ దెలియక కోరి సైన్యంబు
కుం[3]తశూలంబులఁ గుదులగ్రుచ్చియునుఁ 480
దళ[4]తళమనుచు నద్దళములఁ జొచ్చి
తలఁ[5]కక పొడిచి యంతంతఁగూల్చియును
కాల[6]నాభీలక కాళాంగములును
కాలవైచియు ఘోరరౌద్రంబు మెఱయ
గము[7]లుగా విషపన్నగములై నయాశు
గము[8]ల మర్మంబులఁ గాఁడనేసియును

---

1. పొడువుఁడు లవుఁడు యిప్పుడు చిక్కెననుచు.
2. క. కొంతయుఁదెలియక కొంత సైన్యముల.
   ఖ. కొంతయుఁదెలియక కొంత సైన్యములు.
3. కుంతశూలంబులు గుదులుగ్రుచ్చియును.
   క. కుంతంబులనుబూని గుదులుగ్రుచ్చియును.
   ఖ. కుంతంబులొగిబూన్చి గుదులుగ్రుచ్చియును.
4. ఖ. ధళధళమనుచుఁ గత్తళములుచాఁచి.
5. క. ఖ. తలఁకకపొడిచి యంతవనిగూర్చియును.
6. కాలనాలాభిలకాలాంగములను.
   ఖ. కొలనాభిలకకాలాంగకములు.
7. గములుగావిషపన్నగములయాశుగము.
   క. గములు రాణింపఁ బన్నగముట్టియాశు
   ఖ. గములుగావిష పన్నగములంటియాశు,
8. క. గములవర్ణంబులు,

నొం[1]డొరుముందల లోడిసి పట్టియునుఁ
జెం[2]డాడి సొంపెల్లఁ జెడఁగ మోదియునుఁ
గలఁ[3]గక నిలిచి ఖడ్గాఖడ్గిలీలఁ
గలయ ముష్టాముష్టిగ[4]తులఁ బోరియునుఁ
గల[5]గొన సందడి కయ్యమీభంగిఁ
జలి[6]పిరి ; లవుఁడు నాసమయంబునందుఁ
బ్రళయకాళాభీలఫా[7]లాక్షులీల
నలి[8]రేఁగి యురుసింహనాదంబు సేసి
విలుఁగొని మంటలువె[9]డలుబాణముల
బలువిడినేసి నిర్భ[10]యమూర్తి యగుచు
డెందం[11]బులవిసి వాఁడిమిఁదక్కి తన్ను

---

1. క. ఒండొరుముందలల్ వొడసిమస్తకము.
   ఖ. ఒండొరుమస్తకంబొడిసి రాఁదిగిచి.
2. క. చుట్టాడియును సొమ్మసిల్లి మోదియును.
   ఖ. చెండాడియును సొమ్మసిల్లి మోదియును.
3. ఖ. కలఁగకనిలిచియు ఖడ్గాంగలీల
4. క. గదలఁబోరియును.
5. కలగొనసందడి గలయనీభంగి.
   ఖ. కలగొనసందడి కయ్యమిభ్భంగి.
6. క. సలిపిరాలవుఁడును సమయంబునందు.
7. క. ఫాలాక్షుపగిది.
8. ఖ. నలిరేఁగియును సింహనాదంబుబెరయ.
9. క. వెలుఁగుబాణముల.
   ఖ. వెలుఁగుబాణములు.
10. ఖ. నిర్భరవృత్తియగుచు.
11. క, డెందంబుళలసి,

నంద[1]ఱు గొనకొనినట్లుగాఁ దిరుగ
నెన్ని[2]నరీతి భద్రేభంబు నూట
నిన్నూ[3]టఁ దురగంబు నేనూట భటుని
నూ[4]ఱు సారథులను నుగ్గునుగ్గాడి
పాఱఁ[5]గ నావేయిభ్రమములలో నెందుఁ
బొడవడకుండ నేర్పున లా[6]ఘవంబుఁ
గ[7]డిమియు మీఱనొక్కటఁ దూపులేయ
మెఱ[8]సి చూపఱచూడ్కి మిఱిమిట్లు గొనఁగఁ
గొఱవిఁద్రిప్పిన తెఱంగున సం[9]చరించు
కౌశికశిష్యుని గాదిలిసుతుఁడు
కౌశికవిద్యకుఁ గడుజాణఁడనఁగఁ
తూ[10]ణీరపేటికఁ దోడ్తోన వెడలు

---

1. క. నందఱంగగొనియట్లుగాదిరిగి
2. క. యెన్నిసరీతి భద్రములు నూఱు.
3. క. యిన్నూటఁదురగంబు లేనూఱుభటులు
4. నూఱునూఱు రథినుతలీలఁగాండి.
   క. నూఱుసారథులను ధరనుగ్గునుగ్గాడి.
   ఖ. నూఱునూఱుల రథికులనట్లుగొండి.
5. వారకనాదియభ్రవములో నేడు
   క. పాఱంగవేయి భద్రనాగముల
6. క. లాఘవమున. ఖ. లాఘవమును.
7. క. కడిమియుమీర నేర్పునఁదూపులేయ.
8. క. మెఱసెఁజూపరమాడ్కి.
9. ఖ. సంచరింప.
10. క. తూణీరపెట్లకుఁ దోడ్తోన వెడలు.

బాణపన్నగములఁ బట్టి మంత్రించి
క్రీడ[1]మై రిపుతను గేహాంతరముల
నాడించి[2] ప్రాణంబులను బలిఁగొనుచు
లవుఁడు మండుచు మండలప్రచారముల
వివిధమార్గంబుల వే[3]సఁదిరుగు నింద్రు
కులిశంబు నగములఁ గోపించుభంగి
బ[4]లముల గుండెలు పగులనార్చుచును
గరు[5]ల నూఱును రథాంగముల లక్షయును
హరు[6]లకోటియు ధీరులగు శతకోటి
భటు[7]లనుఁ గలయట్టి భ్రములట్టి భ్రములఁ
బటులీల నాలుగుపదుల నొక్కరుఁడు
నొకముహూర్తంబున నుర్విపైఁ గూ[8]ల్చె.

---

1. క్రీడమైరిపులను గేహాంతరముల.
   క. క్రీడమై తనరిపు గేహమాంతరము.
2. ఖ. క. నాటించి.
3. క. ఖ. వేడుకఁదిరుగు.
4. క. బలములవేవురఁ బడనార్చినట్లు.
   ఖ. బలములవెరఁగుడు వడనార్చునిట్లు.
5. గరులనూఱుల రథాంగములలక్షయును.
   క. ఖ. కరులునూఱును రథాంగములు లక్షయును,
6. క. హరులుగోటియు తేరులుశతకోటి.
   ఖ. హరులుకోటియును ధీరులుశతకోటి.
7. భటులనుగలయట్టి భ్రమలుదిగ్భ్రమలు.
   ఖ. భటులునుగలయది భ్రమలంటభ్రములు.
8. ఖ. గూల్చి.

—: రణరంగమునఁ గుశునిఁ గానక లవుండు చింతిలుట :—

అకలంకవిక్రముండై యా[1]ర్చి పేర్చి
యాసింహవిక్రముండా గజభ్రమల
నాసురవృత్తిఁ జెం[2]డాడుచో లవుఁడు
"శలలభీకరమైన [3]శల్యంబె పోలె
కలయనాటిన యంబకములచే నొ[4]చ్చి
కుశుఁ[5]డు సైన్యంబులఁ గొల్లల నెట్టి
దశ[6]నొందెనో!" యని తల్లడమంది
దెస[7]లునాలుగుఁ జూచి దీప్తదివ్యాస్త్ర
విస[8]రసముద్దండవీరసంకులము
రథికమనోజ్ఞసా[9]రథి జవానీత
రథనేమినిష్ఠురారావభీకరము
సమ[10]దవారణఘనశ్యామాయమాన

---

1. క. యార్చియార్చి.
2. జెండాడుచోనపుడు..
3. క. శైలంబెపోలె. ఖ. శల్యంబుబోలె.
4. నొప్పి.
5. క. కుశుఁడుసైన్యంబు లరిగూలెనన్నట్టి.
6. దశనొందెనోయని యల్లడమంది.
   క. దెసఁబొందెనోయని తల్లడమంది.
   ఖ. దశఁబొందెనోయని తల్లడమంది.
7. క. దిసలు. ఖ. దిశలు
8. క. వీరసముద్దండ వీరసంకులము.
   ఖ. విసరముదండన వీరసంకులము.
9. క. సారథిజవానీక.. ఖ. సారథింజావనీక.
10. క. సమయవారణ ఘటాశ్యామాయమాన,

సము[1]ద్రగమును నశ్వచయభయంకరము
నగుసేనఁ గను[2]గొని యప్పుడాకుశునిఁ
డగఁ[3]గానలేక యత్తరిని నాలవుఁడు
"అ[4]క్కటా! యిపుడు మాయన్న యొక్కరుఁడు
యెక్కడఁ జిక్కెనో! యేమందు" ననుచు
నాలంబుఁ జాలించి య[5]పుడూరకుండె.

—: లవుండు రుధిరాక్షునితో భయంకరమగు యుద్ధముఁ జేసి యతని నేలగూల్చుట :—

ఆలో[6]న నద్భుతమైన వేగమున 510
జ[7]ననాథ! రఘునాథశరణాగతుండు
విను లవణునిమామ వి[8]క్రమోద్ధతుఁడు
నధికుండు రుధిరాక్షుఁడనువాఁడు కపట
వి[9]ధిపరాయణుఁడు దోర్విభవదుర్జయుఁడు

---

1. క. సముద్రగమగు.
2. క. ఖ. పొడగని.
3. క. మొగముఁగానక చింతమునిఁగె నాలవుఁడు.
   ఖ. మొగముఁ గానక చింతమునింగి యాలవుఁడు.
4. ఖ. అక్కటా! మాయన్న యిపుడొక్కరుండు.
5. యాలవుఁడుండె. ఖ. యటులవుఁడుండె.
6. ఖ. నాలోననద్భుతం బైనవేగమున.
7. క. జననాథ! యంతనాశ్చర్యంబుగాఁగ.
8. క. విక్రమోజ్వలుఁడు. ఖ. విక్రమోన్నతుఁడు.
9. క. విధమునవచ్చియా విభవదుర్జయుఁడు.
   ఖ. విధిపరాయణుఁ దోర్విభుదుర్జయుండు.

చె[1]నసి యొక్కట లవుచేతి విల్లొడిసి
కొనిపోయె సైన్యంబు[2]కో యని యార్వ;
బలియుఁడై లవుఁడు నా[3]పగర వీక్షించి
"నిలునిలు కపటాత్మ! నేర్పరివాదు
నీవేల? క్రొవ్వితి నేఁడు నాచేతఁ
జావక యిఁ[4]క నెందుఁ జనఁగలవ" నుచుఁ
జక్రంబుఁగొని వైరిచక్రంబు వ[5]డఁకఁ
జక్రపాణియుఁబోలె సక్రోధుఁడగుచు
దంటయై తరుమ నాతడు పాఱలేక
మింటికి నెగయ భూమిజపిన్నకొడుకుఁ
దక్కక వాల్మీకిఁద[6]లఁచి సద్భక్తి
మ్రొక్కుచుఁ దనకు నమ్మని యిచ్చినట్టి
వా[7]యుమంత్రంబును వడి జపియించి
వా[8]యుప్రసాదజవంబున నెగసి

---

1. చెనసియామరలవు చేతివిల్లొడిసి.
   క. చెనసియొక్కట లవునిచేతి విల్లొడసి.
   ఖ. చెనసియొక్కట లవుచేతివిల్లొడసి.
2. క. ఖోయనియార్వ. ఖ. కోవనియార్వ
3. క. పగతునీక్షించి.
4. యిఁక నేఁడు.
5. క. ఖ. వణఁక.
6. క. దలంచినభక్తి.
7. వాయుమంత్రమ్మున వడిజపియించి.
   క. వాయుమంత్రమునుఁ దీవ్రమునజపించి.
   ఖ. వాయుమంత్రంబుఁ దీవ్రముజపియింప.
8. వాయుప్రభావ జవంబున నెగసి.

యురగంబునెత్తుట నోడలెల్లఁ దడిసి
యుర[1]వడి నెగయు మయూరంబెపోలె
(పలలంబునొడిసి యుప్పరముగా నెగయు
బలుడేగయునుఁబోలె బాలకుండపుడు
నుఱుక "నెవ్వనిమీఁద నుఱుకునో" యనుచు)*
వెఱచి సైన్యంబెల్ల వీరునిఁజూచి
య[2]లవుమై విండ్లను నమ్ములుఁ దొడిగి
సొ[3]లయక గగనంబుఁ జూచెడివారు
పొ[4]దిగొన్న ఖేటకంబుల మస్తకములఁ
గదియించి యందంద క[5]డునుండువారు
పిడుగుచందంబున భీమవిక్రముఁడు
"వ[6]డి మనమీఁద నవశ్యంబు నుఱుకు"
ననువారు మఱికొందఱరదాలక్రింద
గుని[7]కిల తలఁగ్రుక్కుకొనియెడివారు

---

1. యురువడినెగయ

* ఈమూడుపంక్తులు మాతృకలోనివికావు. క. ఖ. గ్రంథములలోనివి.

2. యొలమిమైవిండ్లును యమ్ములుదొడిగి.
3. సొలవక.
4. పొదిగొన్న క్రేవనంబుల మస్తకములు.
   క. పొదిగొన్న ఖేటకంబులమస్తములు.
5. క. ఖ. గప్పించువారు.
6. క. దనమీఁద.
7. గునికిలతలగుట్టికొనియొడువారు.
   క. గునికలతలబెట్టుకొని యుండువారు.
   ఖ. గునికిలతలఁ గుక్కుకొని యుండువారు.

బలుబిలంబులతో[1]డఁ బర్వతావళుల
పొలుపునఁబడి పెనుద్రోవులై యున్న
గజకళేబరము లొక్కటఁ జొరబాఱి
గజ[2]బిజించుచు భీతిఁ గలఁగెడువారు
చొరఁజోటులేక యచ్చో మహావీరు
లు[3]రుభయంబునఁబాఱి యొండొరుఁ గడవ
శవ[4]ములలోఁ జొచ్చి చచ్చినయట్లు
బవరంబులోపలఁ బ[5]డియుండువారు
నగుచు సైన్యంబెల్ల హల్లకల్లోల
మగు[6]చుండె విలయకాలాబ్ధియుఁబోలె ;
ఆ[7]లోన దమనుండు నమలసుకేతు
కా[8]లసింహుఁడు జితక్లముఁడు ధార్మికుఁడు

---

1. క. ఖ. తోడి.
2. గజభజింపుచు. క. గజభిజయై.
3. లుగుభయంకరములు యొండొరుఁగడవ.
   క. లురుభయంబునఁబొంది యొండొర్లుగడవ.
4. క. శవములలోఁజొచ్చి చచ్చినట్లుండి.
   ఖ. శవములలోపలఁ చచ్చినయట్లు.
5. బడియెడివారు. ఖ. పడియున్నవారు.
6. మగుచు నావిలయకాలాగ్నియుబోలె.
   క. మగుచుండె వెలయకాలాబ్ధియుంబోలె.
   ఖ. మగుచుండి విలయకాలాబ్ధియుబోలె.
7. యాలోనమదనుండు నమలసుకేతు.
   క. యాలోనదమలుకడు(నమలుండు) నమలసుకేతు.
8. క. కాలజిత్తుండు సుధాక్రముఁడు ధార్మికుండు.

చం[1]ద్రశరన్నరశత్రుసూదనులు
సాంద్రకోపానలజ్వలితాస్యులగుచు
మదియించి దశరథమంత్రినందనులు
పదుగురు నొక్కట బా[2]లుపైఁగవిసి
కుప్పించి శరములఁ గ్రూరులై యతని
నొప్పించి సమరవినోదంబు స[3]లిపి
చెద[4]రంగ నాతని చేతిచక్రంబుఁ
బదిపదిశరములఁ బడనేసిరలుక ;
చక్రంబుఁ దునిసిన జానకీసుతుఁడు
సక్రోధమూర్తియై జగతిపై కుఱికి
పరిఘంబుఁగొని కూడఁబఱతెంచి చండ
క[5]రునికై వడి జితక్లము రూపుమాపి
"నిర్మాల మగుమోరి! నేఁ[6]డు నీకిదియ
ధ[7]ర్మంబు పొమ్మ"ని ధార్మికుఁగూల్చి

---

1. క. చంద్రశరాన్నర శత్రుసూదనుఁడు.
   ఖ. చంద్రశెరన్నద శత్రుసూదనులు
2. ఖ. బాలుపైనెగసె.
3. ఖ. సలప.
4. బిరుదులైయాతని పెద్దచక్రంబు.
   క. చదురుపలై చెదర నాతనిచేతిచక్రంబు.
5. కరునికైవడివైరి చక్రంబుఁజొచ్చి.
   క. కరునికైవడిజితాంక.......
6 నేఁడునీకిదియు.
7. క. ధర్మంముగొమ్మని ధార్మికుంగూల్చె.
   ఖ. ధర్మంబువొమ్మని ధార్మికుఁగూల్చె.

యా[1]తపత్రముతోడ నరదంబుతోడఁ
గేతువుతోడ సుకేతును[2]గ్గాడి
యా[3]దిశాంతముగాఁగ నార్చుచు శత్రు
సూదనుండై శత్రుసూదనుఁ జం[4]పి
రౌద్రరసోద్రేకరయమున వీర
భద్రుఁడై చంద్రునిఁ బ[5]గులంగ నేసి
గదల[6]పంక్తులఁ జాల కలయనొప్పించి
మద[7]నారిరేఖనై మదనుని గడపె.
ఆలోన సైన్యంబులందంద వణఁకఁ
గాలునిఁ గాలునికడకుఁబో న[8]సిపి
యమరగంధర్వసిద్ధాదులు వా[9]గడ

---

1. యాతతరథచక్ర మదరంబుతోడ.
   క. యాతపత్రములోడ......
   ఖ. యాతపత్రములతోనరదంబుతోడ.
2. ఖ. నుగ్గాడ
3. క. ఆదశాంతముబగల నార్చుచువచ్చి.
   ఖ. ఆదశాంతరముగా నార్చుచుశత్రు.
4. క. ఖ. జంపె.
5. క. పగులంగ్రచేసె. ఖ. భగ్నంబుసేసె.
6. గదలపంక్తులఁ జాలగడలినొప్పించి.
   క. కదనోగ్రపంతుల గలయనొప్పించి.
   ఖ. కదనపసక్తుల కదలనంకించి.
7. మదనాంగరేఖ లమ్మదనునిగడపి.
   క. మదనారిరేఖనై మదను.......
   ఖ. మదమునరేఖనై మదునునిగడపె.
8. క. ఖ. ననిపె.
9. క. ఖ. పొగడ.

నమ[1]ల తేజస్కుఁడై యమరఁ జెండాడి
సంహారవిక్రమక్షముఁడైన నార
సింహమూర్తియుఁబోలె సింహురూపడఁచి
పెళపెళనార్చుచుఁ బిడుగుచందమున
నలినలిగా శరన్నదుని యేపడఁచి
ఘనపరంపరల నొక్కట ను[2]గ్గుసేసె
మొనసిన పవమానమూర్తియుఁబోలె,
దొ[3]రలు పదుండ్రు నెత్తురులతోఁ గవచ
శరచాపభూషణజాలంబుతోడఁ
బలు[4]వురొక్కట వేదబాహ్యమానవులు
బలసి రౌరవమునఁ బడినట్లు బడిరి.
అపు[5]డు గదాపాణియై రుధిరాక్షుఁ
డపరభైరవమూర్తియై బా[6]లుఁగదిసెఁ
గై[7]కొనకాతండుఁ గదిసె నందంద
పై[8]కొని యాగదాపరిఘసాధనులు

---

1. నమల తేజస్కు లాయములం జెండాడి.
   ఖ. యమల తేజస్కుఁడై యమలుచెండాడి.
2. నుగ్గుసేసి.
3. దొరలబదుండ్రు నెత్తురులతో గవయ
   ఖ. దొరలుపదుండ్రు నెత్తురులతో కవచ.
4. బలువులొక్కట.
5. ఖ. అప్పుడగదపాణి.
6. బాలుఁగదిసి.
7. ఖ. కైకొనకతఁడును గవిసెనందంద
8. ఖ. పైకొనియిద్దఱు పరఘుసాదముల.

కర[1]ములు దళములు గళములుఁ దలలు
నురములు సంధులు నొండొండన[2]లియ
నొండొరు వ్రేయుచు నుగ్రకోపమున
గండభేరుండయు[3]గ్మంబునుఁబోలె
విడువక పె[4]నఁగిరీవిధమున గిరులు
వ[5]డఁకాడఁ జారణవరులుఁ గీర్తింప
దై[6]తేయసైతేయదారుణగతుల
భీ[7]తియుఁ బ్రీతియు బెరసె సేనలకు
నాలోనఁ దనగద నంకించి యా[8]తఁడు
బాలునితల వ్రేసె బా[9]హుగర్వమున
నటు వ్రేటువడి లవుండవనిపై వ్రా[10]లి

---

1. ఖ. కరములుప్రక్కలు గళములుతలలు.
2. ఖ. నవిసి.
3. యుగ్మంబులబోలె.
4. క. ఖ. పెనఁగిరివ్విధమున గిరులు.
5. వడకాడ వారణవరులుగీర్తింప.
   క. వణఁకసారణసిద్ధవరులుగీర్తింప.
   ఖ. వణఁకవారణ సిద్ధవరులుగీర్తింప.
6. క. దైతేయసమతేయదారుణగతుల.
   ఖ. దైతేయనవితేయదారుణగతుల.
7. బ్రీతయుఁ వ్రిత్తియు బెరసెసేనలకు.
   క. ప్రీతియుభీతియు బెరసెసేనలకు.
   ఖ. ప్రీతియుభీతియుఁ బెనసెసేనలకు.
8. యసుర.
9. క. బాహువర్గమున.
10. వ్రాలె.

యటముహూర్తమునకు న[1]ల్లనఁదెలిసి
కడుసంభ్రమమున దిగ్గజముచందమున
వడి[2]లేచియార్చుచు వసుధపైనున్న
కుం[3]తంబువట్టి యకుంఠితుండగుచు
నంత[4]టఁ గడువేగ యాతనిఁ గదిసి
దనుజవీరునితలఁ దాననె త్రుంచె.

—: లవుఁడు లక్ష్మణసేనలతో యుద్ధముఁ జేయుట :—

తనవిల్లుఁగైకొని ధరవ్రయ్యనా[5]ర్చి
లక్ష్మణుసేనపై లం[6]ఘించి విజయ
లక్ష్మీమనోజ్ఞవల్లవుఁడైన లవుఁడు
కడఁ[7]గి మహావిషకల్పాశుగములఁ
గడుఁబెక్కులేసె నఖండవేగమున
నరుఁగ్రమ్మి హతశేషమగు తొమ్మనూట
య[8]రువది భ్రమములంత నవనిఁగప్పటయు

1. క. యటముహూర్తంబున నొయ్యనందెలిసి.
   ఖ. నటముహూర్తంబున కయ్యనందెలిసి.
2. క. ఖ. వడిఁబేర్చి.
3. క. ఖ. కుంతంబుఁగొని దైత్యు కూడండఁబారి.
4. క. కుంతంబువట్టితాఁ గుటిలాత్ముఁడగుచు.
   ఖ. కుంతలంబులఁబట్టి కుటిలాత్ముఁడగుచు.
5. క. ఖ. నార్చె.
6. లఘులీలవిజయ.
7. క. కణఁగియార్చియు విషకల్పాశుగముల.
   ఖ. కణఁగియానిశితాస్త్రగములై నగముల.
8. అరువదిభ్రమములంత యంతఁగప్పటయు.
   ఖ. అరవదిభ్రమములంత యవనిగప్పటయు.

గర్భంబులోపలఁ గదలక యున్న
యర్భకుండునుఁబోలె యాసేనలోన
బలుమంచు విఱియించు భానుఁడో! యనఁగ
బలునారసముల నబ్బలములఁ బ[1]ఱపె,
వెండియునా[2]సేన విడువక యతని
నొండొండఁగవిసి మహోగ్రవేగమునఁ
జండగదాకుంతశక్తినారాచ
భిండివాలాదుల బెట్టడరింపఁ
గ[3]నలి బాలుఁడు వట్టికసవుపై నడుచు
వన[4]పావకుఁడువోలె వడినేపు రేఁగి
బలు[5]మంటలుమియు నంబకములఁదొడిగి
బ[6]లములఁజెండాడ బాహుగర్వమున
మొనసి పైకొని వీరముఖ్యులందఱును
గనలిపోవక మత్తకరులఁ గొల్చియును
హరులఁ దోలియు మహాహవవీరవరులఁ
బురిగొల్పియును రథంబులఁ బఱపియునుఁ
గొందఱు వీరులుక్కున నే[7]పు రేఁగి

1. బరపి.
2. సాలోన.
3. క. కనలిపావకువట్టి కసవుపైనడుచు.
4. క. వనపావకునిబోలె.
5. క. బలుదుగ్రరవములఁ బాణములఁ దొడిగి.
6. క. బలములఁజెండాడి బాహువర్గమున.
7. క. క్రొవ్వుమీరి.

"యిం[1]దఱు నీబాలుకిటు వాఱనేల ?
యీ[2]మెయి విరథులై యినవంశుకడకు
నేమ[3]ని? పోయెద రిస్సిరో !" యనుచుఁ
దెలి[4]వి నొండొరులనుఁ దిట్టుచునుగుడఁ
దల[5]కొనుటయు మహోద్దండవేగమునఁ
దన్నునేమరక యంద[6]ఱకునుఁ జూడ
నన్ని[7]రూపంబులై యతివిచిత్రమునఁ
గో[8]దండవరచండగుణరావభరిత
రో[9]దోంతరాళుఁడై రుద్రుండువోలె
ఘ[10]నఘనప్రళయనిర్ఘాతసంఘాత
సునిశితాస్త్రంబుల సోనలుఁ గు[11]రిసె.

---

1. క. యిందఱుబాలుతోనిటఁబోరలేక.
2. యిమ్మెయి.
   ఖ. యిమ్మేన.
3. క. యేమనిపోయెద మిస్సిరోయనుచు.
4. క. తెలియనొండొరులను.
5. ఖ. తలకొనుటయును వేతండవేగమున.
6. క. నందఱికిని తెగువ.
   ఖ. నందఱకును సాకఁ.
7. క. అన్నిరూపంబులై నటు విచిత్రముగ.
   ఖ. డన్నిరూపంబులై యతి విచిత్రముగను.
8. క. కోదండరవచండగుణరావభరిత.
9. క. రోధోంతరాళుఁడై రుద్రుని. . . . . .
   ఖ. రోదాంతరాళుఁడై రుద్రుండుబోలె.
10. ఖ. ఘనతర.
11. క. కురియ.

త[1]నమీఁదనేయ నందఱు నొక్కటెగువ
ఘ[2]నచాపముల నంబకంబులఁ దొడిగి
యు[3]రక వారలనెల్ల నుర్విపై నతఁడు
కర[4]ములఁ గొలఁదికి ఖండించివైచి
తు[5]నుకలు నేలపైఁ దొరఁగక మున్నె
తునుమె రెండును మూఁడు తు[6]నియలుగాఁగఁ
గరతలంబులు మస్తకంబులుఁ దక్క
నిరుగెలంకులఁ ద్రుం[7]చె నెలమిఁ జాపముల
శరధులకై కేలుఁజాఁప నాలోనఁ
గరములు దొనలు నొక్కటఁ ద్రుం[8]చివైచి
తెగఁ[9]బాపి దృష్టి సంధించి పైనేయఁ
దెగి[10]నయవ్వీరుల దృఢముష్టి సడల

---

1. తనమీఁదనడవ.
   ఖ. తనమీఁదనెనయ.
2. క. ఘనరోషమున.
3. నురకవారలనెల్ల నుర్విపైయతఁడు.
   క. నురకవారలఁజంప నొల్లక యతఁడు
   ఖ. వురగవాలమ్ముల నొప్పింపనతడు.
4. గరులకొలందికి ఖండించివైచు.
   క. కరములఁగొలఁదికి ఖండించివారి.
   ఖ. గరులకొలందికి ఖండించివాని.
5. క. ఖ. తునియలు.
6. క. ఖ. తునుకలుగాఁగ.
7. క. ఖ. ద్రుంచు.
8. ద్రుంచివైచు.
9. తెగఁబాపి దృష్టినితెగినయవ్వీరు.
10. దెగినయవ్వీరుల దృఢముష్టిసడిల.
   క. ద్యుదరిన దృఢముష్టియన్నియుసడలి

లీలమై మొగమున లేనవ్వులొలయ
వాలుఁదూపుల గు[1]ణావళుల నుగ్గాడి
యె[2]త్తిన కైదువలెల్లఁ దోడ్తోనఁ
దుత్తునియలుగాఁగఁ దునిమి కాల్బలముఁ
బదుల నూఱుల వేల బ[3]లియులనొక్క
కదు[4]పుగా వెలిచి యొక్కటనేర్పు మెఱసి
పడకుండ మేనులఁ బదములఁ గేలుఁ
దొడ[5]లును నిడువాలుఁదూపులఁ గ్రుచ్చి
ఖండితారణ్యంబుగతిఁ దోఁపఁ దలలఁ
జెండా[6]డి నిలువున జీవముల్ వెడల
వ్రాలకుండఁగ గజావళుల పాదముల
నేలతో గీలించి నిశితబాణములఁ
గొం[7]డలగతిఁ బెనుకుప్పలుగాఁగఁ
గం[8]డల నెమ్ములఁ గడిమిమై రా[9]ల్చి

---

1. గుణావలులనుగ్గాడు క. గుణావళులు చెండాడి.
   ఖ. గుణావలుల జక్కాడు.
2. క. యెత్తినకింక నొకెత్తుటనరుకు.
   ఖ. యెత్తినకింక నొక్కఁతననరుకు.
3. క. ఖ. బలువురనొక్క.
4. క. కదుపుగావించి.
5. ఖ. తొడవులు.
6. క. చెండాడినిలువున జీవముల్ వెడలు.
   ఖ. చెండాడునిలువున జీవములువెడలు.
7. కొండలగతిజను గుంపులు గాఁగ.
8. కండలు నెమ్ములుంగడిమిమైరాల్చు.
9. క. రాలు.

కెరలి రాతులఁ దలక్రిందుగా వ్రై[1]చి
యుఱ[2]రవడిఁ బడనేయ నుత్తమాశ్వముల
ము[3]లు తెగఁగొని పగ్గముల నుగ్గునేసి
తొలఁగక రథసారథులఁ బారిచమరి
రమణ కెక్కిన యతిరథమహారథుల
సమ[4]రథులను లీలఁ జక్కాడివ్రైచి
వీరరసావేశవివశుఁడై యిట్లు
భూరిపరాక్రమస్ఫు[5]రణమై నతఁడు
వర[6]రథద్వీప దుర్వారాశ్వమకర
శరమీనరక్తాంబు సమదేభశైల
హస్తవిద్రుమక[7]పాలానఘశుక్తి
విస్తా[8]రసితదంతవిశదమౌక్తికము

---

1. వ్రైచు.
2. యొఱలుచుఁబడనేయు నుత్తమాశ్వముల.
3. క. ములుకొనిపగ్గములను నుగ్గుచేసి.
   ఖ. ములుకులుకొని పగ్గములునుగ్గునేసి.
4. సమరవీథిని తలఁజెండాడివ్రైచి.
   క. సమరథులనవలీలఁ జక్కాడివ్రైచి.
   ఖ. సమరథులనులీలఁ జక్కాడివెండి.
5. క. స్ఫురణంబుమెఱసి.
6. వరరథద్వీపకరాళాశ్వమకర.
7. కపాలానికశుక్తి.
8. విస్తారసితదంతవిరసమౌక్తికము.
   క. విస్తారశుద్ధాంతవిశదమౌక్తికము.
   ఖ. విస్తారనిభదంతవిశదమౌక్తికము.

నగురణాంబుధి నో[1]లలాడు భూతములు
పొగడంగ లవ్వుఁ[2]డటు పోరుచునుండె.

—: కుశుఁ డతిభయంకరమైన సమరమున లక్ష్మణసేనలఁ బరిమార్చుట ; లక్ష్మణపరాభవము :—

అటు సింహవిక్రముండైన యాకుశుఁడు
చటులబాణముల లక్ష్మణుని నొప్పించె,
కనలుచు మూఁడంబకముల వైదేహీ
తనయుఁ గిరీటమాతఁడు దొల్లనేసె,
భ్రమ[3]ణచక్రంబను బాణంబుఁ దొడిగి
తమకించి బాలుఁడాతని ర[4]థంబేయఁ
జలియించి విలయజంఝామారుతమునఁ
బలుమాఱుఁ దిరిగెడు భర్మాద్రివోలె
కడిఁ[5]ది బాణము తాఁకి కంపించి రెండు
ఘడియలు తిరిగె లక్ష్మ[6]ణుమహారథము
క్షితినాథ! భ్రమణంబుఁజెంది యాతేరి
చతురశ్వములునుఁ బంచత్వంబునొందె,
వేరొ[7]క్క తేరికి వెసదాఁటి కడిమి

1. క. నోడలాడభూతములు ఖ. నోలలాడిభూతములు.
2. క. లవ్వుఁడటు బోరుచునుండె.
ఖ. లవ్వుఁడట్లు బోరుచునుండె.
3. భ్రమణచక్రంబును. క. భ్రమణచక్రంబున.
4. క. ఖ. రథంబేసె.
5. ఖ. కడిమి.
6. క. లక్ష్మణదేవురథము.
7. వేఱొక్కరథమెక్కి వెసదాంటికడిమి.

మీ[1]ర నావేళ సౌమిత్రి కోపించి
వివిధబాణముల నవ్వీరునికవచ
మవనిపైఁ బొడిపొడియై రాలనేసె,
కంచుకంబూడ్చిన కా[2]లాహివోలె
మిం[3]చెను బాలుండు మేమఱువెడలి
బహుళాంధకారంబుఁ బాసినబాల
మిహిరబింబమువోలె మేనితేజమున
నాసమయంబున నలమినఁ దప్పి
పాసి యాయూర్మిళాపతిమోముఁ జూచి
విన[4]యపూర్వమున నవ్వీరుఁడిట్లనియె.
“అ[5]నఘ ! వైరముమాని యాప్తుండవైతి 610
వపకారమని సేసితదియ నాకిపుడు
నుపకారమై తోఁచె నుల్లంబులోన
ధారుణీరమణ ! నాతనువున నున్న
భారంబు మా[6]న్చితి బంధుండవీవు
నలుదెఱంగుల సై[7]న్యభారంబు నీకుఁ

---

1. క. మీరినవేళ సౌమిత్రికోపమున.
   ఖ. మీరనావేళ సౌమిత్రికోపమున.
2. క. కాలాహిరీతి. ఖ. కాలాహిబోలె.
3. క. మించినబాలుండు మెయిమరువెడలి.
   ఖ. మించునబాలకు మేనితేజములు.
4. క. వినయపూర్వకముగ నవ్వీరుఁడిట్లనియె
   ఖ. వినుమనియప్పు డవ్వీరుఁడిట్లనియె.
5. క. అపకారమునుసేసితనఘ ! నీవిపుడు.
6. క. ఖ. మాన్పితి.
7. క. సైన్యభారంబుననికి.

గలిగియున్నది ప్ర[1]తీకారంబు గాఁగ
నరసి యీభారంబు నడఁతు నాచేతి
బరు[2]వుఁజూచినఁ గదా ప్రమదంబు నీకు
నో[3]పినతండ్రి! నీవోర్తుగాక”నుచు
నాపినతండ్రిపై నా[4]గ్నేయశరము
భూమిజాతనయుఁడప్పుడు ప్రయోగింప
నామహాశరమున నగ్నికీలములు
వ[5]డిఁ బుట్టి దిశలు భూవలయంబు నిండ
నడరి లక్ష్మణదేవు నటు జు[6]ట్టుముట్టె,
రథముపై నిలువక రయమునఁ బంక్తి
రథసూతి వేరొక్కరథమున కరిగె.
కమనీయదివ్యా[7]స్త్రకములతో ఘోట
కములతో శకటాంగకములతో నురి[8]కికి
తేరునీరుగఁ జేసి దివ్యాస్త్రవహ్ని
నారాజవీరసైన్యాటవి నపుడు
యలమిఁబైకొని వడి హరులతో నరద
ము[9]లునంటియును గుంతములు నమరించి

1. క. ప్రతీకారంబునాకు.
2. క. బరువుఁజూచితిగాని ప్రమదంబెనీకు.
3. క. వోపినతండ్రనీ యోర్తు గాకనుచు.
4. క. నాగ్నేయబాణ.
5. వడముట్టి.
6. క. చుట్టుకొనియె.
7. క. దివ్యాంబకములతో.
8. నురకె.
9. ములునంటి కుంతలములునమరించి.
క. ములునల్గటి కుంతలంబుల నంటగమరి,

పాటీరభూషణాంబరమాల్యములను
ఘోటకరథవీరకుంజరాంగములు
రాల్చి దివ్యాస్త్రశస్త్రముల గూ[1]పడఁచి.
కాల్చి కాలానలకల్పమై కడఁగి
సైన్యంబు లాగ్నేయశర[2]మున నిట్లు
దైన్యం[3]బునొంద నంతట లక్ష్మణుండు
వారింపఁదలఁచి దుర్వారవేగమున
వారుణాస్త్రంబేయ వచ్చి యాశరము
మెఱుముల నుఱుముల మేఘజాలములఁ
దఱచువానల మహోదగ్రత మెఱసి
పరు[4]వాఱి యాగ్నేయబాణంబునడఁచి
పరువడి కుశుమీఁదఁ బర్వెఁ బర్వటయు
నతఁడు వాయవ్యాస్త్రమడరింప దానిఁ
బ్రతిహతంబుగఁ జేసెఁ బ్రతిలేని కడిమి
నది యక్షగం[5]ధర్వులడల భూతములు
చెదరంగ దిక్కులు చీ[6]కాకుపడఁగ
నేలయునింగియు నిండెఁ బెంధూళి
శైలంబులఁ గల నక్షత్రముల్ రాల

1. క. రూపణఁచి.
2. శలములనిట్లు.
3. దైన్యంబునొందె.
4. పరతెంచె యాగ్నేయబాణంబునడఁచి.
5. క. ఖ. గంధర్వులదర.
6. చీకాకుపడిరో,

భయదకాలానన్నఫాలాక్షుబాహు
జయపరిఘావర్తజాతవాయువులు
కడ[1]చి సైన్యముల నాకసమునకెత్తె;
కడుఁ[2]జిత్రముగ దేవగణము కీర్తింపఁ
గడిఁది వజ్రమున రె[3]క్కలు విదారింపఁ
బడని నూతనశైలపం[4]క్తులు కూడి
పురు[5]హూతుపై నెత్తిపోయెడి ననఁగఁ
గరులాకసంబునఁ గడు నొప్పెఁ జూడ.
ప్రళయకాలమునాఁడు భానుబింబములు
బలసి దిక్కులనెల్లఁ బ్ర[6]భవించె ననుటఁ
దెలుపఁ బూ[7]నినయట్లు దేరులు పెక్కు
విల[8]సితప్రభలతో వినువీథి నమరె.
అలరునూహ్యని[9] తేజు లాకారముఅకఁ
దల[10]మునఁ బ్రతిబింబితములైనపగిదిఁ

---

1. క. కడచి సైన్యంబు నాకసమునకెత్తి.
ఖ. కడఁగు
2. కడుఁజిత్రమని దైవగణము కీర్తింప.
3. క. రెక్కలుద్రుంపఁ బడిన.
4. క. పంక్తులు నిగుడ.
5. క. పురుహూతుపై దండుపోయెనోయనఁగ.
6. క. ప్రభవించెననుచు. ఖ. ప్రభవించెననఁగ.
7. క. బూనినరీతి.
8. క. విలసితభ్రమలతో.
9. ఖ. వాజులాకాశమురక.
10. ఖ. తలంపునఁబ్రతిబింబ తతులైనపగిది.

బెక్కువన్నెలతోడ బె[1]రసి యశ్వములు
మిక్కిలి పొడవైన మింటఁజె[2]న్నొందె,
మనుజలోకముఁ జూచి మ[3]క్కువందివిరి
చను[4] సిద్ధయక్షఖేచరమూర్తులనఁగ
ధరణిపైఁ గాలూఁదఁ దర[5]ముగా కెగయు
దురు[6]వీరవరు లుబ్బి యుడువీథిమెఱసి,
కా[7]లాంతయమదండఘనసాధనముల
ధూళి దిక్కులనాకెఁ దూఁటులువోవఁ
గరులు దీవులు రథోత్కరములు నావ
లురుతరఘో[8]త్రంబు లుప్పొంగు నురవు
కమనీయతరలోహగ[9]దలుగ్రపన్న
గములు వాజులు జలగ్రహపరంపరలు
నల్లనై ప్రబ్బిన నాకంబు నీళ్లు
యెల్లెడఁ జెదరిన యిషువులు మీలు
బలుధూళిపటలంబు బడబాగ్నిశిఖలు
తలకొని యార్తనాదము మ్రోఁతగాఁగఁ

---

1. బెరసె నశ్వములు.
2. జెన్నొంది.
3. ఖ. మగుడంగఁదివిరి.
4. ఖ. చను యక్షసిద్ధఖేచరమూర్తు లనఁగ.
5. దరముగాకెయు.
6. ఖ. సురవీరమనుకుంభ ముడువీథిఁ గెగసె.
7. కాలాంతయమదండఘనసాధనములు.
ఖ. కాలాంతయమదండఘనసాధనములు.
8. ఖ. వజ్రంబు.
9. ఖ. గదలుసర్పములు.

"గడిమి మున్నేసె రాఘవుఁడింక నతని
కొడుకేమిసేయునో కో[1]పించి" యనుచు
లగువున మింటికి లవణార్ణవంబు
నెగసెనో! యననొప్పె నిఖిలసైన్యములు,
అని[2]లబాణముచేత నతిసాహసమునఁ
దుని[3]మి సైన్యము భూమితోడనే నిలిపె.
జానకీతనయుని సా[4]మర్థ్యమంత
సేనా[5]నియగు కాలజిత్తుండు చూచి
యారూఢకోపరసావేశుఁ డగుచు
ధీరుఁ[6]డా లక్ష్మణదేవుతో ననియె,
"ఏల[7]పాలార్చెద వీపిన్నపడుచుఁ
గూలనేయుదుఁ గాక కుంభినిమీఁద
నెడఁజొచ్చి నిలిపెద నీకుశావర్ణవముఁ
గడిమిమైఁ జెలియలికట్టచందమున
ల[8]వుఁడుఁ దోఁపకమున్నె లక్ష్మణా! యితని
బవరంబు లోపలఁ బడనేయువాఁడ

1. ఖ. కోపించియన్న.
2. అనిలబాణమునకు నతిసాయకమున.
ఖ. అఖిలబాణము లాతఁడహిసాయకమున
3. ఖ. చునిమిసైన్యముడించెఁ దొలఁగకభువికి.
4. క. ఖ. సంరంభమెల్ల.
5. జనితకోపుఁడు కాలజిత్తుండుచూచి.
6. ఖ. ధీరుఁడై.
7. యాలవార్చుచు విపిన్నపడుచు. క. యాలపలార్చె విపిన్నపడుచు.
ఖ. యాలపాలార్చెదు యీపిన్నపడుచు.
8. లవుఁడు దోఁపకయున్న లక్ష్మణా! యతని

నిత్తరి ననుజూడుమీ యంచుఁ" గాల
జిత్తుఁడప్పుడు కుశుఁ జేరనేతెంచి
పిడుగుఁ బ్రోసినయట్ల భీమకార్ముకము
వడిమొరయింపుచు వాఁడప్పుడనియె.
"బ్రదుకంగ వలతేని బాలుఁడ! వేగ
చెదరిపొమ్మిదె చా[1]టిచెప్పెద నేను
నిక్కంబు మునిపుత్ర! నినుఁగూల్తు నాత్మ
నక్క[2]టికంబరితయైనను లేదు"
నావుండు జా[3]నకీనందనుండప్పు
డా[4]వీరవరునితో ననియె నవ్వుచును
"బాలుమాలిననీకుఁ బంకజాసనుఁడు
కా[5]లజిత్తను పేరుఁ గల్పించుటెట్లు
మి[6]న్నకపొమ్మిక మొకమొకపడక
చన్న[7]నీయదు పేరు సమకూర్చునట్లు 660
పట్టి[8]రజ్జులు పల్కవలదింకనిట్టి
పట్టున నీబాహుబలముఁ జూ[9]చెదను

1. క. చాటిచెప్పుచున్నాఁడ.
2. నక్కటాకంబంతరైనను లేదు.
3. క. జానకీనందనుం డపుడు. ఖ. జానకీనందుఁడు యపుడు.
4. క. నావీరవరునితో.
5. క. కాలజిత్తనుపేరు ఘటియింపనేల.
ఖ. కాలజిత్తనిపేరు ఘటియింపుటెల్ల.
6. మిన్నకపో మొక మెడకంతికిపుడు.
7. క. చననియ్యండ పేరు సమకూర్చినట్లు.
ఖ. చన్ననీయడిపేరు సమకూర్చునట్లు.
8. క. పట్టిరజ్జులు బలుకవలదింక నీవు. ఖ. పట్టిరజ్జులు పల్క వలదింకఁ జేత.
9. చూపెదవు

ఓరి ! నాముందఱ నొకముహూర్తంబు
ధీరత నిలువు మింతియ చా[1]లునిపుడు
పడుచులాడుచుఁ దృణభస్మపాయసము
లిడుభంగి నీ[2]మాట లెక్కడి ? పెక్కు
జ[3]ల్పక ! విను నీకు సరియైన యట్టి
యల్పుండు నిన్ను సైన్యాధిపుఁ జేసె
నిదె నీవు చూడంగ నేఁడునాతమ్ముఁ
డదయుఁడై నీసేన నడఁచుచున్నాఁడు
కాం[4]డమే నొక్కటిఁ గడఁకఁ నేసెదను
ఖం[5]డింపు సత్వంబు గలదేనినీకు"
ననియ[6]ప్పుడేసె నో! యనిదివ్యులెల్ల
వినుతింప నాలుక వెసఁద్రెవ్వ నేసె
నటు ద్రెవ్వనేసి సేనాన్వితుండైన
కుటి[7]లాత్ముఁగని పల్కెఁ గుశుఁడు నవ్వుచును
"నిప్పుడు మానివైతే నొక్కబుద్ధిఁ
జెప్పెద నామాటఁ జేయు మూఢాత్మ !

---

1. క. చాలుననుచు.
2. క. నీమాట యెక్కడికెక్కు.
   ఖ. నీమాట లెక్కడికెక్కు.
3. కల్పకనీతోడ సరియైనయట్టి.
   క. ఖ. జల్పకనీతోడ సరివచ్చునట్టి.
4. క. కాండమేనొక్కటి కడఁకనేయుదును.
   ఖ. కాండమొక్కటియేను కడఁకయేసెదను.
5. క. ఖ. ఖండింప.
6. క. అనియప్పుడేసెను హాదివ్యులెల్ల. ఖ. ననియప్పుడేసె నొయ్యనిదివ్యులెల్ల
7. క. కుటిలాత్ముఁ గనిఁగొని కుశుఁడునవ్వుచును.

మా[1]నకయుఁకనోరి! మానవ్రతంబు
పూనినాలుక నిన్నుఁ బూజ్యునిఁ జేసె"
ననవుండు కోపించి యాకాలజిత్తుఁ
డనలకల్పంబైన యస్త్రంబుఁ దొడిగి
చనుదేఱ వెసనొంచి చని వామకరముఁ
గొని కాండనప్పుడా కుశుమీఁద నేసె,
అలుక లవాగ్రజుండా కాలజిత్తు
వలకేలుఁ దెగ[2]నేసి వాఁడిబాణముల
మకుటంబుతోఁ గూడ మస్తకంబేసి
(చీకాకు పడఁజేసె సేనలనెల్ల)*
నటు[3]గాలజిత్తుఁడా యవనిపైఁ బడినఁ
జటులవేగారంభసంరంభుఁడగుచు
నాజానుబాహులు నాభీలసాల
భు[4]జబలగర్వంబు భూరిరౌద్రంబు
విలసిల్ల సౌమిత్రివీరుఁడె కవిసి
బలువానతఱచుగా బాణంబు లేసె
నాబాణములు నిండె నవనియు దిశలు
నాబాలకుఁడు నొచ్చె నని సేనలార్చె
శరములు మూఁడేసి సౌమిత్రి మ[5]ఱియు

---

1. క. మానకయుంక నీమానివ్రతంబు.
2. దెగనేసె.
 * ఈపంక్తిమాతృకలోనిదికాదు.
3. ఖ. అటుగాలజిత్తుఁ డయ్యవనిపైబడిన
4. భూజితరాగంబు భూరిరౌద్రంబు.
 ఖ. పూజితుగాఁగ సుప్రాంగరౌద్రంబు.
5. ఖ. యప్పుడు.

బర[1]గించెఁ దోడ్తోన బాలకుమీఁద
గురుశక్తియును గదాకుంతఖడ్గములఁ
బరశుతోమరచర్మ పటు[2]సాధనముల
నేడు[3] కైదువలును నేపుమై బాలుఁ
డేడే[4]డు తునుకలై యిలఁ బడనేసి
సింహనాదముసేసి చెలఁగి యవ్వీర
సింహుండు 'నిలు' మని చేయెత్తిపలికె,
గిఱికొన్న రుచులతో గృధ్రపక్షముల
గఱులతో మంటలుఁ గ్రమ్మెడువాని
ధారుణీధరపక్షదళనోగ్రవజ్ర
ధారలగతి నిశితములైన వాని
(నాదిత్య తులితంబులగువాని మర్మ
భేదులై మహిమచే నేర్చినవానిఁ
బెనుఁబాములనుఁబోలి భీకరాకృతులఁ
దనర వాల్మీకిదత్తములైనవాని)*
నైదునారసముల నతఁడు మంత్రించి
యాదిత్యకులవీరు నదరంటనేసె;
నదిమంటలుమియుచు నద్రులువడఁక
భువితల్లడిల్ల నంబుధులెల్లఁ గలఁగ

---

1. ఖ. పరగించెఁదోడనబ్బాలకుమీఁద.
2. ఖ. పటుసాయకములు.
3. నేడుకైదువలున్న యేపుమైబాలు.
4. యేడుతునియలై యిలఁబడనేసె.

* ఈపద్యములు మాతృకలోనివికావు.
ఖ. గ్రంథములోనివి.

హరిదంతములు వ్రోయ నర్కుండుఁ దప్ప
నరు[1]గఁ జుక్కలురాల నందంద వచ్చి
యు[2]రవడి లక్ష్మణునురము నాటుటయు
ధరణిపై నొఱిగె నాదశరథాత్మజుఁడు, 690
ప్రభ దూలి యుర్విపైఁ బడియున్న దివస
విభునిచందంబున విలసిల్లె నతఁడు.
అటు మహాసేనఁ జెండాడుచు లవుఁడు
పటుతరధ్వనినార్చె బ్రహ్మాండమవియ
నదివిని కుశుఁడప్పుడార్చుచు దాఁటి
కదనరంగంబునఁ గరుఁడుండుపోలె
కదియంగఁ జని లవుంగని చుట్టియున్న
మద[3]గజేంద్రులఁ గాంచి మనుజేంద్ర! యతఁడు
తోడనే పొడము సంతోషరోషముల
తోడ[4] నాఘనునకుఁ దోడయ్యె నెలమి
నన్నయుఁ దమ్ముఁడు నాగజభ్రముల
నన్నిటఁ దెగటార్చిరధిక వేగమున,
ధరణీశ! వాల్మీకిదత్తబాణముల
నిరవశేషంబయ్యె నిఖిలసైన్యములు
నప్పుడిద్దఱుఁ దమయాశ్రమభూమిఁ
దప్పక చూచుచుఁ దాముండిరంత.

---

1. నురుచుక్కలు రాల నుగ్రతవచ్చి.
2. యురువిడి.
3. ఖ. మదగజంబులఁగని మనుజేంద్ర! యతఁడు
4. ఖ. తోడనాఘనులునుఁ దోడ్తోడ నెలమి.

—: శ్రీరాముండు లక్ష్మణుని వృత్తాంతము నరసిరమ్మని దూతల నంపఁ బ్రయత్నించుట :—

భాగీరథీతీరభాగంబునందు
యాగమంటపమున నా రామవిభుఁడు
వాచంయములఁ గొల్వ వలనొందు భరతుఁ
జూచి లక్ష్మణుఁ దలంచుచు నానతిచ్చె.
"అక్కటా! సీతమ్ముఁడైన శత్రుఘ్ను
నుక్కణంచినయట్టి యుగ్రవిక్రముల
హయచోరకుల గెల్చి యన్న! సౌమిత్రి
జయమున నేలకో! చనుదేక తడసెఁ
గలలోననైన లక్ష్మణదేవుఁ గదియఁ
దలఁ[1]కునొక్కట జగత్త్రయముననైన
నొడఁగక చావక యురవడి నతని
నెదురించి నిలువంగ నేగ[2]ర్వి నేర్చు?
పెఱవక పెక్కండ్రు వీరులతోడ
మెఱసికోపంబున మీ[3]రు లక్ష్మణునిఁ
గనుఁగొని యోతండ్రి! కావవే యనుచు
మనుబుద్ధి శి[4]శువులు మానిరో! పోరుఁ
గాకున్నఁ బోరాడి కడచిరో! నిలువ

---

1. దలఁకుమొక్కట జగత్త్రియముననైన.
   క. దలఁకునొక్కట జగత్త్రియమునంబోలి
   ఖ. దలఁతునొక్కట జగత్త్రియముననైన.
2. క. నేగర్వియార్చు. ఖ. నేగర్వియొప్పు.
3. క. ఖ. మీరిలక్ష్మణుని
4. ఖ. కుశలవుల్.

లేక[1] మైమఱచి త్రెళ్లిరో భూ[2]మిమీఁదఁ
దనలావుమై బోరి ధరఁగూలి యున్న
యనుజునిఁ దెచ్చునో! యతఁడమ్మకడకుఁ
గడునుగ్రుఁడైన లక్ష్మణుఁ జూచి మి[3]గుల
వడఁకుచు "వీ[4]రెంతవారు నీకెదురఁ
గడుఁదప్పు సేసినకార్యఘాతకుల
విడువవే చంపక వీరాగ్రగణ్య !"
అని బాలకులతల్లి యర్థిఁ బ్రార్థింప
విని లక్ష్మణుఁడు వారి విడిచెనో! కాక
తెఱఁ[5]గేమి యాగంబు దినములు మూఁడు
కొఱఁతయై యున్నది కొదవడునొక్కొ !
చని[6]రకో! బాలురు శత్రుఘ్నుఁ బట్టి
కొ[7]ని యెచ్చటికినైనఁ గుటిలభావమున
నరవ[8]రసుతుఁడైన నన్నుఁ గైకొనక
య[9]రుణతనూజుని నటఁ బాలుగొనక

---

1. ఖ. లేకమైమఱచిరో నీల్గిరోధరను.
2. క. భువిమీఁద.
3. క. ఖ. మగుడ.
4. క. నీయెంతవారు నీయెదుర. ఖ. వీరెంతవారు నీయెమర.
5. క. ఖ. తెఱఁగేది.
6. క. చనిరకో బాలు రాశత్రుఘ్నుఁబట్టి
7. క. కొని యెచటికినైన.
8. క. ఖ. నరలోకసుతుఁడైన.
9. యరుణతనూజుని నకపాయిగొనక.
   క. యరుణతనూజుని యడబాయగొనక.

యా[1]విభీషణు మెచ్చకంగదు మహిమ
భావించి యాత్మలోఁ బా[2]టిగాఁ గొనక
యక్కటా! ఘనుఁడైన హ[3]నుమంతునైన
లెక్క[4]సేయక మాఱులేని లక్ష్మణుని
సర[5]కుసేయక నినుఁ జండవిక్రమునిఁ
జి[6]రయశోధామునిఁ జీరికిఁ గొనక
పడుచులు తురగంబుఁ బట్టిరి కంటె
విడి[7]పింప నింకేమి వెరవకో! మనకుఁ
బనుపుము సౌమిత్రిపాలెల్లఁ దెలియ
జ[8]నమనోభిజ్ఞుల సందేశహరులఁ
దురగంబు తెఱఁగు శత్రుఘ్నునిపోక
పరమసాహసులైన బాలురవిధము

---

1. క. యావిభీషణుని యామేలెయంగదుని.
ఖ. యావిభీషణు యెంచకంగదు మహిమ.
2. క. పాయకనీవు.
3. హనుమంతులైన.
4. లెక్కసేయకమారు లెన్నిలక్ష్మణుని.
క. లెక్కసేయకమాఱులేని యబ్బలము.
ఖ. లెక్కసేయక మాఱులేని నీలునిని.
5. సరకుసేయక నిను చండవిక్రముని.
క. సరకుసేయక నిన్ను చండవిక్రముఁడ!
6. ఖ. జిరయశోధారుని.
7. ఖ. విడిపింప మనకేది వెరవకోయనుచు.
8. జనమనోభిజ్ఞయు సందేశనమున.
క. జనమనోభిజులు సందీప్తవరులు.
ఖ. జనమనోభిన్నులసందేశధరుళ్ల,

నేమియు విన[1]బడదెట్లానో! కాని
నామది కలంగెడు నరనాథపుత్ర!"
నా[2]వుండు భరతుండు న్నతబుద్ధిపరుల
నేవు[3]ర రప్పించె నినవంశుకడకు
నప్పుడాదూతలకనియె భూపాలుఁ
"డిప్పుడు మీరేఁగి యె[4]ల్ల యత్నములఁ
జని యవశ్యంబు మాసౌమిత్రితోడ
వినుపింపఁదగు నెల్ల విధములమీరు
మోహనాస్త్రములచే మోహితులైన
నాహ[6]వంబున సుప్తులైయున్ననైన
శిశువులఁ జంపక చేఁగావవలయు
దశరథాత్మజ! వారితప్పులు మఱచి
బలవంతులగు వీర[7]భటులెల్ల నపుడు
కొలువ[8]నెల్లడలఁ జేరొన్క వన్నెకెక్కె

1. క. వినబడదెట్లకొ కాక.
2. ఖ. నావుండు భరతుండున్నత బలాధిపుల.
3. క. నేవురరప్పించి. ఖ. వేవురరప్పించె.
4. ఖ. యిన్నియత్నముల.
5. నెన్ని.
6. నాహవంబున సుఖులైయున్ననైన.
క. ఆహవంబున సుప్తులైవున్ననైన.
ఖ. ఆహవంబున సుఖులైయున్నయట్టి.
7. క. వీరభటులలో నీవు.
8. గొలువనెల్లందు జేరొన్కనవన్నెకెక్కె.
క. కొలువంగవీడొన్కని యెక్కుడుపేద్కడోడ.
ఖ. కొలువనెల్లెడలఁ జేరొన్కన వన్నెకెక్కె.

యతి[1]రథోత్తముఁడవై యాజులఁ దేరి
చతురుండవగు నయశాలివి నీవు
గతిలేని పడుచులఁ గటకటా! నాకుఁ
బ్ర[2]తియె చంపఁగనని పరికించి కాఁచి
వన[3]జాప్తకులవీర! వారినాకడకుఁ
గొనిరమ్ము నీదయాగుణము సొంపారఁ
బ[4]రులచేఁ గడుఁబరాభవముఁ బొందియునుఁ
గరుణార్ద్రచిత్తులై కలఁగరెవ్వారు
వారుగదా పుణ్యవర్తనులనఁగ
ధారుణిపైఁ గీర్తిఁ దన[5]కెడువారు
బాలుర నీతరూ[6]పంబుల నన్నుఁ
బోలెడువారని పొందుగావింటి
వారినెమ్మోములు వైదేహిముఖము
నారయ నొకచందమని రెల్లచ[7]రులు
(బాలకులేమైనఁ బలికిన మీరు
చాలమన్నన జేసి సంప్రీతితోడఁ)*

---

1. క. అతివీరోత్తముఁడైన యావాలిసుతుఁడు
ఖ. అతరథోత్తముఁడవై యాజులందఱిని.
2. బ్రతియెచెప్పంగనని పరికించికాఁచి.
ఖ. ప్రతియుచప్పక కని పరికించికాఁచి.
3. ఖ. వనజాప్తకులచంద్ర!
4. ఖ. పరువడి వారిపైఁ బటుకటాక్షమును.
5. దనరెడువారు.
6. క. రూపంబులనుండ
7. క. జనులు.

* ఈపద్యము మాతృకలోనిదిదికాదు, ఖ. గ్రంథములోనిది.

ద[1]ప్పక మీతల్లిదండ్రు లెవ్వారు?
చె[2]ప్పఁడీయడవులఁ జివుకంగ నేల?
మీనామ మెయ్యది? మీతల్లి యెచటఁ?
దానుండు వినుపింపఁద[3]గు న్నాకు ననుచు
నల్లన[4] వారల నడిగి వృత్తాంత
మెల్ల[5]ను నరసి నీవిటకుఁ దోడ్తెమ్ము"
అని చెప్పఁడని రాముఁడాత్మదూతలకు
వినఁగఁ జెప్పుచునున్న వేళఁ జిత్రముగ

—: సౌమిత్రి పరాభవము నెఱిఁగి శ్రీరాముఁడు భరతుని సమరమునకుఁ బంపుట ; అతిసంరంభమున భరతుఁడు సమరగమనకుఁ గదలుట :—

ననఘ! నెత్తుటఁదోఁగి హా రామ! రామ!
యనుచు మోమున దైన్యమధికమై తోఁప
సౌమి[6]త్రి యోధులు చనుదెంచి మ్రొక్కి
"రామ! భయార్తుల రక్షింపు మమ్ము
ఘనసైన్యములతోడఁ గదలి లక్ష్మణుఁడు
చని మూర్ఛనట్లున్న శత్రుఘ్నుఁ గాంచి

---

1. క. తప్పక మీ తల్లిదండ్రి యెవ్వారు. ఖ. తప్పకయమ్మగుడీ దయతోడయేమి
2. క. చెప్పుడీ యడవిలో చివుకంగ నేల.
ఖ. చెప్పుడీయడవిలో చివుకంగ నేమి.
3. క. తగుగాకయనిన. ఖ. దనరుచుననుచు.
4. ఖ. నల్ల జనంబుల.
5. మెల్లన నరసిమీరిటకుఁ దోడ్తెండు. ఖ. మెల్లన నరసి నీవిటకుఁదోడ్తెమ్ము.
6. క. సౌమిత్రిబంట్లునుఁ జనుదెంచి మ్రొక్కి.
ఖ. సౌమిత్రిభృత్యులు చనుదెంచి యప్పుడు,

యలు[1]కయుఁ గోపంబు నడర నాకుశునిఁ
దల[2]పడి యతనితోఁ దడవు వోరాడె
నప్పుడస్త్రములు నీయనుజుపైఁ గుశుఁడు
కప్పె[3]మేఘముభంగిఁ గడఁకతో నతఁడు
పీతాంబరుఁడు తనపిన్ననాఁ డలుకఁ
బూతనాదులనెల్లఁ బారిఁగొన్నయట్లు
జతురంగబలము నాశ్చర్యముగాఁగ
నతఁ[4]డొక్కఁ డనిఁ గూల్చె నతిబాలుఁడయ్యుఁ
గడిమిమై లక్ష్మణకాలజిత్తులనుఁ
బడనేసె నక్షీణబాణజాలముల
సౌమి[5]త్రులిద్దరు జగతిపైఁబడిన
నేము[6]వచ్చితిమి నీకిది యెఱింగింపఁ
జనుము నీవచటికి సైన్యంబుతోడ
ఘనుఁ[7]డ! నీసేసెడిక్రతువేల? యిపుడు
కుశుఁడను ప్రళయాంతకుఁడు రాకమున్నె
దశరథాత్మజ! నీవు త[8]గఁబొమ్ము లెమ్ము", 750

1. క. యలుకయు శోకంబు నడర నాకుశుని.
   ఖ. యలుకయు రోషాగ్ని యలమి నాకుశుని.
2. క. తలపడి యనిలోనఁ దడువు గాఁబోరి.
   ఖ. తలకొని యనిలోన దడవుగాఁబోరి.
3. గప్పెజెవుర గొండకరణిగావించి.
4. ఖ. నతులితంబుగఁ గూల్చె.
5. ఖ. నా మహాత్మునిచేత నందఱుపడిన.
6. ఖ. మేమువచ్చితిమి మీకిది యెఱిఁగింప.
7. ఖ. ఘనుఁడ! నీచేసెడి క్రతువేటి దిపుడు
8. ఖ. తగఁబోవలెమ్ము.

అని[1]న యోధులమాట లన్నియుఁ దెలియ
వినియప్డు దురుశోకవిషధిలో మునిఁగి
ధర[2]ణీశ్వరుఁడు మూర్ఛఁ దనమేను మఱచి
భర[3]తుని యెదుటనే పడియె భూస్థలిని,
పడిన నొయ్యన నెత్తి భరతుఁడందంద
త[4]డిపె శీతలవారిఁ దనువుఁ గన్నులను
సకలేశుఁ డారామచంద్రుండు మూర్ఛ
నొకకొంత ప్రొద్దున కొయ్యనఁ దెలిసి
తమ్ము[5]లఁ దలఁచి నేత్రములఁ గన్నీరు
క్ర[6]మ్మ నిట్లనియేడ్చెఁ గడఁగి రాఘవుఁడు
(నొక్కట యెలుగెత్తి "యోమహావీర!
యె[7]క్కడి మరణంబు యెలసె నీకిపుడు)*
హా నిత్యవిక్రమ! హా నిర్మలాత్మ!
హా నీకు నిటువంటి హాని వాటిల్లె
నే[8]నేమి చెప్పిన నెదురాడ కెందుఁ

---

1. ఖ. అనిన యార్తులమాటలన్నియు.
2. ధరణీశుఁడును తనమేనును మఱచి
3. భరతుని యెదురునఁ బడియె. ఖ. భరతుని యెదురనే పడియె.
4. క. తడిపి శీతలవారిఁదనువుఁ గ్రమ్మఁగను.
5. ఖ. తమ్మునిఁదలఁచి.
6. గ్రమ్మనిట్లనియె నొక్కట యెలుగెత్తి.
   * ఈ పద్యము మాతృకలోనిది కాదు. ఖ. గ్రంథములోనిది.
7. యెక్కడి మరణంబు యెనగూడెనీకు
8. క. నేనేమిచెప్పిన నెదురాడ వెందు. ఖ. ధ్యే నెందువచ్చిన నెదురాడవీవు.

బూ[1]ని నేసెడి నిన్నుఁ బోనాడుకొంటిఁ
దండ్రి! నన్నరసితి దయతోడఁ దల్లి
దండ్రుల మఱ[2]పించి దండకాటవుల
నీవు నన్నాహారనిద్రలుఁ బా[3]సి
యా[4]వేళఁ గొలిచితి వాసాహసమున
నను[5]రాగ మొనరించుటదియె కాదిపుడు
మన[6]మున నారనిమంటఁ గల్పించె
నా[7]మేఘనాథుఁ డట్లాజిరంగమున
నీమ[8]హాస్త్రంబుల నేలపైఁగూలె
నట్టినీవల్పుండవై యొక్కతపసి
పట్టిచే నారడిపడితివే య[9]నఘ!
యె[10]క్కడి యీయాగ మెక్కడి దీక్ష
య[11]క్కటా! సౌమిత్రులటు గూలియుండ

---

1. ఫూనిసేయుదు నిన్ను ఫోనాడుకొంటి.
   క. పూనిచేసితి నిన్ను ఫోనాడుకొంటి.
2. మఱపించె.
3. ఖ. మాని.
4. యా వేళఁగొలిచితి వాసాహసంబు.
5. క. అనురాగమునఁ బొందెనది నాకునిపుడు
   ఖ. అనురాగ మొదలించునదియె నేఁడిపుడు
6. క. వరమున నాతనిమంటఁ గల్పించె. ఖ. మనమున నేరనిమంటఁ గల్పించె.
7. క. ఆమేఘనాథుని నాజిరంగమున ఖ. ఆమేఘనాథు బిట్టాజిరంగమున
8. క. నీమహాస్త్రంబుల నేలపైఁగూల్చి ఖ. నీమహాస్త్రములచే నేలపైఁగూలె.
9. ఖ. తండ్రి!
10. క. యెక్కడియాగంబు యెక్కడిదీక్ష.
11. క. అక్కడ సౌమిత్రి యటఁ గూలియుండ.
    ఖ. అక్కట సౌమిత్రియటు గూలియుండ.

నెచ్చోట నేగతి నెట్లున్నవారో
య[1]చ్చోటికేఁగెద ననుమానమేల ?
తమ్ముఁడ! నా[2]కిమ్ము ధనువునస్త్రములుఁ
దెమ్మన్న భరతుండు ధీరుఁడై పలికె.
"జగదేకవీరుని సౌమిత్రిఁ గ[3]దిసి
జగతిపైఁ గూల్పంగఁజాలునే యొకఁడు
తుదలేని భయమున దూ[4]తలాచంద
మిది[5]యదియని నిక్కమెఱుఁగ రేమియును
ధాత్రీశ! యా[6]పుణ్యధనులకు మోహ
మాత్ర[7]ము లేదన్న మరణమెక్కడిది ?
అ[8]ది సర్వమును నిజంబరయ నచ్చటికి
నిదె[9] పోవుచున్నాఁడ నేను నీయాజ్ఞఁ
బగవా[10]రినిద్దఱ బంధించి రథము
నొగలపై నిడుకొని యు[11]రుశక్తి మెఱయ
ననుజులతోఁ గూడనరుదెంతు నిపుడు

1. యచ్చటికేఁగద.
2. క. ఖ. నాకింక.
3. ఖ. గదియ
4. క. దూతలీభంగి. ఖ. దూతలీచంద.
5. క. మిదినిక్కమని కార్య మెఱుఁగ రేమియును
6. ఖ. యీపుణ్యధనులకు.
7. క. నాస్త్రంబులేదన్న
8. క. అదియు సర్వము.
9. క. ఖ. యిదెపోవుచున్నాఁడ యేనుమీయాజ్ఞ.
10. బగవారినందఱ.
11. నుతశక్తి మెఱయ.

మను[1]జేంద్ర! నీమది మఱుఁగంగనేల?"
అన[2]విని రఘురాముఁడావాక్యములకుఁ
దనలోన మెచ్చి యాతనితోడ ననియె.
"తమ్ముఁడ! నీకూర్చు త[3]మ్ములచోట
నెమ్మె[4]యి నున్నారో యేఁగుమచ్చటికి
దుర[5]మునకిదె నీకుఁ దోడుగావచ్చు
నర[6]లోకభీకరమగు వీరబలము
ఘనశత్రుగర్వాంధకారప్రచండ
వనజాతమిత్రుండు వాలిపుత్రుండు
పర[7]మసాహసవైరిపటలజీమూత
హర[8]ణజగత్ప్రాణుఁడగు సుషేణుండు
అక్షీణబలజితాహంకారవీర
యక్షుడై తేయుఁ డాయాంజనేయుండు
భీకరాహితగోత్రభేదనాదిత్య
లోకనాయకుఁడు భల్లూకనాయకుఁడు

---

1. క. మనుజేంద్ర! నీమది అడఁగవలదు.
ఖ. మనుజేంద్ర! శమమందు మఱుఁగంగనేల.
2. ఖ. అనవుండు రఘురాముఁ డావాక్యములకు.
3. క. తమ్ములెచోట. ఖ. తమ్ముఁడెచోట.
4. ఖ. ఋమ్ముల నున్నారో యరుగుమచ్చటికి.
5. క. దురమున నీకిదె. ఖ. దురమున నిదెనీకు.
6. క. నరలోకభీషణమగు వీరబలము. ఖ. నరిలోకభీషణమగువీరబలము.
7. ఖ. పరమసాహస వీరపటలజీమూత.
8. హరణ జగత్ప్రాణుఁడగు సుశేషుండు.
ఖ. హరణజగత్ప్రాణుండునగు సుషేణుండు.

నీ[1]వీరవరులతో నిప్పుడే కదలి
వే[2]వేగ నేఁగుము వీరాగ్రగణ్య!
పలికిన మనతండ్రిపలుకు రక్షింపఁ
దలఁచి నేఁబోయితి దండకాటవికి
నన[3]ఘుండ! నాయాజ్ఞ నరిగి సోదరుల
బలముతో ను[4]ద్ధరింపఁగ వేళనీకు"
ననవుండు భరతేశుఁడౌఁగాక యనుచు
జననాథునకు మ్రొక్కి సద్భక్తితోడ
శరచాపఖడ్గాదిసకలాయుధముల
ధరియించి రోషాగ్నిఁ దమకంబుఁ బెనుపఁ
దేరెక్కి రణకళాధీరుఁడై ప్లవగ
వీరులు పెక్కండ్రు వేడ్కతోఁ గొలువ
దానవాకృతులు నుద్దండభల్లూక
సేనాధిపతులునుఁ జేరి తోనడువ
విమ[5]లాక్ష! యాశుగావృతరథావళులు
కమలాప్తమూర్తులగతి నొప్పి నడువ
ఖరమహోదరకుంభకర్ణవిస్ఫూర్తిఁ
గరులు రావణసేనకై వడి నడువ
నావ[6]ర్తకాలశంకాభీలహరులు

1. యీవీరవరులతో నిప్పుడు గదలి
2. క. వేవేగనరుగుము, ఖ. వేవేగనరుగుమీ
3. క. ననఘుండ! నాయాజ్ఞ యదరి సోదరుఁడ!
4. నుద్ధరింపఁగ నీకువేళ. క. నుద్ధరింపఁగవేళ యిపుడు
5. ఖ. విమలాక్ష యాశుగాన్వితరథాంగములు.
6. ఆవర్తకాండశంఖాభీలహరులు.

భావింప జలధుల పరుసున నడువ
గైరికవరరత్నక[1]టకవైచిత్ర
వీరలు కొండలవిధమున నడువ
జననాయకుఁడు సుదర్శనపాంచజన్య
వినుతుఁడై హరిమూర్తివిధమున నడువ
నానసమయంబున నాకాశగంగ
నాసరస్వతిఁ జేసె నవనీరజంబు
నలిరేఁ[2]గి యాశాంగలను నొక్కమఱియుఁ
బలి[3]కించె భేరుల భాంకారరవము
పసఁదప్పి సేనల భరియింపలేక
దెసలకెల్లను నోరుఁ దెఱచుచందమున
వారక ధరయెల్ల వ్రయ్యలువారె
ధారు[4]ణీశ్వర! యిట్లు దళములతోడ
నతఁడు గంగాతీరమప్పుడు కదిసి
మతిమంతుఁడగు హనుమంతున కనియె.

—: భరతుని యాజ్ఞప్రకారము హనుమంతుఁడు లక్ష్మణ శత్రుఘ్నులఁ దెచ్చుట :—

‘‘వచ్చిన యీవీరసైన్యంబులోనఁ
జొచ్చి సర్వంబును శోధించి యందు

---

1. ఖ. కటికవైచిత్ర.
2. ఖ. నలిరేఁగి యాసేనలను నొక్కమరియు.
3. బరికించి భేరుల భాంకారరవము.
4. ఖ. ధారుణీనాయక.

దుర[1]ములోఁ బడిన శత్రుఘ్నులక్ష్మణులఁ
బరికించి యశ్వంబుభంగియు నరసి
ర[2]మ్ము" నీవనవుండు రాజేంద్ర! యతఁడు
గ్రమ్మ[3]న నేఁగి గంగానది దాఁటి
ప్రతిపక్షపాలితప్రతిమానసకల
చతురంగమైయున్న జ[4]న్నరంగమున
జానకివడుపాటుఁ జర్చించి వగల
నూనిన భూదేవి కురుభక్తి మ్రొక్కి
దేవి! నీమది రామదేవుపైఁ గింక
భావింపవలదని ప్రా[6]ర్థించునట్లు
ఘనకుశాంబకములఁ గలయంగనాటి
యనిలోనఁ బడియున్న య[7]ధిపులఁగాంచి
తన[8]భుజబలమునఁ దడయక యెత్తి
కొనివచ్చె నాకై కకోడుకున్నకడకు.
అప్పుడు భరతేశుఁ డాకుశాస్త్రములఁ
గప్పి మూర్ఛిల్లిన ఘను[9]ల నిద్దఱను

1. ధరమీఁదఁ బడిన శత్రుఘ్న లక్ష్మణుల.
2. రమ్మనీ వనవుండు రాజేంద్ర! యనుచు.
3. యతఁడు గ్రక్కునను గంగానదిదాఁటి
4. క. సమరరంగమున.
5. ఖ. దేవి! నీపతిరామదేవుపైకింక.
6. ప్రార్థించినట్లు.
7. క. యావీరవరుల.
8. క. తనభుజబలిమిని తడయకయెత్తి.
9. క. ఖ. ఘనులనిద్దఱిని.

జనవందితుల రాజ[1]చంద్రుని కూర్మి
యనుజులఁ దేరి[2]పై నల్లన నిడుచు
నందంద మదిలోన నడరి సమీర
నందనుతో రాజనందనుండనియె.
"శత్రుఘ్ను లక్ష్మణుఁ జంపి యారామ
ధాత్రీశుబలములఁ దఱిమి చెండాడి
యే[3]చోట నున్నారొ యీకుమారకులు
చూచితే పవనజ! సోద్యమీ తెఱఁగు
ధా[4]రుణి శిశువవతారులై సమర
శూరులై వర్తించు సురలో! కిన్నరులో!
కాక సిద్ధాదులో! గంధర్వవరులో!
నాకు మానవులన్న నమ్మికగాదు"
అని[5]న సమీరణి యధిపుతో ననియె.
"మను[6]కులాధీశ్వర! మనలక్ష్మణుండు
పడు[7]చులచే మూర్ఛఁబడినచందమునఁ
బడడింద్రజిత్తుని పటుసాయకముల"
నని వెఱఁగందుచు నవనీశుతోడ

---

1. క. రాజచంద్రులఁ గూర్మి
2. క. తేరుపైనల్లనం బెట్టి, ఖ. తేరిపైనల్లనఁ బెట్టె.
3. యచ్చోట నున్నారొ యాకుమారకుల.
   క. ఖ. యెచ్చోట నున్నారొ యీకుమారకుల.
4. క. ఖ. ధారుణి శిశువేషధారులై సమర.
5. అనిన సమీరనుండధిపుతో ననియె
6. మనుకులాధీశుఁడు మనలక్ష్మణుండు.
7. పడుచుచేమూర్ఛిల్లి పడిన చందమున.

ననిలసూనుఁడు వల్కె; నాసేనలోన
ఘనసింహనాదముల్ కడు శంఖములును
మొనసి యద్భుతముగా మ్రోసె నంతయును.

—: కుశుఁడు భరతసైన్యముల మూర్ఛిల్లఁజేయుట ;
భరతపరాభవము :—

దీపితాటోపంబు దివ్యచాపంబుఁ
గోపంబుఁ దోఁపంగఁ గుశుఁడేఁగుదెంచె,
పటుచర్మవరఖడ్గపాణియై లవుఁడు
పటపట గుండెలు పగలనార్చుచును
దిక్కులు నేలయుఁ ది[1]విరి నిప్పుకలుఁ
గ్రక్కువాలమ్ములఁ గప్పుచు వచ్చె.
'పెంపేది కుశుఁడు కోపించి తండ్రులనుఁ
జంపెఁ జంపెడినిదె చంపుచున్నాఁడు
య[2]రసి వారణ సేయవైతేని యతని
గురుఁడైన నినుఁబొందు గురుహత్యఫలము'
యని మునీంద్రుని దూఱ నహిలోకమునకుఁ
జని[3]నకై వడిఁ గ్రుంకె జలజాప్తుఁడంత.
చటులాంధకారంబు చ[4]దల భూరేణు
పటలంబునకుఁ దోడుపడియె నెం[5]తయును

1. క. దివిరి నిప్పులును. ఖ. దివియు నిప్పుకలు,
2. క. అరసి నివారింపవైతివే యతని.
3. ఖ. జనియెనోయనఁ గ్రుంకె.
4. సుడలభూరేణు. క. చెదలభూరేణు.
5. క. నంతటను.

క్షితినాథ ! యప్పుడా సేన[1]లు భ్రమసి
యిత[2]రులఁ దమ్ముఁను నెఱుఁగంగలేక
పలు[3]మాఱుఁ గౌశికప్లవభీతిఁ బొంది
పులుఁగులు నడురేయిఁ బో[4]రలుచందమున
నొఱలియుఁ బడియు నొండొరులఁ బిల్చియునుఁ
దెఱలియు మఱలియుఁ దిరుగుడుపడియు
నత్తరి రౌతుల నవనిపైఁ గో[5]డపి
యు[6]త్తమాశ్వంబులు నుఱుకంగఁదొడఁగె,
రథి[7]కుల సూతుల రయముసఁ గూల్చి
రథ[8]ముల వడిగొన రణవీథిఁ బఱపి
కడువేగమునఁ దమకంబులు జాఱి
పడు[9]నట్లుగాఁ బాఱె భద్రనాగములు,
నా[10]యోధనంబున నవని కంపింప
నాయుధంబుల వైచి య[11]రిగిరి భటులు,

1. సేనలభ్రమసి.
2. క. యితరులఁ దమ్ముల.
3. క. పలుమాఱు కౌశికోపాప్లవభీతి
4. క. పొరలు చందమున.
5. గడపి.
6. క. ఖ. యుత్తమాశ్వములు పెల్లుఱుకంగఁ దొడఁగె.
7. రథికుల సూతుల రయమునఁ గూల్చె,
ఖ. రథికులు సూతులు రయమునఁ గూల.
8. రథములు వడిగొన రణవీథిఁబరపె.
9. క. పడినట్లుగా.
10. క. నాయోధనంబుల.
11. ఖ. యరిగెడి భటులు.

పాగలేసి శిఖి పట్టిపాదలపైఁ గవియు
పగిది నాలవ్రుఁడంత బల[1]ముపైఁ గవిసి
తుం[2]డంబులుగ గజతుండంబు లవని
మం[3]డలంబున రాల్చు మహితకాండముల
శతములు వేలు లక్షలు భ[4]ద్రకరులు
ధృ[5]తిమీఱి జిరజిరఁ దిరుగంగ నేయు,
కొన్నిటి క్రకచాదిఘోరాయుధముల
భి[6]న్నభిన్నములుగాఁ జేయు సంగముల,
(నెఱయ భల్లములఁ గొన్నింటికుంభములఁ)*
దెఱచి ముత్తియముల ది[7]శలఁ బోఁజల్లు,
మఱియుఁ గొన్నిటి చం[8]డమండలాగ్రమున
మెఱుఁ[9]గు దంతంబులు మెఱసి నుగ్గాడు

---

1. బలములఁ గదిసి.
2. ఖ. తుండంబులును గజతుండంబులవని.
3. క. మండలంబునిండి మహితకాండములు
   ఖ. మండలంబులురాల్చు మహితకాండముల
4. క. భద్రకములు:
5. క. దుత్తిర్ల జిరజిరతిరుగు నేనుగులు.
   ఖ. ధృతిదూరి జరజర
6. భిన్నభిన్నముఁ జేయు సంగముల.
   క. భిన్నభిన్నఁ జేయు భీకరాస్త్రముల
   ఖ. భిన్నభిన్నము సేయు బెరయునంగములు.
   * ఈ పంక్తి మాతృకలోనిది కాదు. ఖ. గ్రంథములోనిది.
7. ఖ. దెసలఁబోఁజల్లు.
8. క. చండమండలాగ్రములు, ఖ. చండమండలాగ్రముల
9. క. మెఱయుదంతంబులు మెఱసినుగ్గాడి.
   ఖ. మెఱయుదంతంబులు మెఱసినుగ్గాడు,

నా[1]ఘాతముల మంటలందంద పొడమ
రాఘవు నురుబలారణ్యంబుఁ బొదివి
సమ[2]సిన ఘనదివ్యశస్త్రఖడ్గములు
సమిధలుగాఁగ మాంసంబులు మేసి
క్రోలుచునాడు గృధ్రముల పక్షములు
తాలవృంతములుగాఁ దఱి[3]గొని వెలుఁగఁ
బొదలి యందంద యద్భుతముగాఁ గాల్చె,
మొ[4]దలెడు నృపులెల్ల మిడుతలై పడిరి.
అశనికల్పములైన యమ్ములుఁ దొడిగి
కు[5]శుఁడేఁసెఁ బీనుఁగుగుంపులు గాఁగఁ
జటులనూపురచారుచ[6]రణఖండములు
ఘటి[7]తాంగదాయతకరభాగములును
మణికుండలాంచితమస్తకంబులును
గణనమీరిన హస్తికరభంగములునుఁ
బొడలేక సంగర భూమిపై దొరుఁగ
న[8]డరిపైపై నేసె నధిక బాణముల

---

1. నాఘాతముల మంటలందంద పొడమి.
   ఖ. నాఘాతమున మంటలందంద పొడమి.
2. క. సమసిన బహుబాణశస్త్రఖండములు.
3. దఱిగొని యుఱక.
4. క. ఖ. మెదలెడి.
5. క. ఖ. కుశుఁడేసెఁ బీనుగకుప్పలుగాఁగ.
6. చరణకాండములు.
7. క. ఘటితాంగదాయకకరభంగములను
   ఖ. ఘటిదాంగదాయక కరబాణములును
8. క. నవనిపైఁబడ్డనేసి రధిక బాణముల్

క్షో[1]ణీరుహంబులఁ జూచి కుఠార
పా[2]ణి కొమ్మలతోడఁ బడఁగొట్టుభంగిఁ
గ[3]డఁగి వీరులనెల్లఁ గాళ్లనుఁ ద్రెవ్వఁ
బడనేసె నతిఘోరబల[4]ముల నంత
హా[5]హారవంబులు యతని యార్పులునుఁ
గా[6]హళభేరినికాయనాదములు
దండి[7]వీరోగ్రభేతాళాదిహాస
చండఘోషణములు జగమెల్లనిండె,
పొగడుచు సురకోటి పువ్వులవానఁ
దగునని జానకీతనయులమీఁదఁ
గురియించి బహుజయఘో[8]షంబు లిచ్చె
సురదుందుభులు మ్రోసె సొరిదిమై మింటఁ
కుశ[9]వీరకోదండగుణనినాదంబు
దశదిశభరితమై తనరె నెంతయునుఁ
గడుభీతి నెత్తురుఁ గ్ర[10]క్కుచుఁ జెవుడు
పడియె దిగ్గజములు భ్రమసె భూతములు

---

1. క. క్షోణిరవంబులు. ఖ. శోణితరవముల,
2. క. పాణికొమ్మలతోడఁ బడఁగొట్టినట్లు.
3. ఖ. కడిది వీరులనెల్లఁ గాళ్లు ద్రెవ్వగను.
4. ఫల్ల జాలముల
5. ఖ. హాహారవంబులున్నతి యారుపులను.
6. కాహళభేరి తమ్మటనాదములును.
7. క. ఖ. దండివీరోగ్రభేతాళాట్టహాస.
8. క. ఘోషంబు లెసఁగ.
9. క. ఖ. కుశవీరు.
10. ఖ. గ్రక్కుచునుండు.

నుర[1]లెఁ జుక్కలు మింట నురగవల్లభుఁడు
తెరలెఁ గ[2]చ్ఛపకులాధిపుఁడు లెక్క నంత
రాజు[3]నుఁ బూర్వాపరజ్ఞుండు నైన
రాజున కెంతయు రశ్మియుఁ గలదు
కొడుకులఁ దండ్రుల ఘోరాజివలన
నుడిగింతునని వచ్చి యుడిగింపలేక
ము[4]నుఁగుచు మంజిష్ఠిమునుఁగుఁదాఁ దిగిచి
కొనియెనో ! కాక యీగుణనిధి యనఁగ
ను[5]దయించిబలముతో నుడువీథి నిలిచి
వదలక పోరాడువారలఁ జూచి
జగతి నానావర్ణసముపేతమగుచు
నెగసిన రజములో హిమరోచి యణఁగె.
పని[6]వడి యప్పుడాపంక్తిముఖారి
తనయులీరీతి నుద్దండతఁ జూప
భరతుఁడప్పుడు సేనపాళెల్లఁ జూచి
దొరలతో సైన్యంబుతోడ నిట్లనియె.

---

1. ఉరికెజుక్కలు మింట నురగవల్లభుఁడు
2. క. గచ్ఛపకులాధిపుఁ డులికెనంత.
   ఖ. గచ్ఛపకులాధిపుఁడును వణఁకె.
3. క. రాజులు పూర్వాపరజ్ఞు లైనట్టి.
   ఖ. రాజునుఁ బూర్వాపరజ్ఞుండునైన.
4. ఖ. మునుఁగుచు మంజిష్ఠిమునుఁగురాఁ దిగిచి.
5. ఖ. నుదయించె.
6. ఖ. పనిగొని

“య[1]ములు నాలయకాల యమునిచందమున
సమ[2]యింపఁ దొడఁగిరి సైన్యంబునెల్ల
నక్క[3]టా! యీసేన కాపదవచ్చె
నొక్క[4]భంగిగ నేను నొడలెత్తి చూడ”
ననుచుఁ జిం[5]తాక్రాంతుఁడైన నాలోన
హనుమంతుఁడనియె న[6]య్యవనీశుతోడ
“ పరికించి చూచితే భర[7]తేశ! వీరి
శర[8]లాఘవంబునుఁ జటులవేగమును
నాకృ[9]తి మైచాయ నలుపునుఁ జూడు
మీ[10]కుమారులు రాఘవేంద్రసన్నిభులు
అది కారణంబుగా నఖిలసైన్యముల
గుదిగొన రణములోఁ గూల్చిరిభంగిఁ

---

1. యమ్ముల తలయు కాలయము చందమున.
   ఖ. యమమృత్యువులఁ బోలె యిరువురలోకరి.
2. సమయించి దొడఁగిరి సైన్యంబులెల్ల.
   ఖ. సమయింపఁ దొడఁగిరి సైన్యంబులెల్ల.
   క. సమయింపఁ దొడఁగిరి మనసైన్యంబునెల్ల.
3. ఖ. అకట! యాశ్రితులకు నాపదవచ్చె.
4. క. నొకభంగిగాదు నే నొడలెత్తి చూడ
   ఖ. నొకభంగిగాను నే నొడలెత్తి చూడ.
5. క. ఖ. జింతాక్రాంతుఁడయ్యె.
6. ఖ. నాయవనీశుతోడ.
7. భరతేశ! తెలియ.
8. శరలాఘవంబునఁ జటులవేగమున
9. నాకృతి మైచాయ నాలవుఁ జూడు.
10. ఖ. యీ కుమారులు.

గావున వీరినిఁ గయ్యంబులోన
దేవ[1]తాదులకైన దృష్టింపరాదు"
అని వాయుజుఁడు వల్క నాలోనఁ గుశుఁడు
తనసహోదరునితోఁ దా[2]నిట్టు వలికె
"గుఱ్ఱంబునిదె పట్టుకొనిపోవ సేన
యఱ్ఱాడుచున్నది యనుజన్మ! కంటె
యెన్నియత్నంబుల నీతురగంబుఁ
గన్నిడి జతనమై కా[3]వుమీ వత్స!
ఈపని[4] నీపని యేనెంతకైన
నోపుదు సేనల నుర్వఁ గూల్చెదను"
అనిచెప్పి కుశుఁడు రామానుజుఁ గదియఁ
జనుదెంచి పలికె నాసైన్యంబు బెదరఁ
"జన్నశత్రుఘ్నులక్ష్మణు సైని[5]కులనుఁ
గన్నారఁ జూడు మేగతినున్నవారొ
వడితోడ నినుఁ జంపవ[6]చ్చిన నన్నుఁ
గడిఁది శాత్రవునెఱుఁగవె కుశాహ్వయుని
ధరణీశ! నీవు నీ[7]తమ్ములున్నెడకు
నరుగుమిచ్చట నొంటి[8]నర్హమే నిలువ"

---

1. దేవదానవులకు.
2. క. ఖ. దానప్పుడనియె
3. ఖ. కావుము వత్స!
4. ఖ. యీపని నీకు నేనెన్ని యత్నముల
5. సైన్యకులను.
6. ఖ. వచ్చుచున్నట్టి.
7. నీతమ్ముఁడున్నెడకు.
8. ఖ. నరుహమేనిలువ.

ననిపేర్చిబాలుఁ డిట్లాడువాక్యముల
విని తెంపుసేయక వి[1]వరించిపలికె.
"ఓమహాహవశూర! యురుచాపధార!
రామక్రియావిఘ్నరతుఁడ! వినుమింక
నీవు నాసుతుఁడవు నినుఁ బోరిగొనక
పో[2]వంగ విడిచితిఁ బొమ్ము వేగమున
నెలకొన్న కృపతోడ నీతల్లిఁ జూడ
వ[3]లదు మిన్నక పొమ్ము వైరంబు తగదు
నయశాలి భరతుండు ననుఁబట్టి విడిచె
దయతోడ ననుచు మీ[4]తల్లితోఁ జెప్పు
పె[5]రిఁగి సోదరులఁ జంపితిగాన నిన్ను
ధరణిపైఁ గూల్పంగఁ దగువగునైనఁ
దనయునిసత్వంబుఁ దండ్రిమెచ్చంగఁ
జ[6]నుఁగాని కోపింపఁజ[7]నదెందు వత్స!"
అని భరతుఁడు వల్క నా[8]మాటవినియు
విననిచందంబున వెసనల్గి కుశుఁడు
వసుధేశుపైఁ బెక్కువరసాయకముల

---

1. ఖ. వివరింపఁ బలికె.
2. ఖ. పోవంగనిచ్చితి.
3. వలయునింతయెచాలు వైరంబువలదు.
4. క. మీతల్లితోఁ జెపుమ, ఖ. మీతల్లితోఁ జెప్పుము.
5. పరఁగి.
6. క. జనకుఁడు గోపింప.
7. ఖ. జననెందు వత్స!
8. క. నంతలోఁ గుశుఁడు

నె[1]సగించి వేండియు నేడింట నొంచి
యం[2]తట మూఁడువేలమ్ముల జాంబ
వం[3]తుని నొకకోల వాయునందనునిఁ
గదిసి వేయింట నంగదవీరు నేడు
పదు[4]ల నన్నలు నేడు భయబదాంబకముల
నా[5]సుషేణుని నేసె నరువదేనింట
నాసమయంబున న[6]ప్పుడేవురునుఁ
బెనుమూర్ఛలనుఁ గప్పి పృథివిపైఁబడిరి.
ఘ[7]నశైలములతోడఁ గంపించె వసుధ
యప్పుడు నభమెఱ్ఱనై శోణితములుఁ
దొప్పదోఁగిన నేల దొరసి భూపాల!
గతరాజమండలకమనీయకములు
వి[8]తతరణంబును వీతతారకలు
ప్రగుణితాంబరమణిప్రభల నుజ్వలము
నగుచుఁ జూడఁగ నొప్పెనంతఁ బూర్వమునఁ 890
గలువలుఁ దలర జక్కవలెల్ల నలర
బలుమంచుఁ దొలఁగ దిక్పటలంబు చెలఁగ

---

1. వెసనించి వెండియు వేగ నేడింట.
2. నాయతదశకంబు ననుజాంబవంతు
3. వాయునందనుని నర్వదింట నొప్పించి.
4. క. పదియింట నీలుని పటుసాయకముల
5. నాసుషేణుని నేసె నలుకరెట్టింప
6. క. నప్పుడందఱు.
7. క. ఘనశైలముఁబోలె కంపించె వసుధ.
 ఖ. ఘనశైలములతోడఁ గంపింప నిట్లు
8. వితతారణంబును.

సరసిజంబులు నిక్క జనులెల్ల మ్రొక్క
సు[1]రతకాంతులు వీడ సురుచులుఁ గూడ
ఘ[2]నమైన మనుమల కదనంబుఁ జూడఁ
జను[3]దెంచెననఁ దోఁచె జలజబాంధవుఁడు.
ఇ[4]టులసైన్యంబులు యిద్దఱిచేతఁ
బటుశరంబులఁ గూలెఁ బార్థివనాథ!
అవనీశుకోదండ మాఱుబాణముల
లవములై పడనేసె లవుఁడెడఁ జొచ్చి
యాలోనఁ గాలిఁ చేయాడంగనీక
కాలజీలమూతానుకారియై కుశుఁడు
గుణరవంబురుములు కోదండమసుర
గ[5]ణనాథుచాపంబుగా నంపవానఁ
గు[6]రిసె వెండియు దివ్యఘోరబాణముల
నరు[7]దైన భరతాగ్ని నార్చి పెల్లార్చె.
అటు భరతుఁడు మూర్ఛ నవనిపైఁబడినఁ
బటుకోపయుక్తుఁడై పవమానసుతుఁడు
పడుచ! నాచేనిదె బవరంబులోనఁ
బ[8]డక నీవిఁక నెట్లు బ్రతికెదవనుచుఁ

---

1. సురతకాంతలు వీడ సురలెల్లఁగూడ
2. ఖ. ఘనులైన మనుమల కయ్యంబుఁ జూడ
3. ఖ. జనుదెంచె ననఁగను జలజబాంధవుడు.
4. యిట్లుసైన్యంబులు యిద్దఱిచేత.
5. ఖ. గణనాథ చాపంబుగా
6. గురిసెవెండియుఁ జడి ఘోరబాణముల
7. నరుఁడైన.
8. బడికాకిక నెట్లు బ్రతికెద వనుచు.

గెరలుచు నొకమహాగిరిఁ బెల్లగించి
ధరణీశ! ధ[1]రణిజాతనయుపై నేసె
నిడువాలుఁగన్నుల నెగయుకోపమునఁ
గడువాఁడిశరము లొక్కటవింటఁ దొడిగి
యచ్చెరువుగఁ గు[2]శుండటు దనమీఁద
వ[3]చ్చు నాకుధరంబు వడినుగ్గుసేసె.
రౌరవచర్మాభిరాముఁడై బాలుఁ
డా రేణువులు మేన నలమిన నొ[4]ప్పు
నరుదైన త్రిపురజయా[5]వసానమునఁ
బరిపూర్ణుఁడగు ఖం[6]డపరశువుబోలె.
అటు విక్రమించి లవాగ్రజుండపుడు
పటుతరకోదండపాండిత్యమమరఁ
గాంచనపుంఖాంబకమ్ముల దిశల
నించి మూర్ఛిలఁజేసె ని[7]ఖిలసైనికుల
హ[8]త శేషభటులంత నాకుశుఁ జూచి
యతిభీతిమైఁ బారిరవని కంపింప
నెత్తుటఁ దోఁగిన నిఖిలాంగకములు

1. ఖ. ధరణిజాతనయుపై వైచె
2. ఖ. గుశుండటు దనమీఁద.
3. ఖ. వచ్చునక్కుధరంబు.
4. నొప్పు.
5. త్రిపురజయావసానముల.
6. ఖ. ఖండపరశుండువోలె.
7. నిఖిలసైన్యములు.
8. హతశేషజనులంత.

క్రొత్తఁబూచిన మ్రోదుగుల గేలిసేయఁ
బఱతెంచి యారామభద్రునిఁ గాంచి
యెఱిఁగించి రొకరీతి నెలుఁగులుచెదర. 910

—: తల్లి వారించినను వినక శ్రీరాముఁడు
కదనరంగమునకుఁ గదలుట :—

తరణికులేశుఁడా దశరథాత్మజుఁడు
భరతాదివీరులఁ బలుమాఱుఁ దలఁచి
పడుచులసేఁతయు భావించి వెఱఁగు
న[1]డలుకోపంబున నడరనాక్షణమె
త[2]మతల్లిఁ గనిమ్రొక్కి తమ్ములు చనిన
క్ర[3]మములుఁ బరుల యక్రమములఁ జెప్పి
యనికి నేఁగెద నన్న ; నన్న ! యీవేళఁ
జనవలదన్న ! యీసరవియే మున్ను
తెలిసినదాన నెంతయు లక్ష్మణుండు
కొలువంగ వన[4]ము వీడ్కొనివచ్చి నీవు
సంతోషమొదవ రాజ్యముసేయుచుండ
నంత నేనొకనాఁడు యవనిజఁ జూచి
"య[5]డవులఁ బదునాలుగబ్దంబు లెట్లు!
యిడు[6]ములఁ బొందితి" రెఱిఁగింపుమనిన

1. నడలుకోపంబున నడవ నత్క్షణమ.
2. తనతల్లి.
3. క్రమములు బరులయాక్రమములఁ జెప్పి.
4. దపము.
5. ఖ. యడవులఁ బధ్నాలు గబ్దంబులెట్లు.
6. ఇడుములఁ బొందిరి వెఱఁగింపు మనిన.

ధాత్రీతనూజ యంతయుఁ జెప్పె మీరు
చి[1]త్రకూటము విసర్జించిన తెఱఁగు
మొ[2]దలుగాఁదాఁ బంక్తిముఖుచేతఁ జిక్కు-
ట[3]దితుదగా నాకు నంతయుఁ జెప్పి
కాకుస్థు తెఱఁగు లంకాపురి నున్న
నా[4]కు నజ్ఞాతమౌనత్త! లక్ష్మణుని
నడుగుడు మీరన్న నప్పుడాఘనుని
నడిగిన నతఁడు మీయడుగులుఁగొలువఁ
బనివినవలయు నీపంచినయట్టి
పనివినవలయు నీపట్టున నాకు
నెఱిఁగింపఁ దడవు తల్లిప్పుడేనెల్ల
తెఱఁగులఁ బటమునఁ దేటఁగావ్రాసి
యనిపెద జనకరాజాత్మజచేత
వినుఁడని యట్లగావించె నాఘనుఁడు
సీత యాపటము వీక్షించి నాతోడ
నే తెఱంగునుఁ జెప్పకేడ్చుచు నున్న
నాలోన సౌమిత్రి యరుదెంచి సీత!
యేలదుఃఖించెద? వెఱిఁగింపుమనిన
"నుభయపార్శ్వంబుల నున్నారు రామ
విభుఁ గొల్చియిద్దఱు విధుబింబముఖులు
యీలోన నిదెకంటి నిదెనాకు సవతి

---

1. చిత్రకూటమున విహరించు తెఱఁగు
2. మొదలు గాఁదాఁ బంక్తి ముఖుచేతజిక్కి-
3. నదితుదగానాకు నంతయుఁజెప్పె.
4. నాకు నజ్ఞాతమంతయును లక్ష్మణుని

పాలింత యనుభవింపఁగ నాకు సుదతి
యజుఁడు వ్రాసిన వ్రాత యింతియెకాని
నిజము లక్ష్మణ! యిది నీవాడఁగాదు
నృపవరుండేకపత్నీవ్రతుండగుట
కపటమై పటమునఁ గాన్పించె" ననుచు
బడతి యప్పుడు మ్రానుపడియె నావేళఁ
బడియె నాధరణి నేర్పడియెఁ గన్నీరు
సౌమిత్రి యప్పుడాజనకజ కనియె.
"రామ! యీ ప్రతిమలు రాములుగారు
శ్రీరామునకునుఁ గౌశికుఁడిచ్చినట్టి
దారుణజృంభకాస్త్రములన్న" నపుడు
సీత యంతయు విశ్వసింపకయున్న
నాతండు మంత్రింప నవియమ్ములయ్యె
గ్రమ్మన సీత యా[1]కాండద్వయంబుఁ
దెమ్మన లక్ష్మణదేవుండు[2] నిచ్చె
ననుటయు సవతిమత్సరమునఁ జేసి
ననుగంధముగ దాని నూరుకత్రావె
గర్భిణియయ్యె నాకాంతలో నున్న
యర్భకులందు నేనయ్యస్త్రమహిమ
మొన్నఁగానలకు నమ్ముద్దియ చనఁగ
నన్న! యేఁ గరమున నంటిగర్భంబు

---

1. యాకాండధ్వజంబు.

2. యిచ్చె

నివిరి మంత్రించిన నీ[1]దైన దివ్య
కవచమంత్రం బమోఘంబుగా నిపుడు
యామహాత్మకులందు ననఘ! నీదైన
సా[2]మర్థ్యమంతయు సరి సంక్రమించె
నదిగాన వారు నీయా[3]త్మజులగుదు
రి[4]దిసందియము లేదు యింతిక నాకు
నా[5]కుమారకులు నియ్యనిలోన నీకు
నో[6]కుమారకుఁడ! సాధ్యులుగారు పోకు"
మన[7]వుండు విని రాముఁడమ్మతో ననియె
"జనని! నీవాక్యంబు సత్యమానైన
సుతులకుఁ దెగడనుజులవద్దనైన
నతి[8]కష్టుఁడన రామునన రె భూప్రజలు
అరులఁ జంపుటయొండె యనుజులయెదుట
సు[9]రుఁగక నిలిచి చచ్చుటయొండెగాక

---

1. నీదైన్య.
2. సామర్థ్యమంతయు సంగ్రహమించె.
3. యాత్మజులగుట
4. యదిసందియముగాక యంతికనాకు. క. అదియుసందేహంబు యింతయులేదు.
 ఖ. యిది సందియము లేదు యింతెయికాని.
5. క. ఆకుమారకుల కయ్యంబులోనీకు.
 ఖ. ఆకుమారకులు కయ్యములోన నీకు.
6. క. నోకుమారక! యింక సాధ్యంబుగాదు.
 ఖ. నోకుమారక! యసాధ్యులు నీవుబోకు.
7. అనవుండు రాముండు అమ్మతో ననియె.
8. ఖ. అతికష్టుఁడే రాముఁడనరె భూప్రజలు
9. క. శూరతనిలిచి చచ్చుట యొండెగాక.

ధ[1]నువున బాణంబు ధరియించు నృపుఁడు
తనువునఁ బ్రాణంబు ధరియించు టెట్లు
జనియెద" ననుచుఁ గౌసల్యకు మ్రొక్కి
జననాయకుఁడు రామచంద్రుఁడ వ్వేళ
విశిఖబాణాసనవి[2]విధసాయకుఁడు
దశదిశవిదళనోద్ధతవి[3]ధాయకుఁడు
మహిత[4]ధీరోదాత్త మానసోజ్జ్వలుఁడు
సహజసన్నాహప్రచారుండు నగుచు
వెడ[5]లె వేగమున నవ్వీరునిఁ గొల్చి
వెడలిరి దైతేయవిభుఁడు నర్కజుఁడు
తదనుచారులు వీరదైత్యవానరులు
కద[6]లి రసంఖ్యాతగణములతోడ.
ఈకలహము పుట్టుటెల్ల నాకూతు
శోకంబునకు నాదిసూచ[7]కంబయ్యె
శిశువులపైఁ బెక్కుసేనలుఁ గూడి
దశరథతనయుండు దండెత్తివచ్చె

1. ధనువున బాణంబు ధరియించునపుడు.
ఖ. ధనువును బాణంబు ధరియించునృపుడు.
2. క. వివిధసాధనుఁడు. ఖ. వివిధసాధకుఁడు.
3. క. సాధనుండు.
4. మహితవీరోద్ధాంత మానసోద్ధతుఁడు
క. మహితశూరోదాత్త మానసోజ్జ్వలుఁడు
5. క. వెడలె వీరులుతన్ను వేడ్కతోఁ గొల్వ
6. కదలిరి సంఖ్యాత గణములతోడ.
7. సూచితంబయ్యె.

నాకోపముడుపరే యనుచు దివ్యులకు
భూకాంత మొ[1]ఱవెట్టఁ బోవుచందమున
బలుధూళి[2] యాకాశభాగంబు నిండె,
విలయకాలము[3]వోలె విశ్వంబులదరె
జల[4]దరింపఁగఁ జొచ్చెసప్తపాతాళ
(ములు[5] సప్తసాగరములు సప్తగిరులు) *
సప్తాశ్వుఁడును స[6]ప్తసంయమీశ్వరులు
సప్తతాళధ్వంసి సంరంభమునకు.

—: శ్రీరాముఁడు కుశలవులఁ గాంచి
వారివృత్తాంతము నడుగుట :—

అం[7]త భూపాలకుండతివేగ నడచి
కాం[8]తారమున కేఁగి కపిరాజుతోడ
నేలకు వ్రేఁగుగా నెర[9]పినట్లున్న

1. మొఱవెట్టి.
2. క. యాకాశపదమున కెగసె. ఖ. యాకాశపథమున కెగసె.
3. క. బోలెవిశ్వంబు నిండె. ఖ. బోలెవిశ్వంబునిండి.
4. జలదరింపఁజొచ్చె సప్తలోకములు.
   క. జలధిగంపఁగఁ జొచ్చె.........తాళ.
   ఖ. జలధరింపఁగఁ జొచ్చె సప్తపాతాళ.
   * ఈ పంక్తిమాతృకలోనిదికాదు. క. ఖ. గ్రంథములలోనిది.
5. సప్తసాగరములు సప్తశైలములు.
6. క. ఖ. సప్తసంయమీగణము.
7. క. అంతభూపాలకుండాధర నడచి ఖ. అంతభూపాలకుండందఱఁ గడచి.
8. కాంతారమునకేఁగె.
9. నెరపినట్లుండె.

బా[1]లసాయకహతబహుళసైన్యములఁ
గనుఁ[2]గొంచు విస్మయాకలితాత్ముఁడగుచుఁ
జను[3]దెంచు శ్రీరామజననాథుఁడెదుర
ధ[4]నురాదిదివ్యసాధనములతోడఁ
(దనసరియైనట్టి తనువులతోడఁ)*
గాకపక్షముల వల్కలములతోడఁ
జే[5]కొని యనురక్తిసిక్తాంగులగుచుఁ
గడునొప్పు బాలురఁ గని కృపారసము
క[6]డలొత్తఁగా నయకలితుఁడై పలికె.
"ఇట్టి మీరిద్దఱు నెవ్వరివారు ?
నెట్టన విలువిద్య నేర్పిరెవ్వారు ?
కదనచాతురి యెట్లు గలిగె ? వేదములఁ
జదివించిరెవ్వరు ? సముచితాంగముల
జననియెవ్వతె మీకు ? జన[7]కుఁడెవ్వాఁడు?

---

1. క. ఖ. బాలనాయకహతబహుళసైన్యముల
2. గనుఁగొంచు విస్మయకలితాంగుఁ డగుచు.
   క. గనుఁగొని విస్మయకలితుడై యపుడు.
   ఖ. గనుఁగొని విస్మయకలితాత్ముఁ డగుచు.
3. చనుదెంచి శ్రీరామజననాథు నెదుర.
4. క. తనరారు దివ్యసాధనములతోడ.
   * ఈ పంక్తి మాతృకలోనిది కాదు. క. గ్రంథములోనిది.
5. జేకొనుయనురక్తి సిక్తాంగు లగుచు.
   క. జేకొనియనురక్తి సిక్తాంగుఁ డగుచు.
   ఖ. జేకొనిరక్త సిక్తాంగులౌ నగుచు.
6. కడలెత్తఁగా నయాకలితుఁడై పలికె.
7. ఖ. జనకుఁ డెవ్వారు.

వి[1]నుపింపుడెచ్చోట ? విహరింతు ''రనిన
నామాట విని కుశుండప్పుడారామ
భూమీశుతోడ నేర్పున మారువల్కె.
''ధరణీశ! మాకులస్థాననామములఁ
బరికించి యడుగంగఁ బ[2]నియేమి యిపుడు?
యీామెయి మాకథ లెఱుఁగంగఁ గార్య
మే[3]మి? నీకును మాకు నెయ్యారిపొందు?
మనుజేంద్ర! యిపుడు నీమాటకుత్తరముఁ
జనుఁజెప్ప నినుబోఁటి చంచలాత్మునకుఁ
(గడువేగ యుద్ధంబుఁ గా[4]వింపవేల?
తడవుసేయుట రాచధర్మమే నీకు
విడువుమీామాటలు వెయ్యేల? హయము
విడుతునే యేనిట్లు విం[5]దుమాటలకు)*
మగుడు మీా[6]యూరికే మగవాఁడవైన
నిగుడు కయ్యమునకు ని[7]ర్ణయంబిదియె"
అనిపూని ధీరత నాడువాక్యముల

---

1. వినుపించురెచ్చోటు విహరింతురనిన. క. వినుపింపుడెచ్చోట విహరింతువనిన, ఖ. వినుపింపుయెచ్చోట విహరింతువనిన.
2. క. బనియేమినీకు.
3. ఖ. మేమి మీాకును మాకు నేయూరిపొందు.
4. క. ఖ. గావింపుమేల
5. క. వెడదమాటలకు.
   * ఈ రెండు పద్యములు మాతృకలోనివికావు. క. ఖ. గ్రంథములలోనివి.
6. క. మీాపురికిని.
7. నిర్ణయంబిదియు.

విని రామచంద్రుండు వెండియు ననియె.
''శిశు[1]వులు మీతోడఁ జెనసి పోరాడఁ
గుశుఁడ! నాచిత్తంబు కొలుపదీవేళఁ
బగ చంపఁదగియుండు భ్రాతృఘాతకుఁడ
వగుదు వైనను గృప యటుసేయనీదు'
అనుమానమేల? నేనడిగిన తెఱఁగు
వినిపింపు మంతయు వి[2]వరంబుగాఁగ
ననుటయు సకలలోకానందకరము
జననాథునకు మహాసంతోషకరము
నగుమాట వలికె నయ్యవనిజాసుతుఁడు
జగతీశ! రఘురామచంద్రునితోడ
''మమ్మునట్టడవిలో మనుజేంద్ర! యన్న
దమ్ములఁ గనియె సీతామహాదేవి 980
చాలి యంతకుఁ దానె జాతకర్మములఁ
(జౌలోపనయనాది సకలకృత్యముల)*
[3]నొనరించి వాల్మీకి యుక్తమార్గమున
ఘ[4]నమైనకృప దివ్యగానంబు నేర్పి

1, శిశువత్స గాననినుఁ జెనసిపోరాడ.

2. ఖ. విశఁ బ్రేమనాకు.

* ఈ పంక్తి మాతృకలోనిదికాదు, క. ఖ. గ్రంథములలోనిది.

3. నొనరించె వాల్మీకి యుక్తమార్గమున.

4. ఘనమైన కృపదివ్య గానంబు నేర్పె,

క. ఘనకృపామతిగానఁ గావ్యంబుఁ జెప్పె.

ఖ. దినకరకులనాథ! దివ్యగానములు.

వేదంబులను ధనుర్వేదంబు సకల
వేదాంగములఁ జదివించె నవ్వాని
కరుణఁ బాపక్షయకరమును సౌఖ్య
కరమును బ[1]హులాభకరమును నైన
శ్రీరామచరితంబుఁ జె[2]ప్ప మాకెలమి
ధారుణినాయక! తత్ప్రసాదమున
లలితదృష్టియు ననాలస్యబుద్ధియునుఁ
గలిమియు స్వాస్థ్యంబుఁ గలిగె మాకిపుడు
రామచరిత్రపరాయణత్వమున
సా[3]మర్థ్యమంతయు సమకూరెఁగాన
(నిఖిలభీకరమైన నీసేనలెల్ల) *
న[4]ఖిలబాణంబుల నణఁచితిమేము
పుత్రదారాదుల బొందుననీకు
ధాత్రీశ! తలఁచినఁ దలఁపువెగ్గలము
అని కేఁగి ముందటి యర్థంబు మఱచి
వెనుకతలంతురే వీరపుంగవులు 990
జయమెది పడిన నీసైన్యంబుఁ జూచి
భయమైన వేగంబె పయనమై పొమ్ము”
అని ననప్పుడు 'సీత' యనియెడు పేరుఁ

1. ఖ. బహులాభ కరమునునైన.
2. జెప్పి మాకెలమి.
* ఈ పంక్తి మాతృకలోనిది కాదు. ఖ. గ్రంథములోనిది.
3. సామర్థ్య మంతయు సమకూర్చెఁగాన.
ఖ. సామర్థ్య మెంతయు సమకూరెఁగాన.
4. నిఖిల బాణముల నణఁచితి మేము.

దనయులచే విని ధరణీశ్వరుండు
పొరిగొన్న వగలతోఁ బొడమిన మూర్ఛ
నరదంబుపైఁ ద్రెళ్లె నవనీశ్వరుండు.
ఒకముహూర్తంబున నొయ్యనఁ దెలిసి
యొకభంగి నురుధైర్యయుక్తుఁడై విభుఁడు
భానునందనుఁ జూచి పలికె "సుగ్రీవ!
యేనరుపుత్రులో! యీకుమారకులు
అ[1]నఘ! మున్నెఱుఁగవే" యనిన సుగ్రీవుఁ
డనియె రామునితోడ హస్తముల్ మొగిచి
"వెఱవొందఁ జూచితే వీరు పురాణ
పురు[2]షవంశజులు గాఁబోలుదు రధిప!
క్షితినాథచంద్ర! నీశ్రీమూర్తి యెదురఁ
బ్రతిబింబయుగళంబుభంగి నున్నారు
కాకు[3]న్న బాలు రీకరణిఁ గయ్యమున
నీకెదురై పోర నేర్తురే వీరు"

—: నీలుఁడాదిగా నిఖిలసైనికులు మూర్ఛిల్లుట :—

అని యర్కజుఁడుఁ జెప్ప నం[4]తలో నీలుఁ
డను[5] మహావానరుం డతిసాహసమున

1. యనఘ ! మున్నెఱుఁగుదే యనిన సుగ్రీవుఁ.
2. పురుషులయశము గాబోలును యధిప.
3. ఖ. కాకున్న బాలురీకయ్యంబులోన.
4. ఖ. నాలోన నీలుఁ.
5. ఖ. డును మహానదిదాఁటి యతిసాహసమున.

నాసి[1]సువులు చూడ నశ్వంబు విడిచె,
గాసిల్లి లవుఁడన్నఁ గనుఁగొని యపుడు
“విను చలంబున సేన విడియించి వచ్చి
మనతోడి నయగారి మాటలాడుచును
వీనిచేఁ దురగంబుఁ విడువంగఁ బనిచెఁ
దానరయంగనే తగవరి విభుఁడు
దళములతోడ నీతనిఁ బడవ్రేయ
వలయులెమ్మ” ని గుణధ్వని సేసి యార్చి
పడవాలు నీలునిఁ బడవాలుతూపు
లడరించి వైరిసైన్యంబులు బెదర
నతనిరక్తంబుచే నవనిపై నీల
శతము లాతనితోడ సమరూపశౌర్య
సమసమరారంభజ[2]యమహోపాయ
సముదగ్రములు పుట్టి స[3]మరమంతయునుఁ
దమ[4]మయమైయుండఁ దనరు కోపమునఁ
దమమీఁదఁ గ[5]విసిన ధరణిజాసుతులు
వివిధబాణంబుల వృష్టిఁ గల్పించి
యవనిపైఁ బడనేసి రతిలాఘవమున.

---

1. నాశిశువులు.
2. జయసహోపాయ.
3. ఖ. సమరమెంతయున్ను.
4. ఖ. దమమయమై యుండ.
5. ఖ. గదిసిన.

నీలుర నీగతి నె[1]సమార్చి బాణ
జాలంబుఁ దక్కిన సైన్యంబుమీఁద
నిగుడించి రెంతయు నిష్ఠురభంగి.
జగతీశచంద్ర! యాసమయంబునందు
ధరణిపైఁబ[2]డి మదోద్ధతి దక్కియున్న
కరులు దావాగ్నులఁ గాలిన గిరులు
తో[3]నఁకంగఁ గలయ నెత్తురుతోడఁ బొరలు
మనుజేంద్రులింకిన మడువుల మీలు
మొత్తంబులై హారములనుండి రాలు
ముత్తియంబులు మొల్లమొగ్గలఁ దఱచు
శరపరంపరల జర్ఝరితులై బె[4]గడఁ
దరు[5]చరేంద్రులు పడి దాఁటుచందమున
వేవేగ రణభూమి విడిచి పె[6]ల్లురుకు
మా[7]వుల గము లెండమావులు గాఁగ
సమరంబు మండు వేసవియునుఁ బోలె
తెమ[8]లక మఱియు నాదృఢపరాక్రములు

---

1. నెపమార్చి.
2. ఖ. బడి యధోగతి దక్కియున్న.
3. తొనరంగవలయు నెత్తురుతోడ బొరలు.
ఖ. తనగుచుగలయ నెత్తురులలో బొరయ.
4. ఖ. బెగడు.
5. ఖ. తరుచరేంద్రులు తడదాఁకినవేళ.
6. ఖ. వెల్లురుకు.
7. ఖ. మావులు.
8. తెరలక.

యే[1]వీరు నురవడి నెన్ని బాణముల
నేవిధంబునఁ గూలు నెం[2]తయుఁ దెలియ
నా[3]వీరు నావడి నన్ని బాణముల
నా[4]విధంబునఁ గూల్చి రన్ని బాణముల
నటు[5] నీలుఁడాదిగా నఖిలసైనికులు
పటుతరాంబకములఁ బడిరి మూర్ఛిల్లి. 1020

—: శ్రీరామపరాభవము :—

అక్కజంబుగ నప్పు డారామచంద్రుఁ
డొక్కండె చిక్కె నయ్యుద్ధరంగమున
నరనాథ! నరులు వానరులును హరులు
కరులుఁ దేరులుఁ జాపకట్టుగాఁ బ[6]డినఁ
గనుఁగొని ధరమీఁద గతజీవులైన
యనుజులఁ గనుఁగొని యపుడేమి! చెప్ప
కో[7]దుకు తాఁ బెటిఁగియు ఘోరాంధకార
మడరినఁ దెలియక య[8]తులాగ్రహమునఁ

1. ఖ. యేవీరుఁడెదిరిన నన్ని బాణముల.
2. నంతయుఁదెలియ. ఖ. నదియునుఁదెలిసి.
3. ఖ. నావీరునామరి.
4. ఖ. వేవేగ నేసిరవ్వేళ సైన్యములు.
5. నటు నీలుఁడాదిగా నఖిలసైనికుల.
ఖ. అటునిటునాఁడిగా నఖిలసైన్యములు.
6. బడిరి.
7. ఖ. కోదుకుల పుట్టెటిఁగిఘోరాంధకార.
8. ఖ. యతులాగ్రమునను.

ప్రళయకాలానల[1]ప్రతిబింబ మగుచు
వెలుఁగు వాలమ్ములు వెల్లిఁ బైఁబఱపె,
లక్షించి యాకుశలవులు కోపమున
నక్షతాస్త్రము లేసి యాసాయకములఁ
గడిఁది వైరుల జయకాంక్షలతోడఁ
బొడిఁజేసి యార్చిరప్పుడు మిన్నువగుల
జగములు వడఁక నచ్చలమున మఱియుఁ
దెగువ రాఘవుఁడేయు దివ్యబాణములఁ
బ్రతిదివ్యసాయకప్రకరంబు లేసి
యతివేగమునఁ ద్రుంచి రాకుమారకులు
యారణం బఖిలలోకానేకచిత్ర
కారణంబయ్యె నాకాలంబునందు.
అలసి రాఘవుఁడప్పు డాకుమారకుల
బలమునుఁ దనబాహుబలమునుఁ జూడ
సరియైన నీక్షించి సంగ్రామ ముడిగి
యరుదఁది యేయక యట్లూరకుండె.
అప్పుడు కుశలవు లమ్ములవానఁ
గప్పి రావిభు[2]మీఁదఁ గరలాఘవమున
నావాఁడియమ్ముల నలసి యారామ
భూవరుండొఱిగె నప్పుడు తేరిమీఁద.

1. ఖ. ప్రతిమంబులగుచు.
2. ఖ. రఘువీరు.

—: కుశలవులు శ్రీరామచంద్రాదుల భూషణాదులనుఁ గైకొని హనుమజ్జాంబవంతులఁ దోడ్కొని యాశ్రమభూమికింజని సీతకుఁ దమజయమునుఁ దెల్పుట :—

ఒఱిగిన నప్పు డాయుర్వీశుచంద
మొఱఁగి వారుగ వచ్చిరిద్దఱు సుతులు
ధరణీశు నరదంబుఁ ద[1]నయున్నకిచ్చి
పఱఁగిన బాల్యచా[2]పలమున లవుఁడు
"మాతల్లిఁ దొలఁగించి మఖముఁ గావింప
నీతియే రఘునాథ! నీకేల? దీక్ష"
వలదని మా[3]న్పిన వడువున రత్న
లలితకాంచనకుండలములఁ గై[4]కొనియు
మకుటహారాంగదమణినూపురాది
సకలభూషణములఁ జతురుఁడై కొనియె,
పడియున్న శత్రుఘ్నభరతలక్ష్మణుల
తొడవులఁ దక్కిన దొరలసొమ్ములను
ధనురాది సకలసాధనములఁ దిగిచి
కొనివచ్చి వేర్వేఱఁ గుశునకుఁ జూపి
యనిలోన వికృతాంగులై పడియున్న
హనుమంతు ఋక్షేశు నటఁజూపి వీరి
వాలాయమునఁ గొ[5]నివచ్చెదఁ బర్ణ

1. ఖ. దనయున్నకిచ్చి.
2. చాపమున లవుండు. ఖ. చాపమున నావుండు.
3. ఖ. మాన్చిన.
4. గైకొనియె.
5. గొంచువచ్చెదఁ బర్ణ.

శాల[1]కు నుభయపార్శ్వంబులయందు
నిద్దఱిఁ గట్టిన నెపుడు జానకికిఁ
బ్రో[2]ద్ధపుత్త్రుర నవ్వుఁ బుట్టించి వీరు
హేమవర్ణంబైన యితని తేరిక్కి
భూ[3]మిజాతనయ! యిప్పుడు మృతులైన
యధికులఁ గపికులేంద్రాదుల వీర
నిధులఁ జూచెద నేను నీయాజ్ఞ సేసి"
అని యన్నతో లవుండాడువాక్యముల
విని భీతులై ఋక్షవిభుఁడు వాయుజుఁడుఁ
బడి[4]యుండి కపటంబు బలుమూర్ఛఁ దాల్చి
మిడుకఁ గాలును జేయి మెదలింప వెఱచి
యచ్చెరువుగఁ గన్ను[5]లట మూసి యూర్పు
లుచ్చక బీరంబు వోవంగఁ బెట్టి
శవములసంగడిఁ జచ్చినయట్లు
నవనిపైఁ బడియుండి యాతండు తమ్ముఁ
జూ[6]చినఁ జూడరు చూడకయున్న
జూచి యీగతి వెఱచుచు నుండిరంత,
మంతనంబున హనుమంతుండు జాంబ

1. శాలల నుభయపార్శ్వంబులయందు.
2. ఖ. బ్రోద్దుపుత్త్రుర.
3. ఖ. భూమిజతనయు లప్పుడు మృతంబైన.
4. ఖ. బడియుండ్రి.
5. ఖ. గన్నులవిమూసి.
6. చూచినఁ జూడ్కులు జూడకయున్న.

వంతుతో ననియె నావరవీరుఁ జూపి
"పడుచులచే రామభద్రాదు లిట్లు
బడినచందముఁ గంటె[1] భల్లూకనాథ!
నిను నేమి సేయునో! నిర్దయబుద్ధి
నను నెంతఁ బఱచునో ! నరనాథసూనుఁ
డేమిసేయఁగవచ్చు నీలవుచేత
నేమివచ్చిన వచ్చెనిది దైవకృతము
జానకిముందఱఁ జావు దానైనఁ
గానిమ్ము బ్రదుకైనఁ గానిమ్ము లెస్స"
అని పల్కుచుండంగ నప్పుడాలవుఁడు
జననాథచంద్ర! లక్ష్మణురథంబెక్కి
చనుదెంచి కాంచనశైలనీలాద్రు
ల[2]న నొప్పఁ బడియున్న యావీరవరుల
నడరు వేడుక నెత్తి యరదంబుమీఁద
ని[3]డుకొని రణరంగ మీక్షింపఁ దొ[4]డఁగె,
కొఱప్రాణములతోడఁ గూలియునోడుఁ
గఱచు క్రోతులఁ జూచి కదిసి నవ్వుచును 1060
దనుజులనెత్తురుఁ ద్రావి చిత్తమునఁ
దని[5]వొంది త్రేన్చు భూతములఁ జూచుచునుఁ

1. ఖ. గంటి.
2. ఖ. లననేలఁ బడియున్న.
3. ఖ. నిడికొని.
4. ఖ. దొణఁగె.
5. దనివొంటి.

గపటమూర్ఛితులైన కపులు భీతిల్ల
గుపితుఁడై కోదండగుణము మీటుచును
దను మెచ్చి భేతాళతతులు కీర్తింప
వినుచు నద్భుతములు వెండియు నగుచుఁ
గొండలచందానఁ గూలిన కరటి
తుండంబులును ఘ[1]నతురగఖండములు
వీరాంగకంబున విటతాటమైన
తేరులు తునకలై తెగిన కైదువులు
న[2]నుపమంబగు తనయరదంబు వలప
ననువు గాకుండిన నల్లన న[3]గుచు
వెల్లియై పా[4]తెడి వీరరక్తంబు
నెల్లభూతంబులు నిండఁ ద్రోలుచును
గనలి యాబ్రహ్మాండగముల నుగ్గాడి
తనివొంది తిరుగు యంతకునిచందమున
సరిలేని నిజభుజశౌర్యవిస్ఫురణఁ
దిరిగి యారణమెల్లఁ దే[5]లంగఁ జూచి
వచ్చి యగ్రజుపాదవనరుహంబులకు
ని[6]చ్చలోఁ జొక్కుచు నెఱిఁగి యిట్లనియె. 1070
“నీచేతఁ జచ్చిన నిఖిలసైన్యములఁ

1. ఖ, ధర.
2. ఖ. ననుపమంబై తన యరదంబుఁ బఱప.
3. ఖ. చనుచు,
4. ఖ. పారెడు.
5. తెలఁగెల్లఁ జూచి.
6. ఖ. నిచ్చలో ల్రొక్కుచు నిట్లనిపలికె.

జూచి వచ్చితిఁ జెప్పి చూప నచ్చెరువు
యెడపక వచ్చు వాహినులు వాహినులు
క[1]డలేని కరటిభంగములు భంగములు
ఘ[2]నరథతురగచక్రములు చక్రములు
వనచరావళు లుగ్రవనచరావళులు
క్రాలు క[3]పాలశంఖములు శంఖములు
కీలాలములు గ్రమ్ముకీలాలములునుఁ
బరపైన రాఘవబలసముద్రమునఁ
దిరుగుడు పడక యీఁదితివి చేయీఁతఁ
బ్రతివీరవరులఁ జంపఁగ నీవె కాని
యితరవీరులకెల్ల నేభంగి దొరకుఁ
గావున సకలలోకంబులం దెల్ల
నీవె శూరుఁడ వన్న! నేనెంత వాఁడ"
ననవుండు కుశుఁడప్పుడనియె "నీయట్టి
యనుజుఁడుఁ గలుగంగ నదియెంత నాకు
నీజాంబవంతుని నీవాయుసుతుని
వాజిని భూషణావళులునుఁ గొంచు
న[4]క్కడ మనచంద మరయంగ లేక
పోక్క జానకిఁ జూడఁ బో[5]దమీక్షణమె"

1. కడలేని కరములు గములు భంగములు.
2. ఖ. ఘనరథముక్తచక్రములు చక్రములు.
3. ఖ. కపోల.
4. ఖ. నక్కటా.
5. బోదమీక్షణము.

అనుచు నిద్దఱుఁ దమయరదంబు లెక్కి
హ[1]నుమంతు బలవంతు నాజాంబవంతు
నాభరణాదులు సర్వంబుఁ దెచ్చి
యాభూమిజకు మ్రొక్కి యఖిలంబుఁ జె[2]ప్పి
"యా[3]రామచంద్రుని నవలీల గెలిచి
వారక భరతుని వసుధపైఁగూల్చి
సౌమిత్రిఁ బడనేసి శత్రుఘ్ను నొంచి
యానుహోశూరుల యాభరణముల
నిమ్ములఁ దెచ్చితి మీక్షింపు మి[4]ప్పు
డమ్మ! నీకిదె వినోదార్థంబు గాఁగ
ము[5]దసలి యెలుఁగును మొఱుఁగు మర్కటము
నిదె కొనివచ్చితి మెలమిమైఁ జూడు."

—: జానకి కుశలవుల మాటలను విని మిగులఁ గుందుట;
జాంబవద్ధనుమంతుల వదలఁజేయుట :—

అని యిద్దఱునుఁ జెప్ప నామాటలెల్ల
విని మహీనందన విస్మయంబంది
గాలిచేఁ గంపించు కదళికాతరువు
పోలిక వడఁకుచుఁ బుత్రులకనియె.

---

1. ఖ. హనుమంతు బలవంతుఁడగు జాంబవంతు.
2. ఖ. జెప్ప.
3. యారామచంద్రుల.
4. మిపుడు.
5. ముసలి యెలుంగును మొరగు మర్కటము.

"మీసాహసంబున మీర[1]కార్యంబు
నేసి[2]తి రిటమీఁదఁ జెప్పెడిదేమి?
వెలసిన యారామవిభుని మీరిపుడు
గెలిచితి మనుట మిక్కిలి యసంగతము 1090
యారామునకు మీకు నంతరాంతరము
నేరూపమున నది యెన్నిచూచినను
మృగకులాధిపునకు మృ[3]గశాబమునకు
నగునట్లు గాని సామ్యంబనరాదు,
ఆమహారాజు రామావనీశ్వరుఁడు
భీమసంగరకళాభీషణమూర్తి
నని మీరు గెలిచితిమను వింతవార్త
వినఁగూడ దింక నేవిధమకొ! కాని
మెలఁకువ సుతులార! మీరును [4]నేనుఁ
దెలియకుండఁగ నిన్నిదివసంబు లుంటి
మ[5]కట! నాయజ్ఞాతమైన వర్తనము
ప్రకటమై యారడిపడియె మీచేత,
వెడలంగ నడచిన విభునిఁ జం[6]పించెఁ
గొడుకులచేఁ గడుఁ గ్రూరత న[7]నుచు

---

1. మీరగార్యంబు.
2. ఖ. చేసితిరిటమీఁదఁ జెప్పెటిదేమి.
3. మృగశాబకునకు. ఖ. మృగశాబకముల.
4. నన్ను.
5. యకట.
6. జంపించి.
7. మెఱసి.

నను బ్రువ్వఁ దిట్టరె న[1]రులెల్ల నాఁడుఁ
జనునె యీచేటును సడియునుఁ గంటి
నీకలహమును మున్నేమాత్రమైన
నా కెఱింగింపక నావిభుఁ జంపి
వెఱవక కడపట వినుపించు టెల్ల
నుఱుమని పిడుగయ్యె నోపుత్రులార!
పుత్రులే నాకడుపునఁ బుట్టినట్టి
శత్రులుగాక యీ సమయంబునందుఁ
గట్టిఁడిసుతులార! కడుపున మీరు
పుట్టితి రేకీడుఁ బుట్టించుకొఱకు
నెక్కడఁజొత్తు మిమ్మేన నేర్తు
నిక్కడ నాభాగ్య మిట్లుండె" ననుచుఁ
జింతించి లవుఁ జూచి సీతయిట్లనియె
నంతరంగంబున నడరిన కరుణ.
"అన్న! వాల్మీకి దానరుదేకమున్నె
యెన్నఁ గీర్తికి నెక్కునితని సీతనిని
నత్యంతమాన్యుల నభిమానధనుల
నిత్యసత్యుల గుణాన్వితుల నుత్తములఁ
గడలేని కృపతోడఁ గయ్యంబులోన
విడువవే" యనవుండు వెస మ్రొక్కి లవుఁడు
బలవంతులగు కపిభల్లూకపతులఁ
గలనులోనన డించి క్రమ్మర వచ్చె.

1. నరులెల్లనాడ.

—: నారదునివలన దాశరథులపరాభవము నెఱింగిన వాల్మీకి తన
యాశ్రమముఁ జేరి కుశునివలన సర్వము నెఱింగి
దాశరథుల మూర్ఛఁ బోఁగొట్టుట :—

అనురక్తి నారదుండాకార్య మెల్లఁ
ద[1]నదుచిత్తంబునుఁ దనియంగఁ జూచి
పనివడి రయమునఁ బాతాళలోక
మున కేఁగి వాల్మీకిమునివరుఁ గాంచి 1110
కు[2]శలవు లలుకమై ఘోరాజిలోన
దశరథసుతుల నందఱ గెల్చినట్టి
తెఱఁగెంతయునుఁ దేటతెల్లంబుగాఁగ
నెఱిఁగింప వరుణున కెంతయుఁ[3] జెప్పి
గొనకొని మునులతోఁ గూడ[4] నేతెంచెఁ
దనవనంబునకుఁ బాతాళంబు వి[5]డిచి
జననాథ! ముని యిట్లు జనుదెంచి మహిమఁ
దనరు నిజాశ్రమద్వారంబునందు
నాదిత్యతేజుల నధికుల న[6]స్త్ర
వేదమూర్తులబోలె వెలయు బాలకుల

---

1. దనకుఁ జిత్తంబు దనియంగఁ జూచి.
2. ఖ. కుశలవు లలవులై ఘోరాహవమున.
3. జెప్ప.
4. గూడ నేతెంచి.
5. వెడలి.
6. ఖ. శస్త్ర.

నడరి లోకమునెల్ల న[1]డఁగింపఁ గోరి
పొడమిరో ! యననొప్పు భూ[2]రివిక్రముల
నిశితాస్త్రచాపతూణీరభీకరులఁ
గుశలవాఖ్యులఁ గనుఁగొనియె నా[3]లోన
నె[4]దురుగాఁ జని వారలిద్దఱు మౌని
పదములకెఱఁగినఁ బలికె నాఘనుఁడు.
"జననాథు సేనతో సంగరంబయ్యె
నని శ్రుతాశ్రుతముగా నచ్చోట వింటి
నావార్త నిక్కమా ? యఖిలంబు నాకు
నీవెఱింగింపుమా నిఖిలైకవీర ! 1120
మిమ్ము నాటవుగదా ! మిగుల బాణములు
సమ్మదంబేకదా జానకీపుత్ర !"
అనవుండు కుశుఁడప్పు డామునీశ్వరునిఁ
గనుఁగొని నిజహస్తకమలముల్ మొగిచి
"ఓతండ్రి ! నీకృప నొండేల పుట్టు
నేతెఱంగున మాకు నెలమియే కాక
కరుణాత్మ ! వెడవెడ కయ్యంబు పుట్టె

---

1. నడపంగఁగోరి. ఖ. నణఁగింపఁగోరి.
2. భూరివిక్రమున.
3. ఖ. నావేళ.
4. నెదురుగాఁ జనువార లిద్దఱుమౌని.

న[1]రులతోడనెకూడ నదిశాంతమయ్యె,
భావింపఁగా నిత్యపావనంబైన
యీవనంబున జీవహింస వా[2]టిల్లె
న[3]ను వెఱపున్నది యంతియెకాని
మ[4]నసులోపల భీతి మఱియుండులేదు,
కార్ముకకౌక్షేయకరవాలపరిఘ
చర్మపాణులు రాజశతములు బలయు
నాటోపవారణస్యందనసుభట
ఘో[5]టకనికరసంకులమైన బలము
తనవెంట నడువ నుత్తమహయంబొకటి
చ[6]నుదెంచి తాపసాశ్రమభూమిఁ దిరుగఁ
గనుఁ[7]గొని యాతురంగములలాటమునఁ
గనకపత్రిక లీలఁ గనుఁగొని లవుఁడు
యిదె[8] వీరుఁడగు రాఘవేంద్రుని హయము
కది[9]సి శౌర్యంబునఁ గని పట్టనొప్పు

---

1. ఖ. నరులతోడనుఁ గూడు.
2. ఖ. పాటిల్లె.
3. ఖ. ననివెరవున్నది.
4. ఖ. మనములోపల భీతి మఱియుండులేక.
5. ఖ. ఘోటకరథికసంకులమైన బలము.
6. ఖ. చనుదెంచి యావనాశ్రమభూమిఁ దిరుగ.
7. గనుఁగొన.
8. ఖ. యిది.
9. కదిసి శౌర్యంబునఁ గనిపట్టుటొప్పు.

నని యందు వ్రాసిన యక్షరపంక్తిఁ
గని "యేను వీరుండఁ గానకో!" యనుచుఁ
దడయక తురగంబుఁ దరువుతోఁ గట్టి
కడలేనిసేనలఁ గడతేర్చి పుచ్చి
తురగరక్షకుని శత్రుఘ్నునిఁ గూ[1]ల్చి
శరపరంపరల ల[2]క్ష్మణుశక్తి నణఁచి
భరతుని రామభూపాలశేఖరుని
వ[3]రబలంబులతోడ వసుధపై గూల్చె"
న[4]నిన హాహారవంబడరించి మాని
జననాథ! మునులతోఁ జనుదెంచి యెదుర
సముచితానుష్ఠానసమయంబెపోలె
స[5]ముద్రగకుశలవక్షతకాండ మగుచు
నరు[6]దారఁ జొరరాని యడవియుబోలె
శర[7]భకేసరిగజసమవేత మగుచుఁ
గా[8]రుమించులతోటి గగనంబెపోలె
యారక్తధారాధరాకీర్ణ మగుచు

1. ఖ. గెలిచి.
2. లక్ష్మణువిదళించి.
3. ఖ. నరిబలంబులతోడ నవనిపైఁ గూల్చి.
4. నని మహాహావరవంబడరించి మాని.
   ఖ. ననిన హాహారవంబడరించె మాని.
5. సముద్రగకుశలవాక్షతకాండమగుచు.
6. ఖ. నరుదేర.
7. ఖ. శరభకేతన.
8. కారుమించులనాటి గగనంబెపోలె.

నరనాథుఁ బా[1]లించు నగరంబె పోలె
శరపరిఘోద్యానసంకీర్ణ మగుచు
ధృతరాష్ట్రనందను తేజంబె పోలె
హతధర్మగుణవిజయాదిత్యఁ మగుచుఁ
బొ[2]లుపొందఁ ఢాకినీభూతభేతాళ
కలకలధ్వనికల కలని కేతెంచి
యనుజులతోఁ గూడ నవ[3]శుఁడై యున్న
జననాథుపై మంత్రసా[4]మర్థ్య మమరఁ
దలకొన్న భక్తితోఁ దనకమండలము
జలముల మంత్రించి చల్లెఁ; జల్లుటయుఁ
ద[5]మ్ములతోఁ గూడఁ దనమూర్ఛఁ దెలిసెఁ
గ్రమ్మర నిదుర[6]మేల్కానినట్లు విభుఁడు.
ఇంద్రాదిసురసంఘ మెలమితో రామ
చంద్రుపై సురపుష్పజాలవర్షముల
నరుదారఁ గురియించి రమృతంబుసోన
బెరయించి మొరయించి పృథులదుందుభులు,
కామధేనువు మింటఁ గదిసి యారామ
భూమీశుపై దుగ్ధములు నిండఁ బిదికె

1. పాటించు.
2. పొలుపొందదానికి భూతభేతాళ.
3. ఖ. నవనిపైనున్న.
4. ఖ. సామర్థ్యముగను.
5. దమ్ములతోఁ గూడఁ దనమూర్ఛఁ దెలిసి.
6. మేల్కానినట్లు.

నప్పు[1]డు జీవితులై రాజసుతులు
తెప్పి[2]ఱిరఁగ చరుల్ తేఱిరి చరులు
బ్రదికె నశ్వములు స[3]ప్రాణించెఁ గరులు
ముదమందె భల్లూకములు మూ[4]ర్ఛఁదెలిసి
యమృతసిక్తాంగులై యందఱుఁ గనక
విమ[5]లవర్ణంబుల విలసిల్లిరంత.

—: శ్రీరాముఁడు వాల్మీకివాక్యములచే శాంతిఁబొంది కుశలవులఁ గని సంతసిల్లుట :—

ఆ[6]సమయంబున ననుజులతోడ
నాసీనుఁడైన సీతాధిపుతోడ
వాల్మీకి నిర్మలవాక్యుఁడై పలికె.
"తాల్మిఁ గైకొను రామ! ధరణీశచంద్ర!
గాసిల్లి యిపుడు నీఘనకుమారకులు
చేసిన నేరమిఁ జిత్తంబులోనఁ
ద[7]లఁపక నీదైన దయఁజూడు మింక
నల[8]ఘు తేజోధామ! అభిరామ! రామ!

---

1. ఖ. అప్పుడు జీవితులై రాదినురులు.
2. దెప్పిరిగరచరుల్ దేరిరిచరులు.
3. ఖ. సత్రాణించెఁ గరులు.
4. ఖ. మూర్ఛఁదేరి.
5. ఖ. విమలవర్ణంబులై వెలసిల్లిరంత.
6. ఖ. నాసమయంబున ననుజులుఁదాను.
7. ఖ. దలఁపక కృపఁజూడ తగఁ గృపానాథ!
8. ఖ. అలఘుశౌర్యోద్ధామ! అభిరామ! రామ!

అపరాధిఁ గని సేయు నాశాంతికంటెఁ
దపమేది? రఘునాథ! త్రైలోక్యనాథ!
అటమీఁద నీసుతు లత్యంతబాలు
రి[1]టగ్రింద మీచంద మెఱుఁగ రేమియును
ననఘాత్మ! గుణియైన నవగుణియైనఁ
దన[2]యుల కలుగునే తండ్రి యెచ్చోటఁ
దన[3]యుల తేజంబు తత్పరాక్రమము
జనకుని కరయంగ సంతోషకరము
ధరణీశ! తాటకదర్పంబు మా[4]న్చి
పరశురాముని బాహుబలము వారించి 1160
ఖరుఁ ద్రుంచి దూషణు ఖండించి మూఁడు
శిరములవాని నిర్జించి మారీచు
మడియించి యావాలి మర్దించి జలధిఁ
గడుఁ గట్టి యాకుంభకర్ణు భంజించి
దశకంఠు విదళించి తనరు నీయలుక
శి[5]శువులమీఁద రుచించునే చెపుమ
రామ! నీవాదినారాయణమూర్తి
వామహాదేవి సీతాంగన లక్ష్మి

---

1. లిటక్రింద నీచందమెఱుఁగ కేమియును
2. దనయులకలుఁగునే తండ్రియచ్చోట.
   ఖ. తనయులకలుగుఁనే తండ్రియిచ్చోట.
3. ఖ. తనయుల తేజంబు తత్ప్రకారంబు
4. ఖ. మాపి.
5. శిశువులమీఁద రుదించునే రామ!

ఘనులైన వీరు నీగర్భసంభవులు
జననాథ! నీకెట్లు సాధ్యు[1]లయ్యెదరు?
ధారుణీశ్వర! నీవు తలఁపు నామాట
నోరామ! పరమార్థ మూహించి చూడు
నీతలంపునఁ జూడు నిజముగా నోడి
నాతఁడెవ్వఁడో గెల్చినాతఁ డెవ్వండొ
యె[2]ట్లును రఘురామ! యియ్యకార్యంబు
పు[3]ట్టునె నేనున్న, భూమిజ విన్నఁ
బనివడి వరుణుండు ప్రార్థింప నతల
మునకేఁగి యజ్ఞార్థమున నుంటి నచట
నజ్ఞాత మిదినాకు" ననిన వాల్మీకి
విజ్ఞాపనస్థితి విని వివేకించి 1170
జగతీశ్వరుఁడు సంతసమ్మునఁ బులుక
లెగయ నిట్లనియె మునీంద్రునిఁ జూచి
"తన[4]ర నీమాటలు తప్పవన్నియును
మనమున నొండనుమానంబు లేదు
ఓకరుణాత్మ! నీవున్న నీభంగి
మాకు నీకలహంబు మాలోన నగునె!
రయమున శిశువుల రప్పించు చూడఁ
బ్రియము పుట్టెడు నా[5]త్మఁ బెద్దయు నేడు"

1. సాధ్యమయ్యెదరు.
2. ఖ. అట్లును రఘురామ! అయినకార్యంబు.
3. ఖ. పుట్టునే నావనభూమి నేనుండ.
4. ఖ. అనఘాత్మ! తప్పదీవాడినమాట.
5. ఖ. నాకుఁబెద్దయువేడ్క.

అ[1]నిన శిష్యులఁ బంచి యారామచంద్రు
తనయుల [2]రప్పించెఁ దాపసోత్తముఁడు
నరనాథ! తుంబురునారదులనఁగఁ
గరముల వీణెలఁ గ[3]రమొప్పఁ బట్టి
మది వికసింప రామాయణం బెలమిఁ
జ[4]దువుచుఁ గోమలస్వరములు మెఱయఁ
దనుఁబోలు నిత్యసౌందర్యంబుతోడఁ
దనువులు ధరియించి తనమ్రోల నున్న
యావీరముఖ్యులు యాత్మజులగుట
భా[5]వించి యారామభద్రుండు తెలిసి
సన్నపు నగ వాస్యచం[6]ద్రబింబమున
వెన్నలగతిమీర వేట్క నందనులఁ
గరమొప్పఁ బలుమాఱుఁ గౌఁగిటఁ జేర్చి
ప[7]రమానురక్తుఁడై పలికెఁ దమ్మునికి
జానకీవదనలక్షణము లీఘనుల
యా[8]ననంబుల నందమయ్యె సౌమిత్రి!
దే[9]హంబు లరయ విదేహతనూజ

1. యతని శిష్యులఁబంచి యారామచంద్రు
2. రప్పించి.
3. ఖ. గరమొప్పఁబూని.
4. ఖ. జదువుచుఁ గోయిలస్వరములు మెఱయ.
5. ఖ. భావింప.
6. ఖ. చంద్రబింబంబు.
7. ఖ. పరమానురక్తిమై పలికె దమ్ములకు
8. ఖ. యాననంబునఁ గానరయ్యె సౌమిత్రి!
9. ఖ. వైదేహితనూజ.

దేహంబునట్లు సందేహంబు లేదు,
కోమలస్వరము లాకో[1]మలియట్ల
నీమహాత్మ్యలఁ జూచి మో[2]సఁగెడిఁ బ్రియము,
తడయక మండు సీతావియోగాగ్ని
నడఁగించె వీరలయా[3]లింగనంబు,
వి[4]డువని వగలతో వెచ్చిన హృదయ
ముడుకారి సం[5]తోష మొందె నాకిపుడు,
అఖిలనిర్జరులును న[6]ఖిలవానరులు
నఖిలదానవులును నఖిలమానవులు
నఖిలలోకులుఁ జూడ ననుపమామోఘ
నిఖి[7]లాస్త్రవైచిత్రి నెఱవేది ఘనులు
హరిహరబ్రహ్మశక్రాదులకైనఁ
బరికింపరాని మద్బాణజాలములఁ
దొలఁగక నాతోడఁ దొ[8]డరి నన్నిట్లు
గె[9]లిచిరి వీరొక్కక్రీడయొపోలె 1190
కావున వీరు నాకాంచిన తనయు

1. ఖ. కోమలిరీతి.
2. మోసఁగినప్రియము. ఖ. మోసఁగెటిప్రియము.
3. యాలింగనముల.
4. విడువనివగలు గావించిన హృదయ
5. ఖ. సంతోషమొందవె నాకిపుడు.
6. ఖ. నఖిలమానులును.
7. నిఖిలాస్త్రవైచిత్ర నెఱవేని ఘనులు.
   ఖ. నిఖిలాస్త్రవైచిత్రి నెఱపిన ఘనులు
8. ఖ. దొడరినయట్లు.
9. ఖ. గెలిచిరి వెనొక క్రీడయుబోలె.

లే[1]విధంబున నిజంబెసఁగె సత్కులము ?
అ[2]రసి నీవెఱుఁగుదే యవనిజసుతుల
చరితంబు వినుపింపు సకలంబు నాకు”
అని[3] రాఘవుఁడు వల్క నపుడు సౌమిత్రి
యనియెఁ జేతులు మో[4]డ్చి యందఱు వినఁగ
“ నసఘ! ప్రసూతికి నాసన్నమైన
జనకజ నేఁదెచ్చి జాహ్నవిపొంత
నడవిలో విడిచితి నపుడు మూర్ఛిల్లి
పడియె నంతటిలోనఁ బనివింటి మగుడ
నవనిజవృత్తాంత మటమీఁద నెఱుఁగ
నవనీశ ! మీయాజ్ఞ యట్టిదె కాదె.”

—: వాల్మీకి శ్రీరామునకుఁ గుశలవుల జన్మప్రకారముఁ దెలియఁజెప్పుట :—

అనవుండు వాల్మీకి యనియె నా[5]క్షణము
“జన[6]వర! నేమును సకలశిష్యులునుఁ
బరికించి య[7]జ్ఞయూపమునకుఁ దగిన
తరువులనఱుక నంతనఁ బోవుచుండి
యనుపమంబగు నొక్కయార్తనాదంబు

1. ఖ. నేవిధంబున నిజంబెసఁగెఁ దత్కులము.
2. అరసినీ వెఱుఁగదే. ఖ. అరసినీవెఱుఁగవే
3. ఖ. ననియెరాఘవునకు ననియెసౌమిత్రి
4. మొగిచి.
5. ఖ. నాక్షణమె.
6. ఖ. జననాథ! యేమును
7. ఖ. యజ్ఞయూపములకుఁదగిన.

వి[1]ని యచ్చటికిఁ బోయి వేదన నొంది
తలవీడ నేడ్చుచుఁ దల[2]రి దైవంబు
సొలయుచు దెసలెల్లఁ జూచుచు నచటఁ
గందిన కదళికాకాండంబులీలఁ
బెంధూళి పైఁగప్పి పృథివిపై నున్న
యవ[3]నిజఁ బొడఁగాంచి యార్ద్రవాక్యముల
ధవళాక్షి! యెవ్వరిదాన? వీవనిన
ననుకంప జనియింప నార్తి రెట్టింప
జనకజ వ[4]లికె నాసమయంబునందు.
"జనకుఁగూఁతుర రామజనలోకవిభుని
వనితను దశరథేశ్వరుని కోడలను
నా[5]పేరు జానకి ననువారిఁ బాపి
పా[6]పపుదైవంబు పంపెఁ గానలకు
న[7]పవాదభీతుఁడై యధిపతి నన్ను
నెపములేకయుఁ గడు నిర్దయబుద్ధిఁ
దనతమ్ముఁడగు సుమిత్రాతనూభవునిఁ
బనుప నాతఁడు నన్ను వ[8]నివడి తెచ్చి

---

1. ఖ. వినియచ్చటికి నేఁగి వెరవుననొంది
2. ఖ. దలఁకి.
3. యవనిజఁ బొడఁగాంచి యార్త్తవాక్యముల.
4. ఖ. పలికె.
5. నాపేరు జానకినని వారిబాపి. ఖ. నాపేరుజానకిననువారు నెల్ల.
6. పాపిదైవంబు పాల్పుకానలకు. ఖ. బాపెఁపాపపువిధి పరఁగంగనన్ను.
7. నపరాధభీతుఁడై యధిపతినన్ను.
8. ఖ. వనిబడఁ తెచ్చి.

యడవులఁ ద్రోచి నేఁడరిగె నో తండ్రి!
కడు దిక్కుమాలితిఁ గావవే" యనుచు
వివరింప నామాట వినియనే కాదు
రవికులాధీశ్వర! రాయైనఁ గరఁగు
నడ[1]లును వారించి యాలోకమాతఁ
దోడుకొనిపోయి యిం[2]తుల కొప్పగింప
నొ[3]కపర్ణశాలలో నుండె మాయాజ్ఞ
నొకదినం బెండుగా నుడుగనివగల
నతినిష్టఁ గందమూలాహారనియతిఁ
గతిపయదినములఁ గ[4]డప నంతటను
సుముహూర్తమున రాత్రి సుదతి భాగ్యమున
నమడలఁ గాంచె రామావనీనాథ!
ఒ[5]గి జాతకర్మంబు లొనరఁ జేయించి
ని[6]గమోక్తవిధి నుపనీతులఁ జేసి
వేద[7]పారంగుల వివిధశస్త్రాస్త్ర
వేదు[8]లఁ గావించి వీరికే నడిద

---

1. యడలువారించి యాయాలోకమాత
ఖ. నడలువారించిన నాలోకమాత
2. యింతుల కొప్పగించి. ఖ. యింతుల కప్పగించి.
3. యొకపర్ణశాలలోనుండి మాయాజ్ఞ. ఖ. యొకపర్ణశాలలోనుండు మాయాజ్ఞ.
4. గడపునంతటను.
5. యొగిజాతకర్మంబు లొనరింపజప్ప
6. నిగమోక్తవిధి నుపనీతులఁ జేయు.
7. ఖ. వేదపారఁగులఁ గావించి మహాస్త్ర
8. వేదలఁగావింప వీరికేనడ్త.
ఖ. వేదుల.........వీరికెల్లడల.

జాలంబు లిచ్చితి జననాథ! నేను
చాలశౌర్యముల విస్తారులై రంత,
జన[1]నాథ ! నీవు నీజనకుండు నేను
జన[2]కాధిపుఁడు నొక్కచందంబె కాన
వినుము నాచేత నీవిహితకృ[3]త్యంబు
లొనరింపఁబడియె రామోర్వీశ!" యనియె.
అ[4]నిన దయాబుద్ధి నంగీకరించి
"మని[5]చితి శిశువుల మము విచారించి
ధాత్రి[6]లో నీప్రసాదమున కెవ్వారు
పాత్రు[7]లౌదురో వారు పరమపావనులు" 1220
అని మునిఁ గొనియాడి యాదశరథుని
తనయుఁ డప్పుడు నిజతనయులఁ జూచి
"మీ[8]రెవ్వరెచ్చోట? మెలఁగుదు రిపుడు
యేరాజనందను? లేమి నామములు?
వినయలక్షణగుణాన్వితుల[9]నాహితుల
వినుపింపవలయు మీవృత్తాంత" మనిన

1. జననాథ! నీవును జనకుండు నేను.
2. ఖ. జనకాధిపుండొక్క చందంబె కాన
3. ఖ. కృత్యములు.
4. ఖ. అనినదయాంబుధి యంగీకరించి
5. ఖ. మనిచితి శిష్యుల మనివిచారించి.
6. ధాత్రిలో నీప్రసాదమున కింపారు.
7. పాత్రులౌదురువారు పరమపావనులు
8. మీరెవ్వరిచ్చోట మెలఁగుదురిపుడు.
ఖ. మీరెవ్వరెచ్చట మెలఁగునురిపుడు.
9. నాహితుల.

నాదయానిధితోడ నారాముతోడ
నాదిత్యకులుతోడ ననిరి నందనులు
"వాల్మీకిసంయమీశ్వరుని శిష్యులము
క[1]ల్మషరహిత నీకామిని యగుచుఁ
ద[2]గు భూమితనయనందనుల మిద్దఱము
జ[3]గతి నారూఢిఁ గుశలవులు మేము
నీకు ద్రోహుల మవనీతచిత్తులము
కాకుత్స్థ! మాతప్పుఁ గావవే తండ్రి!"
అని యిద్దఱునుఁ దనయడుగులఁ బడినఁ
గనుఁగొని యందంద కౌఁగిటఁ జేర్చి
బాలురవదనచుంబనముఁ గావించి
యాలోకనప్రీతి నభయంబు లిచ్చి
"అనిశంబు మా[4]చిత్త మలరించి మీరు
ననఘులాయుష్మంతులై యుండుఁ" డనియె. 1230
అనినను వాల్మీకి యారామచంద్రుఁ
గనుఁగొని పలికెను ఘనదయమీరఁ
"గడుఁదప్పు సేసిన కష్టులుగాన
విడువక రక్షించు వీరి నీవింక
లా[5]లింపుఁడిట్లు బాలకుల నింతటికి

---

1. ఖ. కల్మషరహిత నీకామినియైన
2. ఖ. ధారుణితనయనందనుల మీజగతి.
3. ఖ. నారూఢిఁ గుశలవులను వారుమేము.
4. ఖ. మాచిత్త మలరించుమీరు.
5. ఖ. పాలింపుమిప్పుడా బాలురన్నిటికి

మూ[1]లంబు నీవన మోఘంబుగాఁగ
న[2]రయంగఁ గర్తవ్య మవనిని మొదలఁ
బరికించినాఁడ వీబాలుర ననఘ!''
అ[3]ని ''లక్ష్మణు భరతుకందంద మ్రొక్కు''
డని[4] శిష్యులనుఁ బల్కె నామహాముని,
క్రమమున వారు వారల[5]కెల్ల వంద
నములాచరింప నానాప్రకారములఁ
గన్నపుత్రులకంటెఁ గరుణతో వారు
నన్నపుత్రులఁ దే[6]ల్చి రానందజలధి.
అనురక్తి సుతులతో నశ్వంబుతోడ
ననుజులతోడ సైన్యావళితోడఁ
గదలి వాల్మీకితో ఘ[7]నతతోఁగూడ
సదయాత్ముఁడై యజ్ఞశాలకు వ[8]చ్చి
బలసి రాజులుఁ గ[9]పిబలము దానవులుఁ
గొలువంగఁ గొలువుండి కువలయేశ్వరుఁడు 1240
పరమనిశ్చయబుద్ధిఁ బలికెఁ గేల్మోగిచి

---

1. ఖ. మూలంబుఁ జెప్పెద మోఘంబుగాఁగ
2. ఖ. నరయఁగర్తవ్య మేమని నీవె మొదల.
3. ఖ. అనిలక్ష్మణునికైకయాత్మజువారి
4. మని యనుజులఁ బల్కె నాసుహామాని.
   ఖ. యనుజానుఁ బలికె మహామునియపుడు.
5. ఖ. వారలకెల్ల దండ.
6. ఖ. దెచ్చి యానందజలధి.
7. ఖ. ఘనులతోఁగూడ.
8. వచ్చె.
9. ఖ. గపిపతులు దానవులు.

వరతపోనిధియైన వాల్మీకితోడ.

—: శ్రీరాముండు జానకిఁజూడఁగోరుట ; వాల్మీకి సీతను శ్రీరామునకొప్పగించుట :—

" అనఘాత్మ ! నీపుత్రియైన యీసీత
వినుతపాతివ్రత్యవిఖ్యాతశీల
రప్పింపు ! లంకాపురంబున నాఁడు
చెప్ప నచ్చెరువైన చిచ్చులోఁ జొచ్చె
వనజసంభవశంభువరదివ్యమనుజ
దనుజులు సాక్షిగాఁ దామరసాక్షి,
అ[1]త్తెఱంగెఱుఁగక యత్యంతజనులు
చిత్తంబులో విశ్వసింపక యురక
యాడుదు[2] రతిధూర్తులై యంతనంతఁ
గూడి మూఁకలుగట్టి కుటిలచిత్తముల
ము[3]గుద నాగతి నాడు మూఢుల నెల్లఁ
దె[4]గువమై నోరు ముద్రించినరీతి
సీతపాతివ్రత్యశీలంబె కాదె
యాతరి నారాయణాస్త్రంబుఁ దునిమె
నే[5]రూపగతినైన నిందలఁ దెలుపఁ

---

1. ఖ. నత్తెఱుంగెఱుగమి నత్యంతజనులు
2. రతిధూర్తులై యంతగూడి.
3. ముగ్ధనాగతినాడు మూఢుల నెల్ల
4. ముగ్ధవమైనోళ్లు ముద్రించినట్లు.
5. ఖ. యేరూపమునవైన నిందలఁదెలుపఁ

గారు[1]ణ్యానిధి నీవ కర్తవు మాకు ”
అనిన వాల్మీకి మహామునీశ్వరుఁడు
జనియె నప్పుడు నిజాశ్రమభూమికడకు
ధరణిజ తనకూర్చుతనయులు చన్న
తెరువుఁ జూచుచుఁ గడు దీనాస్య యగుచుఁ
బలుచబాఱినమేను బాష్పపూరములు
వెలితి తోఁపనియట్టి విపులనేత్రములుఁ
జెదరిన వేణియుఁ జెక్కుటద్దములఁ
గదిసిన పాణియుఁ గలిగి యద్భుతము
పరమవేదన మూర్తిభరియించినట్లు
విరహంబు రూపమై వెలయు నున్నట్లు
బొగులుచు నుండి యప్పుడు మునీశ్వరుని
జగతీతనూజ యప్పుడు కాంచి కదిసి
పదములఁ బడి క్రేపుఁబాసి పెల్లొరలు
మొదవుచందంబున ముగ్ధ యేడ్చుచును
“అయ్య! నానందను లమడలు శిశువు
లె[2]య్యెడ నేరీతి నెట్లున్నవారొ!
ప[3]తివియోగమె కాదు పాటిల్లెనాకు
సుతువియోగంబునుఁ జూచితిఁ దండ్రి!
యె[4]ఱుకమై యొప్పించి యేలయ్య? వారి

1. ఖ. గారుణ్యానిధి మీరు కర్తలుమాకు.
2. ఖ. లెయ్యెడఁ జిక్కిరో ! యెట్లున్నవారొ !
3. ఖ. పతివియోగము కాదె పాటెల్ల నాకు.
4. యెఱుకమైనొప్పించితే నయ్యబారి

గొజ్జె[1]యలచందానఁ గొనిపోయితీవు
నానోచికాంచిన నాకుమారకుల
మాననీయుల నీతిమంతుల హితుల
నెచ్చోట నాకృపాహీనులచేతి
కిచ్చి వచ్చితి చెప్పవే మునినాథ!
కరుణతో నీవ సంస్కారంబు లెల్లఁ
బరికించియునుఁ గాంచి పాలించి పెంచి
యెక్కడ? దాఁచితి వెఱిఁగింపు నాకు
నక్కడి కేఁగెద నఖిలైకవంద్య!''
అని సీత పలుకంగ నమ్ము[2]నీశ్వరుఁడు
కనుగవ బాష్పములు గ్రమ్మ నిట్లనియె.
''తల్లి! నన్నిట్లాడ ధర్మమే! నీకుఁ
జెల్లఁబో యిట్లేల సేయుదు నేను
యే[3]మి సేసితి? నిప్పు డెఱుఁగక నన్ను
నీమాటలాడితి వింతయె కాక
వనిత! శోకార్తుల వా[4]క్యంబు లెందు
ఘనులకు నరియ వి[5]గ్రహములుగావు
సుభగ! నీతనయులు శుభలీల రామ

---

1. గొజ్జెయలచందానఁ గొనిపోయినీవు.
ఖ. గొజ్జెయలచందానఁ గొంపోయినీవు.
2. ఖ. నామునీశ్వరుఁడు.
3. యేమిసేసితి విప్పుడెఱుఁగక నన్ను
ఖ. యేమిసేసితి యిప్పుడెఱుఁగక నన్ను
4. ఖ. వాక్యంబులెల్ల.
5. ఖ. నిగ్రహములుగావు.

విభునొద్ద నున్నారు - వేరొండు లేదు
ఆత్మసమానుల కాత్మసూనులకు
నా[1]త్మేశులకు నేల యలుఁగు? నీవిభుఁడు
వగవకు నీవు నావాక్యంబు నమ్ము
జగతీతనూభవ! చనుదెమ్ము లెమ్ము 1270
మానిని! నిన్ను నీమగనితోఁ గూర్తు
నానరనాయకు నానతిఁబూని
యని పల్కి జానకియెడలార్చి ప్రమద
మినుమడింపఁగ నప్పుడెలమిఁ దోడ్కొనుచు
స[2]రసిజాననఁ గ్రతుశాలకుఁ దెచ్చి
త[3]రణివంశోత్తముదగ్గర నుంచె.

—: శ్రీరాముఁడు పుత్రదారాదులనుఁ దోడ్కొనివచ్చి యశ్వమేధాధ్వరమును ముగించి సుఖముగా రాజ్యమేలుట :—

లలన చూడఁగ నొప్పె లలితలావణ్య
జల[4]ధియై యారామచంద్రుని యెదుర
జనకజతో ననుజన్ములతోడ
ననురాగమునఁ బొంది యారామవిభుఁడు
క్ర[5]తు వశేషంబుగాఁ గావించి మాని

1. ఆత్మేశులకు నేల యగునీవిభుండు.
ఖ. నాత్మనీయులకేల నలుఁగు నవ్విభుఁడు.
2. సరసిజానన గ్రతుశాలకుఁదెచ్చి.
3. ధరణివంశోత్తము దగ్గఱనుంచె.
ఖ. ధరణివంశోత్తముఁ దగవుతోఁ గూర్చె.
4. ఖ. జలధియోయన రామచంద్రుని యెదుర.
5. క్రతు వశేషంబు గావించమాని. ఖ. క్రతు వశేషంబుగాఁ గావించి విప్ర.

తతులకు దక్షిణల్ తని[1]యంగ నిచ్చి
తనకీర్తిచంద్రికల్ ధరయెల్ల నిండ
జ[2]నలోకచంద్రుండు జగమేలుచుండె.
సము[3]దగ్రమగు ప్రజాక్షయము యుగాంత్య
సమ[4]యంబునం దవశ్యంబగుఁ గాన
నదికారణంబుగా నాహవంబయ్యెఁ
ద్రిదశేంద్రసుతునకు దినపసూనునకు
శశికులతిలక! యా[5]సమరంబుఁ జూడఁ
గుశరాములకుబోలె ఘోరమై తోఁచె.

—: కథోపసంహారము :—

తనయులకును గ[6]న్నతండ్రికే కలిగె
నని యని యెఱిఁగింపఁడయ్యె వాల్మీకి
అది మీకుఁ జెప్పితినని సూతుఁడపుడు
ముదమొప్ప శౌ[7]నకముఖ్యుల కనియె
"నె[8]ప్పుడు యీకథ నేనరోత్తములు

1. తనియంగనిచ్చె. ఖ. తనియంగనొసఁగి.
2. ఖ. జనలోకనాథుండు.
3. సముదగ్రమగు బ్రజాక్షయముగానిత్య
ఖ. సముదగ్రమగు ప్రజాక్షయసుయుగాంత్య
4. సమయంబునం దవశ్యంబుగాఁగ
ఖ. సమయంబునం దవశ్యంబుగాన.
5. ఖ. యాసమయంబుచూడ.
6. గన్నతండ్రిచేఁ గలిగె.
7. శౌనకమునులకు ననియె.
8. ఖ. యిప్పుడు యీకథ నీనరోత్తములు

చె[1]ప్పిన వినిన వ్రాసినఁ జేరుకొనిన
శ్రీనొంది పుణ్యులై చిరజీవులగుచు
మానక సుతులతో మనుమలతోడ
స[2]ఖులతోడను బ్రాణసఖియలతోడ
న[3]ఖిలసుఖావాప్తి నలరుచుండుదురు
దురితవిముక్తులై తోయజనయన
కరుణఁ గాంతురు నిత్యకైవల్యపదము."
అనుచు సూతుఁడుఁ జెప్ప నాశౌనకాది
మునులందఱును డెందముల మెచ్చి రనుచుఁ
గృతులకు హెచ్చు సంగీతసాహిత్య
చతురుండు తిరుమలాచార్యశిష్యుండు
నతలోకుఁడగు నందనగరాగ్రహార
పతి లావనూరి యాభళమంత్రిసుతుఁడు
రామకథావిశారదుఁడైన సుకవి
రామనార్యుఁడుఁ గవిరాజమిత్రుండ 1290
నీకుఁ బ్రియంబుగా నృపసార్వభౌమ !
కాకుత్స్థకులరామ! కల్యాణరామ!
సమధురరీతిమై జైమినిభార
తమున విస్తరము విస్తారంబుగాఁగ
నల[4]వడఁ గుశలవోపాఖ్యానకమునఁ

---

1. ఖ. చెప్పిన వినినఁ జేర్కొనిన వ్రాసినను.
2. ఖ. సఖులతోఁ దమప్రాణసఖులతోఁగూడ.
3. ఖ. నఖిలసుఖాబ్ధిలో నలరుచుండుదురు.
4. నలవడఁ గుశలవోపాఖ్యానమలమి.

బ[1]లికితి నుత్తరభాగంబు సరవి
(నాచంద్రతారార్కమాచక్రవాళ
మాచంద్రతారార్కమై యొప్పుఁగాత.)* 1294

ఇది యుత్తరభాగము
శ్రీరామార్పణమస్తు.
సమాప్తము

1. బలికి నుత్తరభాగంబు సరితివి.
ఖ. బలికితి నుత్తరభాగంబు వినుము.
* ఈ పద్యము మాతృకలోనిది కాదు. ఖ. గ్రంథములోనిది.

PRINTED AT RATHNAM PRESS, MADRAS-1.